11-10Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:11 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

11-10-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 252, పేజీలు : 10+6 వెల : 6.50


**శరద్‌పవార్ పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ** 5లో

**నేను అధ్యక్షుడిగా ఉంటే ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: ట్రంప్**



# దిగ్బంధంలో గాజా

**సరిహద్దుల్లో ఆగని పోరు**

**ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా, బ్రిటన్, ఇటలీ, జర్మనీ**

**గాజాస్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం**

**ఇరువైపులా 1600 మందిపైగా మృతి**

**జెరూసలెం, అక్టోబరు 10:** పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ దాడులతో ఇజ్రాయెల్ ఉక్కిరిబిక్కిరవుతోంది. రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధం తీవ్ర రూపం దాల్చుతోంది. హమాస్ దాడిని ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము అండగా ఉంటూ మద్దతు ఇస్తామని అమెరికా సహా యూకె, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా ప్రకటించాయి. దాడులు, ప్రతిదాడులతో రెండు దేశాల్లోని ప్రభావిత ప్రాంతాలు దద్దరిల్లుతున్నాయి. ప్రధానంగా గాజా స్ట్రిప్, ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతంలో యుద్ధ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఇప్పటికే రెండు వైపులా 1,600 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, దాదాపు వేల సంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు పలు దేశాలు మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా ≫2

# మహిళా, శిశుసంక్షేమానికి పెద్దపీట

## వ్యవసాయం, పాడి రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణిపై ప్రత్యేకదృష్టి: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు10ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీ,శిశు సంక్షేమ కార్యక్రమాల అమలును అత్యంత ప్రాధాన్యతంశంగా భావించాలని సిఎం జగన్ స్పష్టం చేసారు,మహిళా వ్యవసాయ కార్మికలు,పాడి ఆధారిత స్త్రీ శ్రామికులు, గృహిణిల ఆరోగ్య విషయంలో సంబంధిత అధికార యంత్రాంగం దృష్టిపెట్టాలన్నారు. ముఖ్యంగా శిశువుల ఆరోగ్య విషయంలో అంగన్ వాడీ కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది దృష్టి పెట్టాలన్నారు.జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో జరుగుతున్న హెల్త్‌క్యాంపులపై వారికి అవగాహన కల్పించాలన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా రూపొందించిన క్రమంలో పిల్లలను ఎక్కువగా వీటిలో చేర్పాలన్నారు. ఇక్కడ పిల్లలలోని సృజనాత్మకంశాలకు ప్రాధాన్యతను ఇచ్చే దిశలో చర్యలుండాలన్నారు. వ్యవసాయం, పాడి రంగంలో మహిళల ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సిఎం జగన్ రాష్ట్రంలో స్త్రీ, శిశుసంక్షేమ కార్యక్రమాలపై నిరంతరం దృష్టిపెడుతున్నారు.ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ పలుమార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంలో సిఎం జగన్ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు.ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామలకు అనుగుణంగా ఎటువంటి పోటీనైనా తట్టుకునే సృజనాత్మకత, నిపుణత చిన్నతనం నుంచే అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వరంగ విద్యాసంస్థల విద్యార్థులు అత్యున్నతస్థాయిలో నిర్వహించే కార్పోరేట్ విద్యాసంస్థలకన్నా మెరుగైన విద్యాపరిజ్ఞానాన్ని అందించే స్థితిలో పటిష్టంగా ఉంటాయన్నారు..అంగన్‌వాడిల్లో నాడు,నేడు కార్యక్రమం విషయంలో అధికారులు అత్యంత అంకిత భావంతో వ్యవహరించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహారపంపిణీపై నాణ్యత, పౌష్టికతలపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాలు సక్రమంగా అమలవుతుంది, లేనిది తెలుసుకోవడానికి ప్రత్యేక యాప్‌లను రూపకల్పన చేయాలన్నారు.తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులు గుర్తించాలన్నారు. అంగన్‌వాడీల్లో టాయిలట్ల పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ≫2



# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ 13కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో సుప్రీం కోర్టులో శాసన సభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసి క్వాష్ పిటిషన్‌పై విచారణ శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. అదే రోజు వాదనలను పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నిర్ణయించింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ద లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు. సిఐడితరపున ముకుల్ రోహత్గీ వాదించారు.చంద్రబాబు తరపు న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్థ లూథ్రాలు తమ వాదనల్లో 17ఏ సెక్షన్‌కు సంబంధించిన వివిధ అంశాలు,మరి కొన్ని విషయాలు, వివిధకేసుల్లో వచ్చిన తీర్పులను ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు.రఫేల్ కొనుగోళ్లపై యశ్వంత్ సిన్హా వేసిన పిటిషన్, అనంతరం దాఖలైన పలు కేసులపై వచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. రఫేల్ కేసులో జస్టిస్ కేఎం జోసెప్ ఇచ్చిన తీర్పుతో సహా వివిధ రాష్ట్రాల హైకోర్టు తీర్పులను కుడా ఈ సందర్భంగా చంద్రబాబు న్యాయవాదులు ధర్మాసనంకు వివరించారు. ఈ కేసులో సిఐడి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు విన్పించారు.



2018మేలో ఈ కేసులో మెమో దాఖలు చేసారు. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు,అందుకు సంబంధించిన వివరాలు, డాక్యుమెంట్లు అన్నింటిని ముకుల్ రోహత్గీ ధర్మాసనం ఎదుట ఉంచారు. 2018 చట్ట సవరణ తరువాత చంద్రబాబును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చినప్పటికి ఆ అంశాన్ని ప్రతీకార చర్యగా చూడకూడదన్నారు.చట్ట సవరణ కన్నా ముందు చంద్రబాబు కేసు ఉన్నందున ఈ అంశంలో17-ఏ వర్తించదన్నారు.జస్టిస్ అనిరుద్ద బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను విన్నది.అనంతరం జస్టిస్ అనిరుద్ద బోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం కేసు విచారణను ఈ నెల 13కు వాయిదా వేసినట్లు ప్రకటించింది.ఆరోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఈ కేసులో వాదనలు వింటామని జస్టిస్ అనిరుద్దబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం తెల్చిచెప్పింది.

**స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ** 2లో

# బాబు పిటి వారంట్ల విచారణ వాయిదా

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్‌రోడ్డు,ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు పిటి వారెంట్లుపై విచారణనే విజయవాడ ఎసిబి కోర్టు వాయిదా వేసింది. ఇప్పటికే స్కిల్‌స్కామ్ కేసులో నిందితునిగా ఉన్న చంద్రబాబు నెలరోజులకుపైగా రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను.సిఐడి దాఖలు చేసిన కస్టడీ పిటిషన్లు ఎసిబి కోర్టు నిన్న డిస్మస్‌చేసింది. ఇదే సందర్భంలో ఎసిబి కోర్టులో ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో పిటి వారెంట్లును దాఖలు చేసింది.చంద్రబాబు ఈ రెండు ఆర్థిక నేరాల్లో కీలకంగా వ్యవహరించారని సిఐడి పిటిషన్లులో ఆరోపించింది. ఆయనను విచారించాల్సిన అవసరతను వివరించింది.మంగళవారం ఈ పిటిషన్లుపై విచారణ జరుగవలసి ఉంది.అయితే న్యాయమూర్తి వ్యక్తిగత కారణాలతో శెలవుపై వెళ్లారు.దాంతో పిటి వారెంట్లుపై విచారణను బుధవారానికి వాయిదా వేసారు,.ఇన్నర్‌రింగ్ రోడ్డుఫైబర్‌నెట్ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు.అయితే వాటిని ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది.స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు ఎసిబి కోర్టు బెయిల్ పిటిషన్ డిస్మిస్ చేయడంతో ఆయన తరపు న్యాయవాదులు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు ≫2

**ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు** 2లో

# ఇన్నర్ రింగ్‌రోడ్ కేసు లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

## నేడు మళ్లీ విచారణ



**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ మంగళవారం సిఐడి విచారణకు హాజరయ్యారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం అయిదుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో అధికారులు విచారించారు,ఈ కేసులో నారా లోకేష్‌ను సిఐడి అదికారులు వరుస ప్రశ్నలనువేసి రాబట్టుకునే ప్రయత్నం చేసినట్లు సమాచారం.లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో తనకు తన కుటుంబానికి ఈ వ్యవహారంలో సంబంధం లేదని మొదట్లోనే ఖరాఖండిగా తెల్చిచెప్పారు. అయితే కొన్ని డాక్యుమెంట్ల పైన ఆయన సంతకాలను చూపి,పలు అంశాల్లో ఆయన ప్రమేయానికి సంబంధించిన అంశాలకు సంబంధించి లోకేష్ బదులు ఇచ్చే సందర్భంలో తడబడినట్లు సమాచారం. సిఐడి వేస్తున్న ప్రశ్నలకు తడబడిన లోకేష్ ఒక దశలో తన న్యాయవాదులను సంప్రదించి వారి సలహాలను అనుసరించి జవాబులు ఇచ్చినట్లు సమాచారం. ఐఆర్‌ఆర్‌కేసులో లోకేష్ ఏ-14గా లోకేష్ ≫2

# ఇడి విచారణకు హాజరైన నవదీప్

**హైదరాబాద్, అక్టోబర్ 10, ప్రభాతవార్త:** సంచలనం రేపిన టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నటుడు నవదీప్ మంగళవారం కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఇంతకు ముందు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) ఎదుట నవదీప్ హాజరవడం తెలిసిందే. అక్కడ నమోదైన కేసులో ఇడి విచారణ చేబట్టగా దీనికి సంబంధించి మరిన్ని వివరాలను సేకరించేందుకు ఈడీ అధికారులు నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి మంగళవారం నాడు విచారణకు రావాలని ఆదేశించడం విదితమే. ఇడి తాఖీదులనేపథ్యంలో నవదీప్ మంగళవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఇడి కార్యాలయానికి వెళ్లగా అక్కడ ఇడిఅధికారులు నవదీప్‌ను ప్రశ్నించారు. నవదీప్‌కు ముగ్గురు నైజీరియన్లలో సంబంధాలున్నాయని ఆరోపణలు రావడం తెలిసిందే. ఇదే సమయంలో రాంచంద్ అనే వ్యక్తి నుంచి నవదీప్ డ్రగ్స్‌ను ఖరీదు చేసినట్లు అభియోగాలు రావడం విదితమే. ఈ అంశాలతో పాటు మనీలాండరింగ్ కోణంలోనూ ఇడి అధికారులు పది గంటల పాటు నవదీప్‌ను విచారించారు. విచారణ సందర్భంగా నవదీప్‌కు సంబంధించిన మూడు బ్యాంకు ఖాతాలతో పాటు ఫోన్‌లో వున్న వివరాలను, నంబర్లను ఇడి అధికారులు సేకరించారు. దీంతో పాటు గతంలో అతను నడిపిన పబ్‌కు సంబంధించిన వివరాలు, అప్పట్లో జరిగిన లావాదేవీలు, భాగస్వాముల వివరాలను ఇడి అధికారులు సేకరించారు. నైజీరియన్ల డ్రగ్స్ స్మగ్లింగ్ కేసులతో పాటు మనీలాండరింగ్ కేసుల్లోనూ నిందితులుగా వున్నట్లు తేలడం, వీరితో నవదీప్‌కు సంబంధాలు వున్నట్లు అభియోగాలు రావడంతో ఇడి విచారణకు ప్రాముఖ్యత ఏర్పడింది.




మంగళవారం మడకశిరలో నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

# అభివృద్ధి నిల్.. అరాచకం ఫుల్


## కక్షసాధింపులే లక్ష్యంగా జగన్‌రెడ్డి నాలుగేళ్లపాలన: టిడిపి శ్రేణుల ధ్వజం

## చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజుకుచేరిన దీక్షలు

**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అభివృద్ధి ప్రజల జీవితాల్లో అభ్యున్నతి లేని ఏకైక రాష్ట్రంలా ఆంధ్రప్రదేశ్‌ను జగన్‌రెడ్డి తయారు చేశారని, నాలుగేళ్లుగా కక్షసాధింపులు, దాడులు, దౌర్జన్యాలతోనే జగన్‌రెడ్డి పాలన సాగిందని టిడిపి శ్రేణులు ధ్వజమెత్తారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో రూపాయి అవినీతి నిరూపించలేక జగన్‌రెడ్డి ఆపసోపాలు పడుతున్నారని అన్నారు. చంద్రబాబును అరెస్టు చేయటం ముమ్మాటికీ కక్షసాధింపే అని అన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టుకుని లక్షలకోట్లు దోచుకుతిన్న జగన్‌రెడ్డి అందరూ తనలాగే వ్యవహరిస్తారని అనుకోవటం సిగ్గుచేటని టిడిపి శ్రేణులు హోరెత్తించారు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 28వ రోజున రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలు, చర్చిలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో బయటకు రావాలని కోరుకుంటూ పూజలు చేశారు. ఏలూరు జిల్లా జికొత్తపల్లిలో గోపాలపురం పార్టీ ఇన్‌చార్జి, మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన చేపట్టారు.. రేపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగు యువత ఆధ్వర్యంలో మోర్తోట ముక్తేశ్వర ఆలయం వద్ద కృష్ణానదిలో జలదీక్ష చేపట్టారు.. దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పనవీడులో చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆభయ ఆంజనేయస్వామి వారికి పూజలు చేశారు. అనంతరం 'బాబుతో నేను' కరపత్రాలను అందజేశారు. శృంగవరపకోట నియోజకవర్గం లక్కవరపుకోట మండలం, ఖాసాపేటలో కోళ్ల లలితకుమారి ఆధ్వర్యంలో బంగారమ్మతల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేవారు.. యలమంచిలి ≫2

# కృష్ణా జలాలపై పోరాడాలని సూచించిన చంద్రబాబు

**● బాబును జైల్లో పెట్టి బలహీన పరచాలనే జగన్ కుట్ర ● కక్షతోనే ఆయనపై అక్రమ కేసులు పెట్టారు ● జైల్లో చంద్రబాబుతో ములాఖాత్ అనంతరం పిఎసి కమిటి చైర్మన్ పయ్యావుల కేశవ్**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** సాగునీటి ప్రాజెక్టులను, సాగునీటి రంగాన్ని ఈ ప్రభుత్వం నాశనం చేసో_ందన్న దానిపైనే చంద్రబాబు బాధపడుతున్నారని టిడిపి ఎమ్మెల్యే పిఎసి కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ విధానంతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరగనుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేసినట్లు పయ్యావుల కేశవ్ చెప్పారు. ఎపి తెలంగాణా రాష్ట్రాలకు కృష్ణా జలాల కేటాయింపుల పునం సమీక్ష అంశంపై పార్టీ గట్టి_గా పోరాడాలని చంద్రబాబు సూచించారని కేశవ్ తెలిపారు. రాజమహేంద్రవరంలోని కేంద్ర కారాగారంలో ఉన్న టిడిపి అధినేత చంద్రబాబుతో నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, పయ్యావుల కేశవ్ మంగళవారం సాయంత్రం 4గంటలకు ములాఖత్ అయ్యారు. అనంతరం కారాగారం బయట పయ్యావుల కేశవ్ మీడియాతో మాట్లాడారు. జైల్లో ఉన్న చంద్రబాబును కళ్లెదురుగా చూడగానే బాదేసిందని చేయని తప్పుకు శిక్ష అనుభవించడం విన్నాను కానీ ఇప్పుడు కళ్లారా చూశాను. శిఖరం లాంటి వ్యక్తిని అలా చూసే సరికి బాధ కలిగిందన్నారు. కలిసిన వెంటనే క్షేమ సమాచారం, తన పరిస్థితి గురించి కాకుండా కృష్ణా జిల్లాల అంశంపై చంద్రబాబు మాట్లాడారని జైల్లో పెట్టి చంద్రబాబును వీక్ చేయాలి అని జగన్ పన్నాగం ఫలించలేదని ప్రస్తావించిన అంశాలు చూసిన తర్వాత అనిపించిందన్నారు. కృష్ణా జలాలపై పార్టీ యంత్రాంగం గట్టి పోరాటం చేయాలని అలసత్వం చేయకూడదని చంద్రబాబు చెప్పారని పార్టీ నేతలు ఎందుకు మీరు చొరవ చూపలేదని చంద్రబాబు ప్రశ్నించారన్నారు. కృష్ణా జలాలఅంశం ప్రజలు, రాష్ట్రానికి తీవ్రమైన నష్టం కలిగించేచర్య అని చంద్రబాబు అన్నారని తెలిపారు. కృష్ణా జలాల సమస్యలపై పార్టీ దృష్టి పెట్టాలని సూచించారని చంద్రబాబు తన మంచి చెడ్డల గురించి కాకుండా ప్రజల కోసం ఆయన మాటలు, ఆలోచనలు సాగుతున్నాయంటే మానసికంగా ఎంత దృఢంగా ఉన్నారో అర్థమవుతోందని, జైల్లో పెట్టి ప్రత్యర్థులు రాజకీయంగా, మానసికంగా దెబ్బకొట్టాలని చూసినా చంద్రబాబు బలంగా తయారయ్యారని, రాష్ట్రంలో జరిగే పరిస్థితులను చంద్రబాబు అడిగి తెల్సుకుంటున్నారని, పార్టీకి కూడా దిశా నిర్దేశంతో పాటు ప్రజల సమస్యలపై పోరాడం ఆపొద్దని చెప్పారని, నన్ను జైల్లో పెడితే పెట్టారు కానీ ప్రజల సమస్యలపైనే మీ పోరాటం ఉండాలని సూచించారన్నారు.

చంద్రబాబు తనపై కేసుల గురించి ఆందోళన చెందడం లేదని రేపు కాకపోతే మరొకరోజైనా బయటకు వస్తానన్న ఆలోచనలో ఉన్నారని పార్టీ, రాష్ట్రం అనే ఆలోచనలోనే చంద్రబాబులో ఉన్న కాన్ఫిడెంట్ చూశాక మాలోనూ ధైర్యం వచ్చిందని కేశవ్ తెలిపారు. రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకూ ఏ ప్రాజెక్టునూ ఈ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లలేదని ఈ విషయంలో చంద్రబాబు పోరాడుతుంటే అరెస్టు చేశారని పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు పోరాటానికి వస్తున్న ప్రజా స్పందన చూసి అంగళ్లలో ≫2

**జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు** 3లో

11-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:13 AM Page 1





మంగళవారం న్యూఢిల్లీలోని ధ్యాన్‌చంద్ నేషనల్ స్టేడియంలో ఆసియన్ గేమ్స్ పతక విజేతలతో ప్రధాని మోడీ

# అరాచకం ఫుల్

≫ నియోజకవర్గం అచ్యుతాపురం మండలంలో మాజీ ఎమ్మెల్యే పప్పల చలపతిరావు, యలమంచిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలేదీక్ష చేపట్టారు.. కర్నూలుపట్టణం నందికొట్కూరు రోడ్డులో గల వరసిద్ధి వినాయకుని ఆలయంలో గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు పూజలు, అర్చన చేయించారు. రాజానగరంలో సంతాన సుబ్రహ్మణేశ్వర స్వామి ఆలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రత్యేక పూజలు చేశారు.. ఉంగుటూరు నియోజకవర్గ కేంద్రంలో ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రెడ్డి సూర్యచంద్రరావు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం దీక్షా శిబిరం నుంచి చల్లాలమ్మ గుడి వరకు పొర్లుదండాలు చేశారు. అనకాపల్లిలో పీలా గోవింద సత్యనారాయణ ఆధ్వరనయంలో ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలోస్థానిక చర్చి, దర్గా, సాయిబాబా ఆలయంలోప్రత్యేక ప్రార్థనలు, దువా, పూజలు చేపట్టారు. పీలేరు టౌన్ తిరుపతి రోడ్డు చౌడేశ్వరి దేవి ఆలయంలో మండల టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు.. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ముత్యాలంపాడు శివాలయంలో పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు.. గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ ఆదేశాల మేరకు వినాయకస్వామికి పూజలుచేయించి, వినూత్న రీతిలో ఆలయం చుట్టూ మోకాళ్లపై నడిచి, గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు..నరసన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులు మలగాం గ్రామంలోని చిన్నమ్మతల్లి, తూర్పు అమ్మతల్లి దేవతలకు సన్నాయి మేళాలతో పెద్దఎత్తున ఊరేగింపుగా వెళ్లి మురాటలు సమర్పించి పూజలుచేశారు. తెనాలిలో మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చిట్టిఆంజనేయస్వామి ఆలయంలో 'ప్రేఫర్ బాబు' అనేకార్యక్రమంలో భాగంగా పూజనిర్వహించారు. మంత్రాలయం రాఘవేంద్రస్వామి ఆలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి పూజలు జరిపించారు. మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజలు చేశారు.

రాజమండ్రి టి.నగర్ శ్రీబాల త్రిపురసుందరి అన్నపూర్ణ సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో (జోడు గుళ్లో) రాజమండ్రి రూరల్‌ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పూజలు జరిపారు. అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం కైకవోలు జీసస్ హోమ్ చర్చిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యలో ప్రార్థనలు నిర్వహించారు. మచిలీపట్నం నియోజకవర్గంలో రిలేనిరాహార దీక్ష చేపట్టారు. కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి పివి ఫణికుమార్, మచిలీపట్నం నగర కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల వెంకట కాంతారావు ఆధ్వరనయంలో నేతలు తలకిందులుగా నిలబడి నిరసన తెలిపారు.. మడకశిర నియోజకవర్గం ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వరనయంలో వడుసలమ్మదేవికి 101 కుండలతో పాదయాత్రగా వెళ్లి అభిషేకం చేశారు.

# శిశుసంక్షేమానికి పెద్దపీట

≫వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ మేరకు కార్యచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజ్ క్లినిక్కుల ద్వారా,ఆశా వర్కర్ల ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామ సచివాలయాల్లోని సంక్షేమ సహాయక కార్యదర్శి అంగన్‌వాడీల పర్యవేక్షణలో భాగస్వాములు కావాలన్నారు.శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా,ఆ పిల్లకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగి ఆలోచన చేయాలన్నారు.దీని వల్ల రక్తహీనత,శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుందన్నారు.అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలన్నారు.స్కూల్లో అధికంగా కన్పిస్తున్న రక్తహీనత సమస్యను అరికట్టాల్సివుంది.ఈ కార్యక్రమానికి సంబంధించి విశేష ప్రచారం జరగాల్సిఉందన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామ,వార్డు సచివాలయాల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో కూడా ఈ పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.పిల్లలకు మంచి ఆహారాన్ని అందించడం,శుభ్రతలపై నిర్దేశించిన విధి.విధానాలతో ఎస్‌ఓపీ బుక్ అందిస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు వివరించారు.ఇందుకు సంబంధించిన వీడియోలను షేర్ చేస్తున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక కేంద్రాలుగా అభివృద్ధి చేయడం.సీఎం జగన్ పోషణ కార్యక్రమాల గురించి విస్తృతంగా ప్రచారం జరుగాలన్నారు.తగిన ప్రచారంలేక.విషయం తెలియక ఈ కార్యక్రమాల వినియోగం తగ్గకూడదన్నారు. రక్తహీనత, పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలోపు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తామని, వదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడిఅన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గుడ్డు అందజేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుసెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారులకు నెలకు రూ.1,100 చొప్పున మొత్తం రూ.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలుచేస్తున్నామన్నారు. 5.80 లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అనసం, పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్డు సరఫరా చేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుసెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. స్త్రీ శిశు సంక్షేమాన్ని రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతంశంగా తీసుకుని పలు పథకాలు అమలు చేస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర కీలకమైందన్నారు.వ్యవసాయం,పాడితో సహా పలు రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం అధికంగా ఉందన్నారు.వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలన్నదే ఏపీ ప్రభుత్వం స్థిర నిశ్చయం అన్నారు.

# సూచించిన చంద్రబాబు

≫ అల్లర్లు సృష్టించి కేసు పెట్టారు. తర్వాత నంద్యాలలో వేరే కేసులో ఆయనను అరెస్టు చేశారని కేశవ్ అన్నారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందడం వల్లే చంద్రబాబును కట్టడి చేయాలన్న ఆలోచనతో అక్రమంగా ప్రభుత్వం కేసులు పెట్టింది. టిడిపి నాయకత్వాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలలకు ముందు కేసులుపెట్టడాన్నిచూస్తే సమస్యలు సృష్టించేందుకే అన్న భావన ప్రజల్లో ఉంది. వైఎసి నీడ్స్ జగన్ అని ప్రచారం మొదలు పెట్టారని ప్రజలు కూడా వై అనే అడుగుతున్నారని పయ్యావుల అన్నారు. పోలవరం ముంచినందుకు, జాబ్ కేలండర్ ఇవ్వనందుకు రైతులను మట్టిలో కలిపినందుకు సాగునీటి ప్రాజెక్టును నీర్వీర్యం చేసేందుకు వైఎసి నీడ్స్ జగన్‌అంటున్నారు అని ప్రశ్నించారు. ప్రజలు ఎపి హేట్స్ జగన్ అంటున్నారు. వైజగన్ అనే స్లోగన్‌ద్వారా తనపైతానే జగన్ అనుమాన పడుతున్నారని కేశవ్ అన్నారు. ప్రతిపక్ష నేతలపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, అందర్నీ వాటిల్లో బిజి అయ్యేలా చేయడమే జగన్ లక్ష్యం అని కేశవ్ అన్నారు. చంద్రబాబు అరెస్టు తనకు తెలియదని జగన్ అంటే నమ్మడానికి చంటి బిడ్డలు కూడా సిద్ధంగా లేరని చంద్రబాబును ఎందుకు అరెస్టు చేశారో స్కూలు పిల్లాడ్ని అడిగినా కక్షతోనే చేశారని చెపా్తడని చంద్రబాబు లోపల ఉన్నా రాష్ట్రాన్ని నడిపించగలడన్న నమ్మకం జగన్‌లో ఉంది. పవన్ కళ్యాణ్ పైనా మానసిక దాడి చేసేం దుకు ప్రయత్నిస్తున్నారు. జైల్లో చంద్రబాబు భద్రతపై చర్యలు తీసుకోవాలి. దీనిపై కేంద్రాన్ని, న్యాయస్థానాన్ని కోరతామని పయ్యావుల కేశవ్ అన్నారు.



తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి శోభ మంగళవారం తిరుమలేశుని దర్శించిన చిత్రం

# స్కిల్‌స్కామ్‌లో బెయిల్‌పై విచారణకు న్యాయమూర్తి నిరాకరణ

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు తనకు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌పై తక్షణ విచారణకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది.స్కిల్ స్కామ్‌కేసులో పిటిషన్ ఇవ్వాలని కోరుతూ చంద్రబాబు విజయవాడ కేసులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు. నెల రోజులకు పైగా చంద్రబాబు ఈ కేసులో రాజమండ్రి కేంద్ర కారాగారంలో రిమాండ్‌లో కొనసాగుతున్నారు. కేసులో తనను నిందితునిగా అన్యాయంగా రాజకీయ కక్షలతో ఇరికించారని ఆయన ఎసిబి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు సందర్భంలో ప్రస్తావించారు. ఈ పిటిషన్‌ను విచారించిన తరువాత సోమవారం ఎసిబి కోర్టు న్యాయమూర్తి డిస్మిస్ చేసారు. దాంతో ఆయన తరపున న్యాయవాదులు హైకోర్టు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. తక్షణం పిటిషన్‌పై విచారించి,బెయిల్ ఇవ్వాలని కోరారు.

విచారణకు న్యాయమూర్తి నిరాకరించారు.ఇంత అత్యవసరంగా విచారణ జరపాల్సిన అవసరం ఏముందని న్యాయమూర్తి చంద్రబాబు న్యాయవాదులను ప్రశ్నించారు.లంచ్‌మోషన్ పిటిషన్‌పై న్యాయమూర్తి నిరాకరించడంతో చంద్రబాబు బెయిల్ విషయమై రెగ్యూలర్ పిటిషన్ దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బుధవారం ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని చంద్రబాబు న్యాయవాదులంటున్నారు.

# ఇన్నర్ రింగ్‌రోడ్డు కేసులో విచారణాధికారి మార్పు

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కీలకనిందితునిగా ఉన్న ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో కీలకమలుపు చోటు చేసుకుంది.ఈ కేసులో ఏపీసీఐడీ విచారణాధికారిని మార్పు చేసింది.ఆ మేరకు విజయవాడ ఎసిబి కోర్టులో సిఐడి పిటిషన్‌ను దాఖలు చేసింది.వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇన్నర్‌రింగ్‌రోడ్డు వ్యవహారంలో గుత్తేదారులకు,ఇతరులకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు,మంత్రులు పి,నారాయణ,నారా లోకేష్ సహకరించారనే అభియోగాలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి చంద్రబాబుపై పిటి వారెంటును సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో దాఖలు చేసింది.

ఈ రోజు పిటి వారెంటుపై విచారణ వాయిదా పడిన నేపథ్యంలో కేసు విచారణాధికారిగా ఉన్న డీఎస్‌పీ విజయ్‌భాస్కర్‌ను సిఐడి మార్పు చేసింది.ఆయన స్థానంలో ఏసీపీ జయరామరాజును నియమించింది.

ఈ విషయాన్ని సిఐడి విజయవాడ ఏసీబీ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో వెల్లడించింది.ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఇప్పటికే మాజీ మంత్రి నారా లోకేష్‌ను సిఐడి విచారిస్తోంది.

# విచారణవాయిదా

≫ చేసారు. అయితే ఈ పిటిషన్‌ను తక్షణం విచారించేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. దీంతో ఆయన తరపు న్యాయవాదులు రెగ్యూలర్ పిటిషన్‌ను దాఖలు చేస్తున్నట్లు సమాచారం! చం ద్రబాబు పిటి వారెంట్లుపై ఎసిబి కోర్టు ఉదయం 11గంటల తరువాతే విచారణ చేపడుతుందని సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 11-10-2023, బుధవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ద్వాదశి సా.5.37, మఖ ఉ.8.45,
వ.సా.5.42-7.29
దు.ఉ.11.30-12.17
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

# లోకేష్‌ను ప్రశ్నించిన ఇడి

≫ఉన్నారు.,ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి,అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటేజ్ ఫుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సీఐడీ అభియోగిస్తు ంది.నేటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సీఐడీ అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసుకునే ప్రయత్నం చేసారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్‌రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు.లేని ఇన్నర్ రింగ్ రోడ్డు గురించి ఎందుకు తనని ప్రశ్నిస్తున్నారని లోకేష్ సీఐడీ అధికారులను ఎదురు ప్రశ్నించడంతో వారు కొన్ని డాక్యుమెంట్లు ఆయన ముందుంచారంటున్నారు. లింగమనేని రమేష్‌తో ఉన్న సంబంధాలు, మంగళగిరి,తాడేపల్లి, తుళ్లూరు పరిసరాల్లో భూములు ఎందుకు కొనుగోలు చేసారని సిఐడి ప్రశ్నించింది.నారా లోకేష్ సిఐడి ప్రశ్నలన్నింటికి దాదాపు తమకు తెలియదని స్పష్టం చేసినట్లు సమాచారం.నిజానికి లోకేష్‌ను సీఐడీ ఈ నెల 4 విచారించాల్సి ఉంది.ఆ మేరకు ఆయనకు నోటీసులు జారీ చేసింది.హెరిటేజ్‌తో సహా అనేక డాక్యుమెంట్లు అడిగింది.దాంతో ఆయన హైకోర్టును ఆశ్రయించడంతో లోకేష్‌ను అరెస్ట్ చేయవద్దని,ఆయనను నేడు(10న) విచారించాలని ఎటువంటి డాక్యుమెంట్లు కోసం ఆయనను వత్తిడి చేయవద్దని ఆదే శించింది. విచారణ సమయంలో లోకేష్ న్యాయవాదిని అనుమతించాలని ఆదేశించింది.హైకోర్టు ఆదేశాల మేరకు ఈ రోజు లోకేష్ విచారణకు హాజరయ్యారు.ఆయనను బుధవారం కుడా విచారణకు హాజరు కావాలని సీఐడీ నోటీసు ఇచ్చింది.

**భయపడను,నా పై కక్షసాదింపుతోనే కేసు**

సిఐడి విచారణ అనంతరం నారా లోకేష్ మీడియాతో మాట్లాడుతూ ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో 41ఏ సీర్పీసీ కింద తనకు నోటీసులను గత నెల30న ఇచ్చిందన్నారు.ఈ నెల 4న వారు విచారణకు రమ్మన్నారు. హైకోర్టు ఆదేశాలను అనుసరించి విచారణకు హాజరయ్యానన్నారు.ఈ విచారణలో ఇన్నర్‌రింగ్ రోడ్డుతో సంబంధంలేని అనేక ప్రశ్నలు సీఐడీ అధికారులు అడిగారన్నారు.ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు సంబంధం లేని అనేక ప్రశ్నలు అడిగారు.కేవలం కక్షసాధింపు చర్యగా సీఐడీ ఈ కేసు పెట్టిందన్నారు.బుధవారం తాను పనులతో బీజీగా ఉంటానని చెప్పినా,మళ్లీ విచారణకు రమ్మందన్నారు.కచ్చితంగా విచారణకు హాజరవుతానన్నారు.తనపై తప్పుడు కేసులు పెడితే భయపడను అన్నారు .ఐఆర్ఆర్ కేసులో తనను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఇరికించారన్నారు.

# దిగ్బంధంలో గాజా

≫ అధ్యక్షుడు జో బైడెన్ అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారికి నివాసం 10 డౌనింగ్ స్ట్రీట్, యూకె పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని సిడ్నీ ఒపెరా హౌస్ సహా చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాను, ఆ దేశ జెండా రంగులైన నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించారు.

**ఇజ్రాయెల్ ప్రధానితో ఫోన్‌లో మాట్లాడిన మోడీ**

హమాస్‌తో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు భారత్ అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని ఆ దేశ ప్రధానమంత్రి నెతన్యాహుకు హామీ ఇచ్చానని ప్రధాని మోడీ అన్నారు. ఉగ్రవాదాన్ని అన్నిరకాలుగా భారతదేశం ఖండిస్తుందని మోడీ నొక్కి చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో భారతదేశ ప్రజలు ఇజ్రాయెల్‌కి అండగా నిలబడతారన్నారు. అన్ని విధాలుగా భారతదేశం ఉగ్రవాదాన్ని నిస్సందేహంగా ఖండిస్తుందని ప్రధాని మోడీ ట్విటర్ మాధ్యమంగా రాసుకొచ్చారు. అమెరికా, యునైటెడ్ కింగ్‌డ్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీ దేశాలు ఇజ్రాయెల్‌కు తమ మద్దతు తెలియజేస్తూ హమాస్ ఉగ్రవాద చర్యల్ని ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో ప్రధాని మోడీకి ఇజ్రాయెల్ నుండి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. ఇజ్రాయెల్‌తో పాటు పాలస్తీనాకు భారత్ మిత్రదేశమని, ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించడంలో సహాయం చేయడానికి తప్పనిసరిగా ముందుకు రావాలని భారత్‌లోని పాలస్తీనా రాయబారి వ్యాఖ్యలు చేసిన నేపథ్యంతో మోడీ, నెతన్యాహు మధ్య జరిగిన సంభాషణ ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే పాలస్తీనా విషయంలో భారత్ నుంచి ఎలాంటి స్పందనలేదు. హమాస్ దాడిని వ్యతిరేకిస్తూ ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచింది.

## వార్తాఫలం

**మేషం :** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మంచి సమాచారం అందుకుంటారు.

**వృషభం :** ఉన్నత స్థాయి వ్యక్తులతో స్నేహాలు మరింత బలపరచుకునే యత్నాలు చేస్తారు.

**మిథునం :** నేర్పుగా వ్యవహరించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. మిత్రబృందాలతో చర్చలు సాగిస్తారు.

**కర్కాటకం :** భవిష్యత్తు బంగారు బాటగా కనబడుతుంది. శ్రమకు అదృష్టం తోడవుతుంది

**సింహం :** ఇంటిలోని పెద్దలకు కావలసిన అవసరాలు సకాలంలో తీర్చి మానసిక ప్రశాంతతను పొందుతారు.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు దీర్ఘకాలిక మిత్రత్వానికి దారి తీస్తాయి.

**తుల :** నిపుణుల సలహాలు పాటించి లాభపడతారు. సన్నిహితుల నుండి మానసిక ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం :** శ్రమకు తగిన ప్రతిఫలాలను అందుకుంటారు. శుభవార్తలు అందుకుంటారు.

**ధనుస్సు :** మంచి మాటతీరుతో పదుగురి మెప్పును పొందుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం :** పుస్తక పఠనం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం :** సౌందర్య సాధకాల పట్ల ఆకర్షితులవుతారు. నూతన ఉద్యోగ ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** వినోద కార్యక్రమాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:10/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 341925
2nd Prize Rs.7000/- 69497
3rd Prize Rs.3500/-
14981 24878 25593 46848 60172
61402 72740 73728 83493 85399
4th Prize Rs.200/-
1273 1655 2158 4043 4594 5254 5455
5794 7395 9801
5th Prize Rs.100/-
1146 1303 1731 1837 4226 4231 6125
6361 8347 9698
6th Prize Rs.50/-
0092 2087 4021 5194 6895 8252 9261
0276 2120 4042 5469 6933 8255 9263
0594 2127 4102 5524 6955 8439 9352
0708 2514 4109 5624 7116 8485 9518
0904 2713 4249 5696 7119 8496 9589
0918 2765 4330 5828 7138 8514 9635
0958 2816 4452 5999 7171 8630 9735
1056 2892 4752 6056 7452 8695 9771
1109 2991 4755 6107 7463 8751 9775
1261 3048 4848 6164 7495 8777 9778
1315 3049 4854 6181 7571 8808
1485 3131 4961 6440 7595 8960
1736 3586 4988 6759 7635 9116
1833 3773 5001 6861 7711 9118
1863 3947 5004 6881 8226 9189

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 736859
2nd Prize Rs.7000/- 00569
3rd Prize Rs.3500/-
17271 29528 30066 39777 41670
70821 74901 95359 95427 98540
4th Prize Rs.200/-
2819 5266 5344 5399 5743 7083 7094
8519 9234 9856
5th Prize Rs.100/-
2504 6464 6598 6702 6988 8307 8383
8786 9405 9888
6th Prize Rs.50/-
0187 1779 3601 5009 6958 8154 8687
0305 1816 3624 5141 6966 8213 8885
0333 1831 3732 5318 6971 8220 9261
0420 1861 3867 5328 6973 8251 9318
0426 1906 3940 5474 7244 8342 9383
0439 2016 3999 5561 7419 8377 9410
0680 2382 4031 5614 7497 8380 9713
0772 2401 4052 5950 7498 8415 9728
0853 2443 4147 5988 7507 8449 9769
0885 2640 4234 6216 7817 8487 9816
0912 2761 4266 6489 7818 8503
1035 2817 4518 6563 7843 8505
1374 2931 4560 6581 7870 8510
1394 3119 4647 6735 7986 8647
1695 3481 4669 6859 8109 8684

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:10/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 817304
2nd Prize Rs.7000/- 86439
3rd Prize Rs.3500/-
00164 13462 19297 19662 28624
34534 37054 37978 73102 82860
4th Prize Rs.200/-
5641 5766 5788 5844 6917 7125 7175
7817 8478 9336
5th Prize Rs.100/-
2210 3192 4236 4335 7203 8600 8647
8852 9083 9835
6th Prize Rs.50/-
0029 1278 2680 3648 5549 7694 9136
0187 1285 2797 3929 5563 7821 9298
0321 1355 2806 3941 5812 7872 9395
0325 1389 3020 4059 5825 7964 9543
0362 1416 3036 4133 5852 8258 9563
0458 1448 3092 4190 6105 8272 9594
0516 1646 3151 4412 6155 8324 9622
0731 2058 3266 4417 6364 8447 9644
0813 2074 3295 4508 6442 8494 9848
0909 2125 3344 4778 6600 8519 9922
1093 2138 3394 4786 6887 8676
1179 2312 3459 4800 7123 8970
1216 2417 3501 4827 7172 8996
1238 2421 3582 5049 7204 9081
1275 2530 3630 5291 7272 9093

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 153896
2nd Prize Rs.7000/- 29023
3rd Prize Rs.3500/-
29645 33236 41782 61147 62767
70282 76034 80079 84192 92019
4th Prize Rs.200/-
0343 0745 1771 1815 2243 3228 4285
8082 8710 9943
5th Prize Rs.100/-
0152 0276 0831 1035 2630 6218 6552
7818 7981 9387
6th Prize Rs.50/-
0004 1592 2833 3593 5272 6938 8400
0104 1615 2836 3679 5295 6993 8650
0197 1632 3003 3790 5308 7105 8793
0246 1662 3021 3813 5668 7156 8810
0291 1836 3072 3900 5911 7196 8997
0349 1933 3141 4077 6219 7199 9134
0447 2058 3159 4125 6250 7338 9349
0781 2122 3218 4138 6315 7396 9489
0932 2277 3300 4407 6323 7439 9852
1006 2364 3323 4463 6400 7518 9882
1074 2382 3339 4546 6447 7785
1236 2465 3469 4873 6460 7858
1277 2504 3489 5007 6573 7954
1563 2637 3523 5134 6696 8001
1580 2832 3586 5240 6744 8090

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 987139
2nd Prize Rs.7000/- 38363
3rd Prize Rs.3500/-
06047 35724 41284 50923 63391
67069 73736 81498 90305 95681
4th Prize Rs.200/-
2931 3987 4970 5017 5566 5819 6021
9491 9586 9874
5th Prize Rs.100/-
1662 1703 2585 3405 4618 5611 6206
6895 7864 9725
6th Prize Rs.50/-
0079 1526 3187 4751 6422 7823 9546
0363 1597 3224 4812 6671 7828 9582
0552 1793 3320 5022 6827 7839 9599
0594 1872 3723 5120 7198 7895 9613
0740 1927 3827 5166 7222 8033 9674
0793 2017 3902 5510 7228 8105 9702
0832 2240 4073 5548 7241 8187 9735
0851 2280 4145 5640 7486 8200 9814
0853 2575 4366 5737 7499 8449 9877
0910 2663 4538 5756 7502 8537 9996
1089 2805 4612 5765 7596 8560
1236 2842 4630 6080 7690 9121
1266 2923 4643 6230 7725 9162
1328 2943 4664 6328 7728 9213
1422 3042 4673 6365 7768 9352

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 193446
2nd Prize Rs.7000/- 96437
3rd Prize Rs.3500/-
17288 24034 28107 28484 44025
71651 71787 79740 96653 98149
4th Prize Rs.200/-
0626 1872 2818 3813 4802 5537 6815
7662 8652 9906
5th Prize Rs.100/-
1288 1574 2354 2637 3318 5457 6051
6975 7237 8770
6th Prize Rs.50/-
0015 1510 3420 4527 5909 7156 8885
0019 1708 3608 4536 6047 7158 9131
0154 1980 3739 4580 6054 7208 9277
0278 2006 3757 4634 6063 7224 9313
0355 2196 3771 4711 6124 7247 9346
0405 2225 3810 4728 6176 7499 9366
0477 2296 3866 4826 6281 7513 9397
0540 2597 3894 5271 6336 7688 9525
0704 2629 3898 5511 6342 7925 9542
1095 2705 3996 5533 6384 7960 9998
1118 2814 4002 5547 6387 8115
1123 2866 4089 5740 6439 8131
1152 3018 4189 5753 6602 8319
1242 3382 4366 5805 6765 8426
1503 3389 4493 5907 6985 8521

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:10/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 164713
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
00627 09225 13368 32898 43967
45891 60685 87916 97367 97379
4th Prize Rs.200/-
1104 2302 2928 3329 3366 3774 3996
5793 6510 6549
5th Prize Rs.100/-
0330 2723 6104 6702 6710 7130 8277
8670 9247 9472
6th Prize Rs.50/-
0036 1689 3769 5161 6340 7266 9248
0335 1806 3851 5253 6406 7568 9311
0453 1890 4020 5269 6416 7702 9329
0481 2142 4071 5369 6579 7729 9334
0619 2189 4072 5371 6734 7738 9640
0620 2199 4298 5485 6752 7743 9658
0658 2578 4394 5540 6874 8038 9734
0666 2594 4442 5744 6955 8090 9791
0683 2688 4633 5777 6972 8167 9801
0816 2794 4799 5780 6978 8225 9983
0843 2878 4807 5849 7021 8524
1004 3071 4875 5934 7040 8625
1255 3218 4959 6150 7141 8747
1269 3287 5072 6152 7218 8805
1356 3613 5113 6254 7224 9191

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 86261
3rd Prize Rs.3500/-
00125 27007 28848 33146 42971
48559 52111 73569 74592 74956
4th Prize Rs.200/-
2150 2670 2842 4206 4906 5198 7503
7956 9210 9884
5th Prize Rs.100/-
1303 1781 1792 1980 2702 3451 6643
7063 7954 9924
6th Prize Rs.50/-
0106 1544 3536 4808 6133 7160 8681
0279 1705 3623 4886 6183 7210 8823
0314 1810 3768 4888 6207 7211 8850
0409 1870 3774 4946 6227 7310 8879
0584 1933 3795 5007 6270 7349 8918
0781 1959 3953 5147 6312 7486 9165
0794 2239 4056 5430 6379 7645 9377
0839 2350 4175 5448 6403 7744 9410
0911 2353 4250 5527 6409 7790 9587
1027 2502 4414 5541 6461 7944 9747
1028 2661 4446 5553 6558 8060
1075 2836 4546 5864 6597 8093
1097 2948 4579 5895 6664 8224
1197 2954 4634 5954 6668 8339
1247 3450 4642 6081 6930 8500

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:10/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 523628
2nd Prize Rs.7000/- 73406
3rd Prize Rs.3500/-
00843 13142 13465 27222 34803
46355 73015 78323 79397 83220
4th Prize Rs.200/-
2332 3373 4238 5346 5385 6324 6376
6699 7344 9939
5th Prize Rs.100/-
2513 3098 3597 5743 5986 7229 7409
8117 9823 9969
6th Prize Rs.50/-
0099 1294 2709 4021 5404 7310 9139
0106 1322 2758 4127 5414 7342 9266
0308 1396 2792 4148 5446 7478 9442
0351 1556 2858 4292 5505 7677 9488
0391 1566 2986 4303 5673 7710 9569
0478 1784 3031 4314 5757 8017 9590
0527 1878 3071 4384 5942 8272 9607
0582 2075 3160 4423 5972 8281 9642
0614 2124 3266 4469 6013 8451 9678
0656 2176 3378 4680 6358 8498 9960
0905 2180 3474 5077 6623 8577
0950 2301 3659 5184 6688 8583
0995 2409 3661 5219 7128 8686
1053 2443 3687 5319 7137 9006
1115 2664 3792 5387 7260 9033

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 335909
2nd Prize Rs.7000/- 45318
3rd Prize Rs.3500/-
06528 14896 21635 28478 32164
49733 54608 84397 87329 89188
4th Prize Rs.200/-
0747 1675 4182 5384 5676 6091 6123
6427 9205 9292
5th Prize Rs.100/-
3430 3600 4308 4543 4811 5441 5860
7148 8531 9933
6th Prize Rs.50/-
0246 1475 2886 4508 5535 7558 9141
0416 1656 2904 4720 5638 7599 9166
0477 1830 3447 4728 5722 7649 9171
0621 1879 3570 4797 5808 7796 9315
0704 1935 3613 4876 5834 7871 9651
0733 2106 3784 4882 5991 8200 9714
0776 2159 3884 4897 6074 8284 9844
0831 2194 4098 4985 6335 8302 9965
0866 2301 4101 5124 6339 8545 9966
1041 2392 4147 5137 6350 8605 9995
1079 2469 4260 5305 6367 8615
1161 2473 4267 5385 6447 8620
1229 2533 4307 5402 6482 8683
1357 2763 4468 5497 7041 8705
1366 2878 4495 5507 7247 9066

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:10/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 237938
2nd Prize Rs.7000/- 61713
3rd Prize Rs.3500/-
26338 26415 37550 48462 48987
59379 72604 94282 94666 94972
4th Prize Rs.200/-
0494 2072 3757 3865 3901 4725 5742
6950 7389 9071
5th Prize Rs.100/-
0415 2213 2557 3485 3638 5280 5776
7074 8175 9972
6th Prize Rs.50/-
0047 1644 3405 4590 6095 7756 8969
0167 1738 3482 4901 6259 7811 9092
0253 1810 3501 4986 6364 7842 9161
0267 2091 3609 5131 6397 7861 9369
0435 2394 3648 5154 6541 8007 9387
0486 2443 3669 5174 6710 8021 9389
0634 2688 3849 5208 6794 8103 9445
0678 2877 3869 5428 7012 8277 9746
0731 2882 3950 5617 7155 8416 9900
0941 2908 4290 5634 7171 8441 9946
1093 2944 4306 5637 7213 8569
1122 3021 4325 5809 7390 8636
1428 3142 4359 5946 7718 8695
1496 3198 4411 5949 7730 8815
1628 3330 4529 5973 7745 8875

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 725305
2nd Prize Rs.7000/- 58204
3rd Prize Rs.3500/-
14692 25583 36851 47741 58703
69599 71402 71977 82756 93528
4th Prize Rs.200/-
0163 1863 3304 6284 6735 6922 7633
7716 8213 8988
5th Prize Rs.100/-
0170 1605 2866 3036 3229 4838 4853
5356 7950 8763
6th Prize Rs.50/-
0007 1175 2587 4300 5282 7302 8927
0162 1300 2593 4392 5464 7308 9157
0256 1314 2663 4395 5503 7358 9290
0335 1362 2721 4530 5512 7394 9310
0553 1396 2856 4537 5795 7470 9390
0625 1464 2861 4546 5834 7654 9576
0659 1499 2911 4601 6434 7724 9626
0686 1666 2924 4670 6469 7737 9710
0703 1755 3223 4945 6678 7768 9973
0788 1776 3636 5126 6683 7859 9991
0881 1827 3740 5134 6848 8166
0964 1877 3819 5181 7066 8182
1066 1898 3856 5213 7092 8401
1115 2348 4005 5248 7097 8474
1151 2516 4226 5271 7128 8584

# జనవరిలో అంతర్జాతీయ తెలుగు మహాసభలు



మంగళవారం రాజమహేంద్రవరంలో అంతర్జాతీయ తెలుగు మహాసభల పోస్టర్ విడుదల చేస్తున్న డా. గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు తదతరులు

## ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థలు సంయుక్తంగా నిర్వహణ

## ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై తెలుగు వైభవ ప్రక్రియలు

## రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర

## ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు వెల్లడి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆద్వర్యంలో శ్రీ రాజరాజ నరేంద్రులవారి పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాల నీరాజనంగా వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదీలలో 2వ అంతర్జాతీయ తెలుగు మహాసభలు గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్, టెక్నాలజీ (గైట్) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ మూడు రోజులు ఉదయం గం: 8:30ల నుండి మహాసభలు కొనసాగుతాయని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు కె.వి.వి. సత్యనారాయణరాజు (చైతన్యరాజు), పరిషత్ కార్యదర్శి రెడ్డప్ప ధవేజీలు మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

రాజరాజనరేంద్రుడు పట్టాభిషిక్తుడై వేయ్యేళ్లు పూర్తికావడం, నన్నయ్య తెలుగులో భారత రచన చేయడం నేపథ్యంలో అమ్మభాష తెలుగుభాషా వికాసం కోసం మూడు రోజులు పాటు తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నట్లు చైతన్యరాజు తెలిపారు. ప్రధాన వేదికతో పాటు మరో నాలుగు ఉప వేదికలపై వివిద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రోజుకు 40 వేల మంది చొప్పున మూడు రోజుల్లో సుమారు లక్ష మంది ఈ మహాసభల్లో పాల్గొని తెలుగుభాష పట్ల మమకారాన్ని చాటి చెబుతారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా మహాసభల సాంస్కృతిక, సాహితీ వేదికల నిర్వాహణ జరుగుతుందని తెలిపారు. వెయ్యేళ్ల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహించే అరుదైన అవకాశం మన తరానికి వచ్చినందుకు ఆనందించాలని ఆయన చెబుతూ అందుకే ఈ ఉత్సవాల్లో ప్రతీ ఒక్కరూ పాల్గొనాలని చైతన్యరాజు కోరారు. గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2022లో భీమవరంలో తొలి అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆంధ్ర సారస్వత పరిషత్ నిర్వహించిందని, రెండవ మహాసభలు గైట్‌లో నిర్వహించడానికి చైతన్యరాజు ముందుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఆంధ్ర మేవ జయతే అన్న నినాదంతో తెలుగుభాషలోని సుమారు 25 సాహితీ ప్రక్రియలపై ప్రముఖులతో సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

వేలాదిమంది విద్యార్థులు తెలుగు సంస్కృతి, భారతీయతలపై సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు, జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు, పీఠాధిపతులు, చలనచిత్ర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పత్రికా సంపాధకులు, ప్రచురణ కర్తలు అతిధులుగా రానున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. తెలుగు తీర్థయాత్రకు వచ్చిన అనుబూతి కలిగించేలా ఒక ప్రధాన వేదిక, నాలుగు ఉప వేదికలపై ఆ మూడు రోజులూ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. గ్రంధాలు, ఆయుర్వేద, మిల్లెట్స్, కొండపల్లి, లేపాక్షి, ఏటికొప్పాక కళలు, తెలుగు వైభవం చిత్రప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోది, చిలక జోస్యం చెప్పేవాళ్ల దగ్గరనుండి అన్ని రకాల తెలుగు సంప్రదాయ కళలకు పెద్దపీట వేస్తామని గజల్ శ్రీనివాస్ తెలిపారు. సుమారు 70 దేశాలనుండి ప్రతినిధులు హాజరయే అవకాశం ఉందని, అలాగే రాష్ట్రేతర తెలుగు సంఘాలవారిని కూడా ఆహ్వానిస్తున్నామన్నారు. శ్రీ రాజరాజ నరేంద్రుల వారి పట్టాభిషేక సహస్రాబ్ది సందర్భంగా తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియలతో వేయి కవితలతో వేయి మంది కవులతో సహస్ర కవితా నీరాజనం ఇవ్వనున్నామని నిర్వాహకులు తెలిపారు.

సదస్సులు, కవిసమ్మేళనాలతో కలిపి పాల్గొనేవారు 3 వేల మంది, సాంస్కృతిక కార్యక్రమాలు15 వేల మంది వీక్షించే సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. వివిధ సంస్థానాల ప్రతినిధులను ఆహ్వానించి పూర్ణకుంభ పురస్కారాలతో సత్కరించనున్నట్లు తెలిపారు. జనవరి 2న రాజమహేంద్రవరంలో 25 శకటాలతో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. మొత్తం మీద తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతి ముందే వచ్చిందా అన్నట్లు తెలుగు మహాసభలు సందడి చేయనున్నాయని ఆయన విశ్లేషించారు. త్వరలో తెలుగు మహాసభలు 2024 వెబ్సైట్ కూడా ప్రారంభమవుతుందని గజల్ శ్రీనివాస్ తెలిపారు. రెడ్డప్ప ధవేజీ మాట్లాడుతూ 1943లో నెలకొల్పిన ఆంధ్ర సారస్వత పరిషత్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుభాషా వికాశానికి విశేషంగా కృషి చేసిందని తెలిపారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణా సారస్వత పరిషత్ ఏర్పడడంతో ఆంధ్రప్రదేశ్‌కు సంబందించి గజల్ శ్రీనివాస్ ముందుకొచ్చి ఆంధ్ర సారస్వత పరిషత్ పునరుద్దరించి 2017 నుండి వివిధ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కరోనా సమయంలో జూమ్ ద్వారా కవితల పోటీలు వంటివి నిర్వహించినట్లు తెలిపారు. పరిషత్ ఉపాధ్యక్షులు కడిమెళ్ళ వరప్రసాద్ మాట్లాడుతూ చంటిపిల్లాడి దగ్గరనుంచి మహాకావ్యం రాసే పండితుని వరకు అందరికీ బాషే ముఖ్యమని, బాషే లేకుంటే ఏదీ సాధ్యం కాదన్నారు. రాజరాజనరేంద్రుడు, నన్నయ్యలు లేకుంటే తెలుగుబాష ఇంతగా వృద్ధి చెందేదికాదన్నారు. ఏ భాషకు లేని పద్య ప్రక్రియ తెలుగుభాష సొంతమన్నారు.

తీయనైన, మదురమైన తెలుగుబాషను సుసంపన్నం చేసుకోవడానికి అందరం కృషిచేయా లన్నారు. అనంతరం తెలుగు మహాసభల పోస్టర్లను విడుదల చేసారు.

మహాసభల సమన్వయకర్తలైన ప్రిన్సిపాల్ శర్మ, కేశిరాజు రాంప్రసాద్, బాబూశ్రీ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సిఎం కేసిఆర్ సతీమణి శోభకు శ్రీకాళహస్తీశ్వరుని క్యాలండర్‌ను అందిస్తున్న ఎంఎల్ఎ సతీమణి, కుమార్తె.

# శివయ్యసేవలో కెసిఆర్ సతీమణి

**శ్రీకాళహస్తి,అక్టోబరు 10 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ సతీమణి కల్వ కుంట శోభరావు పూజలు జరిపించుకున్నారు. ఆమెకు ప్రోటోకాల్‌మేరకు ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు ఆదేశాలతో డెప్యూటీ ఇఓ వెంకట సుబ్బయ్య, ఎఇఓలు సతీష్‌మాలిక్, ఏకేధనపాల్‌లు ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల సన్నిధిలో పూజలు చేయించుకున్న ఆమెకు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు, స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు. ఆమెకు ధర్మకర్తల మండలి సభ్యుడు మున్నారాయల్, శాసనసభ్యుడు బియ్యపు మదుసూదనరెడ్డి సతీమణి బియ్యపు వాణి, తనయ బియ్యపు పవిత్రారెడ్డి, కుమారుడు బియ్యపు అకర్షరెడ్డిలు స్వాగతం పలికారు.

ఆమెతో పాటు చంద్రగిరి శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మెన్ మోహిత్‌రెడ్డిలు ఉన్నారు. మంగళవారం ఆలయంలో రద్దీ ఓ మోస్తరుగా ఉంది. రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 3500 కాగా దర్శనం చేసుకున్న వారి సంఖ్య 20వేలు అని ప్రకటించారు.

## ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకోసం

# సిఎం జగన్‌కు ఆహ్వానం

## శ్రీశైలం దసరా ఉత్సవాలకూ రావాలని ఆహ్వానం



ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు సీఎం జగన్‌ను ఆహ్వానిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీకనక దుర్గదేవి దసరా ఉత్సవాలు ఈ నెల 15 నుంచి 23వ తేది వరకు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ శుభాహ్వాన పత్రికను అందజేసారు. తరువాత సీఎం జగన్‌కు దుర్గమ్మ ఆలయ అర్చకులు, వేదపండితులు వేదాశీస్సులు అందించారు. అమ్మవారి ప్రసాదాలను అందజేసారు. ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరవు తానని సిఎం జగన్ వారికి స్పష్టం చేసారు. విజయవాడ పశ్చిమ ఎంఎల్ఏ, మాజీ దేవాదాయ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్, ఆలయపాలకమండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ ఎఎస్పీ సీఎస్ కరికాలవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారా యణ, ఈవో రామారావు ఉపముఖ్యమంత్రిని అను సరించి ఉన్నారు. ఈ కార్యక్రమానికి అనుసరణగా శ్రీశైలంలో శ్రీభ్రమరాంబ మల్లిఖార్జున స్వామివారి ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకు ఉపముఖ్య మంత్రి చేతుల మీదుగా సిఎం జగన్‌కు ఆహ్వాన పత్రికను అందజేసారు. శ్రీశైలం ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీమలో రైల్వే భద్రతా పనులు

## 15 వరకు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 10 ప్రభాతవార్త:** రాయలసీమలోని దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు రైల్వే డివిజన్ తిరుపతి-కాట్పాడి-తిరుపతి సెక్షన్‌లో ప్రస్తుతం యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన రైల్వే ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన భద్రతా, రైళ్ల నిర్వహణ పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే పలు పాసింజర్, మెమో, ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 15వ తేది వరకు రద్దు చేయడంతోపాటు మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుపతి-కాట్పాడి-తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 07659/07582 ప్రత్యేక పాసింజర్ రైళ్లతోపాటు, కాట్పాడి-జోలార్‌పేట-కాట్పాడిల మధ్య తిరిగే నెంబర్ 06417/18 ప్రత్యేక మెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను అక్టోబర్ 15 వరకు రద్దు చేశారు. అలాగే విల్లుపురం-తిరుపతి-విల్లుపురం మధ్య తిరిగే నెంబర్ 16854/53 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈనెల 15వరకు, కాట్పాడి- తిరుపతి-కాట్పాడిల మధ్య పాక్షకంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# బిసిల నోరునొక్కడమే జగన్‌రెడ్డి లక్ష్యమా?

## మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులుపై వరుస కేసులు ఏంటి?

## ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం



**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** బడుగు, బలహీన వర్గాలపై అరాచకాన్ని సృష్టిస్తున్న జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నందుకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుపై అక్రం కేసులు బనాయిస్తున్నారని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస కేసులు నమోదుచేస్తూ వేధింపులకు గురిచేస్తూ జగన్‌రెడ్డి పెత్తందారితనం మరోసారి రుజువుచేసుకున్నారన్నారు.. చంద్రబాబు అక్రమం అరెస్టుపై నిరసన తెలిపినందుకు అక్రమ కేసు పెట్టటం హేయమని పేర్కొన్నారు. అన్ని కేసుల్లోనూ కాలవనే మొదటి నిందితునిగా చేర్చిన పోలీసులు. శాంతియుత నిరసనలపై పోలీసులు కావాలనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను రెండుగంటలపాటు ట్రాఫిక్ జామ్ చేసి మరీ చిందులేసిన వైఎస్సార్సీపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. చట్టం అందరికీ సమానమైనపుడు కేవలం ప్రతిపక్ష నాయకులపై కేసులెందుకు పెడుతున్నారని, ఆదివారం అర్ధరాత్రి రాయదుర్గం ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్న టిడిపి దీక్షాశిబిరాన్ని బలవంతంగా ఖాళీ చేయించారని అన్నారు. ప్రతిపక్ష పార్టీలుఎటువంటి కార్యక్రమానికి పిలుపునిచ్చినా వెంటనే ముందస్తు అరెస్టులు ఇవ్వటం పోలీసులకు పరిపాటిగా మారిందన్నారు. చట్టాన్ని జగన్‌రెడ్డి చుట్టంగావాడుకుంటూ కొంతమంది పోలీసులను వైఎస్సార్సీ ప్రైవేటు సైన్యంగా మార్చుకుని అరాచకానికి నాంది పలుకుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే స్వేచ్ఛలేదని, ఆఖరికి బీసీలు గాలి పీల్చాలన్నా జగన్‌రెడ్డి పర్మిషన్ కావాలంటారేమో? అని వ్యాఖ్యానించారు.. ఇంతటి నిరంకుశత్వ పాలనకు చరమగీతం పాడే తరుణం ఆసన్నమైందన్నారు. జగన్‌రెడ్డి అరాచకాన్ని బడుగు, బలహీనవర్గాలు భరించలేకపోతున్నారని అన్నారు.. 'ఏపీ నీడ్స్ జగన్' కాదు.. 'ఏపీ హేట్స్ జగన్' అని ప్రజలు పిలుపునిస్తున్నారని చెప్పారు.. జగన్‌రెడ్డికి జరగబోవు ఎన్నికల కురుక్షేత్రంలో 'వైఎస్సార్సీ పాలన అంతం ప్రజల పతం'గా సాగనుందని అన్నారు. ఈ అయిదేళ్ల రాష్ట్రంలో ఒక చీకటి అధ్యాయంగా ముగిసిపోనుందని అన్నారు.

# విశాఖలో ఎసిబి దాడులు

## రూ.15 వేలు లంచం డబ్బుతో పట్టుబడిన జాయింట్ సబ్ రిజస్ట్రార్ శ్రీనివాసులు

**విశాఖ-క్రైమ్ - ప్రభాత వార్త:** ఆస్తులు కొనడం కష్టంతో కూడినదైతే, దానిని రిజిస్ట్రేషన్ చేయించుకోవడం గగనంగా మారుతోంది. అసలు రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు వెళ్లాలంటేనే భయమేస్తోంది. ప్రభుత్వం పాదర్శకత అని బాకాలు ఊదుతున్నా స్టాంపులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించడం లేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతికి కేంద్రాలుగా మారాయి. బల్లకింద చేయిపెట్టడం, ఇష్టానుసారంగా దోచుకోవడం.. ఇదే దాదాపు అన్నీ సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో పనిచేస్తున్న కొంత మంది అధికారుల తీరు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలో లంచాలతో విసిగిపోతున్న జనం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో అవినీతి అనకొండలుగా మారుతున్న వారందరిపై దృష్టి పెట్టి పంజా విసురుతున్నారు. తాజాగా విశాఖలో ప్రధాన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు నిర్వహించి లంచం తీసుకొంటుండగా అవినీతి సబ్‌రిజస్ట్రార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖలో ఉన్న జాయింట్ సబ్ రిజస్ట్రార్ కార్యాలయం జాయింట్ సబ్ రిజస్ట్రార్-2 కె.శ్రీనివాసులు ఒరిజనల్ తనఖా దస్తావేజును విడుదల చేయడం కోసం లంచం డిమాండ్ చేస్తున్నట్లు అవినీతినిరోధకశాఖ అధికార్లుకు ఫిర్యాదుఅందింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం 12.55 గంటల ప్రాంతంలో ఎసిబిఅధికార్లు జాయింట్ సబ్ రిజస్ట్రార్ కార్యాలయంలోదాడులు నిర్వహించారు.

ఈ దాడుల్లో జాయింట్ సబ్‌రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులువద్ద ఉన్న పెట్టెలో లెక్కల్లో లేని 15 వేల రూపాయలను గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ పి.వెంకటరావు, అసిస్టెంట్ డాక్యుమెంటర్ రైటర్ ఎస్.లక్ష్మిలు ఇద్దరూ ప్రవేటు వ్యక్తులు. ఈ ఇద్దరి ద్వారా జాయింట్ సబ్‌రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులు 15వేల లంచం తీసుకున్నట్లు ఎసిబి అధికార్లు గుర్తించారు. అనంతరం రసాయన పరీక్ష నిర్వహించి నిర్ధారించారు.

# పేదల జీవితాలను తలకిందులు చేసిన దుర్మార్గపు పాలన

## 600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డు

## ఆ.. రూ.8లక్షల కోట్ల నిధుల లెక్కలు ఎందుకు చెప్పరు?

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా



**అమరావతి, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని అవినీతి కూపంగా మార్చి పేదల జీవితాలను తలకిందులుగా చేసిన జగన్‌రెడ్డి దుర్మార్గపు పాలనను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని, అందుకే ఏపీ జనమంతా 'ఉయ్ హేట్స్ జగన్' అని నినదిస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వర రావు అన్నారు. మంగళవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్‌రెడ్డి, మంత్రులు, వైఎస్సార్సీ నేతలు మొన్నటి వరకు 'నువ్వే మా నమ్మకం జగనన్న' అని అంటే ప్రజలేమో 'మేం నిన్ను నమ్మం జగనన్న' అని అంటున్నారని అన్నారు. ఇపుడు సిఎం, ఆయన పరివారంపై 'ఎపి నీడ్స్ జగన్' అనే కొత్త స్లోగన్ మొదలెడితే.. ఎపి ప్రజలంతా మూకుమ్మడిగా 'ఉయ్ హేట్స్ జగన్' అని అంటున్నారని తెలిపారు.. జగన్‌రెడ్డి డబ్బు పిచ్చితో తమ జీవితాలు తలకిందులుఅయ్యాయని, అతని కక్షలు, కుట్రలతో రాష్ట్రానికి భవిష్యత్తే లేదని ప్రజలు వాపోతున్నారని అన్నారు. వైఎస్సార్సీ జనరల్‌బాడీ సమావేశంలో జగన్‌రెడ్డి చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలే అని అన్నారు.. ప్రజల రాజధాని అమరావతిని నాశనం చేసిన జగన్‌రెడ్డి, నాలుగున్నరేళ్లలో ఒక్క రాజధానిలో కనీసం రోడ్లు కూడ వేయలేని అసమర్థుడు అని అన్నారు. మూడు రాజధానులు కడతారా? ఈ నాలుగున్నరేళ్లలో జగన్ రాష్ట్రంలో ఎక్కడైనా ఒక్క ఇటుకవేసి ఒక్క నిర్మాణం చేపట్టారా? ఒక్క ప్రాజెక్టు పూర్తిచేసి, ఒక్క ఎకరానికైనా నీళ్లిచ్చారా? అని ప్రశ్నించారు. నమ్మి ఒక్కసారి చాన్స్ ఇచ్చిన పాపానికి పేదల జీవితాలను తలకిం దులు చేశారన్నారు.

**600కు పైగా హామీలిచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చని సిఎంగా రికార్డు:**

పాదయాత్రలోగానీ, ఎన్నికల ప్రచారంలో గానీ జగన్‌రెడ్డి ప్రజలకు 600కు పైగా హామీలిచ్చి, అధికారంలోకి రాగానే ఒక్క హామీ కూడ నెరవేర్చని సిఎంగా జగన్ రికార్డులకెక్కారన్నారు. చంద్రబాబు రూ.2వేలు ఇచ్చే పెన్షన్‌ను తాను అధికారంలోకి వస్తే రూ.3వేలు చేస్తానన్న హామీని జగన్‌రెడ్డి నెరవేర్చారా? అని నిలదీశారు.. నాలుగున్నరేళ్లలో రూ.3వేలు ఇవ్వటం చేతకాని అసమర్థుడు అని అన్నారు. వచ్చే జనవరిలో పెంచుతామంటు న్నారు.. రూ.1000 పింఛన్ పెంచటానికి జగన్ రెడ్డికి 5ఏళ్లు పట్టిందన్నారు.. అమ్మఒడి, చేయూత, రైతుభరోసా, కాపునేస్తం అన్నారని, ఆయా పథకాలన్నీ నూటికి నూరుశాతం సమర్థవంతంగా అమలు అవుతున్నాయా? అనిప్రశ్నించారు. అసలైన అర్హులకు న్యాయం చేశానని జగన్ నిరూపించ గలరా?అని ప్రశ్నించారు. తాను చెప్పిన నవర త్నాలు.. అనే పథకాలు 100లో 10శాతం మందికే అమలయ్యాయని తెలిపారు. ఈ విధంగా చెప్పు కుంటూ పోతే జగన్‌రెడ్డి చేసిన మోసాలకు అంతే ఉండదన్నారు.

**నాలుగేళ్లలో రూ.10.50 లక్షల కోట్ల అప్పులు చేసిన జగన్.. రూ.8లక్షల కోట్లకు ఎందుకు లెక్కలు చెప్పరు?**

రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచి, నాలుగేళ్లలో రూ.10.50 లక్షలకోట్ల అప్పులు తెచ్చారని, రూ.2. 35 లక్షల కోట్లు డిబిటి ద్వారా ప్రజలకు ఇచ్చానని గొప్పలు చెబుతున్న సిఎం జగన్ మిగిలిన రూ.8లక్షల కోట్లు ఏమయ్యాయో ఎందుకు చెప్పటం లేదన్నారు.. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ లను ఆదుకోవటానికి వర్గాల వారీగా టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషన్లను మూయిం చేసి, ఆయా వర్గాల ప్రజల నోట్లో మట్టికొట్టార న్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు చెందిన 125కు పైగా పథకాలను రద్దు చేసిన ఏకైక సిఎంగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు.. ఎస్సీ, ఎస్టీ,బీసీ సబ్‌ప్లాన్‌నిధులు రూ.1,14,000 కోట్లను దారిమళ్లించిన ఘనుడు జగన్‌రెడ్డి అన్నారు. ఒక్క సారి సిఎంగా ఉండి ఇంత తక్కువ సమయంలో భారతదేశంలో అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిన ఏకైక వ్యక్తిగా కూడ జగన్‌రెడ్డి రికార్డుల్లో నిలు స్తారన్నారు.

**బస్సుయాత్ర కాదు.. పొర్లు దండాల యాత్ర చేసినా జగన్‌ను ప్రజలు నమ్మరు**

విద్య, వైద్య రంగాలగురించి సిఎం గొప్పలు చెప్పటం మినహా, వాస్తవంలోపరిస్థితి దారుణంగా ఉందన్నారు.. ఆసుపత్రుల్లో మందులు, వైద్య సిబ్బందిని నియమించలేదుగానీ,'జగనన్న సురక్ష'తో ప్రజల్ని ఉద్ధరిస్తానని డబ్బాలు కొడుతున్నారని అన్నారు. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఎక్కడైనా ఎలాంటి కొర్రీలు లేకుండా ఆరోగ్యశ్రీ అమలవుతుం దని సిఎం జగన్ చెప్పగలరా? అని సూటిప్రశ్న వేశారు.

**దళితుల్ని చంపినవాళ్లను అక్కున చేర్చుకునే జగన్‌కు దళితుల గురించి మాట్లాడే వాక్కులేదు:**

దళితుడిని దారుణంగా చంపిన పార్టీ ఎమ్మెల్సీ అనంతబాబుని తన పక్కన కూర్చోబెట్టుకునే జగన్ రెడ్డికి దళితుల గురించి మాట్లాడే హక్కులేదన్నారు. నాలుగున్నరేళ్లలో దళితులే లక్ష్యంగా దాడులు, వేధింపులు, అవమానాలు, హత్యలు, అత్యాచా రాలు జరిపించిన జగన్‌రెడ్డి ఏముఖం పెట్టుకుని వాళ్ల ప్రస్తావనతెస్తున్నారని అన్నారు. తన దుర్మా ర్గపు ప్రభుత్వంలో దగాపడిన ఒక్క దళిత కుటుం బాన్ని అయినా జగన్ ఆదుకున్నారా? అని ప్రశ్నించారు.

**దుర్మార్గాలు, దోపిడీ.. రాజకీయ కక్షతో రాష్ట్రం రావణకాష్టమైంది:**

ఎన్నికలకు ముందు రాష్ట్రంలో సంపూర్ణంగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పిన జగన్, నాలుగున్న రేళ్లలో తన డబ్బు పిచ్చితో కల్తీమద్యం అధిక ధరలకు అమ్మిస్తూ పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నది నిజం కాదా? అనిఅన్నారు. తాళి బొట్లు తెగిన ఆడవాళ్లందరూ జగన్ జే బ్రాండ్ మద్యంతో రోడ్డున పడింది నిజం కాదా? అని అన్నారు. తన డబ్బుపిచ్చితోఇసుకను లూఠీ చేసి నాలుగేళ్లలోరూ.40వేల కోట్లు దోచేసింది నిజం కాదా? అని అన్నారు. 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి రూ.50వేల కోట్లకుపైగా భారాన్ని ప్రజలపై మోపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రం దుర్మార్గాలు, దోపిడీలు, రాజకీయ కక్షతో రావణ కాష్టమైందన్నారు.

# విశాఖ భూములు దోచుకోవడానికే రాజధాని

**బొబ్బిలి, ఆక్టోబరు 10 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్ మోహన రెడ్డి విశాఖ రాజధానిగా చేస్తానని ప్రజలను మభ్యపెడుతూ విశాఖ భూములు దోచుకోవడానికేనా అని మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. మంగళవారం ఇటీవల చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు పెట్టి జైలులో పెడితే మాకు ఎవరు ఎదురు ఉండరని ఇష్టా రాజ్యంగా దోచుకొవచ్చు అని అన్నారు. మొదట దాడితల్లిగుడిలో విశేష పూజలు చేసారు. మసీదులో, ఆర్‌సిఎం చెర్చ్‌లో ప్రార్ధనలు చేసారు. నంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందుచూన్నరన్నారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీశాఖ

సంఖ్య: 527/2015/టిఓ, **వేలం ప్రకటన** తేదీ:03.10.2023

ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల, విశాఖపట్నంనకు చెందిన వివిధ రకములైన స్క్రాప్ మెటీరియల్స్‌లను తేదీ: 19.10.2023, ఉ.11గం.లకు బహిరంగ వేలము వేయబడును. సదరు తేదీన వేలము కాని స్క్రాప్ మెటీరియల్‌ను తదుపరి 26.10.2023, 02.11.2023 తేదీలలో వేలము నిర్వహించబడునని తెలియజేయడమైనది. ఇతర వివరాలను ఈ కార్యాలములో పొందగలరు. ఫోన్: 9440810211.

సం/-. క్యురేటర్, ఇందిరాగాంధీ జంతుప్రదర్శనశాల, విశాఖపట్నం.

DIPR.No. 11197/CL/Advt/1/1/2022-23 తేదీ: 10.10.2023



**సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ & రీసెర్చ్**

ప్లాట్ నం.40, APIIC ఇండస్ట్రియల్ పార్క్, NH-16, IT లేఅవుట్ గంభీరం, ఆనందపురం మండలం, విశాఖపట్నం-531163.

**కాంట్రాక్ట్ స్థానములకు నియామకాలు**

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పరిపాలనా ఆధిపత్యం క్రింద, సొసైటీ ఫర్ అప్లైడ్ మైక్రోవేవ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ & రీసెర్చ్ (SAMEER) ఒక పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ. దాని విశాఖపట్నం కేంద్రానికి, SAMEERకు వివిధ ప్రాజెక్టులకు ప్రాజెక్టు అసిస్టెంట్-B మరియు ప్రాజెక్టు మేనేజిమెంట్ అసిస్టెంట్-C ఉద్యోగానికి నిర్దిష్ట జీతాలపై కాంట్రాక్టు స్థానాలకు అర్హులైన యువ మరియు చురుకైన సమర్థులైన అభ్యర్థులు అవసరమై కోరుతోంది. కాల పరిమితి (3) సంవత్సరాలు ఉంటుంది.

అర్హతా ప్రమాణం, ఇతర వివరాల పూర్తి ప్రకటనకు ఇతర సాధారణ నిబంధనల వగైరాలకు, దరఖాస్తు నమూనా మా వెబ్‌సైట్ **https://sameer.gov.in** నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. దరఖాస్తుకు చివరి తేదీ: 18.10.2023.

CBC 06139/12/0003/2324

వార్త

మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాలమీదనే చెబితే సమాజం నిలబడటం కష్టం.

-బాల్జాక్

# ఏలినవారి నిర్వాకంతో పెరిగిన ధరలు


ఏవరి గోల వారికి ఆనందం అంటారు. నిన్నటివరకు రకరకాల సమస్యలు రాజకీయ వివాదాలు, ఇప్పుడు తాజాగా తెలంగాణతోసహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల నగారా మోగింది. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్‌తోపాటు రాబోయే పార్లమెంటు ఎన్నికలకు దేశవ్యాప్తంగా వ్యూహ ప్రతి వ్యూహాలతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే మరొకపక్క పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు అతలా కుతలమవుతున్నారు. ధరల నియంత్రణ విషయంలో పాలకులు చెప్తున్న మాటలకు, ఆచరణకు పొంతన లేకుండాపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాలను అమలు చేయించే సత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాలనే చిత్తశుద్ధి అధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మాచట్టాన్ని ప్రయోగించడానికి కూడా వెనుకాడడం అంటూ పాలకులు చేస్తున్న ప్రగల్భాలు చూసి సామాన్యులు సైతం ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పుడే కాదు అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రాల్లోనూ అధికారంలో ఏ పార్టీ ఉన్నా ధరలు పెరగడానికి మూలకారణమైన అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం రివాజుగా మారిపోయింది. అయితే ఈ విషయంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. అందులో పనిచేసే అధికారులంటే నల్లబజారు దారులు గడగడలాడిన సందర్భాలున్నాయి. ఇప్పుడా పరిస్థితులు లేవు. ఎలుకలను చూసి పిల్లులు భయపడినట్లు నల్లబజారు వ్యాపారులను చూసి అధికారులే భయపడే దురదృష్టపు పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే పాలకుల అరుపులను పట్టించుకునేవారు లేకుండాపోయారు. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ వ్యాపారులతో మమేకం కావడమే. కొన్ని ప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. లాభసాటిగా ఉండే దాదాపు అన్ని వ్యాపారాల్లోనూ పరోక్షంగానో, ప్రత్యక్షంగానో రాజకీయ నాయకుల ప్రభావంకన్పిస్తున్నది. ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్యక్రమేపీ తగ్గిపోతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే చుక్కానిపెట్టి చూసినా అలాంటివారు దొరక్కపోవచ్చునేమో. డబ్బే సంపాదనగా మారిపోతున్నది. ఎన్నికలు కూడా అలాగే రూపాంతరం చెందుతున్నాయి. ఏ ఎన్నికలు తీసుకున్నా వేలాది కోట్లు ఖర్చుపెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో బడావ్యాపారులతో కొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. ఎన్నికల్లో చందాల రూపంలో అందించడం, ఆ తర్వాత అవి రాబట్టుకోవడం కోసం ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముకోవడం పరిపాటి అయింది. చివరకు ఈ భారమంతా ప్రజలపై పడుతున్న దనేది కాదనలేని వాస్తవం. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా ఈ అక్రమ వ్యాపారుల్లో పెరుగుతుంది. ద్రవ్యోల్బణంకంటే మార్కెట్ మాయాజాలం, కొత్తగావచ్చిన జీఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇవి అవి అనికాదు. ఉప్పు, పప్పు, బియ్యం లాంటివాటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిన్నమొన్నటివరకు ముప్పై రూపాయలు కిలో బియ్యం ఉండగా నేడు యాభైఐదు, అరవై రూపాయలకు చేరుకున్నాయి. వాస్తవంగా తెలంగాణలో గత రెండేళ్లుగా వరిపంట ఊహించనంతగా సాగు పెరిగి దిగుబడులు దాదాపు రెట్టింపు అయ్యాయనే చెప్పొచ్చు. కొనేవారు లేక రైతులుపడ్డ అవస్తలు అన్నీఇన్నీ కావు. ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాల్సి వచ్చింది. అన్నదాతల నుంచి వరిధాన్యం పూర్తిగా మార్కెట్లోకి చేరుకున్న తర్వాత ఇప్పుడు ధరలు పెరిగాయి. ఒక్క వరిపంటే కాదు. ఏ పంటనైనా తీసుకున్నా రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నంతకాలం ఒక వ్యూహం ప్రకారంకొందరు బడా వర్తకులు సిండికేట్‌గా ఏర్పడి ధరలను వారు అనుకున్నట్లుగా నియంత్రించగలుగుతున్నారు. ఇది ప్రతియేడాది జరుగుతున్నదే. ప్రస్తుతం పెసర్ల ధర క్వింటాలుకు ఆరువందలు పలుకుతుంటే రైతుల ఉత్పత్తులు ఎరి గడప దాటిన తర్వాత ఇది నూటయాభై రూపాయలకుపైగా చేరుకుంటుంది. అంతెందుకు మొన్న టమోట ధర కిలో రెండువందల రూపాయల వరకు పలికింది. దీంతో రైతులు పెద్దఎత్తున సాగు చేయడంతో మొన్న కర్నూల్ జిల్లా పత్తికొండలో కిలో యాభైపైసలకు పడిపోయింది. దీంతో రవాణా ఖర్చులు రాక రోడ్లపై ఆ రైతులు టమోటాలను ట్రాక్టర్ల కొద్దీ పారబోశారు. పాలకులు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా దళారులను నియంత్రించలేకపోతున్నారు. అసలు రేట్లు ఎందుకు పెరుగుతున్నాయో? ఎందుకు ఎప్పుడు తగ్గుతున్నాయో? సామాన్యులెవరికి అర్థం కావడం లేదు. వీటిని అదుపు చేయాల్సిన అధికారులెవరో? ఎక్కడ ఉంటారో గ్రామీణులకు తెలియడం లేదు. దీనికి తోడు కేంద్ర పాలకులు ఇష్టానుసారంగా పెంచినపెట్రోలు, డీజిల్ ధరలు కూడా గోరుచుట్టుపై రోకలిపోటుగా తయారవుతున్నాయి. అన్నిరంగాలకంటే వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నది. వ్యాపారులు లాభాల కోసమే వ్యాపారాలు చేస్తున్నారనేది వాస్తవం. కమిషన్‌ల కోసమే దళారులు ఉన్నారనేది కూడా నిజం. అలా వ్యవహరిస్తే వారిని తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ప్రజల ఓట్లతో పదవులెక్కి ప్రజలు కట్టేపన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్ననేతలు, అధికార గణం ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మాటలతో నీ శక్తిని వ్యర్థం చేయక, కార్యరూపంలో సాధించి చూపెట్టు.



స్వామి వివేకానంద

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.



సెనెకా

## ప్రజావాక్కు



### కుల,మతాలతో భ్రష్టుపట్టిన సమాజం!

**మానవత్వానికి** అసలైన చిరునామా కులాలను నెత్తికెక్కించుకోకపోవడం, కులాలు, మతాలు అంతరించినప్పుడే మానవత్వం వికసిస్తుంది. నీది ఏ కులం అని ప్రశ్నించినన్ని రోజులు మన జీవితాలకు నిజమైన వెలుగు ఉండదు అంతా చీకటే. అలనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో కులాల, మతాలకు అతీతంగా ఒకే మాట, ఒకేబాటపై ప్రతిఒక్కరూ ఉద్యమించారు. కాబట్టి మనం మనదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను సమాకూర్చుకోగలిగాం. కానీ నేటి కొంత మంది నాయకులు తమ స్వార్థం కోసం కులాల కుంపట్లను అడ్డం పెట్టుకొని మన ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. కాబట్టి ఇకనైనా మనం వివేకంతో మేల్కొని, పరిణతితో ఆలోచన గావించికులాలు, మతాలు వంటి అనాగరిక పోకడకు చెక్‌పెట్టకపోతే మన బతుకులు కుక్కలు చింపిన విస్తరిలాగా మారుతాయి.

-బి.మధు, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### వేసవిని తలపిస్తున్న ఎండలు

**అక్టోబర్** నెలప్రారంభం నుంచిభిన్నమైన వాతావరణ పరిస్థితులుకనిపిస్తున్నాయి. సాధారణంగా సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురుస్తాయి. అటువంటిది ఉదయం నుంచే ఉష్ణోగ్రతలు పెరిగి వేడి గాలులు తీవ్రత కొనసాగుతుంది. మధ్యాహ్నం, రాత్రి వేళల్లోనూ గాలి వీచకపోవడంతో విపరీతమైన ఉక్కపోతతో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు. వాతావరణ మార్పులతోప్రజల్లో అనారోగ్య సమస్యలు కనిపిస్తున్నాయి. పలువురు జ్వరాలబారిన పడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు అన్నదాతల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. పంటలపై దోమపోటు, రసం పీల్చే పురుగుల తీవ్రత పెరిగేందుకు అవకాశం ఉందని చెబుతున్నారు. గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం వంటివి కూడా ఈ ఉష్ణోగ్రతల్లో మార్పులకు కారణం.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### సామాజిక మాధ్యమాలకు బానిసలు

**ప్రస్తుతం** చాలా మంది యువతతోపాటుగా సామాన్య ప్రజలు కూడా సామాజికమాధ్యమాలకు బాగా అలవాటుపడుతున్నారు. దీనివల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకంటే పదిరెట్లు నష్టాలే ఎక్కువగా ఉంటున్నాయి. మనకి ఏదైనా ఒక విషయం గురించి తెలియకపోతే దానికోసం పుస్తకాల్లో చూసి చదవడం మానేసి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి అని అందులోఉన్న యూట్యూబ్, ఇతర యాప్‌లలో చూసి నేర్చుకుంటున్నారు. ఇలా చేయడం వలన కొన్నిసార్లు వ్యాధి తగ్గినా దానికి సంబంధించిన సైడ్‌ఎఫెక్ట్ రావడం లాంటివి జరుగుతున్నాయి.

- ఎ.శ్రీనివాస శర్మ, హైదరాబాద్

### కొరవడిన నిఘా

**భద్రత** విషయంలో ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం అని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధానరహదారుల్లో ముఖ్యమైనప్రాంతాల్లో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనా వ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైనదృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవిఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గతకాలం నుంచి కొన్నిచోట్ల ఈ కెమెరాలు పనిచేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఏదైనా నేరం జరిగితే దాన్నిరుజువు చేసి నిందితుడికి శిక్షపడేలా చేయడానికి న్యాయస్థానాల్లో సాక్ష్యాలు కచ్చితంగా అవసరం.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### పెరుగుతున్న వైద్యఖర్చులు

**రాష్ట్ర** ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు, పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద, బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-కె.రామారావు, నల్గొండజిల్లా

### విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి

కెజి నుండిపిజి వరకు ఉచితవిద్య అద్దెభవనాల్లో అధ్యాపక కొరతతో, వసతుల లేమితో నడిపిస్తూ విద్యఅందరికీ అందిందన్నట్లు డబ్బా కొట్టుకుంటున్నది. మరోపక్క భవనాలుఉండి, విద్యార్థులు ఉన్న ప్రభుత్వ బడులను అబద్దాలతో, అశాస్త్రీయ కారణాలతో, రేషనలైజేషన్ పేర పాఠశాలలను మూసివేసింది. మిగిలిన పాఠశాలల్లో వసతులులేక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలాంటి సందర్భంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు మార్గాలను అన్వేషించాలి .

-అమృతరాజ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బాలికలతోనే దేశ భవిత నిర్మాణం

*ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవి ష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అంది స్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోష కరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు.*

మిద్దె సురేష్

ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు అన్నాడు ఓ కవి. అవును నిజమే నేడు బాలికలు ఉన్నత చదువులు చదివి ఇంటికి మూలస్తంభంగా నిలబడుతున్నారు. ఒకప్పుడు ఆడపిల్లకు చదువు ఎందుకు అనే వారే ఇప్పుడు ఆడపిల్ల చదువుకుంటే తనకు ఉన్న జ్ఞానాన్ని ఇంట్లో వారికి బోధిస్తుంది. తన ఇల్లును చక్కబెట్టుకుంటుంది. గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్ కల్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారు. దీంతో నేటి తల్లిదండ్రులలో కూడా మార్పు వచ్చింది. బాలురులతో సమానంగా ఉన్నత విద్యను అందిస్తున్నారు. ఈ మధ్యనే మహిళా బిల్లును ప్రవేశపెట్టడం సంతోషకరమైన విషయం. మహిళల సమస్యలపై చట్టసభలలో తమ గళాన్ని వినిపించగలరు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న మనదేశమే కాదు ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి బాలికల రక్షణను దృష్టిలో పెట్టుకుని బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియచేసేందుకు ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ట్, 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్‌గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాడిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి గుర్తించి 2012 అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్యవివాహం, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారి రంగాల్లో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు ప్రతియేటా జరుగుతాయి. స్వయంచాలక ఇంటర్నేషనల్ డే ఆఫ్ ది గర్ల్ చైల్డ్ అనేది ఐక్యరాజ్య సమితిచే ప్రకటించబడిన అంతర్జాతీయ ఆచార దినోత్సవం. దీనిని బాలికల దినోత్సవం, బాలికల అంతర్జాతీయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం అవగాహన పెంచుతుంది. ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అనేక థీమ్‌లలో బాలికలను చేర్చడం కానీ, వారిఅభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడం లేదు. అలాగే వారి సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. వాషింగ్టన్‌లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 62 మిలియన్లకుపైగా బాలికలకు విద్య అందడం లేదని సమాచారం. ప్రపంచవ్యాప్తంగా ఐదు నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు, అదే వయస్సుగల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నలుగురి బాలికల్లో ఒకరికి 18 ఏళ్ల కంటే ముందుగానే వివాహం జరుగుతోంది. 2016 అక్టోబరు 11 ఐక్యరాజ్యసమితి ఉమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మావాట్సన్, బలవంతపు బాల్యవివాహాలను




అంతం చేయాలని ప్రపంచ దేశాల, కుటుంబాలను కోరింది. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియచేయడమే కాకుండా ఆ సమస్యలు పరిష్కారమైనప్పుడు వచ్చే మార్పుల గురించి కూడా అవగాహన పెంచుతుంది. బాలికలను విద్యావంతులను చేసి, బాల్యవివాహాలు తగ్గించి, విద్యను అభ్యసించిన బాలికలకు ఉద్యోగాలు కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ప్లాన్ ఇంటర్నేషనల్ అనేక ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రాజెక్టుగా ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభమైంది. ప్లాన్ ఇంటర్నేషనల్ రూపొందించిన బికాజ్ ఐయామ్ గర్ల్ అనే క్యాంపెయిన్ నుండి అంతర్జాతీయ దినోత్సవ నిర్వహణ, వేడుకల ఆలోచన వచ్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే బాధ్యతపై అవగాహన కల్పిస్తుంది. కెనడాలోని ప్లాన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కెనడియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించి మద్దతుదారుల కూటమిని కోరుతూ అంతర్జాతీయంగా అవగాహన పెంచుతూ చివరికి ఐక్యరాజ్యసమితిని కూడా ఇందులో పాల్గొనాలని కోరింది. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది. కెనడా మహిళా మంత్రి రోనా అంబ్రోస్ ఈ తీర్మానాన్ని స్పాన్సర్ చేసింది. 55వ ఐక్యరాజ్యసమితి కమిషన్‌లో మహిళల స్థితిగతులపై మద్దతుగా మహిళలు, బాలికల ప్రతినిధి బృందం ప్రదర్శనలు చేసింది. 2011 డిసెంబరు 19న ఐక్యరాజ్యసమితి సర్వసభ్యసమావేశంలో 2012, అక్టోబరు 11న తొలి అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఆమోదించే తీర్మానానికి ఓట్లు వేయగా అధికారికంగా బాలికా దినోత్సవం గుర్తించబడిందని తీర్మానం పేర్కొంది. బాలికల సంక్షేమానికి కొన్ని చట్టాలు తీసుకువచ్చారు. 2012లో బాల్యవివాహాన్ని రూపుమాపే చట్టం, 2013లో బాలికల విద్య కోసం నూతనత్వం, 2014లో కౌమార బాలికలను సాధికారపరచడం, హింసను రూపుమాపడం, 2015లో కౌమార బాలికల శక్తివిజన్ ఫర్ 2030, 2016లో బాలికల పురోగతి, లక్ష్యాల పురోగతి బాలికల గణనలు, 2017లో సాధికారిక బాలికలు, సంక్షోభాలకు, 2018లో ఆమెతో ఒక నైపుణ్య బాలికల బృందం, వంటి చట్టాలు ఉన్నాయి. భారతదేశంలోని ముంబైలో జరిగిన కచేరీ వంటి కార్యక్రమాలకు ఐక్యరాజ్యసమితి ఆర్థిక సహాయం అందిస్తుంది. గర్ల్‌గైడ్స్ ఆస్ట్రేలియా వంటి ప్రభుత్వేతర సంస్థలు ఈ దినోత్సవం కోసం జరిగే కార్యక్రమాలకు సహకారం అందిస్తాయి. 2012లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా టీ-షర్టులను పంపిణీ చేశాయి. 1956లో జరిగిన బ్లాక్ సాష్ మార్చ్‌ను 20వేల మంది మహిళలు గుర్తుచేసుకున్నారు. 2013లో లండన్ సౌత్ బ్యాంక్‌లో ఈ దినోత్సవం సందర్భంగా రోజంతా ఒక కార్యక్రమం జరిగింది. ఇందులో బాడీగాసిప్ నిర్మించిన నాటక, సినిమా ప్రదర్శనలు జరిగాయి. ఇది శరీర ఆకృతి, మానసిక ఆరోగ్య సమస్యలపై ప్రచారం చేస్తుంది. వేలాది మంది కార్యకర్తలను, సంస్థలను ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి సేజ్ గర్ల్, ఐట్విక్సీ సంస్థలు ఒక అంతర్జాల వేడుకను కూడా రూపొందించాయి. 2016లో లండన్ వుమెన్ ఆఫ్ ది వరల్డ్ (వావ్) అనే సంస్థ ఒక వేడుకను నిర్వహించింది. ఇందులో 250 మంది లండన్ పాఠశాల బాలికలు, మహిళా ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు. 2016లో యునైటెడ్ స్టేట్స్ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా లింగ అసమానతను రూపుమాపడానికి ఒక ప్రకటన విడుదల చేశాడు. ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు ఇతర దేశాలు చేస్తున్నాయి. గత సంవత్సరం అంతర్జాతీయ బాలికా దినోత్సవం 10వ వార్షికోత్సవాన్ని గుర్తుకు చేసుకున్నాయి. మనదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలను తీసుకురావడం జరిగింది. అదే విధంగా అంతర్జాతీయ సంస్థలు కూడా బాలికల సంరక్షణకు విశేషమైన కృషి చేస్తున్నాయి. ●

# ఎన్ని 'కలలు'.. నిద్రలేని రాత్రులు!

వామన్

బిపి పెంచకు సినిమాలో హీరో చెప్పిన డైలాగు ఇప్పుడు నాయకులకు అక్షరాల వర్తిస్తుందేమో. ఒకవైపు బిఆర్‌ఎస్ ఎన్నికల బరిలోకి అభ్యర్థులను ప్రకటించింది. 119 నియోజకవర్గాలకు గాను 115 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఇంకోవైపు బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తులోనే కాలం వెల్లదీస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం వెలువడడంతో అన్ని పార్టీల అభ్యర్థుల్లో ఒకటే టెన్షన్ మొదలైంది. సమయం లేదు, మిత్రమా చావో రేవో తేల్చుకోవాలని బిజెపి, కాంగ్రెస్ అధిష్టానంపై అభ్యర్థులు టిక్కెట్ కేటాయింపు త్వరగా చేపట్టాలని పట్టుబడుతున్నారు. ఎన్నో కలలు కంటూ టిక్కెట్ వస్తుందా లేదా అని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. ఒకవైపు బిఆర్‌ఎస్ అభ్యర్థులు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో వేగం పెంచుతూ జనంలో ఉండేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తూవచ్చారు. అయితే టిక్కెట్ వచ్చినా గెలుపు సునాయాసం కాదనివారు ఈసారి ఎలాగైనా గెలవాలని వ్యూహరచనలో నిమగ్నమై నిద్రకు దూరమవుతున్నారు. ఇక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభ్యర్థుల జాబితా ఇంకా ప్రకటించకపోవడంతో ఆశావాహులు టిక్కెట్ వస్తుందా లేదా అన్న సందిగ్ధంలో పడడంతో బిపి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. త్వరగా అభ్యర్థులను ప్రకటిస్తే తాము ప్రచారంలోకి దూసుకెళ్లేందుకు సమయం లభిస్తుందని ఆయా పార్టీల అభ్యర్థులుఅనుకుంటున్నా ఇప్పటి నుండే టిక్కెట్లు ప్రకటిస్తే ఆశావాహుల అసంతృప్తి జ్వాలలు తట్టుకునే పరిస్థితి ఉండదని అధిష్టానం యోచిస్తున్నట్లు కనిపిస్తోంది. కొన్ని స్థానాలకు అధిక పోటీ ఉండడమే కారణం. దీంతో ఆయాపార్టీల నుండి టిక్కెట్లు అభ్యర్థిస్తున్న నాయకులను ఇది కలవరపరుస్తోంది. ఒకవైపు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడం నవంబర్ 30న పోలింగ్ నిర్వహించి డిసెంబర్ 3న కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటన అభ్యర్థులను మరింత కలవరానికి గురిచేస్తోంది. త్వరగా టిక్కెట్ కేటాయించకపోతే తాము ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేయడానికి తగినంత సమయం ఉండదని అభ్యర్థులు ఆందోళన పడుతున్నారు. ఆయా పార్టీల నుండి టిక్కెట్ అభ్యర్థులు పర్యటిస్తున్నా తగిన రీతిలో ప్రచారంలో ముందుకెళ్లలేకపోతున్నారు. ప్రచారం చేపట్టినా టిక్కెట్ రాకపోవడంతో చేసిందంతా వ్యర్థమవుతుందనివారు ఆందోళన చెందుతున్నారు. బిఆర్‌ఎస్ అధిష్టానం సంక్షేమ పథకాల్లో వేగం పెంచుతూనే మరోవైపు అభ్యర్థుల జాబితాను ముందస్తుగా ప్రకటించింది. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఒకవైపు సంక్షేమ పథకాల అమలుతోపాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేస్తూ వచ్చారు. పనిలో పనిగా ఓటు వేయాలని, మరోసారి బిఆర్‌ఎస్‌కు ఓటేయాలని అడుగుతూ వచ్చారు. దీంతో ప్రజల్లో ఇతర పార్టీల కంటే బిఆర్‌ఎస్ అభ్యర్థులకు ప్రచారంలో కొంత మైలేజీ వచ్చినట్లే కనిపిస్తోంది. మరోవైపు బిఆర్‌ఎస్ అధిష్టానం త్వరలో మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలను చేర్చి ఇతర పార్టీలకు దీటుగా ప్రచారం చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే తగిన ప్రణాళికలు సైతం రచించినట్లు మంత్రి మాటల్లో స్పష్టమవుతోంది. బిఆర్‌ఎస్ అభ్యర్థులను ప్రకటించడంతో సిట్టింగు, ఆయా స్థానాల్లో ఇదివరకే ప్రకటించిన అభ్యర్థులంతా ప్రచారంలో మునిగిపోయారు. మరోవైపు ఎన్నికల కోడ్ కూడా కూయడంతో తెల్లవారితే ఏ గ్రామానికి వెళ్లాలి. ప్రచారం ఎలా చేయాలనే ఆలోచనలో బిఆర్‌ఎస్ అభ్యర్థులు మునిగిపోయారు. ఈ సమయంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇంకా అభ్యర్థుల జాబితాలో తలమునకలయ్యాయి. దీంతో ఆలస్యం అమృతం విషం అని అభ్యర్థులు భావిస్తున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఉండడంతో ఎంత త్వరగా పార్టీలు టిక్కెట్ కేటాయిస్తే అంత త్వరగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసుకునే వెసులుబాటు కలుగుతుందని, లేకపోతే బిఆర్‌ఎస్‌కే ప్రచారంలో మైలేజీ రావడం ఖాయమని బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థులు కలవరపడుతున్నారు. కాంగ్రెస్‌పార్టీ ఇంకా సర్వేల మీద సర్వేలు చేయిస్తోంది. మరోవైపు ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థుల పోటీని నిలువరించి దీటైన అభ్యర్థిని దింపాలని వడపోతల మీద వడపోత చేపడుతోంది. అయితే ఇప్పటికే సిక్స్‌గ్యారంటీలు, డిక్లరేషన్లతో ప్రజల్లో కాంగ్రెస్ కొంత అనుకూల వాతావరణం నెలకొంది. దీన్నిగుర్తించి అభ్యర్థులను వెంటనే రంగంలోకి దింపితేనే సత్వరం లబ్ధిచేకూరే అవకాశం ఉందని, లేకపోతే పరిస్థితి చేయిదాటిపోతుందని టిక్కెట్‌ఆశిస్తున్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు బిజెపిబండిని అధిష్టానంతప్పించిన తర్వాత రాష్ట్రంలోకాస్త వ్యతిరేకప్రభావం నెలకొంది. దీన్ని పూడ్చాల్సిన సమయంలో ఇంకా అధిష్టానం ప్రకటించకపోవడం కొంత బిఆర్‌ఎస్ అనుకూల వాతావరణాన్ని నెలకొల్పుతోందని ఆపార్టీ అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. ఇటీవలప్రధాని పలు దఫాలుగా అమిత్‌షా రాష్ట్రానికి వచ్చి పలు ప్రకటనలు చేస్తున్నా పార్టీకి తగిన మైలేజీ కానరావడం లేదు. ఈ పరిస్థితుల్లో వెంటనే అభ్యర్థులను ప్రకటించడం ఒక్కటే దారి అని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈసారి బిఎస్పీరాష్ట్రంలో గట్టిపోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఇక నోటిఫికేషన్ వెలువడడంతో జాబితా ప్రకటించేవరకు ఎన్నికల్లో పోటీచేసి గెలవాలని ఎన్నో కలలు కందామన్నా నిద్రలేనిరాత్రులే వారికిమిగులుతున్నాయి. ●

# సందిగ్ధ కూడలిలో అమెరికా ప్రజలు

బి.లలితానంద ప్రసాద్

అగ్రరాజ్యం అన్ని విధాలా అగ్రరాజ్యమే. సానుకూలంగాను, ప్రతికూలంగానూ కూడా. అందుకే ఎవరి కారణాలతో వారికి ఆదేశం పట్ల అపార ఆకర్షణ, వ్యామోహం వగైరాలు. సైద్ధాంతికంగా, పాక్షిక ప్రమాణాలతో అంతగా కాకుండా ఎంతో కొంత వ్యతిరేకత సర్వజన విదితం. ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వనరులనే కాక మానవ వనరులను కూడా గరిష్టస్థాయిలో సద్వినియోగ పరుచుకోవడంలో వారికి గల అసామాన్య శక్తిసామర్థ్యాలు ఇతరులు ఎవరికి లేకుండడం వారి ప్రత్యేకత. ఆర్థికంగా, సాంకేతికంగా, సామాజికంగా, సైనికంగా, రాజకీయంగా, వైజ్ఞానికంగా సంపన్నమైన అమెరికా దేశంలో ప్రజలు అక్కడి పాలన, ప్రభుత్వంలో ఉన్న వారు పాటించే విలువల పట్ల వారి అభిప్రాయాలు, అంచనాలు యావత్తు ప్రపంచానికి ఆసక్తిదాయకంగా ఉండడం సహజం. ప్రపంచానికే నేతృత్వం వహించి ఏకైక ధ్రువంగా వర్ధిల్లాలని తహతహలాడిన ఆ దేశంలో నేతలపట్ల, పార్టీల పట్ల అక్కడి ప్రజల మనోఅభిప్రాయాలు వారి వారి వ్యక్తిత్వాలను వెలుగెత్తి చాటుతాయి. ప్రపంచస్థాయి నేతలు అనబడే వారు ఎలా ఉంటున్నారో, ఎలా ఉండాలో కూడా ఈ అభిప్రాయాల్లో పరోక్షంగా వెల్లడి అవుతున్నాయి. ప్రస్తుతం అమెరికన్లు ఎవరి గురించి ఏమనుకుంటున్నారో తెలియడానికి ఎలాంటి పోలింగ్ అవసరం లేదు. రాజకీయ వ్యవస్థ పట్ల ప్రజాభిప్రాయం అత్యంత అధమ స్థాయికి అక్కడ చేరింది ఇప్పుడు. ఇదే విషయాన్ని 'ఫ్యూ రీసెర్చ్ సెంటర్ సర్వే రుజువు పరుస్తుంది. వారి ప్రకారం అక్కడ కేవలం 10 శాతం మాత్రమే ప్రస్తుత వ్యవస్థ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ఆసక్తిదాయకంగా ఉన్న వారు నాలుగు శాతం మాత్రమే. ఇందుకు విరుద్ధంగా అభిప్రాయం వెలిబుచ్చినవారు ఏకంగా 55శాతం ప్రస్తుత పాలనపట్ల ఆగ్రహంగా ఉన్నారు. 65 శాతం పూర్తి నిరాశాజనకంగా ఉన్నారు. ఈ సర్వే మొదటిదికాదు. చివరిది కాదు. అమెరికన్లు పరిష్కార రహిత పాక్షిక ఘర్షణలతో విసుగెత్తి ఉన్నారు. ప్రవాసులకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ సమస్య దశాబ్దాలుగా పేరుకుని ఉంది. ఎడతెగక నానుతూనే ఉంది. ఇంకో పక్క సుప్రీంకోర్టు అబార్షన్ అంశం తెరపైకి తెచ్చింది. ఒక విధంగా బైడెన్ వీటిని పరిష్కరించగలనని ఎన్నికల్లో గెలిచాడు. చరిత్రకారులు ఆయన వీటిని మరోలా ఎదుర్కొని ఉండాల్సిందని చర్చించగలరు. కానీ స్పష్టంగా తెలియవచ్చేది ఆయన ఈ విభజనని ఆర్థిక అంశాలతో, విదేశీ విధానాలతో ఏమాత్రం తగ్గించలేరనేది స్పష్టం. అమెరికన్లు వీటికి సంబంధించి ఉభయ పక్షాలని తప్పుపడుతున్నారు. 'ఫ్యూ' ప్రకారం 60 శాతం అమెరికన్లు డెమొక్రట్లకు సానుకూలంగా లేరు. అలాగే 61 శాతం రిపబ్లికన్లకు అనుకూలంగా లేరు. ఇటీవల సీప్స్ పోల్లో కనుగొన్న దాని ప్రకారం స్పందించిన వారిలో 54 శాతం డెమొక్రటిక్ కన్నా రిపబ్లికన్లు మెరుగని, వారికి ప్రజాదరణ కలదని



చెప్పగా అదే శాతం రిపబ్లికన్లుకన్నా డెమొక్రటిక్ మెరుగని అభిప్రాయపడ్డారు. వాస్తవానికి అక్కడ మెజార్టీ శాతం మాత్రం రెండు రెండేనని, ఎవరికి ఎవరు తీసిపోరని అభిప్రాయపడటం విశేషం. ఇలా ఇరు పార్టీల పట్ల అక్కడ సానుకూలత లేకుండా ఉండడం ఆశ్చర్యకరం కాదు. ఇది మూడు దశాబ్దాల క్రితం ఆరు శాతం నుండి ఇప్పటి 28 శాతానికి చేరింది. 37 శాతం మంది ఎక్కువ పార్టీలు మంచి ఎంపికకు అవసరం అంటున్నారు. ఈ నేపథ్యంలో మరో పార్టీకి లేక స్వతంత్రులకు అవకాశాలు ఈ రెండు పార్టీలు ఎంతవరకు ఇవ్వగలవు అనేది ప్రశ్నార్థకం. కానీ ఓటర్లు మాత్రం మూడో ప్రత్యామ్నాయం ప్రభావం రాజకీయ వ్యక్తుల స్థితిగతులను మెరుగుపరచడానికి దోహదపడగలవని భావిస్తున్నారు. అయితే అక్కడి మూడింట రెండువంతుల మంది రాబోవు 25 సంవత్సరాల్లో స్వతంత్ర అభ్యర్థులు నెగ్గలేరు అంటున్నారు. కేవలం 26 శాతం మంది దేశీయ సమస్యల పరిష్కారాలకు ఎక్కువ పార్టీలతో సులభ సాధ్యం అంటున్నారు. అదే మోతాదులో అదనపుపార్టీలు సమస్యల్ని మరింత సంక్లిష్టం చేస్తాయనడం గమనించదగినఅంశం. ప్రస్తుత పరిస్థితులను బట్టి అక్కడ మరోసారి ట్రంపు, బైడెన్, మధ్యపోటీ అనివార్యమైతే అది అత్యధికులకు అసంతృప్తిదాయకం. సిబిఎస్ ప్రకారం 64శాతం రిజిస్టర్ ఓటర్లు ఈఎన్నిక ప్రాథమిక ప్రక్రియ లోపభూయిష్టంగా భావిస్తున్నారు. వీటికి సంబంధించి బైడెనుకు పరిమితులు అనేకం. ఆయనకి దేశ అధ్యక్షునికి అవసరమైన మేధో సునిశితత్వం, భౌతిక ఆరోగ్య సామర్థ్యం రెండోసారి అధ్యక్షుడిగా ఉండి బాధ్యతలు నిర్వర్తించగల స్థితిలో లేవు. అక్కడ కేవలం 34 శాతం మంది మాత్రమే ఆయన రెండో తరం పూర్తి చేయగలరు అంటున్నారు. రిపబ్లికన్ల అంచనా ప్రకారమైతే బైడెన్ ఓటు అంటే కమలహారీస్‌కి వేసినట్లు అంటున్నారు. అయితే శ్వేత సౌధానికి తిరిగి ట్రంపు రావడానికి గల పరిమితులు ప్రత్యేకమైనవి. అక్కడ సగం ప్రజలు ఆయన తిరిగి ఎన్నికైతే ఈసారి గతంలో కన్నా మరిన్ని అధ్యక్ష అధికారాలను కైవసం చేసుకుంటారు అంటున్నారు. 75 శాతం మంది అది చాలా ప్రమాదకరం అంటున్నారు. డెమొక్రటిక్ వాదన ప్రకారం ట్రంప్ ఎన్నిక నిరంకుశత్వానికి ఎంపికగా అభివర్ణిస్తున్నారు. అయితే అక్కడ జాతీయ సంస్థల పట్ల ప్రజల సమ్మతి లేక అసమ్మతి రాజకీయపార్టీలకు అతీతంగా భిన్నంగా ఉంటుంది. కేవలం 27 శాతం అమెరికన్లు రాజకీయ వ్యవస్థ బాగానే ఉంది. లేదా కొంత బాగుంది అంటున్నారు. 37 శాతంమంది వీటి భవిష్యత్తుపట్ల విశ్వాసం కలిగిఉన్నారు. అయితే ఫెడరల్ గవర్నమెంట్ పట్లనమ్మకం ఎన్నడూ లేనంతగా అడుక్కు 16శాతానికి పడిపోయింది. అక్కడ కాంగ్రెస్‌పట్ల అసమ్మతి కొత్త కాదు. కానీ అక్కడ సుప్రీంకోర్టు పట్ల 54 శాతం విశ్వసనీయత సన్నగిల్లినట్లు వ్యక్తపరచడం అక్కడి ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతుంది. దాన్ని కొన్ని తీర్పులకు సంబంధించి చట్టబద్ధతకు చెందిన అంశాలు ఎలాఉన్నా కొన్నింటిలో ప్రజాక్షేత్రంలో సందేహాలు రేకెత్తించడం అపార ప్రభావం చూపడం గమనార్హం. రెండు పార్టీలలోను అసమ్మతితో నూతన తరాల తెర తీయడానికి 2028 రావాలి. అందుకు మరో ఐదుసంవత్సరాలు ఆగాలి. అప్పటికైనా అమెరికా అందుకు సన్నద్ధం అవుతుందా? అనేది ప్రశ్న. ●

11-10Pg5exHMNWJQEC:Layout 1 1/1/02 6:51 AM Page 1



# బందీలకు హాని జరిగితే అంతు చూస్తాం

## హమాస్‌ను హెచ్చరించిన ఇజ్రాయెల్

**జెరూసలేం, అక్టోబరు 10:** ఇజ్రాయెల్ నుంచి కిడ్నాప్ చేసి గాజాకు తీసుకువెళ్లిన వారికి ఏమైనా జరిగితే హమాస్ పరిస్థితి మరింత దిగజారుతుందని ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) హెచ్చరికలు జారీచేసింది. ఇజ్రాయెల్ దళాల ప్రతినిధి రిచర్డ్ మాట్లాడుతూ,' బందీలుగా ఉన్నవారిలో ఒక్క వృద్ధురాలికైనా ఒక్క పసికందుకైనా వారు హాని చేస్తే, అది హమాస్ పరిస్థితిని మరింత దిగజారుస్తుంది. ఈ విషయం వారికీ తెలుసు' అని హెచ్చరించారు. అంతేకాకుండా తాము ఎటువంటి హెచ్చరికలు లేకుండా బాంబింగ్ చేయమని వెల్లడించారు. ఐడిఎఫ్ దాడికి ముందు సోషల్ మీడియాలో పోస్టు చేసి లేదా వార్నింగ్ షాట్స్ పేల్చి హెచ్చరికలు జారీ చేస్తుందన్నారు. సామాన్య ప్రజలు కూడా ఆ ప్రదేశాల నుంచి వెళ్లిపోవాలని సూచిస్తామన్నారు. గాజాలోని పౌర, ప్రభుత్వ, సైనిక భవనాలను ఇజ్రాయెల్ దళాలు గుర్తించి దాడి చేస్తున్నాయా? అన్న ప్రశ్నకు ఐడిఎఫ్ ప్రతినిధి స్పందిస్తూ' అక్కడ ప్రజలు ఉండే భవనాల్లోనే ఆయుధాలు ఉంచడంతో పాటు హమాస్ నాయకులు కూడా దాక్కొంటున్నారు' అని రిచర్డ్ వెల్లడించారు. మరోవైపు ఇజ్రాయెల్ దళాలు పూర్తిస్థాయిలో గాజాపై నియంత్రణ సాధించే దిశగా అడుగువేయడంతో హమాస్ హెచ్చరికలు జారీచేసింది. ఆ సంస్థ ప్రతినిధి అబు ఉబైద మాట్లాడుతూ, తాము ఇప్పటి వరకు ఇస్లాం ప్రకారం బందీలను సురక్షితంగా ఉంచామని తెలిపాడు. అయితే ఇజ్రాయెల్ జరిపే ప్రతి ఒక్క బాంబింగ్‌కు ఓ పౌరుడిని హత్య చేస్తామని హెచ్చరించాడు. ఇప్పటికే ఇజ్రాయెల్ దాదాపు 3,00,000 మంది సైన్యాన్ని సమీకరించి హమాస్‌పై దాడి చేసేందుకు సిద్ధం చేస్తోంది. విదేశాల్లో ఉన్న వందల మంది ఇజ్రాయెల్ సైనికులు మాతృభూమికి తిరుగు ప్రయాణమవుతున్నారు. ఇజ్రాయెల్ 35 బెటాలియన్లను గాజా సరిహద్దులకు తరలించింది. భవిష్యత్తులో ఇక్కడ ఆపరేషన్ల కోసం అవసరమైన బేస్‌లు, వసతులు నిర్మిస్తోంది. గాజాలో భారీగా పదాతిదళం పోరాడాల్సి ఉంటుందని ఆ దేశం విశ్వసిస్తోంది.



### గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై దాడులు

గాజాలోని 200 మిలిటెంట్ స్థావరాలపై సోమవారం రాత్రి దాడులు చేశామని ఐడిఎఫ్ (ది ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) ధ్రువీకరించింది. వీటిల్లో మిలిటెంట్ల ఆయుధాలు దాచిన ఓ ప్రార్థన మందిరం, ఒక అపార్ట్‌మెంట్ భవనాన్ని కూడా కూల్చివేసినట్లు పేర్కొంది. దీంతో పాటు పలు సైనిక లక్ష్యాలను కూడా ధ్వంసం చేశామని వెల్లడించింది. దీనికి సంబంధించిన విడియోలను కూడా తమ వెబ్‌సైట్‌లో ఉంచింది. ఇప్పటి వరకు ఇజ్రాయెల్ వాయుసేన జరిపిన దాడులతో గాజా దద్దరిల్లిపోయింది. దాదాపు 790 హౌసింగ్ యూనిట్లు కుప్పకూలగా, దాదాపు 5,330 ఇళ్లు దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితి హ్యూమానిటేరియన్ అఫైర్స్ కార్యాలయం వెల్లడించింది. దీంతో పాటు మూడు తాగునీటి, పారిశుద్ధ్య విభాగ కేంద్రాలు కూడా దెబ్బతిన్నాయని తెలిపింది. దీంతో దాదాపు 4,00,000 మందికి ఈ సేవలు నిలిచిపోయినట్లు వివరించింది. పాలస్తీనా వాసులు గాజా పట్టీ నుంచి వీలైనంత త్వరగా ఈజిప్టు వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ సైన్యం సూచించింది. ఈ మేరకు మంగళవారం ప్రకటన చేసింది.' నాకు తెలిసినంత వరకు రఫా క్రాసింగ్ (గాజా–ఈజిప్టు సరిహద్దు) ఇప్పటికే తెరిచి ఉంది. ఎవరైనా వెళ్లవచ్చు. ఇక్కడి నుంచి వెళ్లిపోమ్మని నేను వారికి చెబుతున్నా' అని ఇజ్రాయెల్ చీఫ్ మిలటరీ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ పేర్కొన్నారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న వారి కుటుంబాలను కలిసి సమాచారం ఇచ్చేందుకు ఇజ్రాయెల్ సైన్యం అధికారులను పంపించింది. దాదాపు 100 కుటుంబాల వద్దకు ఈ అధికారులు వెళ్లి, వారి ఆత్మీయులు గాజాలో హమాస్ వద్ద బందీలుగా ఉన్న విషయాన్ని వెల్లడించారు. కిడ్నాప్‌నకు గురైన వారి సంఖ్య 100-150 మధ్యలో ఉంటుందని భద్రతా దళాలు ఇప్పటికీ అనుమానిస్తున్నాయి.

### ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. నీలం రంగులో అధినేతల భవనాలు

జెరూసలేం, అక్టోబరు 10: హమాస్ ఉగ్రవాదుల దాడితో కల్లోల పరిస్థితులు నెలకొన్న వేళ ఇజ్రాయెల్‌కు అండగా ఉండేందుకు పలు దేశాలు ముందుకొచ్చాయి. హమాస్ నుంచి రక్షించుకునేందుకు ఇజ్రాయెల్ చేసే అన్ని ప్రయత్నాలకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తామని అమెరికా, యూకే, ఫ్రాన్స్, ఇటలీ, జర్మనీ దేశాలు తాజాగా సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. అటు ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం, యూకే ప్రధాని నివాసం సహా పలు చారిత్రక కట్టడాలు, అధికారిక భవనాలపై నీలం, తెలుపు వర్ణాలను ప్రదర్శించాయి. అమెరికాలో వైట్‌హౌస్, న్యూయార్క్‌లోని ది ఎంపైర్ స్టేట్ బిల్డింగ్, బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అధికారిక నివాసమైన 10 డౌనింగ్ స్ట్రీట్, యూకే పార్లమెంట్ ది ప్యాలెస్ ఆఫ్ వెస్ట్‌మినిస్టర్, బ్రస్సెల్స్‌లోని ఐరోపా సమాఖ్య ప్రధాన కార్యాలయం, ఫ్రాన్స్‌లోని ప్రఖ్యాత ఈఫిల్ టవర్, ఆస్ట్రేలియాలోని ప్రముఖ సిడ్నీ ఒపెరా హైస్, బెర్లిన్‌లోని ది బ్రాండెన్‌బర్గ్ గేట్ తదితర చారిత్రక కట్టడాలపై ఇజ్రాయెల్ జెండాలను, ఆ దేశ జెండాలోని నీలం, తెలుపు రంగులను ప్రదర్శించారు.' ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన మారణహోమాన్ని చూసి యావత్ ప్రపంచం దిగ్భ్రాంతికి గురైంది. ఎన్నో కుటుంబాలను వారు చిదిమేశారు. మహిళలు, చిన్నారులపై అకృత్యాలకు పాల్పడ్డారు. హమాస్ ఉగ్ర చర్యలను ఎవరూ సమర్థించరు. వాటిని విశ్వమంతా ఖండించాలి. ఇలాంటి అరాచక దాడుల నుంచి తమ పౌరులను కాపాడుకునేందుకు ఇజ్రాయెల్ చేపట్టే ప్రతి చర్యకు మేం అండగా ఉంటాం' అని ఈ దేశాలు సంఘీభావం ప్రకటించాయి.

### పాలస్తీనాకు సౌదీ మద్దతు.. ఇరాన్‌కు వార్నింగ్

ఇజ్రాయెల్- హమాస్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్‌కు అమెరికా హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు తాను అధ్యక్షుడిగా ఉంటే ఇలాంటి దాడి జరిగేది కాదని మాజీ అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్యానించారు. హమాస్ మిలిటెంట్ల దాడికి ప్రతిగా గాజాపై ఇజ్రాయెల్‌సైన్యం విరుచుకుపడుతోంది. నగరాన్ని అన్నివైపులా దిగ్బంధం చేసిన ఇజ్రాయెల్ హమాస్ స్థావరాలపై దాడులను తీవ్రం చేసిన క్రమంలోనే పలు దేశాలు ఇజ్రాయిల్‌కు అండగా ఉంటామని ప్రకటించాయి. సౌదీ అరేబియా తన మద్దతు తెలిపింది. పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌తో సౌదీ యువరాజు ప్రస్తుత పరిస్థితిపై చర్చించారని సౌదీ జాతీయ మీడియా తెలిపింది. పాలస్తీనాకు



సౌదీ మీడియా తెలిపింది. ఇజ్రాయెల్ -హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో సౌదీ అరేబియా పాలస్తీనా ప్రజలకు తోడుగా ఉంటుంది. గౌరవప్రదమైన జీవితం కోసం చట్టబద్ధమైన హక్కుల కోసం, వారి ఆకాంక్షలను నెరవేర్చుకోడానికి జరిపే పోరాటంలో పాలస్తీనా ప్రజల పక్షాన నిలబతాం" అని సౌదీ యువరాజు పాలస్తీనా అధ్యక్షుడికి స్పష్టం చేసినట్లు సౌదీ జాతీయ మీడియా తెలిపింది. గత నెలలో మహమ్మద్ బిన్ సల్మాన్ మాట్లాడుతూ.. పాలస్తీనా అంశం సౌదీ అరేబియాకు ఎంతో ముఖ్యమని, ఆ సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నట్లు తెలిపారు.

### చనిపోయినట్లు నటించినా.. గుర్తించి చంపేశారు!

జెరూసలేం, అక్టోబరు 10: ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఉగ్రవాదులు పాల్పడిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. గాజా



సరిహద్దులోని కిబ్బుజ్ రీమ్‌వద్ద జరిగిన నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌పై హమాస్ మిలిటెంట్లు విరుచుకుపడి విచ్చలవిడిగా కాల్పులు జరిపిన విషయం విదితమే. ముష్కరులకు భయపడి చెట్లు, పొదల చాటున దాకున్క వారినీ వెతికి మరీ మిలిటెంట్లు కాల్చి చంపారు. ప్రాణాలు కాపాడుకునేందుకు ఓ మహిళ చనిపోయినట్లు నటించినా, ఆమె శ్వాసను గుర్తింరి మరీ ఉగ్రవాదులు ప్రాణం తీశారంటే హమాస్ నరమేధం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ టివి హోస్ట్ మాయన్ ఆడమ్ చెల్లిం మాపల్ ఆడమ్ గత శనివారం తన బాయ్‌ఫ్రెండ్‌తో కలిసి నోవా మ్యూజిక్ ఫెస్టివల్‌కు వెళ్లింది. కాసేపటికే ఆ ప్రాంతాన్ని హమాస్ ఉగ్రవాదులు చుట్టుముట్టడంతో వీరిద్దరూ పారిపోయేందుకు ప్రయత్నించారు. ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితుల్లో ఓ ట్రక్కు కింద దాక్కుని చనిపోయినట్లు నటించారు. అయితే వీరిని ముష్కరులు గుర్తించారు. దగ్గరికొచ్చి చూసి శ్వాస ఉన్నట్లు గుర్తించి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మాపల్ ఆడమ్ ప్రాణాలు కోల్పోగా, ఆమె బాయ్‌ఫ్రెండ్ రోయ్ తీవ్రంగా గాయపడ్డాడు. చనిపోవడానికి ముందు మాపల్ అక్కడి పరిస్థితిని ట్రక్కు కింద నుంచి ఫోటో తీసి తన సోదరికి పంపించింది. ఆ ఫోటోను మాయన్ ఆడమ్ తన ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ జరిగిన దారుణాన్ని వివరించార.' మాపల్ తీసిన చివరి ఫోటో ఇది. ప్రాణాలు కాపాడుకోవడం కోసం కొన్ని గంటల పాటు ఆమె కదలకుండా చనిపోయినట్లు నటించింది. కానీ ఉగ్రవాదులు ఆమెను అతి దారుణంగా చంపేశారు. తన బాయ్‌ఫ్రెండ్ తుపాకీ గాయాలతో ఆమె పక్కన పడిపోయాడు' అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మాపల్ కొంతకాలం పాటు ఇజ్రాయెల్ మిలిటరీలో పనిచేశారు. ఈ మ్యూజిక్ పార్టీ వద్ద హమాస్ జరిపిన దాడిలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఇజ్రాయెల్‌పై మెరుపుదాడికి దిగిన హమాస్ మిలిటెంట్లు దేశంలో మారణహోమం సృష్టించారు. ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబులతో విరుచుకుపడింది. ఇరువైపులా ప్రాణ నష్టం దాదాపు 1600లకు చేరింది.

### నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగేది కాదు: డొనాల్డ్ ట్రంప్

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడులకు బైడెన్ బాధ్యత వహించాలంటూ దుయ్యబట్టారు. తాను అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకున్నట్లు చెప్పారు. న్యూ హాంప్‌షైర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ట్రంప్ ఈ మేరకు మాట్లాడారు. ' అమెరికాకు ఎందరో వస్తుంటారు..పోతుంటారు. ఆ డేటా మన దగ్గర ఉండదు. చాలా కేసుల్లో ఇలా మనదగ్గర ఉండి వెళ్లిన వారే వివిధ దేశాల్లో దాడులు చేస్తుంటారు. ఇజ్రాయెల్‌లోనూ ఇలాంటివారే దాడులకు పాల్పడుతున్నారు. బైడెన్ అమెరికాకు ఏమీ ప్రయోజనం చేకూర్చే పనులు చేయలేదు. నేను అధ్యక్షునిగా ఉంటే, ఇజ్రాయెల్‌పై దాడి జరిగి ఉండేది కాదు'అని ట్రంప్ అన్నారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేస్తున్న హమాస్ దళాలు, పిల్లలను, మహిళలను దారుణంగా హింసిస్తున్నారని ట్రంప్ తెలిపారు. తాను ప్రధానిగా ఉన్న కాలంలో స్థిరమైన శాంతిని నెలకొల్పినట్లు వెల్లడించారు. పెద్దన్నగా మారణోమాలకు అమెరికా అడ్డుకట్ట వేసేదని తెలిపారు.' హమాస్ దాడులు అవమానకరం. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ఇజ్రాయెల్ ఎంతో పోరాడుతోంది. పాపం, అమెరికన్ పన్ను చెల్లింపుదారుల డాలర్లు ఈ దాడులకు నిధులు సమకూర్చాయి. బైడెన్ అడ్మినిస్ట్రేషన్ నుంచి వచ్చిన అనేక నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి. అమెరికా బలహీనమవుతుందని చెప్పడానికి ప్రస్తుత ఘటనలే నిదర్శనం' అని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో మృతుల సంఖ్య దాదాపు 1600కు చేరింది. హమాస్ మిలిటెంట్ల దాడిలో ఇజ్రాయెల్‌లో 700 మందికిపైగా బలయ్యారు. ఇజ్రాయెల్ సైన్యం ఎదురుదాడిలో గాజాలో 500 మందికిపైగా మరణించారు. ఇరువైపులా వేలాది మంది క్షతగాత్రులుగా మారారు. ఇజ్రాయెల్‌లో 130 మందికిపైగా పౌరులను బందీలుగా పట్టుకున్నామని, వారంతా తమ ఆధీనంలో ఉన్నారని హమాస్ ప్రకటించింది.

# శరద్‌పవార్ వర్గం పిటిషన్‌పై 13న సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఆయన మద్దతుదారులైన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలంటూ ఎన్సీపిలోని శరద్ పవార్ వర్గం దాఖలు చేసిన పిటిషన్ ఈ నెల 13న సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. ఈ పిటిషన్ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్, జస్టిస్ జెబిపార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్ర ధర్మాసనం ముందుకు వచ్చింది. శివసేన ఎమ్మెల్యేలకు సంబంధించిన మరో పెండింగ్ పిటిషన్‌తో కలిపి విచారణ జరుపుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు మద్దతిచ్చిన శివసేన ఎమ్మెల్యేల అనర్హత విషయమై నిర్ణీత వ్యవధిలోగా నిర్ణయం తీసుకోవాలని మహారాష్ట్ర స్పీకర్‌కు సెప్టెంబరు 18న సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. అయితే ఇంతవరకు స్పీకర్ చర్యలుమీ తీసుకోలేదు. ఈ రెండు కేసుల్లో తాము ఏమి చేయాలన్నది శుక్రవారం నిర్ణయిస్తామని ధర్మాసనం పేర్కొంది. గుజరాత్ అల్లర్ల (2002) సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం చేసి, ఆమెకుటుంబంలో ఏడుగురి సభ్యులను హతమార్చిన కేసులో 11 మంది దోషుల ముందస్తు విడుదలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు బుధవారానికి వాయిదా వేసింది. ఈ మేరకు సోమవారం జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ రోజే తుది వాదనలు విని విచారణ ముగించే అవకాశం ఉంది. అల్లోపతి ఔషధాలపై వ్యాఖ్యలకు గాను దేశంలోని వివిధ ప్రాంతాల్లో తనపై నమోదైన కేసుల్లో చర్యలను నిలిపివేయాలని కోరుతూ యోగా గురువు రాందేవ్ బాబా వేసిన పిటిషన్‌పై కేంద్రం, బీహార్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల స్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఈ మేరకు సోమవారం నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో సమాధానమివ్వాలని జస్టిస్ ఎ.ఎస్.బోపన్న, జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు కూడా నోటీసు జారీ అయింది.



# జమ్మూలో ఇద్దరు లష్కరే ఉగ్రవాదులు హతం

**శ్రీనగర్, అక్టోబరు 10:** జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్‌లో ఉగ్రవాదులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు లష్కరే తోయిబా ఉగ్రవాదులు హతమయ్యారు. మంగళవారం తెల్లవారుజామున షోపియాన్‌లోని అల్షిపోరా ప్రాంతంలో స్థానిక పోలీసులతో కలిసి భద్రతా దళాలు గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడడంతో ప్రతి దాడిగా జరిపిన కాల్పుల్లో ఇద్దరు టెర్రరిస్టులు చనిపోయారని జమ్మూకశ్మీర్ పోలీసులు ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. మృతులను మోరిఫత్ మక్బూల్, జాజిమ్ ఫరూఖ్ అలియాస్ అబ్రార్‌గా గుర్తించారు. ఇరువురు లష్కరే తొయిబా ఉగ్ర సంస్థకు చెందిన వారని పోలీసులు వెల్లడించారు. అయితే కశ్మీరీ పండిట్ సంజయ్ శర్మ హత్యలో ఈ ఉగ్రవాదుల హస్తం ఉందని పోలీసులు తెలి పారు.

# కేజ్రీవాల్‌కు మరో షాక్.. ఆప్ ఎమ్మెల్యే ఇంట్లో ఇడి దాడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** దేశంలో విడుదలైన వేళ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు షాక్‌లు తగులుతున్నాయి. ఆప్ ఎమ్మెల్యేల అమానతుల్లా ఖాన్ ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)సోదాలపై ఆప్ నేతలు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే ఢిల్లీలో ఆప్ నేతల ఇళ్లపైకేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు కొనసాగుతునే ఉన్నాయి. ఆప్ ఎమ్మెల్యే అమానుతుల్లా ఖాన్ ఇంట్లో ఈడీ తనిఖీలు చేపట్టింది. అమానుల్లా ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్‌గా ఉన్నసమయంలో జరిగిన అక్రమ నియామాకాలకు సంబంధించి సీబీఐ, ఏసీబీ నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తున్నది. ఆప్ ఎమ్మెల్యే మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారనే కోణంలో విచారిస్తున్నది. తెల్లవారు జాము నుంచి ఢిల్లీలోని ఆయన నివాసంలో సోదాలు నిర్వహిస్తున్నది. ఈడీ సోదాలపై ఆప్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌ను ఈడీ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తదనంతరం సంజయ్ సింగ్‌ను కోర్టులో ప్రవేశపెట్టగా.. ఢిల్లీలోని రెవెన్యూ కోర్టు ఆయనకు ఐదు రోజులు ఈడీ కస్టడీని విధించింది. దీంతో, లిక్కర్ స్కాం గురించి సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఇక, ఆప్ నేతల ఇళ్లపై కేంద్ర దర్యాప్తు సంస్థలు సోదాలు చేపట్టిన నేపథ్యంలో కేజ్రీవాల్ సర్కార్‌కు వ్యతిరేకంగా బీజేపీ నేతలు నిరసనలు తెలుపుతున్నారు. కేజ్రీవాల్ వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.



# కొత్త తరాన్ని మరింత ప్రోత్సహిద్దాం

## భవిష్యత్‌లో నూతన స్టార్టప్‌ల ద్వారా సాంకేతిక విప్లవాలు

## ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 దాకా ఇస్రో పరుగులు

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త** ఆర్యభట్ట నుంచి చంద్రయాన్-3 ప్రయోగం దాకా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అంచలంచెలుగా అభివృద్ధి చెందిందని, భవిష్యత్ ప్రయోగాలు ఇంకెంతో ఉత్సాహంగా సరికొత్త సాంకేతిక వ్యవస్థలను ఆవిష్కరించనున్నాయని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి విశ్రాంత కార్యదర్శి డాక్టర్ టి.రామస్వామి పేర్కొన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలతో పాటు విద్యా రంగంలోనూ ఎన్నో మార్పులు తీసుకొచ్చిన పద్మభూషణ్ అవార్డు గ్రహీత రామస్వామి మంగళవారం సాయంత్రం షార్‌లోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023 ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అంతరిక్ష రంగంలో ఒక విశ్వగురులా ఇస్రో అభివృద్ధి సాధిస్తోందని, దీన్ని ఇంకా నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నూతన స్టార్టప్‌ల ద్వారా అంతరిక్ష రంగంతో పాటు వివిధ రంగాల అభివృద్ధి ఎంతో దూరంలో లేదన్నారు. భారత్ ఇప్పటిదాకా సాధించిన వివిధ రంగాల అభివృద్ధి గురించి ఆయన వివరణాత్మకంగా చెప్పారు. అందుకు కారకులైన, ప్రపంచానికి ఆదర్శనీయులైన మేధావుల గురించి కూడా రామస్వామి పేర్కొన్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ తన ప్రసంగంలో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను మూడు రాష్ట్రాల్లో విజయవంతంగా నిర్వహించిన వివిధ కమిటీల నిర్వాహకులను అభినందించారు. షార్‌తో పాటు వివిధ ప్రాంతాల్లో ఇస్రోపై నిర్వహించిన వివిధ అంశాల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశామని చెప్పారు. శ్రీహరికోటలో ప్రతిభావంతులైన విద్యార్థులకు కూడా ఈ సందర్భంగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.



**ఆకట్టుకున్న సౌండింగ్ రాకెట్ ప్రయోగం:** అంతరిక్ష వారోత్సవాల ముగింపురోజు శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి ఆర్‌హెచ్ 200 మినీ రాకెట్‌ను ప్రయోగించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బడిపిల్లలు ఈ ప్రయోగాన్ని ఆసక్తిగా తిలకించి కేరింతలు కొట్టారు. షార్ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా జరిగిన అంతరిక్ష వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల్లో ఇస్రో ప్రదర్శనలు తిలకించిన వారి వివరాలను షార్ యాజమాన్యం ప్రకటించింది. మొత్తం ఒక లక్షా 50వేల 512 మంది తమ రాకెట్ నమూనాలు, ఉపగ్రహ నమూనాలను తిలకించినట్లు పేర్కొన్నారు. ఏపీలోని రాజమండ్రిలో 29 వేల 300 మంది, కర్నూలులో 20వేల 743 మంది, వైజాగ్‌లో 22వేల 700 మంది, తమిళ నాడులోని తిరుచ్చిలో 10వేల 902 మంది, కోయంబత్తూరులో 15 వేల మంది, విల్లుపురంలో 24వేల 864 మంది, ఒరిస్సాలోని పూరీలో 15వేల 300 మంది, శ్రీహరికోటతో పాటు తిరుపతిలో 11వేల 700 మంది తమ ప్రదర్శనలు ఈ సారి ఆసక్తిగా తిలకించినట్లు చెప్పారు. మొత్తం 35 వేల 453 మంది విద్యార్థులు ఈ కేంద్రాలలో వివిధ పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ ఎ.సయ్యద్ హమీద్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్, డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, స్థానిక కార్యక్రమాల సబ్ కమిటీ ఛైర్మన్ ఎస్.శంభుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డికె శివకుమార్ శాశ్వతంగా తీహార్ జైలుకే! హెచ్ డి సంచలన వ్యాఖ్యలు

**బెంగళూరు, అక్టోబరు 10:** కర్ణాటక డిసిఎం డికె శివకుమార్ తీహార్ జైలుకు వెళ్లి వచ్చారని, ఆయన శాశ్వతంగా తీహార్‌కు తిరిగి వెళ్లినా ఆశ్చర్యపోనక్కర్లేదని కర్ణాటక మాజీ ముఖ్య మంత్రి హెచ్‌డి కుమార స్వామి సంచలన వ్యాఖ్యలు చేశారు. కుమార స్వామి వ్యాఖ్యలను ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్ తప్పుబట్టారు. బెంగళూరులో మీడియాతో మాట్లాడిన డికె శివకుమార్ కుమారన్న (కుమారస్వామి) గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ఆయన మాటలతోనే చెప్పారని డిసిఎం డికె శివకుమార్ వ్యంగంగా అన్నారు. కుమారస్వామి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నా మీద, నా సోదరి, సోదరుడిపైనా, నా భార్యపైనా కేసులు పెట్టారని డికె శివకుమార్ గుర్తుచేశారు. తర్వాత ఇప్పుడు కుమారస్వామి ఏం చేయాలో చెప్పాడు. ఇక ఈ విషయం గురించి తర్వాత మాట్లాడు కుందాం అన్నారు. కాంగ్రెస్, జెడిఎస్‌ల సంకీర్ణ ప్రభుత్వం పతనానికి డికె శివకుమార్ కారణ మని కుమార స్వామి చేసిన ఆరోపణలపై డికె శివకుమార్ మండిపడ్డారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో కుప్పకూలిపోతుందని చెప్పిన కుమారస్వామి వ్యాఖ్య లపైన డికె శివకుమార్ స్పందించారు. కుమారస్వామి చాలా పెద్ద వ్యక్తి. ఆయన జాతకాలు బాగా చెబుతారని, మా ప్రభుత్వం ఎలా కూలి పోతుంది అని ఆయన ఎలా చెప్పారు అని పూర్తి సమా చారం తెలుసుకుని మాట్లాడుతానని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ అన్నారు. బెంగళూరు నగరంలో 5వేల చదరపు అడుగుల భవనం ఉన్న యజ మానులు బిబిఎంపికి 2వేల చదరపు అడుగుల కట్టడం ఉన్న ట్లు తప్పుడు లెక్కలు చూపించి ఆస్తి పన్ను ఎగవేస్తున్నారని, అలాంటి అక్రమాలు అరికట్టి అన్ని సక్రమంగా ఉండేటట్లు చూస్తామని డికె శివకుమార్ అన్నారు. అక్రమ కట్టడాలతో పాటు కరెంట్ బిల్లులు కూడా ఇలాగే ఉన్నాయని, వాటి సమాచారం సేకరించాలని సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీచేశామని డికె శివకుమార్ వివరించారు.



# ఆంగ్ల భాష విశ్వవ్యాప్త ఉపాధికి మార్గం: కేరళ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు10, ప్రభాతవార్త: ఆంగ్ల భాషపై పట్టు సాధిస్తే విశ్వవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని యూనివర్సిటీ ఆఫ్ కేరళ ఇంగ్లీష్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని బాలమోహన్ దాస్ సెమినార్ హాల్‌లో మంగళ వారంరో నేటి ఆధునిక ఆంగ్ల భాష ప్రధాన్యత - ప్రపంచ ఔచిత్యం' అనే అంశంపై ఉపన్యాస కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కీలకో పన్యాసకులుగా పాల్గొన్న ప్రొఫెసర్ శ్యామలా శశిధరన్ మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్ళినా ఆంగ్లభాషకు ఉన్న ప్రధాన్యత కనిపిస్తుందన్నారు. సాధారణ ప్రజలతోపాటు, పేద కుటుంబాలలో కూడా ఆంగ్ల భాషపై ఆసక్తి పెరిగిందని పేర్కొన్నారు. మనదేశంలోని నాగాలాండ్ రాష్ట్రం ఆంగ్లభాషను మొదటి భాషగా అమలుచేస్తుం దన్నారు. ఆంగ్ల భాషతో ప్రతి ఒక్కరి జీవితంలో మార్పులు వస్తాయ న్నారు. నేటితోపోలిస్తే అవి చాలా వరకు మెరుగ్గా ఉంటాయన్నారు. ఎందుకంటే ప్రతి అంశంలో ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరుగుతుందని వివరించారు. ఉదాహరణకు ప్రతి ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ఆంగ్ల భాషతో ముడిపడి ఉందన్నారు. ట్రేడ్ అండ్ కామర్స్, సోషల్‌మీడియా ఇలా నేడు ప్రతీఒక్కరు ఉపయోగించే భాషగా ఆంగ్లభాష అవతరించిం దన్నారు. ఇదిలా ఉంటే మాతృభాషను కాదని ఆంగ్లభాషకు ప్రాధాన్యత ఇస్తుండటంపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. మాతృ భాషకు ఎటువంటి డోకా ఉండదని ఎందుకంటే పుట్టినప్పటి నుంచి ఊహ వచ్చేంత వరకు మాతృభాష జీవితంతో ముడిపడి ఉంటుందన్నారు.



ప్రొఫెసర్ శ్యామలా శశిధర్‌ని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్

# దసరా మహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం



గుడిలో వెలసిన ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది.ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్ధం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఇప్పటికే పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో విద్యుత్ దీపాల తోరణాలతో ముస్తాబులు ప్రారంభించారు.ఇక కనకాచలంపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు తొమ్మిదిరోజుల పాటు నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు. దేవస్థానం సారధ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు.కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు.ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది.పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

**ధర్మకర్తల మండలి సౌజన్యంతో:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధర్మకర్తల మండలి, అధికారుల పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఆలయ ఇఓ ,ధర్మకర్తల మండలి, సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే దసరా సంబరాల నిర్వహణకు సంబంధించి ఆలయాధికారులు, ధర్మకర్తల మండలి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో చర్చించారు.ప్రణాళిక రూపొందించారు.భారీ ఎత్తున ఉత్సవాల నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు.ఆదివారం నుంచి ఉత్సవాలకు కనకాచలాన్ని ముస్తాబు చేసారు. మహిళా భక్తులకు అనుకూలంగా వేదికను రూపొందించారు. కొండపైకి వెళ్లు రెండు దారుల్లో విద్యుత్ దీపాలంకరణలో ముస్తాబు చేసారు.ముత్యాలమ్మగుడివీధి, పిట్టల వారి సందు నుంచి పెద్ద పెద్ద అమ్మవార్లను తీర్చి దిద్దారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న దేవాలయాల్లో నవరాత్రి మహోత్సవాల్ని భక్తుల భాగస్వామ్యంతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నవరాత్రి మహోత్సవాలను కనకాచలంపై, ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మలు నిల్చు స్థలంతో పాటు ఆలయంలో నిర్వహించబడుతుందన్నారు. అలాగే ఆలయంలోని అమ్మవారికి నిర్వహించబడుతుందన్నారు. ఈ సారి ఉత్సవాలను ఈ నెల 15 నుంచి 23 వరకు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అమ్మవారి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో సోమవారం ఆశ్వయుజ వృద్ధ పాఢ్యమి నవరాత్రి ప్రారంభమౌతుందన్నారు. 15న ఆదివారం రాజరాజేశ్వరి దేవి అలంకారం, 16 సోమవారం మీనాక్షి, 17 మంగళవారం వైష్ణవీదేవి అలంకారం 18 బుధవారం మహాలక్ష్మి అలంకారం,19 గురువారం అన్నపూర్ణాదేవి ఆలంకారం,20న కాత్యాయిని దేవి,లలిత త్రిపురాసుందరి దేవి ఆలంకారం,21 న అష్టమి పూజలు శ్రీ సరస్వతి దేవి,22 న నవమి పూజలు దుర్గాదేవి, అలంకారం, 23 సోమవారం దశమి, మహిషాసుర మర్ధిని అలంకారం నిర్వహించబడుతుందని ఆలలయ ఇఓ కెవి సాగర్‌బాబు పేర్కొన్నారు.

# పునఃసమీక్ష ..అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే

## లాలూచీ, కేసుల మాఫీకోసం సిఎం జగన్ తాపత్రయం

### - కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులకోసం పోరాటం - రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతుసంఘాలతో రౌండ్‌టేబుల్ సమావేశం

### - టిడిపి వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశంలో పార్టీ నేతలు

**అమరావతి, అక్టోబర్10, ప్రభాతవార్త ప్రతినిధి:** లాలూచీ, కేసుల మాఫీకోసం రాష్ట్రప్రయోజనాలను సిఎం జగన్‌రెడ్డి తాకట్టు పెడుతున్నారని రాష్ట్ర తెలుగురైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు.. కృష్ణా జలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంఎడారిగా మారిపోతుందని పేర్కొన్నారు. కృష్ణా జలాల పున:పరిశీలనపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారం కట్టబెట్టటంపై తెదేపా జాతీయ కార్యాలయంలో మంగళవారం వ్యవసాయ స్టీరింగ్‌కమిటీ సమావేశం నిర్వహించారు.. 25 మందికి 25 మంది ఎంపిలను ఇస్తే విభజన హామీలను నెరవేర్చటంతో పాటు ప్రత్యేక హోదా సాధిస్తామని జగన్‌రెడ్డి ప్రగల్భాలు పలికారని, నేడు 31 మంది ఎంపిలున్నా లాలూచీ, కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నారని స్టీరింగ్ కమిటీ సభ్యులు మండిపడ్డారు.. రాష్ట్రానికి మేలు చేయకపోగా, మరింత నష్టం చేకూరుస్తున్నారని సభ్యులు మండిపడ్డారు.. తెలంగాణలోఆస్తులు కాపాడుకోవటం కోసం లాలూచీ పడుతున్నారని అన్నారు..పోలవరం సహా ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలోజగన్‌రెడ్డి వైఫల్యాలను చంద్రబాబు ఎండగట్టటం వల్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. నేడు సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం జరుగుతోందని, కృష్ణాజలాల్లో హక్కులు కోల్పోతే రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ఆయుకట్టు ప్రమాదంలో పడుతుందని అన్నారు. మిగులు జలాలపై అధికారం దిగువ రాష్ట్రాలకే ఉంటుందని అన్నారు. దీన్ని పున:సమీక్ష చేయటం అంటే రాష్ట్ర ప్రయోజనాలను కాలరాయటమే అన్నారు. కనీసం మంచినీరు కూడా లభించని పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. జగన్‌రెడ్డి కనీస అవసరాలను కూడ తాకట్టుపెడుతున్నారని అన్నారు.. రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డ అన్నారు. ఇప్పటికే వర్షాభావంతో కరువు తాండవిస్తోందని,దాదాపు 30లక్షల ఎకరాల్లో విత్తనం పడలేదన్నారు.. ఇపుడు నీటి హక్కులను కాపాడటంలో కూడ విఫలమయ్యారన్నారు. ఈ నేపథ్యంలోకృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులు కాపాడటం కోసం టిడిపి పోరాటం చేస్తుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగ నిపుణులు, మేధావులు, రాజకీయపార్టీలు, రైతు సంఘాలతోరౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించటంతోపాటు ఆయా జిల్లాల్లో రైతులు, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ బహిరంగ సభల ఏర్పాటు, కరపత్రాలు పంపిణీ చేయటం జరుగుతుందన్నారు.. దీనిపై భవిష్యత్ కార్యాచరణను త్వరలోనే ప్రకటిస్తామని స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ల నరేంద్రకుమార్, కోన రవికుమార్, బోడె ప్రసాద్, యరపతినేని శ్రీనివాసరావు, బీసి జనార్ధన్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యార్లడ్డ వెంకట్రావు, మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఎస్ రామకృష్ణ, అక్తర్ చాంద్‌బాషా, గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు 21కోట్లు టోకరా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కాకినాడ కార్తికేయ బిల్డింగ్ సొసైటీ ఖాతాదారులకు రూ.21కోట్లు టోకరా చేయడంతో మంగళవారం కాకినాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద బాధితులు ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ మేనేజర్ హుస్సేన్, భార్య మాజీ డైరెక్టర్ అంజుమ్ సులానా ఇద్దరినీ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ బ్యాంకుకు చెందిన 356 ఖాతాదారుల 21 కోట్ల 58 లక్షల రూపాయలు మాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అధ్వాన్నంగా ఉన్న రోడ్లన్నీ పూర్తి చేసి బస్సు యాత్ర చేయండి

## మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ - సూదికొండ, జగన్నాథపురం వరకు పాదయాత్ర



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అద్వాన్నంగా ఉన్న రోడ్లను బాగుచేసే వరకు జగన్మోహనరెడ్డికి బస్సు యాత్ర చేపట్టే అర్హత లేదని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. రోడ్లు గుంతలు పడి ప్రజలు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నా ముఖ్యమంత్రికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రోడ్లు వేసిన తర్వాతే బస్సు యాత్ర చేపట్టాలన్నారు. తెదేపా నాయకులతో కలిసి మంగళవారం అద్వాన్నంగా ఉన్న సూదికొండ జగన్నాథపురం వరకు తెలుగుదేశం పార్టీ జెండాలు పట్టుకుని పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శాంక్షన్ అయినా నిధులు ఖర్చు పెట్టి రోడ్లు వేయలని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని రోడ్లుకు ఇరువైపులా నీడనిచ్చే చెట్లు నరికేసి అమ్ముకుని సొమ్ములు చేసుకున్నారని ఆరోపించారు. పెద్దాపురం గుర్రాల సెంటర్ నుండి కాట్రావులపల్లి వరకు, మల్లిశాల నుండి గోకవరం వరకు 14 కోట్ల రూపాయలతో గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి ఎనిమిది కోట్ల రూపాయలు పనులు పూర్తి చేస్తే నాలుగు కోట్ల రూపాయలు కాంట్రాక్టర్‌కి బిల్లులు చెల్లించిన కారణంగా పనులు ఆగిపోయాయి. నిధులు ఉండి ఖర్చుపెట్టి రోడ్లు వేయకుండా అద్వాన్నంగా తయారు చేసినందుకు నిరసన తెలియజేస్తున్నట్లు నెహ్రూ తెలిపారు. రోడ్లపై ఏర్పడిన గుంతల్లో ఒక తట్ట మట్టి కూడా వెయ్యలేదని ఆ పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ ముఖ్యమంత్రి బస్సు యాత్ర చేస్తాను అని ప్రకటించడం విడ్డూరంగా ఉందని రాష్ట్రంలో రోడ్లు బాగోక అవస్థలు పడుతుంటే ఇన్నాళ్లూ గాల్లో తిరిగిన ఈ ముఖ్యమంత్రి ఎన్నికలు వస్తున్న సందర్భంలో ప్రజలపై కపట ప్రేమ వలకబోస్తూ బస్సు యాత్ర చేస్తున్నానని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్లకు ప్యాచ్ వర్క్ చేసి వెంటనే రోడ్లు పూర్తి చేయాలని లేదంటే వివిధ రూపాల్లో ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్ అప్పలరాజు, అడపా భరత్‌బాబు, మంగ రౌతు రామకృష్ణ, మారిశెట్టి భద్రం, పాలూరి బోసుబాబు, ఉంగరాల రాము, యర్రంశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రలేఖనంలో ప్రతిభ చాటిన విద్యార్ధిని నీహారిక



రాష్ట్రస్థాయి పురస్కారాన్ని అందుకుంటున్న దృశ్యం

**రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న తోలాటి నిహారిక రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీల్లో టాప్ 10 నిలిచి ప్రతిభ చాటింది, వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 8తేదీన అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్‌లో క్రియేటివ్ ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపక అద్యక్షులు ఆకొండి అంజి ఆద్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ి వందే వేదభారతయి అనే అంశంపై చిత్రలేఖనంలో ప్రత్యేకత పొందింది. నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ నంద్యాల మనువిహార్, చిత్రకారుడు యం.రాంబాబు చేతులు మీదుగా ప్రసంశాపత్రం, షీల్డ్‌ను నిహారిక అందుకుంది. ఈసందర్భంగా రాజవొమ్మంగి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం.డి.వి.గోపాలకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్ధిని నిహారిక, డ్రాయింగ్ ఉపాద్యాయులు మిరియాల కొండబాబును చైర్మన్ చింతలపూడి వీరబాబు, ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో సిహెచ్.శివకృష్ణ, సిహెచ్.వి.వి మూర్తి, ఎస్.అప్పారావు, జి.సూర్యనారాయణ, వి.పాల్‌బాబు, ఉదయ్, విఘ్నేశ్వరరావు, నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, ఆర్.వెంకటరమణ, వి.రాజమ్మ, కె.జయలక్ష్మి, గంగాభవాని, ఏసుకుమారి, జ్యోతి, శాంతిప్రియ, కె.అప్పారావు, నూకరాజు, విద్యార్ధులు పాల్గొని అభినందనలు తెలిపారు.

# కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచ్ మేట్ల ఆర్థిక సాయం

## - సాయం అందించిన సహచర బ్యాచిమేట్లకు ఎస్పీ అభినందన



బాధిత కానిస్టేబుల్‌కు రూ.2.13 లక్షల నగదు అందజేస్తున్న జిల్లా ఎస్పీ

**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం డిటిసిలో పని చేస్తున్న కానిస్టేబుల్ ఎన్.రవికుమార్ (పిసి నెంబర్ 3144)కు కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం సహచర బ్యాచిమేట్లు ఆర్థిక సాయం అందించారు. జిల్లా ఎస్పీ శ్రీకెకెఎన్ అన్బురాజన్ ఐపిఎస్ చేతుల మీదుగా బ్యాచిమేట్లు, డీసీఆర్బి, రాయదుర్గంరూరల్, కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం రూరల్ సిఐలు విశ్వనాథచౌదరి, యుగంధర్, తేజోమూర్తి, శ్రీనివాసులాధ్వర్యంలో సమీకరించిన మొత్తం రూ.2.13 లక్షల నగదును ఈ రోజు అందజేశారు. ఇది వరకే ఆర్డిటి వారు జిల్లా ఎస్పీ సూచనలతో సదరు కానిస్టేబుల్ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కోసం రూ.6 లక్షలు అందజేశారు. మానవత్వంతో సదరు మొత్తాన్ని అందజేసిన, ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంఛో ఫెర్రర్‌కి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా రూ.2.13 లక్షల సాయం అందించిన సహచర బ్యాచిమేట్లను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి, డిసిఆర్‌బి సిఐ విశ్వనాథ్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుదాకర్‌రెడ్డి, గాండ్ల హరినాథ్, సహచర కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం

## టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం



టిటిడి, సింఘానియా గ్రూప్ మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న దృశ్యం

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** నవీ ముంబైలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మంగళవారం తిరుమలలోని సింఘానియా గ్రూప్‌తో టిటిడి ఎంఒయూ కుదుర్చుకుంది. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టిటిడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, రేమండ్ గ్రూప్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ హరి సింఘానియా సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ ముంబాయి ఉల్వే ప్రాంతంలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల భూమిలో రూ. 70 కోట్లతో శ్రీ వారి ఆలయాన్ని నిర్మించేందుకు దాత ముందుకు వచ్చారని తెలిపారు. ఈ ఆలయ నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించి ఏడాది కాలంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఈ నాగేశ్వర రావు, శ్రీ వారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, డిప్యూటీ ఈవో (డోనర్ సెల్) సెల్వం తదితరులు పాల్గొన్నారు.

# మా బాధలు తొలగించి ప్రశాంతత ప్రసాదించు: షణ్ముఖి ముత్యాలమ్మకు భక్తుల ప్రత్యేక పూజలు, అభిషేకాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది.ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది.స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు.మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలంలో వెలసిన చెంగల్వరాయస్వామి,తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది,స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించారు.మాబాధలు తొలగించి మమ్ములను చల్లంగా చూడు స్వామీ! ప్రశాంతత ప్రసాదించు షణ్ముఖా అంటూ వేడుకున్నారు. మరో వైపు మంగళవారం రాహుకాలంలో ముత్యాలమ్మకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఈ ఆలయానికి మహిళల సంఖ్య అత్యధికంగా వచ్చారు.

ఆధ్మాత్మిక నిలయంలో భక్తుల సందడి: పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళ హస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే,విభూది,గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్,మురళిలు తీర్చి దిద్దుతున్నారు.

**కుమారస్వామి ఆలయాలకు పొటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు.ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు.

భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు.ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి.ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు.

కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# రాష్ట్రంలో అన్ని పోలీస్‌స్టేషన్లలో సిసి టివీలు 14 కోట్లు కేటాయించిన ప్రభుత్వం





రాజంపేట అర్బన్ పోలీసుస్టేషన్

**రాజంపేట అర్బన్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రాష్ట్రంలో అన్ని పోలీసుస్టేషన్లకు సిసి కెమెరాల వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు డిజిపి కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. అన్ని పోలీసుస్టేషన్‌లో సిసి టీవీలను సమకూర్చి కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించి పోలీసు వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టారు. రాష్ట్రస్థాయిలో ఈ వ్యవస్థను మానటరింగ్ చేసేలా చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. తద్వారా రాష్ట్రంలో ఏ పోలీసుస్టేషన్‌లో ఏమి జరుగుతున్నది తెలుసుకునేలా సర్వేలెన్స్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర పోలీసుశాఖ టెండర్లను ఆహ్వానించింది. ఇప్పటికే మొదటి దశ కింద టెండర్లు పిలిచి ఉన్నారు. తాజాగా ఫేజ్-2 కింద పోలీసుస్టేషన్లలో సిసి టివి, సర్వేలెన్స్ ఎక్విప్‌మెంట్ సరఫరా చేసేందుకు, ఇన్‌స్టాల్ చేసేందుకు, నిర్వహణ కోసం 14.90 కోట్లతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు పోలీసుశాఖ ఐజి టెండరు నోటీసు ఉత్తర్వులను జారీ చేశారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 16 నాటికి టెండరు గడువు ముగుస్తుందని ఐజి టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# లేని అవినీతిని చంద్రబాబుపై రుద్దాలని చూస్తున్నారు

## - జగన్ బెదిరింపులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భయపడరు

## - నిప్పులు చెరిగిన మాజీ మంత్రి పరిటాల సునీత



**అనంతపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త బ్యూరో** సీఎం జగన్‌కు ప్రతిపక్షాలపై కక్ష సాధింపు మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో మమ్మల్ని భయపెట్టాలని చూడటం జగన్ అవివేకం అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తుండటంతో దానికి భయపడిన జగన్ అవినీతి అంటూ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారన్నారు. నాలుగున్నరేళ్లుగా ఒక రూపాయి అవినీతి నిరూపించలేని జగన్, ఇప్పుడు వారిపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఎంత అవినీతి జరిగిందనేది.. సీఐడి అధికారులు చెప్పే మాటలు చూస్తే హాస్యాస్పదంగా ఉంటుందన్నారు. అసలు అవినీతి లేని స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో కేసులు పెట్టి చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌కేసులో ఎక్కడ బెయిల్ వస్తుందోన్న అనుమానంతో వరుసగా కేసులు పెడుతున్నారని దీనిని బట్టే ప్రభుత్వ కక్ష సాధింపు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. టిడిపి అధికారంలో ఉండగా 6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన సీఎం జగన్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి అవినీతి నిరూపించగలిగారా అని ప్రశ్నించారు. వ్యవస్థల్ని మేనేజ్ చేసి చంద్రబాబుకు బెయిల్ రాకుండా చేస్తున్నారని సునీత విమర్శించారు. మనుషుల్ని హత్యలు చేసి, దోపిడిలు చేసిన నేరస్తులు బయట తిరుగుతుంటే ఏ తప్పు చేయని చంద్రబాబుని జైలులో నిర్బంధించారని ఆమె అన్నారు.

# వైభవంగా శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

## టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు సేవలు: టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి

## ప్రభుత్వపరంగా పూర్తి సహకారం : జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ ఇఓ ఏవి ధర్మా రెడ్డి

**తిరుమల, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి** తిరుమల శ్రీ వారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15 నుంచి 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు టిటిడి ఈవో ఏవి ధర్మారెడ్డి తెలిపారు. మంగళవారం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వర రెడ్డితో కలిసి ఈవో బ్రహ్మోత్సవాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మీడియాతో మాట్లాడుతూ అక్టోబరు 14వ తేది అంకురార్పణంతో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాలకు టిటిడిలోని అన్ని విభాగాలు సమన్వయంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన చెప్పారు. అక్టోబరు 19న గరుడసేవ, 20న పుష్పక విమానం, 22న స్వర్ణరథం, అక్టోబర్ 23న చక్రస్నానం నిర్వహించనున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాలలో వయోవృద్ధులు, దివ్యాంగులు, సంవత్సరం లోపు చిన్న పిల్లల తల్లిదండ్రుల ప్రత్యేక ప్రవేశ దర్శనాలను రద్దు చేసినట్లు ఈవో చెప్పారు. అక్టోబర్ 19న గరుడసేవ సందర్భంగా ద్విచక్ర వాహనాలను అనుమతించరన్నారు. గరుడసేవనాడు గరుడ వాహనాన్ని వీక్షించేందుకు ముందు రోజు రాత్రి నుండే అసంఖ్యాకంగా భక్తులు గ్యాలరీలలో వేచి ఉంటారన్నారు. కావున భక్తుల సౌకర్యార్థం గరుడ వాహనాన్ని ముందుగా ప్రారంభించేందుకు సాధ్యాలను అర్చకులతో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పిలు మాట్లాడుతూ నవరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడానికి టిటిడితో సమన్వయం చేసుకుని అన్ని ప్రభుత్వ విభాగాలు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. అంతకుముందు ఈవో విభాగాల వారగా ఏర్పాట్లపై సమగ్ర సమక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మాం, సివిఎస్వో నరసింహ కిషోర్, సిఈ నాగేశ్వర రావు, టిటిడి, జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్టీసి అదికారులు పాల్గొన్నారు.



కొప్పవరం గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ని వారి సోదరులు కెవిఆర్ ఎస్టేట్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డిని ఆహ్వానించిన కర్రి మురళీకృష్ణరెడ్డి, శివహరి గంగాధర్‌రెడ్డి, మల్లిడి వెంకటరెడ్డి, హరినాథ్ రెడ్డి, మల్లిడి వెంకటరెడ్డి,హరినాథ్ రెడ్డి , వెంకటరామరెడ్డి గొలుగూరి చంద్రశేఖర్‌రెడ్డి విశాఖపట్నం, - ప్రభాతవార్త

## శ్రీ యోగ సిద్ధి ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు



**విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త**

అక్రమంగా అరెస్ట్ ఆయిన జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వార్డు ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద గల శ్రీయోగ సిద్ధి ఆంజనేయ స్వామి వారి

మిగతా 11లో

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త



# పెందుర్తికి రాజు అయ్యే వైకాపా నాయకుడు అతనేనా..?

**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ప్రస్తుతం పెందుర్తి నియోజకవర్గంతలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రస్తుత ఎమ్మెల్యే పై సొంత కార్యకర్తలు నాయకులు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు ఇటువంటి తరుణంలో పెందుర్తి నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగురువెయ్యాలి అంటే అంత సాధారణమైన విషయం కాదు నియోజకవర్గంలో జనాభా ప్రాతిపదికన చూసుకున్న. నియోజకవర్గ పరిధిలోరెండు బలమైన సామాజిక వర్గాల పోటీ పడతాయి అందులో ముఖ్యంగా కాపు, వెలమ సామాజిక వర్గం ఉన్నాయి గత 2019 ఎన్నికల్లో ప్రనస్తుత స్థానిక ఎమ్మెల్యే అదీప్‌రాజ్ రాష్ట్ర



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హవాలో తొలిసారి శాసనసభ కు ఎన్నికయ్యారు. ఆనాటి పరిస్థితుల నుంచి నేటి పరిస్థితులను పోల్చుకుంటే నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ప్రజల్లోను కార్యకర్తల్లోను నాయకుల్లోను తీవ్ర వ్యతిరేకత మూటకట్టుకున్నారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను ఎమ్మెమల్యేస్వలాభం కోసం పార్టీకి దూరం చేశారు. వీరిలో ముఖ్యంగా శరగడం చిన అప్పలనా యుడు , పైలా హరీష్, బొద్దపు చిన్నారావు, డెక k శ్రీనువాసరావు, బంతికోరు గోవింద్ తదితరులు మనోభావాలను దెబ్బతీశారు 2024 లో స్థానిక ఎమ్మెల్యే కు టికెట ఇచ్చిన పక్షంలో ఎమ్మెల్యే పై వ్యతిరేకత వలన తిరుగుబాటు జెండా ఎగురవేయటానికి సిద ంగా ఉన్నారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితులు , ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో వెలమ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించే తరుణంతలో పరవాడ మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు తనయుడు ప్రస్తుత రాష్ట్ర సిఇసి సభ్యులు పైలా శ్రీనివాసరావు విద్యావేత్తగా న్యాయవాదిగా రాజకీయ వారసుడుగా రాజకీయాలు చేయడంలో తండ్రికి మించిన తనయుడుగా తనదైన శైలితో నియోజకవర్గం ప్రజల్లోల పార్టీ కేడర్ లో మంచి పేరు తెచ్చుకుంటూ రాష్ట్ర స్థాయి నాయకత్వంతో మంచి మన్నెలు పొందుతూ ముందుకు సాగడం జరుగుతుంది ఇటువంటి తరుణంలో నియోజకవర్గంలో వైకాపా పార్టీని నిలబెట్టే నాయకుడు పైలా శ్రీనువాసరావు తప్ప వేరొక్కరు కనబడటలేదని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# వైకాపా పొత్తు ప్రజలతోనే...

### -పొత్తుల కోసం వెంపర్లాడుతున్న విపక్షాలు

### -99శాతం మెనిఫెస్టోలోని వాగ్దానాలు అమలు -కేసులు రాజకీయపరమైనవే అయితే బెయిల్ ఎందుకు రాలేదు - ఎంపీ విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రతిపక్ష పార్టీలన్నీ రాష్ట్రంలో పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయని, ఎన్ని సున్నాలు కలిసినా చివరకు వచ్చేది సున్నా మాత్రమేనని సీఎం జగన్ పార్టీ శ్రేణుల సమావేశంలో పునరుద్ఘాటించారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా మంగళవారంఈ అంశంపై ఆయన తనదైన శైలిలో స్పందించారు. వైఎసా ్సర్ కాం గ్రెస్ పార్టీ బలం, ధైర్యం, ఆత ్మవిశ్వాసం ప్రజలేనని అన్నారు. వైకాపా పొత్తు ప్రజలతోనేనని సీఎం దిశానిర్దేశం చేశారన్నారు. ప్రజలకు చేసిన మంచే కొలమానంగా రాబోవు ఎన్నికల్లో ఓట్లు అడుగుతామని సీఎం చెప్పారన్నారు.సీఎం జగన్ సారథ్యంలో

మిగతా 11లో

## మండి క్రూడ్స్‌బిర్యానీ ఇష్టంగా తిన్నారు.......13మంది అస్వస్థతకు గురయ్యారు





## కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన బాధితులకు అండగా నిలిచిన ఆడారి






**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన బాధితులకు అండగా పశ్చి నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ నిలిచారు. సొంత ఖర్చులతో కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స చేయించేందుకు బాధిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. జీవీఎంసీ పరిధి 58వ వార్డు ములగాడ ప్రాంతానికి చెందిన సుమారు 14మంది గాజువాక లోని ఒక

మిగతా 11లో

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

### -సమస్యలు తెలుసుకుంటూ ఆప్యాయంగా పలకరింపు

### -9వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎంవివి





**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రామనికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని విశాఖ పార్లీమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం ఎం వి వి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు స్థానిక జీవీఎంసీ 9వ వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్ తో కలిసి

మిగతా 11లో

# విశాఖలో ఏసీబీ పంజా

### -జాయింట్ సబ్ రిజిస్టర్ - కార్యాలయంలో దాడులు

### - రూ.15 వేలు లంచం డబ్బులతో పట్టుబడిన జాయింట్ సబ్ రిజస్ట్రార్ శ్రీనివాసులు

### -ఒరిజనల్ తనఖా దస్తావేజు రిలీజ్ కోసం డబ్బులు డిమాండ్



**(విశాఖ-క్రైమ్ - ప్రభాత వార్త)**

ఆస్తులు కొనడం కష్టంతో కూడి నదైతే, దానిని రిజిస్ట్రేషన్ చేయిం చుకోవడం గగనంగా మారుతోంది. అసలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో వద్దకు వేళ్లాలంటేనే భయమేస్తోంది. ప్రభుత్వం పాదర్శకత అని బాకాలు ఊదుతున్నా స్టాంపులు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పరిస్థితిలో మాత్రం ఏమాత్రం మార్పు కన్పించండం లేదు. సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతికి కేంద్రాలుగా

మిగతా 11లో

## ఏయూ ఆల్ హాస్టల్ రోజువారీ ఉద్యోగులను కలిసిన ఎంపీ ఎంవివి



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

విశాఖ లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంటు సభ్యులు విశాఖ తూర్పు నియోజకవర్గం వైసీపీసమన్వయకర్త క్యాంపు కార్యాలయంలో ఎంపీ తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంపీ ఎం వి వి సత్యనారాయణ ని మంగళవారం మర్యాదపూర్వకంగా ఆంధ్రయూనివర్సిటీ ఆల్ హాస్టల్ రోజువారి ఉద్యోగులు కలిశారు ఈసందర్భంగా ఆంధ్రయూనివర్సిటీలో కొన్ని సంవత్సరాలుగా డైలీ వైస్ ఉద్యోగసు_లుగా పనిచేస్తున్నామని ఆల్ హాస్టల్ డైలీ

మిగతా 11లో

# చోడపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

### -ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు





**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

యలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం చొడపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని యలమంచిలి నియోజవర్గం

- మిగతా 11లో

## పోర్టు చైర్మన్ అంగముత్తుని కలిసిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

విశాఖపోర్టు చైర్మన్ అంగా ముత్తును మంగళవారం విశాఖపట్నం పరిపాలన విభాగ కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త ఎంపీ ఎంవివి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోర్టు పలు వాణిజ్యం రవాణా సౌకర్యాలు పలు అంశాలపై ఆయన తో పాటు గా ఎంపీ ఎంవివి ఆయనతో చర్చించారు.

## రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్టు

### -ఇసుకకొండ సత్యనారాయణ స్వామికి ప్రత్యేక పూజలు

### -దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి గండి బాబ్జి

**విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త**

రాజకీయ కుట్ర తోనే చంద్రబాబుని అరెస్ట్ చేశారని శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు. చంద్రబాబు బయటికి రావాలని కోరుకుంటూ ఆయన మంగళవారం ఇసుక కొండ సత్యనారాయణస్వామి దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడి ముందు కొబ్బరికాయలు కొట్టారు ఈ సందర్భంగా గండి బాబ్జి మాట్లాడుతూ సత్యదేవుని కటాక్షంతో మా నాయకుడు కడిగిన ముత్యంలా బైటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ఎలాంటి ఆధారాలు లేకుండా మా నాయకుడ్ని జైల్లో వేశారు. చంద్ర బాబునాయుడు అరెస్ట్ వెనుక రాజకీయ కుట్ర వందని



మిగతా 11లో

# కూలిన రహదారి వంతెన

### త్రుటిలో తప్పిన ప్రమాదం-ఆ గ్రామాలకు రాకపోకలు బంద్- స్పందించిన మాజీ సర్పంచ్



# ఆఫ్లైన్‌లో సరుకుల పంపిణీ

నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



పౌరసరఫరాల కమిషనర్ జిల్లా పౌరసరఫరా శాఖ అధికారులతో టెలీకాన్ఫరెన్సు నిర్వహించి అక్టోబర్ నెలలో ప్రజాపంపిణీ పథకం సరుకుల పంపిణీలో సాంకేతికలోపం వాటిల్లడంతో ఆఫ్లైన్‌లో సరుకుల పంపిణీ చేసేందుకు పలుసూచనలు ఇచ్చినట్లు పౌరసరఫరాశాఖ అధికారి తెలియచేసారు. ఇంకా రేషన్ సరుకులు విడిపించని కార్డుదారుల వివరాలు జిల్లాల వారీగా షెడ్యూల్ ప్రకారం ఎన్ఐసి వారు ఈరోజున విడుదలచేయడం జరుగుతుందన్నారు. అనకాపల్లి జిల్లాకు ఎప్పుడు విడుదల చేస్తారన్న విషయం త్వరలో తెలియచేయడం జరగనుందన్నారు. డీలర్లు లాగిన్‌లో డికెఆర్ ఇపిఒఎస్ డివైస్ నందు డౌన్లోడ్ చేసుకుని ఎండియు ఆపరేటర్లు పంపిణీ ప్రారంభించాలన్నారు. ఆఫ్లైన్ పంపిణీకావున సిమ్‌కార్డును ఇపిఒఎస్ డివైస్‌నుండి తీసివేయాలన్నారు. ఆఫ్లైన్‌లో పంపిణీ జరుగుతుందని కావున ప్రతిరోజూ విఆర్ఓ పర్యవేక్షణతప్పనిసరిగా చేయాలన్నారు. కార్డుదారులకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు ప్రభుత్వంచేపడుతున్న ఆఫ్లైన్ పంపిణీవిషయంపై ప్రచారసాధనాలద్వారా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ఈఏర్పాటు తాత్కాలికం మాత్రమేనని సాంకేతిక సమస్య పరిష్కారం అయిన అనంతరంతిరిగి ఆన్లైన్ విధానం ద్వారా సరుకుల పంపిణీ చేయడం జరగనుందన్నారు. ప్రతి ఎండియు ఆపరేటర్ విఆర్ఓ, సిఐ, సిఎస్‌డిటి, ఎఎస్ఓ, తహసిల్దార్, ఈతాత్కాలిక ఏర్పాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండి ఎటువంటి పిర్యాదులకు ఆస్కారం లేకుండా ఈనెలలో సరుకుల పంపిణీ విజయవంతంగా చేయాలని తెలియచేసారు.

# ఉపమాక వెంకన్నకు ప్రత్యేక పూజలు

నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసిఉన్న శ్రీకల్కివెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేకపూజలు జరిగాయి. భాద్రపద బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నేటిరోజు ఉదయం కొండపైగల మూలవిరాట్‌కు ఆలయఅర్చకులు సంకర్షణపల్లి రాజగోపాలకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. కొండదిగువున గల ఆలయక్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి సన్నిధిలోనూ ఉపాలయాలలోనూ దేవస్థానం ప్రధానఅర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు అర్చకులు భాగవతం గోపాలాచార్యులు ఆధ్వర్యంలో నిత్యపూజాదికార్యక్రమాలు నిర్వహించారు. బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి వారి ఉత్సవమూరులకు ప్రత్యేకసేవా కార్యక్రమాలు నిర్వహించిన తరువాత స్వామివార్లకు అమ్మవార్లకు నూతన వస్త్రఅలంకరణపూర్తిచేసారు. అనంతరం విశేషప్రసాదనివేదనలు నీరాజనమంత్రపుష్పాలు తీర్దగోష్టి తదుపరి భక్తులందరూ ఉచిత ప్రసాదనివేదనలు నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గురవయ్య, రావూరిసురేష్, నక్కపల్లిగ్రామానికి చెందిన నున్న సుభాష్, శ్రీవైష్ణవగోష్టి సభ్యులతోపాటు పలుగ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# రెండోవిడత శిక్షణను వాయిదా వేయాలి

పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ అభ్యసన పరివర్తన సహాయపథకం (సాల్టు) కార్యక్రమంలో భాగంగా 3వవిడత 6రోజులపాటు శిక్షణా తరగతులు నిర్వహించాలని విద్యాశాఖ కమీషన్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని ఉపాధ్యాయులు తెలియచేసారు. మొదటివిడతగా ఈనెల 9నుండి 14 వరకూ, రెండోవిడత 16 నుండి 21వరకూ 3వ విడతగా 26 నుంచి 31 వరకూ నిర్వహించాలని షెడ్యూల్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే రెండోవిడత శిక్షణ దసరాశెలవుల్లో నిర్వహించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు అందరూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనేందుకు తమసొంత ఊర్లకు వెళ్ళడం ఉంటుందన్నారు. దీంతో దసరా శెలవుల్లో నిర్వహించాల్సిన రెండోవిడత శిక్షణా కార్యక్రమాన్ని వాయిదా వేయాలని యుటిఎఫ్ మండలశాఖ అధ్యక్షులు కట్టాశ్రీరామచంద్రమూర్తి, కార్యదర్శి బివాసు డిమాండ్ చేసారు. కార్యక్రమాన్ని దసరా శెలవులు అనంతరం నిర్వహించాలని ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని తెలియచేసారు.

# ఇది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

## విద్యార్థి మృతికి కారణమైన ఎంఈఓ కాంట్రాక్టర్ ఏఈలపై చట్టపరమైన చర్య తీసుకోవాలి

## టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత డిమాండ్

పాయకరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త:



అనకాపల్లి జిల్లా పాయకరావుపేట దుర్గాకోలనీలో విద్యార్థి మృతిచెందిన విధానం చూస్తే ప్రభుత్వమే హత్య చేసినట్లుగా ఉందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించి మృతుల కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని టిడిపి రాష్ట్రమహిళాఅధ్యక్షురాలు వంగలపూడిఅనిత డిమాండ్‌చేసారు. మంగళవారం అనిత పాయకరావుపేట దుర్గాకోలనీలో విద్యార్థిసిద్దుప్రసన్న మృతిచెందిన పాఠశాలకు వెళ్ళి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడనుండి పోలీస్‌స్టేషన్‌కు వచ్చి భవననిర్మాణం విషయంలో జాగ్రత్తలు తీసుకోకుండా విద్యార్థిమృతికి కారకులైన పాయకరావుపేట ఎంఈఓ అదేవిధంగా కాంట్రాక్టర్, ఏఈలపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదుచేసారు. అనంతరం ఆనిత విలేఖరులతో మాట్లాడుతూ పేట ఎంఈఓ తన ఉద్యోగబాధ్యతలు నిర్వహించకుండా నాడు నేడు పథకంక్రింద నిర్మిస్తున్న భవనాలకు కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పేటలో నాడు నేడు కింద నిర్మిస్తున్న భవనాలన్నీ పూర్తినాణ్యత లోపంతో ఉన్నాయని అయినా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని అన్నారు. నాడు నేడు క్రింద చేపడుతున్న స్కూల్‌నిర్మాణపనులకు ఆయాపాఠశాల హెచ్ఎం స్కూల్‌కమిటీ చైర్మన్‌లు చేపట్టాలని అయితే పేటలో వారందరినీ పక్కన పెట్టి ఎంఈఓ ఈస్కూలు నిర్మాణపనులకు కాంట్రాక్టర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. విద్యార్థి మృతిచెందిన తర్వాతకూడా ఎంఈఓ చాలా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆయనకు కనీస కనికరం కూడా లేకపోయిందని ఆవేదన వ్యక్తంచేసారు. బాధ్యులైన వీరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఢిపార్టుపరంగా కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాకలెక్టర్ వచ్చి బాధిత కుటుంబాన్ని చూసి వెళ్ళారేతప్ప కనీసం విద్యార్థి దహన సంస్కారం ఖర్చులు కూడా ఇవ్వలేకపోయారని అన్నారు. పేట ఎమ్మెల్యే ఎక్కడున్నారో తెలియని పరిస్థితి ఉందని, విద్యార్థి మృతిగురించి ఇప్పటివరకూ పట్టించుకోలేదని వైసిపినేతలు కూడా ఇదేవిధంగా ఉన్నారని ఆరోపించారు. కాగా బాధితకుటుంబానికి మాజీఎమ్మెల్యే వంగలపూడిఅనిత రూ10వేలు సహాయంగా అందచేసారు. కార్యక్రమంలో టిడిపిమండలపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, యాళ్ళవరహాలబాబు, పల్లావిలియంకేరి, రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, చిరుకూరిపేర్రాజు, బొందుకాశీవిశ్వనాద్, చిక్కాలశ్రీను, బోడపాటిశ్రీను, కురందాసుశివ, గంపలచినరాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కావాలని ప్రత్యేక పూజలు



చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త:

చోడవరం పట్టణంలో లక్ష్మీదేవిపేట అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో చంద్రబాబు నిర్దోషిగా విడుదల కావాలని చోడవరం మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి సహస్ర తమలపాకుల పూజ, అప్పాలు నైవేద్యంగా పెట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తప్పుడు కేసులు పెట్టి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి 14సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడిగా వున్న టీడీపీ పార్టీ అధినేత నాలుగు సంవత్సరాలులు వున్న చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి హింసించడం చాలా బాధాకరమని అలాగే ఉమ్మడి టీడీపీ రాష్ట్రాలను ఎంతో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు వివరించారు. ఆంజనేయ స్వామివారి దయవల్ల పూర్తి ఆయుస్సుతో బలమైన శక్తిగా ఎదగాలని భగవంతుని మనస్ఫూర్తిగా వేడుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో చోడవరం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్తుల తాతయ్యబాబు, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గునూరు మల్లునాయుడు, చోడవరం మాజీ మండల అధ్యక్షుడు గునూరు వెంకట సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు బొడ్డేడ నాగగంగాధర్, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మజ్జి గౌరిశంకర్, పార్లమెంటరీ నియోజకవర్గ న్యాయ విభాగ ప్రెసిడెంట్ కొల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ చెప్పగడ్డ వెంకటస్వామినాయుడు, ఎంపీటీసీ రూపా దేవిచిన్న, ఈర్లె శ్రీనివాసరావు, బర్ల తాతలు, పార్లమెంటరీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎలక మల్లిబాబు, దాడి నాగ అప్పారావు, పప్పు శ్రీను పసుమర్తి వెంకట్, గండి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

## గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జెవి మురళి

అరకులోయ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:



గిరిజన ప్రాంతంలో జగనన్న ఆరోగ్య సురక్ష ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె వి మురళి అన్నారు. అల్లూరి జిల్లా పర్యటనలో బాగంగా మంగళవారం అరకులోయ మండలంలో పర్యటించిన ఆయన మండలంలోని బొండాం పంచాయతీ రేగ గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకుని నాణ్యమైన వైద్య సేవలు పొందాలని అన్నారు. ముఖ్యమంత్రి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వడానికి జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమంను అమలు చేయడం జరుగుతుందన్నారు. మారుమూల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఐటిడిఏ పిఓ వి అభిషేక్, వైద్యాదికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఆరోగ్య కార్యకర్త ఇంటింటికి తిరిగి ఇంట్లో ఉన్న సభ్యుల పేర్లు మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేసి ఆరోగ్య సమస్యలను గుర్తించి వైద్య శిబిరం నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న వైద్యులతో పాటు, వైద్య నిపుణులతో వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గిరిజన ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిఎం చెప్పారని, గిరిజన ప్రాంతంలో పక్కాగా జగనన్న ఆరోగ్య సురక్షా నిర్వహించాలని చెప్పడం జరిగిందన్నారు. ప్రతి గిరిజన కుటుంబం వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాల ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్షా నిర్వహిస్తున్న అదికారులను అభినందించారు. ఐటిడిఏ పిఓ వి అభిషేక్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందన్నారు. చిన్న వ్యాదులు మొదలు కొని దీర్ఘకాలిక వ్యాదులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరగుతోందని చెప్పారు. అంతే కాకుండా ఉచితంగా మందులు , వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, శిబిరంలో 290 మందికి వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ విశ్వేశ్వరరావు, ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ వెంకట వివేక్, డాక్టర్ కావ్య, డాక్టర్ గోవర్ధన్ రెడ్డి, సుంకరమెట్ట వైద్యాదికారులు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ మోహన్ సాయి, డాక్టర్ శాంతి, తహసీల్దారు వేణుగోపాల్ ఎంపిడిఓ వెంకటేష్, జిసిసి డిఎం సింహాచలం, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ వర్కర్ల పర్మినెంట్ కోసం పోరాడుదాం

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు




అరకులోయ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐటిడిఏ లో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేసేందుకు కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమా మహేశ్వరరావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక గిరిజన సంఘం భవనంలో రాజు అధ్యక్షతన ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ ఆద్వ ర్యంలో జిల్లా సదస్సు జరిగింది. సంవత్సరాల తరబడి ఐటిడిఏలో మ్యూజియం, హెచ్ఎన్‌టిసి, పద్మాపురం గార్డెన్ ఇతర రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరూ అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని చెప్పారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, జాతీయ సెలవులు వంటివి అమలు కావడం లేదని తెలిపారు. గిరిజన మ్యూజియం, పద్మాపురం గార్డెన్ లో కోట్ల రూపాఇయలు ఆదాయాలు వస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చట్ట ప్రకారం ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి కార్మికులందరినీ రెగ్యులర్ చేసేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు అదికారులు కృషి చేయాలని డిమాండ్ చేసారు. యూనియన్ నాయకులు దాడి రాజు, రాంబాబు, బృంద, అప్పలస్వామి, గురు తదితరులు పాల్గొన్నారు.

# బడదనాంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని యంపిపి గోము వెంకటలక్ష్మి ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య భద్ర తకు మెరుగైన వైద్యసేవలను అందిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ప్రతీఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయమని జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి అన్నారు. డా. తేజస్విని, డా.సుధాకర్, డా.యామిని ప్రియ, సుష్మత 227 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఉచి తంగా ఇచ్చారు. 51 మందికి కంటి పరీక్షల వైద్యనిపుణులు నానాజీ 51 మందికి కంటి పరీక్షలను చేసారు. రక్తహీనతతో ఉన్న ఇద్దరుని రాజవొమ్మంగి పిహెచ్‌సికి రిఫర్ చేసారు. ఐసిడియస్‌సిడిపిఓ యల్.దేవమణి ఆద్వర్యంలో సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. మలేరియా సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో యం.టి.యస్ సోమరాజురెడ్డి దోమలు వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, జిల్లా వైసిపి కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కోటేశ్వరరావు, సిహెచ్ఓలు పద్మావతి, సంపత్ కుమార్, రామారావు, రేవతి, లక్ష్మణ్, సిడిపిఓ యల్.దేవమణి, హెచ్.వి. రమాబాయి, ఎఎన్ఎమ్‌లు బాలమ్మ, మహేశ్వరి, హెల్త్‌అసిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, వైసిపి నేతలు కమిలి నాగశేషు, చిర్లం రాజబాబు, వెల్లెం రాంబాబు, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, పాశెవ శేషగిరి అంగన్వడీ వర్కర్లు, ఆశలు, వలంటీర్లు పాల్గొని సేవలను అందించారు.

# ప్రాణాలకు తెగించి శారదా నదిని దాటుతున్న ప్రజలు

## చాకిపల్లి వద్ద యుద్ధప్రాతిపదికపై హైలెవల్ వంతెన నిర్మించాలి



చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త

చోడవరం మండలం చాకపల్లి రామజోగిపాలెం, కన్నంపాలెం గ్రామస్తులు నది దాటుతున్న తీరును ఇబ్బందులను చూసి చోడవరం జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జి పీవీఎస్ఎన్‌రాజు కంటతడి పెట్టుకున్నారు. ఈ గ్రామాల యొక్క వ్యవసాయ భూములు సారదా నది అవతల వుండటం వలన దశాబ్దాల కాలంగా రైతులు వ్యవసాయ కూలీలు నదిని దాటి వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. అత్యంత విచారకరం. బాధాకరమైన విషయేమిటంటే ఉదృతంగా ప్రవహించే శారదా నదిని వైరును చెట్టుకు కట్లి లోతైన నదిని మహిళలు, వృద్ధులు అనుతిత్యం అటుఇటు ప్రయాణిస్తూ పాడిపంటలను మోసుకుంటూ భోజనములు వ్యవసాయ పరికరాలు తీసుకువెళ్తూ వారిని చూస్తే తీవ్ర ఆవేదన కలుగుతుందన్నారు. అక్కడ నదిలో రాజు దిగినప్పుడు చాలా తక్కువ దూరంలోనే విపరీతమన లోతుండటం ఉధృతంగా ప్రవహించడం గమనించి ఏ సమయంలో ఎలాంటి అపాయం సంభవిస్తుందో తెలియని పరిస్థితని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నదిని దాటుతున్న కొంతమంది మహిళలతో రాజు మాట్లాడుతూ వారు తమ బాధలను మనోవేదనను వ్యక్తం చేశారు. అనునిత్యం వర్షాకాల సమయంలో ప్రాణాలను ఫనంగా పెట్టి శారదా నది అవతలకు వెళ్లి రాత్రినకా పగలనకా వ్యవసాయం చేసుకునే జీవనోపాధి సాగిస్తున్నామని తెలిపారు. గతంలో నది ప్రవాహానికి కొట్టుకుపోయి ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో వున్నాయని ఆవేదనతో రాజుకు తెలియజేశారు. జనసేన ఇన్‌చార్జి ఇన్‌చార్జి రాజు జన సైనికులు చాకపల్లి నుంచి మూడు కిలోమీటర్ల నడిచి తీర వంతెన దగ్గకు చేసుకుని వారి కష్టాలను తెలుసుకున్నారు. స్థానికంగా వున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ జిల్లా కలెక్టర్ అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ఈ వంతెన నిర్మాణానికి చేపడతామని అలాగే పవన్ కల్యాన్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గునూరు మూలినాయుడు, మండల ప్రధాన కార్యదర్శి అల్లం రామప్పరావు పార్టీ నాయకులు కర్రి రమేష్, ఎలమంచిలి శ్రీనివాస్, సింహాచలం, సురేష్, జయకృష్ణ, సత్య అప్పారావు, తుమ్మపాల దేముడు నాయుడు, పోలేపల్లి శ్రీనివాస్, మంగా శ్రీనివాస్, ఉదయ్ వంశీ జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటం

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:



కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్ పిలుపు నిచ్చారు. మంగళవారం రాజవొమ్మంగి గ్రామ తాపీమేస్త్రీల మందిరంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.రామరాజు అధ్యక్షతన మండలస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా వెంకట్ మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నిస్తున్న కార్మిక సంఘాల నేతలపై అక్రమ అరెస్టులు, గృహ నిర్భం దాలు, అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఈనెల 15 తేదీన రంపచోడవరంలో జరిగే బహిరంగసభను కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.అచ్చారావు, పి.కిరణ్, సిహెచ్.రాంబాబు, కె.వెంకటలక్ష్మి, లక్ష్మిశ్రీ, చంటమ్మ, సత్యవతి, చిన్ని కుమారి, వీరబాబు పాల్గొన్నారు.

# 12న జెడ్డంగి పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

ఈనెల 12 తేదీన రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయితీ పరిధిలో గల జెడ్డంగి, రేవటిపాలెం, చిన్నయ్యపాలెం, జమ్మిచావిడి గ్రామాల్లో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

# కిషోర బాలికలకు పోషకాహార వస్తువుల పంపిణీ



రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం దూసరపాము అంగన్‌వాడీ కేంద్రం..1 మంగళవారం 18సం.లోపు వయస్సు ఉండి చదువుకుంటున్న కిషోర బాలికలకు కందిపప్పు, నూనె, గ్రుడ్లను సర్పంచ్ చీడి శివ పంపిణీ చేసారు. ప్రభుత్వం కిషోర బాలికల రక్తహీనత నివారణకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని సర్పంచ్ శివ అన్నారు. అంగన్‌వాడీ వర్కరు కె.ప్రసన్న, పంచాయతీ వైసిపి ఇన్‌చార్జి మంతెన ముసలయ్య, సచివాలయ కన్వీనర్ కలవలపల్లి రాంబాబు, అంగన్‌వాడీ వర్కరు కె.ప్రసన్న, బాలింతలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# పునాది దశలో నాలుగేళ్లుగా నిలిచిపోయిన 100 ఇళ్లు

## ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 2019సం. ఎన్నికలకు ముందు గ్రామీణ్, గ్రామీణ్ రూరల్ పథకంలో మంజూరై పునాదిదశ వరకూ నిర్మించుకున్న సుమారు 100 ప్రభుత్వ పథకం ఇళ్ళు ఆగిపోయాయి. రంపచోడవరం నియోజక వర్గంలో ఇళ్ళు నిర్మాణాలు పూర్తి అవ్వడానికి సహకారం అందించాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్ళారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఆవూరి తమ్మారావు, మేలిన పార్వతి, మేలిన రాజేశ్వరి, మేలిన శ్రీనుతో బాటు తొమ్మిది మంది గిరిజనుల ఇళ్ళు అసంపూర్తిగా నిలిచిపోయాయి.

# నేడు వాతంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష

రాజవొమ్మంగి, అక్టోబరు 10, ప్రభాతవార్త :

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. వాతంగి, ఒకుర్తి, ఒగిపాలెం, కొమరాపురం, బట్టావారివీధి, పెదరెల్లంగిపాడు గ్రామాలకు చెంది అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న రోగులు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దారు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి పనితీరుపై చర్యలు చేపట్టాలి



చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త:

చోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం పది గంటల నుంచి 12గంటల వరకు మాత్రమే ఓపి ని చూస్తున్నారు. కేజీహెచ్‌లో ఉదయం సాయంత్రం కూడా ఓపి చూస్తున్నారు. అలాగే చోడవరంలో కూడా ఉదయం, సాయంత్రం ఓపిని చూడాలని కోరుతూ ఆరుగురు వైద్యులు వుండగా ముగ్గురు మాత్రమే విధులకు హాజరవుతున్నారు. మిగిలిన ముగ్గురు విధులకు డుమ్మా కొట్టి ప్రైవేటు క్లినిక్‌లు పెట్టుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారు. జీతం మాత్రం ప్రభుత్వం నుంచి తీసు కుంటూ పేద ప్రజలకు వైద్యం చేయడంలో సుముఖం చూపించకుండా వున్న జిల్లా వైద్య అధికారులు దీనిపై స్పందించకుండా వున్నారంటే దీంట్లో కారణం ఏమిటంటే అర్థం కాకుండా వుందని వెంటనే విధులు హాజరుకాకుండా వున్న వైద్యులపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని అదేవిధంగా గత పార్లమెం ట్ సభ్యులు ఇచ్చిన అంబులెన్స్‌ను పక్కన పెట్టి ప్రైవేటు వ్యాపారస్తులతో ఆసుపత్రి యాజమాన్యం కుమ్మక్కై ప్రైవేటు అంబులెన్స్‌ని వినియోగిస్తున్నారన్నారు. అదేవిధంగా ఎక్స్‌రే ప్లాంట్ లేకపోవడం వల్ల ఆసుపత్రికి వచ్చిన కేసులను అనకాపల్లి, విశాఖకు తరలిస్తున్నారన్నారు. చోడవరంలో పోస్టుమార్టం చేయకుండా అనకాపల్లి అక్కడున్న వైద్యులు పంపిస్తున్నారని దీనివలన చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై చర్యలు చేపట్టి చోడవరంలో పోస్టుమార్టం అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ దీనిపై డీఎంహెచ్‌వో చర్యలు చేపట్టి ఈటికి బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ కాలం చెల్లిన తర్వాత రద్దు చేయకుండా కొనసాగించడంలో గల కారణం ఏమిటి అభివృద్ధి కమిటీ వెంటనే రద్దు పరచాలని పైన తెలిపిన సమస్యలపై అధికారులు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద ఆందోళన తప్పదని హెచ్చరించారు.

# డిజిటల్ అసిస్టెంట్ సేవలు ఎంతో ఉత్తమం!

## బదిలీ డిఎను ఘనంగా సన్మానించిన సర్పంచ్, అధికారులు

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:



డిజిటల్‌అసిస్టెంటు రామకృష్ణ అందించిన సేవలు ఎంతో ఉత్తమమైనవని సర్పంచ్ దడాలరమేష్, విఆర్వో టి.పండయ్య తదితరులు కొనియాడారు. మండలంలోని యు.చీడిపాలెం గ్రామసచివాలయ డిజిటల్‌అసిస్టెంటుగా పనిచేస్తూ బదిలీకాబడిన రామకృష్ణను మంగళవారం దుశ్సాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతూ–డిజిటల్‌అసిస్టెంటు రామకృష్ణ విధుల్లో ఎంతో అంకితభావంతో వ్యవహరించే వారని, ఉద్యోగంలా భావించకుండా, సేవలాగ భావించి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేవారన్నారు. దీనివలన అర్హులైన వారందరికీ ప్రభుత్వపథకాలు సక్రమంగా, సకాలంలో అందేవని గుర్తుచేసుకున్నారు. ఇటువంటి ఉత్తమ ఉద్యోగి బదిలీకావడం తమను విచారానికి గురిచేస్తోందని వాపోయారు. అలాగే నూతన డిఎను సాదరంగా ఆహ్వానించారు. కార్యదర్శి రవీంద్ర, ఉపసర్పంచ్, వెల్ఫేర్‌అసిస్టెంటు, వెటర్నరీ అసిస్టెంటు, టీచరు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన



పాయకరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త :

వరల్డు మెంటల్ హెల్తుడే సంధర్భంగా రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం తుని రాజాపబ్లిక్ హైస్కూలు నందు 8,9,10 తరగతుల విద్యార్థులకు మెంటల్‌హెల్తుపట్ల అవగాహన నిర్వహించారు. వయస్సునిమిత్తం వచ్చే కోపాన్ని ఏవిధంగా అదుపుచేసుకోవాలి, వయస్సును బట్టి ఆలోచించే విధానం, బాధ్యతగా చదువుపై దృష్టి ఎలా పెట్టాలి, దురలవాట్లపై మనస్సుఏవిధంగా కంట్రోల్ చేసుకోవాలనే అనేక అంశాలపట్ల ఎడ్యుకేషనల్‌సైకాలజిస్టు చల్లాలోవరాజు విద్యార్థులకు అర్థమయ్యేరీతిలో విపులంగా అవగాహన కలుగచేసారు. కార్యక్రమంలో అధ్యక్షులు కెఎన్ఎల్ఎస్‌వర్మ, కార్యదర్శి కర్రికిషోర్‌రెడ్డి, ట్రెజరర్ కెగణేష్, సిహెచ్‌మంగరాజు, డివిరాజు, కెగౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎంపీ ఎంవీవీ



**ఆరిలోవ, అక్టోబర్ 10, ప్రభాతవార్త :**

స్థానిక 13వ వార్డు ఆరిలోవ ఏ ఎస్ ఆర్ నగర్ కాలనీలో మంగళవారం మాజీ విశాఖ నగర బీసీ సెల్ అధ్యక్షురాలు, 13వ వార్డు సీనియర్ నాయకురాలు సత్యాల సాగరిక జన్మదినం వేడుకలు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సాగరిక బర్త్‌డే కేక్‌ను కట్ చేసి అందిరికీ పంచిపెట్టారు. అనంతరం ఎంవీవీ చేతుల మీదుగా పేదలకు, వృద్ధులకు చీరలు, ఆటో డ్రైవర్లుకు యూనిఫామ్‌లు పంచిపెట్టారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అల్లంపల్లి రాజబాబు, చొక్కర శేఖర్, గూడపాటి విక్టర్, ఇజ్జాడ సత్యనారాయణ, వానపల్లి ఈశ్వరరావు, తదితర ముఖ్యనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీ ప్రసాద్ శాస్త్రవేత్తలకు అరుదైన గౌరవం

**ఆరిలోవ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనంలో ప్రపంచంలోని 2 శాతం అగ్రేణి పరిశోధకులలో ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని పదమూడు మంది శాస్త్రవేతలకు అరుదైన గౌరవం దక్కింది. డా॥ గుళ్ళపల్లి ఎన్ రావు, ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్, డా॥ సావిత్రి శర్మ, ప్రొఫెసర్ జిల్ కీఫ్, డా॥ ప్రశాంత్ గర్గ్, ప్రొఫెసర్ డా॥ మొహమ్మద్ జావేద్ అలీ, డా॥ అనిల్ కె మండల్,డా॥ స్వాతి కలికి, డా॥ రోహిత్ ఖన్నా, డా॥ తారా ప్రసాద్‌దాస్, డా॥ సయన్ బసు, డా॥ రాజ నారాయణన్, పరిశోధనా విభాగం డైరెక్టర్ ఎమిరిటస్ డా॥ శివాజీ సిసింతి మైక్రోబయాలజీ రంగంలో గుర్తించబడ్డారు. ఈ అద్భుతమైన విజయం ప్రపంచలోని 2 శాతం అగ్రేణి పరిశోధకుల జాబితాలో వరుసగా నాలుగవ సంవత్సరం పేర్కొనబడటాన్ని సూచిస్తుందన్నారు.

# మత్స్యకారులకు అండగా జగనన్న ప్రభుత్వం

**-మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా పేర్ల నియామకం -అభినందనులు తెలియజేసిన ఎంపీ ఎంవివి**



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ గా పేర్ల విజయ్‌చందర్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం విజయ్‌చందర్ లాసన్స్ బే కాలనీ విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన వ్యయకర్త క్యాంపు కార్యాలయంలో ఎంవీవీ సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియామక ఉత్తరాలను ఎంపీ ఎంవివి సత్యనారా యణ చేతుల మీదుగా పేర్ల విజయ్‌చందర్ కు అందజేశారు. మత్స్యకార సహకార సంఘాలను ఐక్యం చేస్తూ గ్రామ మండల, జిల్లా కమిటీలను నియమించి, విభాగం బలపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్ల విజయ్‌చందర్ వెల్లడించారు మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి మత్స్యకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా ఆనాపై నమ్మకం ఉంచి ఆ బాద్యత నాకు అప్పగించిన ప్రతి ఒక్కరికి అభినందనలు అని అదే విధంగా మత్స్యకార కార్పొరేషన్‌కు అబివృద్ధికి మరింత కృషి చేస్తానని ఈసందర్భంగా వెల్లడించారు. పేర్లకు అభినందనలు తెలిపిన వారిలో ఏపీఐఐసీ డైరెక్టర్ మొల్లి అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, వైసీపీ నగర కార్యదర్శి చొక్కర శేఖర్ రావు, పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 13వ వార్డు చర్చ్ ప్రారంభోత్సవంలో ఎంపీ ఎంవివి

**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 13వ వార్డు శ్రీకాంతి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చర్చ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవి వి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈసందర్భంగా మంగళవారం నూతన చర్చ్ ప్రారంభం అనంతరం చర్చ్ పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో పలు వార్డు కార్పొరేటర్లు కెల్లా సునీత సత్యనారాయణ కోరుకొండ వెంకట రతన స్వాతిదాస్, వార్డుల వైసీపీ అధ్యక్షులు పుక్కళ్ల ధనలక్ష్మీశంకర్, మధుపాడ రవికుమార్, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ళ శివగణేష్, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి పార్లమెంట్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బొండా శ్రీనివాసరావు, పేర్ల విజయ్‌చందర్ అల్లంపల్లి రాజబాబు ఈతలపాక యువశ్రీ పేడాడ రమణికుమారి అధికసంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# 3458 మందికి జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్యసేవలు



**జగదాంబ, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

యుపిహెచ్‌సి ఇందిరానగర్‌లో గల సరస్వతీ గ్రాండ్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి పాల్గొని అమూల్యమైన సూచనలు చేసారు. ఇవి గ్రామీణ ప్రాంతం అయిన సొంట్యాం ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో గల ఎస్‌ఆర్ పురం, ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గల వేములవలస, ఆర్.తాళ్ళవలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోగల వేములవలస, ఆర్.తాళ్ళవలస ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోగల పెదనాగమయ్యపాలెం, రేవిడి ప్రాధమిక ఆరోగ్యకేంద్రంలో గల పద్మనాభం , పట్టణ ఆరోగ్య కేంద్రాలు చంద్రానగర్-1, రంగిరీజువీధి, ఇందిరాకాలనీలలో నిర్వహించారు. గ్రామీణప్రాంతం 4 కేంద్రాల్లో ఒపి సాయంత్రం 6 గంటలవరు 2037 మంది,పట్టణప్రాంతంలో 1421 మందికి మొత్తం 3458 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేసారు.పైన చూపిన ఒపిలో స్పెషలిస్టులు ఉచిత సేవలందించారని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, గౌరవ వార్డు సభ్యులు,ట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోస్టా కాఫీ 150వ స్టోర్ ప్రారంభం

**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

కొసా్త కాఫీ భారతదేశంలోని వాణిజ్య పానీయాల వర్గాలలో కోకా కోలా ప్రముఖ కాఫీ బ్రాండ్ భారతదేశంలో తన 150వ స్టోర్‌ను న్యూఢీల్లిలోని రాజౌరి గార్డెన్‌లో ప్రారంభించినట్లు ప్రకటించినట్లు ప్రకటించింది. కోస్టా కాఫీ తన ఉనికిని విస్తరించడంలో దేశవ్యాప్తంగా ఉన్న ఔత్సాహికులకు అసాధారణమైన కాఫీ అనుభవాలను అందించడంలో దాని తిరిగిలేని నిబద్ధత కు నిదర్శనం అని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కోస్టా కాఫీ 2005లో భారత మార్కెట్ లోకి ప్రవేశించి న్యూఢీల్లీలోని కన్నాట్‌ప్లేస్‌లో తన ప్రారంభం కేఫ్‌ను ప్రారంబించింది. కోస్టా కాఫీ తన ఉనికిని విస్తరించడంలో దేశవ్యాప్తంగా ఉన్నఔత్సాహికులకే అసాధరణమైన కాఫీ అనుభవాలను అందించడంలో దాని తిరుగులేని నిబద్ధతకు నిదర్శనం అని ఆసంస్థ ప్రతినిది చెప్పారు. గత సంవత్సరం దేవయాని ఇంటర్నేషనల్ సహకారంతో కోస్టా కాఫీ భారతదేశంలో గణనీయమైన విస్తరణ ప్రయాణాన్ని ప్రారంభించి సుమారు 60సోర్లను జోడించిందన్నారు. ఈ ఊపందుకున్న నేపధ్యంలో టాప 8-10నగరాల్లో కొత్త స్టోర్‌లను ప్రారంబించాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న మార్కెట్‌లు బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు.

# పిల్లల కోసం హిమాలయ టూత్ పేస్ట్

## నోటి ఆరోగ్యపు సంపూర్ణ కలయిక

**విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త**

భారతదేశపు ప్రముఖ వెల్‌నెస్ బ్రాండ్ హిమాలయ వెల్‌నెస్ కంపెనీ హిమాలయ కిడ్స టూత్‌పేస్ట్‌ను ప్రవేశపెడుతూ పిల్లల టూత్‌పేస్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. పిల్లల ఇసాట్టలకు ప్రాధాన్యం ఇస్తూ ఈ టూత్‌పేస్ట్ ఆరెంజ్ కూల్ మింట్ బబుల్ గమ్ వంటి మూడు ఉత్తేజకరమైన రుచుల్లో లభిస్తుందని వ్యక్తిగత సంరక్షణ మార్కెట్‌లో బలమైన ఉనికి కలిగి దంత సంరక్షణను అందిస్తోంది. చిగుళ్ల సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడుతూ క్యావిటీస్ ప్లాక్ క్రిములు నోటి దుర్వాసన నుంచి రక్షించడానికి కలిసి పనిచేస్తాయి కొత్త ఉత్పత్తి ఆవిష్కరణ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ కంపెనీ బేబీ కేర్ డైరెక్టర్ ఎన్ వి చక్రవర్తి మాట్లాడుతూ కస్టమర్లకు సురక్షిత మైప్రభావవంతమైన వెల్‌నెస్ పరిష్కారాలు అందించేందుకు హిమాలయలో ఎప్పుడు తల్లిదండ్రుల కోసం హిమాలయ కిడ్స్ టూత్‌పేస్ట శ్రేణి ప్రత్యేకంగా రూపొందించబడింది ఉత్తేజభరితమైన రుచుల్లో అందిస్తున్నాం పిల్లల సంపూర్ణ దంత ఆరోగ్యం విషయంలో ఈ ఉత్పత్తి సాయపడుతుందని మేము నమ్ముతున్నాం, అంతే కాదు పిల్లల నోటి సంరక్షణ కు తగిన నిర్ణయం తీసుకున్నాం.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**అగనంపూడి, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



అగనంపూడి స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 97లక్షల 85వేల జీవీఎంసీ నిధులతో శంకుస్థాపన మంగళవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని తెలిపారు. కార్పొరేటర్ మాట్లాడుతూ నా వార్డులో అభివృద్ధి కార్యక్రమాల కోసం మొన్న జరిగిన కౌన్సిల్ మేయర్ కూడా సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ అన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు వార్డు ప్రధాన కార్యదర్శులు బొబ్బరి సూర్య దంతులూరు సుబ్బరాజు మామిడి నర్సింగరావు బలిరెడ్డి సత్యనారాయణ మాడిసి వెంకట్రావు కరణం జగదీష్, సింగిడి సింహాచలం పల్లెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 85వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన



**అగనంపూడి , అక్టోబర్ 10, ప్రభాతవార్త**

సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతుగా నిలవాలని గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి అన్నారు. జీవీఎంసీ 6వ జోన్ పరిధి 85వ వార్డు దిబ్బపాలెం అండమాన్ కొండయ్య వలస లో సీపీ కాలువల ప్రహారీ గొడ నిర్మాణానికి (49.82లక్షలు) కొత్తూరు బీసీ కాలనీ బొర్లమాంబ ఉప్పర కాలనీలో (49.82లక్షలు) కొత్తూరు బీసీ కాలనీ బొర్రమాంబ ఉప్పర కాలనీలో (49.95లక్షలు) కోటి రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు గాను ఎమ్మెల్యే నాగిరెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. దిబ్బలపాలెంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ శంకుస్థాపన చేశారు. నియోజకవర్గం పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా మందుకు సాగటం జరుగుతుందని తెలిపారు. 79,85 వార్డులలో దాదాపుగా అన్ని సమస్యలను పరిష్కరించుకోవటం జరిగిందని ఒకటి ఆరా ఎక్కడైనా మిగిలిపోతే వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ప్రధాన సమస్యలైన రైతు బజారు ఏర్పాటుకు అడుగులు పడటమే కాకుండా మరో ప్రధాన సమస్య కల్యాణమండపం సాదన కోరకు ప్రయత్నం జరుగుతుందన్నారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మరల ముఖ్యమంత్రి ని చేసుకునేందుకు మనందరం సిద్ధంగా ఉండాలని కోరారు. 85వ వార్డు కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి మాట్లాడుతూ వార్డు పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే నాగిరెడ్డి ఎంతో సహకారం ఆందజేస్తున్నా రన్నారు. ఇదే కారయక్రమంలో వైసీపీ రాష్ట్ర సేవా ప్రధాన కార్యదర్శి యలమంచిలి అప్పారావు, 79వ వార్డు ఇంచార్జి అప్పికొండ మహాలక్ష్మినాయుడు, నాయకులు, శీరంశెట్టి గోవిందరావు ఇల్లపు కొండలరావు బొట్ట గంగరాజు, యలమంచిలి కృష్ణ ప్రసాద్ ఇల్లపు జువ్వాలు దసరి సత్యవేణి, గెద్దాడ సత్యవతి పట్టా రామకృష్ణ నక్క రమణబాబు బోర సోమినాయుడు దానబాల అప్పలనాయుడు, స్థానిక నాయకులు, గొల్లవిల్లి రామారావు, ఎస్.బాబోజీజీవీఎంసీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ధర్నా

**జగదాంబ, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

టిడిపి జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పద్మశాలి సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు వానపల్లి వ్య, పార్లమెంట్ పద్మశాలి కన్వీనర్ పప్పు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు పల్లాశ్రీనివాసరావు, ఎమ్మెల్సీ దువ్వారపురామారావు, గండి బాబ్జి, కోరాడ రాజబాబు, పాశర్లప్రసాద్, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లాశ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధారాలు చూపించకుండా చంద్రబాబునాయుడును జైల్లో వేశారంటేనే అర్థం చేసుకోవచ్చు...ఇది కక్షసాధింపు చర్యల్లో భాగమేనన్నారు. 3 వేల కోట్ల కుంభకోణం అని ప్రచారం చేశారని...ఇప్పుడు 27 కోట్లకి ఎలా తగ్గిపోయిందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్‌గా వచ్చిన మొత్తాన్ని అవినీతి సొమ్మని నమ్మిస్తారా..ఆలస్యమైనా మా నాయకుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తాడన్నారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూతప్పుడు పద్దతుల్లో మా అధినేతను జైళ్ళో వేశారు. దానికి వైసిపి మూల్యం చెలి ంచుకుంటుందన్నారు. న్యాయం మా పక్షానే ఉందని, అది నిలకడగా రుజువవుతుందన్నారు. కోరాడ రాజబాబు మాట్లాడుతూ మేము ప్రజల్లో తిరుగుతున్నప్పుడు వారు మాతో చెప్పిన మాటేంటంటే వైఎస్సార్సీపి రాష్ట్రంలో అభివృద్ధిని కుంటుపరిచి వ్యక్తిగత కక్షసాధనతో పాలన సాగిస్తున్నారన్నారు.గండిబాబ్జి మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ అక్రమం అని, స్కిల్‌స్కామ్ ఏమి జరిగిందని, దాంట్లో ఎంతమంది శిక్షణ పొంది ఉద్యోగాలు పొందారు.అనేది ప్రతి ఇంటికి వెళ్ళి ప్రతి ఒక్కరి వివరించి ప్రజాక్షేత్రంలో కులమతాలకు అతీతంగా వివరించడం జరుగుతుందన్నారు.పాశర్లప్రసాద్ మాట్లాడుతూ 43వేలకోట్ల రూపాయల అవినీతికి పాల్పడి 33కేసులు జగన్‌పైన ఉన్నాయని, 16 నెలల జైలు శిక్ష అనుభవించిన జగన్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నార న్నారు. యువతకుట్రైనింగ్ ఇచ్చి ఉన్నత జీవితం, జీతం వచ్చేలా చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుని జైలుపాలు చేసారన్నారు. కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షుడుపల్లా శ్రీనివాస రావు,ఎమ్మెల్సీ దువ్వారపురామారావు, దక్షిణనియోజకవర్గం ఇన్‌చార్జి గండిబాబ్జి భీమిలి నాయకులు కోరాడరాజబాబు, పాశర్లప్రసాద్,ఉరుకూటి దేవిడ్,సర్వసిద్ధి అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కూడళ్ళ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

**-జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ**

**విశాఖపట్నం అక్టోబర్ 10, ప్రభాతవార్త**



నగరంలో స్మార్ట్ సిటీ పనులలో భాగంగా చేపట్టిన పలు కూడళ్ళు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్‌వర్మ జివిఎంసీ ఇంజనీరింగ అధికారులను ఆదేశించారు మంగళవారం ఆయన మూడు నాలుగు ఐదు జోన్ల పరిధిలోని పెదవాల్తేరు ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డు ఎ ఎస్ ఆర్ కాలేజీ గ్రౌండ్ జంక్షన్ జగదాంబ జంక్షన్ అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ జంక్షన్ న్యూకాలనీ జంక్షన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పెదవాల్తేరు పోలమాంబ గుడి ఎదురుగా ఉన్న ప్రభుత్వ ఛాతి ఆసుపత్రి రోడ్డును పరిశీలించి 60అడుగుల రోడ్ల విస్తరణ పనులతో పాటు సెంటర్ మీడియన్ గ్రీనరీ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఈ రోడ్డు విస్తరణకు అడ్డంగా ఉన్న చెట్లను రోడ్డుకు ప్రక్కగా గ్రీనరి ప్రాంతంలోకి మార్పు చేసినందుకు వాటికి ఎటువంటి హానీ కలగకుండా జాగ్రత్త వహించాలని అధికారులను ఆదేశించారు నగరంలో రద్దీ దృష్ట్యా సిటీ నిధులతో రోడ్ల విస్తరణ పనులతో పాటు కూడళ్ల అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కూడళ్ళ అభివృద్ధి పనులలో ఆయా ప్రాంతాలలో ఉన్న విగ్రహాలకు హానీ కలగకుండా చర్యలు తీసికోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమం లో పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్‌కుమార్, వేణుగోపాల్ జోనల్ కమిషనర్లు విజయలక్ష్మి, శివప్రసాద్ ఆర్ వి జి కృష్ణ ఏసి యు ఐ ఎ ఎంఎల్ ప్రతినిధి చేతన్, కారయనిర్వాహక ఇంజనీరు మత్స్యరాజు ఎఎంఒహెచ్‌లు డాక్టర్ రాజేశ్, డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ



**జగదాంబ, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ప్రపంచ నిరాశ్రయుల దినోత్సవం సందర్భంగా పెదవాల్తేరు దళాయివారి వీధిలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారు నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో విశాఖ గాయని, గాయకుల సాంస్కృతిక సంఘం వారు, ఎస్ఎస్ఎస్ సత్యసముద్ర స్వరాల సంగీత సంస్థ సంయుక్తంగా నిరాశ్రయులకు దుప్పట్లు, పండ్లు పంపిణి చేసారు. అలాగే ఉప్పాడ సింహాద్రి సంవత్సరీకం సందర్భంగా మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసారు. కార్యక్రమంలో భయ్యాశ్రీనివాస్, పట్టం వెంకటేష్, పి.బి.ఖాన్, ఉప్పాడ మధుసూధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# 13, 14న మండలానికి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త**



ఈనెల13,14తేదీల్లో పాడేరుఎమ్మెల్యే కొట్టగుల్లిభాగ్యలక్ష్మి మండలంలో పర్యటించనున్నట్టు ఆ పార్టీవర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి. మండలంలోని అతిమారుమూల మఠంభీమవరం పంచాయితీలో నిర్వహించనున్న గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంతోపాటు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొంటారని వివరించారు. కార్యక్రమాల్లో పార్టీప్రజాప్రతినిధులు, నేతలు, మండలస్థాయి అధికారులు విధిగా పాల్గొనాలని వారు ఈ ప్రకటనలో కోరారు.

# వేదాంత విద్యనభ్యసించడం చాలా కష్టతరమైనది

**-మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ**

**జగదాంబ,అక్టోబర్ 10, ప్రభాతవార్త**



వేదాంద విద్యనభ్యసించడం చాలా కష్టతరమైనదని ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, కొటికలపూడి మండలంలో జిల్లా పాస్టర్‌ల అసోసియేషన్ మీటింగ్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాస్లర్లు తాము నేర్చుకున్న వేదాంత విద్యను ఇతరులకు మనం ఆచరించి వారికి మార్గదర్శకంగా నిలవాలని పిలుపునిచ్చారు.ప్రపంచంలో డబ్బు సంపాదించడా నికి ఎన్నో మార్గాలున్నప్పటికి ధనాపేక్ష లేకుండా ఇతరులకు క్రైస్తవ్యాన్ని అందించాన్న నిర్ణయం సాహసోపేతమైనదన్నారు. ఇటివంటి సాహస నిర్ణయం తీసుకున్న మీరంతా ధన్యులన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి క్రైస్తవులకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని, దీనిలో భాగంగా పాస్టర్లకు గౌరవ వేతనం మొదటి విడతగా అందిస్తున్నారని, రెండో విడత గౌరవ వేతనం త్వరలో పాస్టర్ల ఖాతాలలో జమ అవుతుందన్నారు. జెరూషలేము పవిత్ర స్థలానికి వెళ్ళే యాత్రికులకు ప్రభుత్వం తరుపున సహాయం అందిస్తున్నారన్నారు. గౌరవ అతిధిగా ఎపిఎస్‌సిఎంఎఫ్‌సి డైరెక్టర్ కుండ జాన్‌వెస్లీ,పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ప్రభుదాస్, ఉపాధ్యక్షులు ఎం.స్టీవెన్, లీషా, సుధాకర్, మోజెస్ అధిక సంఖ్యలో పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమ నిర్వాహకులు జాన్‌వెస్లీని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అలరించిన మూడు భాషల సినీ సంగీత విభావరి



**జగదాంబ, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

రైజింగ్ సింగర్స్ ఆధ్వర్యంలో స్వరార్చన సహకారంతో మంగళవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలోనిర్వహించిన నీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. తెలుగు, తమిళ,హిందీ భాషలలో సినీ గీతాలను స్థానిక కళాకారులు ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు.మధురం-మధురం ఈ సమయం శీర్షికన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గాయని శశికళ సారథ్యం వహించారు.ఇందులో నగరానికి చెందిన భయ్యాశ్రీనివాస్,మహమ్మద్‌ఖాన్, మెలోడి సత్యనారాయణ, ఫణిభూషణ్, ఋష్ణం రాజు, రామనరసింహం, మాధవ్, గంటినాగేశ్వరరావు, సురేష్, గాయనీమణులు గంటిఉష,సాత్కి, సుజాత, లక్ష్మీస్వరూప, జ్యోతి తదితరులు సహకారం అందించారు. అనంతరం సంస్థల ప్రతినిధులు కార్యక్రమ నిర్వాహకురాలు శశికళను అభినందించారు.

# జీతాలు తక్షణమే చెల్లించాలి

**నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**



నక్కపల్లి మండల ఎపిటిఎఫ్ సభ్యత్వనమోదు క్యాంఫెయిన్‌లో భాగంగా పలుశాలలు సందర్శించి అనేకసమస్యలను తెలుసుకున్నట్లు ఎపిటిఎఫ్ నాయకులు తెలియచేసారు. ఈసంధర్భంగా వేణు మాట్లాడుతూ చాలామంది ఉపాధ్యాయులకు జీతాలు నేటికీ అందని పరిస్థితి ఉందని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల విలీనం వలన అనేక పోస్టులు రద్దుఅయ్యాయని వెంటనే నిలుపుదల చేయాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఏరియర్సు వెంటనే చెల్లంచాలని డిమాండ్‌చేసారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్రపూర్వ కార్యదర్శి బివెంకటపతిరాజు, ఎపిటిఎఫ్ రాష్ట్రకౌన్సిలర్ డిశ్రీనివాసరావు,అధ్యక్షులు కొండలరావు, ప్రధానకార్యదర్శి సిహెచ్అప్పలరాజు, గౌరవఅధ్యక్షులు వైకృష్ణ,కెనాగేశ్వరరావు, కెరంగబాబు, జిఅప్పారావు, డిసింహాచలం, బిలక్ష్మణరావు, బిరవి, జగదీష్, గణేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 10 లక్షలతో పాటు ఉద్యోగం ఇవ్వాల్సిందే!!



**పాయకరావుపేటరూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త:**

దుర్మరణం చెందిన పాఠశాల విద్యార్థి తులసిప్రసన్న కుటుంబానికి 10లక్షల ఎక్సగ్రేషియాతో పాటుగా కుటుంభంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలంటూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు డిమాండ్‌చేసారు. మంగళవారం తహసిల్దార్ కార్యాలయంలో ఇందుకు సంభందించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిటికి అందచేసిన వినతిపత్రంలో తెలిపారు. ఈసంధర్భంగావీరు మాట్లాడుతూ విద్యార్థిమృతిఘటనపై సంఘటన స్థలం వద్దకు వచ్చిన జిల్లాకలెక్టర్ మృతుడు కుటుంబానికి ఎటువంటి హామీ ఇవ్వకుండా న్యాయంచేస్థానని చెప్పి వెళ్ళిపోవడం బాధాకరంగా తెలిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతంకాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లాసెక్రటరీ ఎస్‌రమణ, ఏఐఎస్ఎఫ్‌జిల్లాసెక్రటరీఫణీంద్రకుమార్, ఏఐవైఎఫ్‌రాధాకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్‌నాయకులు పండు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టిడిపి నేతలు..'బాబుతో నేను'కరపత్రాలు



**కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త**

టిడిపి అధినేత చంద్రబాబు అక్రమఅరెస్టుకు నిరశనగా పార్టీ ఆదేశాల మేరకు మండల పార్టీనేతలు వివిధ రూపాలలో నిరశన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం మాజీఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాలమేరకు మండలటిడిపి ప్రధానకార్యదర్శి తోటదొరబాబు, రాజేంద్రపాలెం సర్పంచ్ పీటాసింహాచలం, నేతలు వై.వరహాలబాబు, పుల్లయ్య, మేడిబోయినసత్తిబాబు, వజ్రపురమణ తదితరులు కొయ్యూరు, రాజేంద్రపాలెం, శింగవరం తదితర గ్రామాల్లో ఇంటింటికీ తిరుడుతూ బాబుతోనేను కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సంధర్భంగా చంద్రబాబు అక్రమఅరెస్టు గూర్చి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పలువురు అభిమానులు పాల్గొన్నారు.


**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి సీతారామరాజు జిల్లా పరధిలో ఖాళీ ఉన్నమండల కేంద్రాల వివరాలు, డుంబ్రిగుడ జి.మాడుగుల, వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, మండల కేంద్రాలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 15-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## పశువుల ఆస్పత్రి మరమ్మత్తుకు రెండు లక్షలు మంజూరు

మాడుగుల, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎంకోడూరు పశువుల ఆసుపత్రి భవనమరమ్మత్తుకు మండల పరిషత్ నిధులు నుంచి ఎంపీపీ రామధర్మజ రెండు లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంజీవరావు మంగళవారం తెలిపారు. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో ఈ నిధులు మంజూరయ్యని చెప్పారు ఇందుకు ఎంపీపీకి ఉప ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిధులతో పశువుల ఆస్పత్రి భవనాన్ని మరమత్తు చేపట్టి తీర్చి దిద్దుతామని చెప్పారు. ఈ సందర్భంగా భవనాన్ని స్థానిక ప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

## 12న సాగరంలో ఉచిత వైద్య శిబిరం



మాడుగుల, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మాడుగుల మండలం సాగరం కాలనీ పాఠశాల వద్ద ఈనెల 12 వ తేదీన కేజేపురం భానోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం నిర్వహించనట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాపేటి రామకొండలరావు మంగళవారం తెలిపారు. తగరపువలస దగ్గర గలసంగివలస అనిల్ నీరుకొండ హాస్పిటల్ వారి సహకారంతో సర్పంచ్ కొత్తి జయమ్మ ప్రోత్సాహంతో ఉదయం 9గం.లు నుండి, మధ్యాహ్నం 2 గం.లు వరకు అన్ని రకముల చికిత్సలకు మెగా వైద్య నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరికైనా చికిత్స గాని, ఆపరేషన్లు గాని,అవసరం అయిన వారిని బస్సులో తీసుకొని వెళ్లి ఉచితంగా ఆపరేషన్లు చేయించి పంపించడం జరుగుతుందని కాబట్టి ఈ అవకాశం అందరు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## చంద్రబాబు విడుదలకై ఆలయాల్లో ప్రత్యేక పూజలు

మాడుగుల, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసనగా తెలుగుదేశం శ్రేణులు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా 28వ రోజు మంగళవారం వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు తదితరులతో కలిసి మాడుగుల మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలోనూ, చర్చిలోను మసీదులోను ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి చంద్ర బాబు నాయుడును వెంటనే విడుదల చేసే విధంగా కరుణించాలంటూ వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పివి సత్యవతి, పార్టీ నాయకులు అద్దేపల్లి జగ్గారావు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షతో అందరికి ఆరోగ్యం

గాజువాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీఎంసీ 60, 61, 62వ వార్డులకు సంబంధించి ఇందిరాకాలనీ 1 యూపీహెచ్ సీ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.జోన్-5 జెడ్సి ఆర్జివి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయనున్నారని ఇప్పటికే ఈ ఇందిరాకాలనీ-1 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు మ్యాప్ అయి ఉన్న సచివాలయాల పరిధిలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి టోకెన్స్ ఇవ్వడం జరిగిందని, ఆ టోకెన్ ద్వారా ఈ మెగా వైద్య శిబిరంలో వారికి తగిన వైద్య చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని అవసరమైతే కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేసి వారి నయమయ్యే వరకూ ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుందన్నారు. నియోజకవర్గం ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖ పశ్చిమ నియోజకవర్గం మండల కన్వీనర్- 2 అధ్యక్షులు అంగ రాంప్రసాద్ జిల్లా ప్రజారోగ్య శాఖ ప్రధాన వైద్యాధికారి జగదీష్, స్థానిక కార్పొరేటర్లు డాక్టర్ పీవీ సురేష్, బల్ల లక్ష్మణరావు, గుండపు నాగేశ్వరరావు, గులిగిండల లావణ్య, మండల కన్వీనర్-1 అధ్యక్షులు జిల్లా వైస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం

పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్పందన ఈడ ఇంటర్నేషనల్ సమస్త వారి పిలుపుమేరకు గురు స్పందన పురస్కారం 2023 అవార్డు గ్రహీతలు ఆధ్వర్యంలో పాడేరు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వీకే అప్పలరామ్ మాట్లాడుతూ ప్రతి సమస్యకు చావు పరిష్కారం కాదన్నారు విద్యార్థులు ఒత్తిడిని జయించాలన్నారు పరీక్షలు మొదలగు సందర్భాల్లో జీవితంలో ఏదురయ్యే అనేక సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మహత్యలు లేని దేశం స్పందన ఈడ సంస్థ లక్ష్యం అన్నారు వక్తలు మాట్లాడుతూ ఆత్మహత్యలు జరిగిన కుటుంబాలకు ఓదార్పు చాలా అవసరం అన్నారు. సహాధ్యక్షత సిహెచ్ దేవాదేవి ప్రిన్సిపాల్ అవార్డు గ్రహీతలు ఎస్వీ శంకర్రావు, సోనాయి గంగరాజు, శెట్టి శాంత కుమారి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు పరిశీలిస్తున్న ఎంఈఓ

పాడేరు,అక్టోబర్ 10,ప్రభాతవార్త



పాడేరు పట్టణం పరిధిలో ఉన్న పాత పాడేరు, గుడివాడ ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న నాడు నేడు రెండో విడత పనులు మండల విద్యాశాఖ అధికారి ఎస్.రామచంద్రరావు, గిరిజన సంక్షేమశాఖ ఇంజనీరింగ్ అధికారి దేముడు మంగళవారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఎంఈఓ ఆదేశించారు. బ్యాంకులో అందుబాటులో ఉన్న నిల్వల మేరకు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

చోడవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



చోడవరం వార్డు 3ఉప్పవీధి సచివాలయం పరిధిలో జి.వీధి మండలం పరిషత్ పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ గాడి కాసులమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్ బండి నూకాలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు పొట్నూరు అరుణ, వార్డు మెంబర్ ఒరుగంటి నాగమణి, నెహ్రూ బాబు, అందె లక్ష్మి, బగ్గు శ్యామల, ఇవోఆర్డీ చైతన్య, కార్యదర్శి నారాయణ రావు, పాల్గొనగా గవరవరం పిహెచ్సి వైద్యాధికారి ప్రదీప్, మేఘన, మంజూష, గీతం వైద్య కళాశాల వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు, ఆ పార్టీ నాయకులు పుప్పాల రమేష్, పిఎసిఎస్ రాజు, ఉండూరు దేవుడు, కాళ్ళ నర్సింగరావు, లెక్కల కాశీ బాబు తదితరులు పాల్గొన్నారు.

## అస్వస్థతకు గురైన యువకులను పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు

ములగాడ,అక్టోబర్ 10, ప్రభాతవార్త



గాజువాక మండి రెస్టారెంట్లో భోజనం చేసి అస్వస్థతకు గురై మల్కాపురం సెంట్ ఆన్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న యువకులను విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే పి.గణ బాబు మంగళవారంపరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. 13 మంది అస్వస్థతకు గురికాగా 9 మందిని డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. చికిత్స పొందుతున్న మిగిలినవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయన వెంట తెదేపా నాయకులు జోజి బాబు, మాత శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## బీహెచ్ఇఎల్ అధికారులతో సమావేశమైన ఎంపి జీవీఎల్

గాజువాక అక్టోబర్ 10, ప్రభాతవార్త



నాతయ్య పాలెం బీహెచ్ఇఎల్ జీవి జీతేందర్ రెడ్డితో ఎంపి జీవీఎల్ నర సింహా రావు మంగళవారం సమావేశమయ్యారు. కంపెనీస్ స్థితిగతులు పురోగతి, తుంగ్లాం గేటు సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ తుంగ్లాం గ్రామస్తులు తమ గేటు సమస్యను తన దృష్టి తీసుకువచ్చారని, నేడు స్థానిక అధికారులను కలసి మాట్లాడడం జరిగిందని అన్నారు. భూములిచ్చిన రైతులకు దారి ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. వీలైనంత త్వరగా బీహెచ్ ఇఎల్ ఆల్ ఇండియా చైర్మన్ ఢిల్లీలో కలిసి తుంగ్లాం గేట్ ఉదయం ఐదు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు తెరచే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, పప్పు రాజారావు గ్రామస్తులు కలసి ఎంపి జీవీఎల్ కి ధన్యవాదాలు తెలిపారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా జింక్ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు



ములగాడ, అక్టోబర్ 10, ప్రభాతవార్త

స్కిల్ డవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ముఖ్య మంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా గాజువాక డిపో వద్ద గల ఆంజనేయస్వామి ఆలయంలో చంద్రబాబు అక్రమ అరెస్టు నుండి త్వరగా విడుదల అవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే గణబాబు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతం ఏడువార్డుల నాయకులు జోజిబాబు, మాతా శ్రీనివాసరావు, రాంమోహన్ నాయుడు, కాకి పోలీరెడ్డి, మజ్జి మాలినయుడు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైకో ముఖ్యమంత్రి జగన్‌కు జ్ఞానోదయం కలగాలి

గాజువాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త



పాత గాజువాక శ్రీ శ్రీ శ్రీ కుంచుమాంబ అమ్మ వారి ఆలయంలో సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జ్ఞానోదయం కలగాలని కోరుతూ చంద్రబాబు నాయుడుకు దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయం జరగాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసి101 కొబ్బ రికాయలు కొట్టారు. గాజువాక తెదేపా శ్రేణుల ఆధ్వ ర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజాస్వామ్యాన్ని అపహా స్యం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి తీరును ఖండించారు. ఎన్ని కుట్రలు చేసినా 2024లో వైసీపీ రాజకీయ భూస్థాపితం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మద్దతుగా పొర్లుదండాలు



గాజువాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని, ప్రభుత్వం దురుద్దేశంతో అతనిపై పెట్టిన తప్పుడు కేసుల నుంచి త్వరగా విముక్తి కావాలని కోరుకుంటూ మంగళవారం పెద గంట్యాడ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో అరుణా దియేటర్ వద్దనున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన చెంత పొర్లు దండాలు పెట్టి ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి, విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ అధికార దుర్వినియోగం చేసి జాతీయ స్థాయిలో ప్రముఖ నాయకుడిగా వెలుగొందుతున్న ఒక లెజెండరీ వ్యక్తిని ఇలా చెయ్యడం ప్రజలు అందరూ గమనిస్తున్నారని రానున్న ఎన్నికలలో దీని పర్యావసానం జగన్ రెడ్డి ఎదుర్కోక తప్పదని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో 75వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధికి పని చేయండి గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె.వి.మురళి

పాడేరు, అక్టోబర్10,ప్రభాతవార్త



అంకిత భావంతో గిరిజనాభివృద్ధికి పని చేయాలని గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె.వి. మురళి స్పష్టం చేశారు. ఏజెన్సీ పర్యటనలో భాగంగా మంగళవారం ఐటిడిఏ వీడియో కాన్ఫరెన్స్ హాలులో డివిజన్ పరిధిలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2020-21, 21-22, 22-23 ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. మంజూరు చేసిన నిధులు సక్రమంగా వినియోగిస్తే అదనపు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యంగా ఉండకూడదని అన్నారు. నైపుణ్య శిక్షణకు రూ.40 కోట్లకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. గోకులం నిర్మాణాలను, మౌలిక సదుపాయాలు కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. 8 వేల అటవీ హక్కు పత్రాలు లబ్దిదారులు వివరాలను గిరి భూమిలో నమోదు చేసి రైతు భరోసా అందించాలని చెప్పారు. బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్వహణపై ఫిర్యాదులు వస్తున్నాయని వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బర్త్ వెయిటింగ్ హాల్స్ సేవలపై గర్భవతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. వాటి పరిశీలనకు మళ్లీ వస్తానని, ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్షా అమలు పరిశీలనకు వచ్చానన్నారు. సికిల్ సెల్ ఎనిమియా నిర్ధారణ పరీక్షలకు అవసరమైన యంత్ర పరికరాలకు నిధులు విడుదల చేస్తామన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల మ్యూజియం నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అన్నారు. కాఫీ రేట్లు పెంచామన్నారు. కాఫీ ధరలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ మాట్లాడుతూ ఐటిడి ఏ పరిధిలో అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల అమలుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాడేరు డివిజన్‌కు కొత్తగా ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మంజూరుకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదనలు పంపించారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్షా వైద్య శిబిరాలు నిర్వహణ, ప్రధాన మంత్రి ఆది ఆదర్శ యోజన అమలు, స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ పథకాలు పురోగతి, సిసిడిపి కార్యక్రమాలు, ఆర్టికల్ 275 లో చేపట్టిన అభివృద్ధి పనులు, అటవీ హక్కు పత్రాలు పంపిణీ, విద్య, వైద్య సేవలు, పర్యాటక అభివృద్ధి కార్య క్రమాలు, రహదారులు లేని గ్రామాలపై వివరించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు సానుకూలంగా స్పందించారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్.ప్రభాకర్, ఎం.వేంకటేశ్వర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇలు డి.వి.ఆర్.ఎం.రాజు, కె.వేణుగోపాల్, పిఐయుఇఇ కె.లావణ్య కుమార్, పి.ఆర్.ఇఇ. కొండయ్య పడాల్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, గృహ నిర్మాణ శాఖ ఇఇ బి.బాబు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, డిఆర్‌డిఏ పిడి వి.మురళి, పిఎంయు, ప్రోగ్రాం అధికారి రాంగోపాల్, ఉపాధి హామీ ఎపిడి జె.గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## యాస్పిరేషన్ బ్లాక్‌ఫెలో ఉద్యోగాలకు 12న ఇంటర్వ్యూలు : జిల్లా కలెక్టర్

పాడేరు అక్టోబర్10,ప్రభాతవార్త

నీతి ఆయోగ్ యాస్పిరేషన్ బ్లాక్ ఫెలో ఉద్యోగాలకు ఈనెల 12వ తేదీన రెండో విడత ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ నెల 12న రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని తెలియజేసారు. రెండో విడతలో ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్దుల జాబితాను జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్‌సైట్‌లోను పొందుపర్చామని, పిఓ కార్యాలయం నోటీస్ బోర్డులో 19 మంది అభ్యర్థుల జాబితాను ప్రదర్శించడం జరిగిందని పేర్కొన్నారు. రెండవ విడత అర్హత సాధించిన అభ్యర్దులకు వ్యక్తిగతంగా సమాచారం అందిస్తామన్నారు.

## మాజీ ఎంపిటిసి సభ్యులు కిముడు గాసిరామ్‌ను పరామర్శించిన కోడాసింహాద్రి బృందం



పాడేరు,అక్టోబర్10, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిముడు గాసిరామ్ గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొన్న కోడా సింహాద్రి మాజీ ఎంపిటిసి వారి స్వగ్రామం మినుముల పుట్టు ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న కోడా సింహాద్రి బృందం. ఈ సందర్భంగా సీనియర్ నాయకులతో కోడా సింహాద్రి మాట్లాడుతూ కష్ట సమయంలోనే ధైర్యంగా ఉం డాలని మీరు త్వరగాకోలుకోని మండల స్థాయిలో ప్రజలకు మీ సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం వైసిపి పార్టీకి విస్తృత సేవలు అందించి మండల అధ్యక్షులుగా చేసి చేసి అకాల మరణం మరణం చెందిన అరిసెల చిట్టిబాబు స్వగ్రామంధోని పుట్టు వెళ్లి వారి మాతృమూర్తి అరిసెల సువర్ణ అలాగే కీర్తిశేషులు చిట్టి బాబు గారి పిల్లలు సాయి జీవన్ గణపతి వారి యోగక్షేమాలను అడిగి కోడా సింహాద్రి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెబుతూ కష్టసుఖాలలో మీకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ పర్యటనలో కూడా సింహాద్రితో పాటుగా యువసేన నాయకులు కిముడు రవికాంత్ నాయుడు, దామోదరం, అరిసెల రఘునాథ్ ఈశ్వర్, గడుగు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధునాతన డ్రోన్లు సహాయంతో గంజాయి పంట గుర్తింపు

### 8 కేసులు నమోదు.. పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్

పాడేరు,అక్టోబర్10,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు పాడేరు ఏఎస్పీ ధీరజ్ పర్యవేక్షణలో పాడేరు సిఐ సుధాకర్ పాడేరు, హుకుంపేట మండలాల్లో అధునాతమైన డ్రోన్లు సహాయంతో కొండమూలల్లో ఉన్న గంజాయిని గుర్తించి గంజాయి పంట వేసిన వారిని అరెస్ట్ చేస్తున్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఇంతవరకు మొత్తం పాడేరు, హుకుంపేట మండలాల్లో 8 కేసులు నమోదు చేసి తొమ్మిది మంది పంట వేసిన వారిని అరెస్టు చేశారు. ఇందులో పాడేరులో గల కించూరు పంచాయతీ బోంగజంగిలో ఒక కేసు, తొట్లగొందిలో ఒక కేసు, ఇరాడపల్లి పంచాయతీ సరియపల్లిలో ఒక కేసు గంజాయి రైతుల పైన నమోదు చేశారు. అలాగే హుకుంపేట మండలంలో తీగలవలస పంచాయతీ ఒలుబెడ్డ గ్రామంలో రెండు కేసులు, మత్స్యపురం పంచాయతీ పెడబోరుగుల గ్రామంలో రెండు కేసులు, గన్నేరుపుట్టు పంచాయతీ పోర్లు గ్రామంలో ఒక కేసు నమోదు అయ్యాయి. ఈ కేసు నమోదు లో రెవెన్యూ, సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవడం జరిగిందన్నారు. పాడేరు సిఐ మాట్లాడుతూ జీవితాల్ని నాశనం చేసే గంజాయి పంటకు గిరిజనులు దూరంగా ఉండాలని లేనియెడల గంజాయి రైతుల పైన పోలిసు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని సిఐ సుధాకర్ హెచ్చరించారు.

## కూలిన రహదారి వంతెన.... తృటిలో తప్పిన ప్రమాదం...

నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

నిత్యం రాకపోకలు కొనసాగించే ఆ ఆర్ అండ్ బి రహదారి వంతెన హఠాత్తుగా కూలిపోయిన సంఘటన మండలంలోని వేంపాడు, అమలాపురం- శివారు పాటిమీదకు వెళ్లే ఈ రహదారి మార్గమధ్యలో ఉన్న వంతెన ఒక్కసారిగా కూలిపోయింది. మంగళవారం ఉదయం జరిగిన ఈ సంఘటన ఆ సమయంలో రాకపోక లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇప్పటికే ఈ ఆర్ అండ్ బి రహదారి మార్గంలో టోల్ ప్లాజాను తప్పించుకునేందుకు భారీ వాహనాలు ఈ రహదారి మీదుగా వెళ్లడం వలన ఈ రహదారి బీటలు వారింది అటువంటి ఈ రహదారి ఎప్పటికైనా ప్రమాదస్థితికి చేరుకుంటాదని స్థానికులు చెప్పినప్పటికీ స్పందించిన అధికారుల నిర్లక్ష్యం ఈ వంతెన కూలిపోయిన విషయంలో గ్రహించవచ్చు నిత్యం రాకపోకలు కొనసాగించే ఈ రహదారి వంతెన ఒక్కసారిగా కూలిపోవడంతో హఠాత్తుగా రాకపోకలు నిలిచిపోయాయి. ఈ వంతెన కూలిపోయిన విషయం తెలుసుకున్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చేరుకొని ఆశ్చర్యానికి గురయ్యారు సర్పంచ్ పెదపూడి శంకర్రావు, మాజీ సర్పంచ్ సూర కాసుల గోవిందు, ఉప సర్పంచ్ గంట నరసింగరావు లతోపాటు ఇరు గ్రామాల పెద్దలు ఆర్ అండ్ బి అధికారులకు విషయం తెలియజేయడంతో స్పందించిన అధికారులు కూలిన వంతెన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వేంపాడు, అమలాపురం- శివారు పాటిమీద గ్రామాలకు రహదారులు బంద్ కాకుండా గ్రావెల్ తెప్పించి జెసిబితో కూలిన వంతెన స్థలంలో పూడ్చివేసి రహదారి మార్గానికి ఇబ్బం దులు లేకుండా తాతకాలికంగా చర్యలు చేపట్టారు. ఈ రహదారి మార్గంలో వెళ్లే భారీ వాహనాలను నిరోధించాలని శాశ్వతంగా ఈ రహదారికి వంతెన నిర్మించి రహదారికి మరమ్మతులు చేపట్టాలని చుట్టుపక్కల గ్రామస్తులు కోరుతున్నారు. వంతెన కూలిపోయిన విషయంపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించాలని ఆంధ్రమత్స్య కార జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకాయల శ్రీను వాసు డిమాండ్ చేశారు.

## తక్కువ ఖర్చుతో గృహ నిర్మాణం

### 16 లక్షల వ్యయంతో కంటైనర్ హోమ్ -పల్లెలకు విస్తరిస్తున్న పట్టణ పోకడలు -ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొదటిది

ఎస్.రాయవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త





కంటైనర్ హోమ్ ఇప్పుడు మండలంలో హాట్ టాపిక్ కంటైనర్ హోమ్. తక్కువ స్థలంలో నచ్చిన విధంగా ఏర్పాటు చేసుకునే ఈ కదిలే ఇంటిని ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు గ్రామానికి చెందిన వ్యవసాయ శాస్త్రవేత్త అంగిరెడ్డి ప్రసాద్ ఈ ఇంటిని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను ప్రభాతవార్త ముచ్చటించగా ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో దగ్గర ఉండి ఇల్లు కట్టించుకునేకన్నా కంటైనర్ హోమ్ బెస్ట్ అనుకున్నానని, ఇసుక కొరతతో పాటుగా, ఇటుక, సిమెంట్, ఐరన్, కూలీ రేట్లు పెరగడం తదితర కారణాల వల్ల ఈ కంటైనర్ హోమ్ మీద ఆసక్తి కలిగిందని, హైదరాబాద్కు చెందిన విజిబుల్ క్యాబిన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీతో సంప్రదింపులు జరిపి సుమారు రూ.16 లక్షల వ్యయంతో ఈ ఇంటిని కొనుగోలు చేసానని ఆయన తెలిపారు. సదరు కంపెనీ కి ఆర్డర్ చేసిన 45 రోజుల్లో ఈ ఇంటిని తయారు చేసి పంపించారని, మనకు నచ్చిన విధంగా, అన్ని సదుపాయాలతో తయారు చేసి రెండు ట్రాలర్లపై హైదరాబాద్ నుండి కోరుప్రోలుకు తరలించామని ఆయన తెలిపారు. 2 బెడ్ రూంలు హాలు, కిచెన్, 2 బాత్ రూములు వంటి సదుపాయాలతో ఈ ఇంటి నిర్మాణం జరిగిందని తక్కువ స్థలంలో ఈ ఇంటిని ఏర్పాటు చేసుకోవచ్చునని, ఇటువంటి కంటైనర్ హోమ్‌లు ముంబైలో ఎక్కువ అని, తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో ఇది మొదటిది అని ఆయన తెలిపారు.

## పాయకరావుపేట నియోజవర్గానికి సేవ చేయాలనే ఆలోచన ఉంది : మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి



నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి పేద బడుగు బలహీన వర్గాలకు సేవలందించాలని, ఆలోచన ఆ దశలో ఉండేదని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని తపన ఉండేదని జనసేన నాయకు రాలు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి అన్నారు. ఇటీవల భైర ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తి నక్కపల్లి వచ్చిన సందర్భంలో ఆయనతో లక్ష్మి శివకుమారి మాట్లాడారు. పాయకరావుపేట నియోజకవర్గం అంటే చదువుకున్నప్పటినుంచి ఎంత ఇష్టమని, అటువంటి నియోజకవర్గానికి తన ఎమ్మెల్సీగా ఎన్నికైనప్పటినుంచి ఏదో విధంగా సేవ చేయాలనే ఆలోచన ఉండేదని, అది ఏనాటికైనా సాధ్యమవుతుందనే భావన ఏర్పడిందని అందుకే నియోజకవర్గంలో ప్రజలందరిని కలుస్తున్నానని ఆయనతో మాట్లాడినట్లు తెలిసింది..! లక్ష్మీ శివకుమారి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు పాయకరావుపేట నియోజవర్గంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉన్న మేరకు కొన్నిచోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు గతంలో సహకరించిన విషయాలను కూడా గుర్తు చేశారు. దిలీప్ చక్రవర్తి కష్టపడమ్మా ప్రజల దీవెనలు నీకెప్పుడు ఉంటాయి సేవ చేసే వారికి అవకాశాలు వస్తాయని అన్నట్టు తెలిసింది. లక్ష్మి కుమార్ ప్రభాత వార్తతో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజక వర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తానని, ఆ ఆశయంతో ముందడుగు వేస్తున్నానని, అందుకు జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులు, పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యకర్తలు, నాయకులు ఆశీస్సులు అందిస్తారనే నమ్మకం పూర్తిగా ఉందని అన్నారు. దిలీప్ చక్రవర్తిని కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## అదనపు పైపులైన్లు నిలుపుదలకై తీర్మానం చేయండి....మత్స్యకారులు వినతి

నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



స్థానిక ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలు విడిచి పెట్టేందుకు నూతనంగా నెలకొల్పే అదనపు పైపులైన్లు విషయమై తక్షణమే ఉపసంహరించు కోవాలని కోరుతూ పంచాయతీ తీర్మానం చేయాలని మత్స్యకార నాయకులు సర్పంచ్ పిక్కి అప్పలనర్సకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. మంగళవారం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన గ్రామసభ లో ఆందోళనకారులు వినతిపత్రం అందజేశారు. రాజయ్యపేట గ్రామ సభలో సర్పంచ్ పిక్కి అప్పల నర్సకు పిక్కి గంగరాజు, పిక్కి సత్తియ్య, గోసల స్వామి, మైలపల్లి మహేష్, సిరిపల్లి అప్పలరాజు, చేపల సోమేష్, పీక్కి కోటి, కారే భూలోక తదితరులు నాయకత్వంలో అందజేశారు.

## విజయవంతంగా కొనసాగుతున్న జగనన్న సురక్ష వైద్య పరీక్షలు



నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ప్రతిష్టాత్మంగా గ్రామాల్లో జరుగుతున్న ఇంటింటి వైద్య పరీక్షలు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది. గుడిచర్ల పిహెచ్సి వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజలను జగనన్న సురక్ష కార్యక్రమం ఎలా ఉపయోగించుకోవాలో ఇంటి వద్దనే తెలియజేసి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నక్కపల్లి పల్లె వీధిలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నారా భువనేశ్వరుని కలసిన కొప్పిశెట్టి బుజ్జి



నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరుని పాయకరావుపేట నియోజక వర్గానికి సంబంధించిన టిడిపి నాయకత్వం మంగళవారం రాజమహేంద్రవరంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో కలిశారు. ఆ సమయంలో అనిత టిడిపి నక్కపల్లి యువ నాయకుడు కొప్పిశెట్టి బుజ్జినీ పరిచయం చేయడంతో పాటు నియోజకవర్గంలో నాయకులను పేరుపేరునా పరిచయం చేశారు. మీరు చేస్తున్న పోరాటానికి మేము అందరం ఎటువంటి త్యాగానికైనా సిద్ధంగా ఉన్నామని, భువనేశ్వర్‌కి కొప్పిశెట్టి బుజ్జితోపాటు కురుందాసు నూకరాజు, గింజల లక్ష్మణరావు, ప్రగడ వీరబాబు, నానేపల్లి రాఘవులు, గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ, వెలగా శ్రీను, కొంద్రకాసులు, వైబోయిన రమణ, వంగలపూడి శ్రీను, విలియం కేరి, తోలేటి శ్రీను, వాసు తదితరులు తెలిపారు.

## మనస్థాపానికి గురై యువతి ఆత్మహత్య



ఎస్.రాయవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన అల్లం వెంకటరమణ కుమార్తె అల్లం లక్ష్మి మనస్థపానికి గురై ఆత్మహత్య చేసుకున్నదని స్థానిక పోలీసులు తెలిపారు. తండ్రి తెలిపిన వివరాల ప్రకారం తన చిన్న కుమార్తె లక్ష్మి భర్తకి తనకు మనస్పర్ధలతో కోర్టు అనుమతితో విడిపోవడం జరిగింది. విడిపోయిన అనంతరం తను చదువుకుంటానని అనగా ఏలూరు జిల్లాలో యుజిడి అనే చదువు పూర్తిచేసి ఈ నెల రోజుల నుంచి ఇంటి దగ్గరే ఉన్నది. గాజువాక నుంచి మంచి సంబంధం రాగా నా కుమార్తె అరుణ కు డిసెంబర్ పెళ్లి నిశ్చయం చేసుకున్నాం. అరుణ తల్లితో మాట్లాడుతూ అమ్మ నా మొదటి వివాహం చేసినప్పటికీ మీరు చాలా అప్పులు అయ్యారు ఇప్పుడు మళ్లీ నా వివాహానికి తొందరేముంది. ఇప్పుడు నాకెందుకు పెళ్లి నేను చేసుకోనని అని తల్లితో చెప్పింది. పెళ్లికి ఇంటి పత్రాలు తాకట్టు పెట్టి కొద్ది మొత్తాన్ని డబ్బు తీసుకురావడానికి నక్కపల్లి రిజిస్టర్ ఆఫీసికి నా పెద్ద కుమార్తె లక్ష్మీ మాధురి నేను ఉదయం 11 గంటల సమయంలో మేము బయటికి వెళ్ళాము మా తోటి కోడలైన అల్లం మహాలక్ష్మి వైఫ్ ఆఫ్ సత్యనారాయణ సుమారు మధ్యాహ్నం 1.00 సమయంలో నాకు ఫోన్ చేసి లక్ష్మి ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకుందని నేను 108కి ఫోన్ చేశానని చెప్పింది. విషయం తెలుసుకున్న వెంటనే హటాహుటిగా రాగా అప్పుడే డాక్టర్ వచ్చి చూడగా నా కుమార్తె లక్ష్మి చనిపోయిందని నిర్ధారించారు. తన పెళ్లి కోసం మా ఆస్తంతా అమ్ముతున్నామని మనస్థాపనతో తన ప్రాణాలు బలి తీసుకుందని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. తల్లి అల్లం అరుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్.రాయవరం ఎస్ఐ ప్రసాద్ రావు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ యోగ సిద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు

7వ పేజీ తరువాయి..

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఏదైతే అక్రమ అరెస్టయి నెల రోజుల పైగా కావస్తు చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని త్వరలో విడుదల కావాలని కోరుకుంటూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఈరోజు దేవాలయాల్లో చర్చల్లో మసీదుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 54వ వార్డులో శ్రీ యోగసిద్ది అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఏదైతే పదేళ్ల క్రితం ఆర్థిక నేరాలతో అరెస్టయి బెయిల్ పై వచ్చిన అవినీతిపరుడు ఆర్థిక నేరాలపై అరెస్ట్ శిక్ష అనుభవించిన జగన్ అధికారం ఏలుతుంటే నీతిపరుడు 40ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల మహనీయుడు 14ఏళ్ళు పరిపాలన ప్రతిపక్ష నేతగా ఉండి ఎంతో అనుభవం గల చంద్రబాబునాయుడు ని అరెస్టు అయి రిమాండ్లో ఉన్నారు. ఫెడరల్ క్యాస్ట్రో చెప్పినట్టుగా అవినీతిపరులు రాజమేలుతుంటే నీతిపరులు జైలు పాలు అవుతారనే విధంగా ఈరోజు జగన్మోహన్‌రెడ్డి వైనం ఉంది. నిన్న వైయస్సార్సీపీ పార్టీ వారి విస్తృత స్థాయి సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి జోక్స్ వేశారు. ఆ జెక్స్ విని మహిళలు నవ్వుకుంటున్నారు. అంటే చంద్రబాబు నాయుడు అరెస్టు అయిన సంగతి జగన్మోహన్‌రెడ్డి కి తెలియకుండానే అధికారులు అరెస్టు చేశారని చెప్పడం హాస్యస్పదం స్కిల్ డెవలప్మెంట్ అనేది ఒక ప్రొసీజర్ ప్రకారం గానే అన్ని రకాల అనుమతులు తీసుకొని సిమెన్స్ కంపెనీ వారు పెట్టుబడులు పెట్టడం జరిగింది. చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో కలిసి పనిచేసిన అనుభవం నాకు వుంది ఎక్కడ కూడా ఏ పథకంలో గానీ ఏ సిస్టం లోగాన ప్రొసీజర్ లో గాని ఎటువంటి అవినీతికి తావు లేకుండా ఒక నీతి నిజాయితీగా ప్రతిదాన్ని జాగ్రత్తగా పరిశీలించుకుని చేసే చంద్రబాబునాయుడు అవినీతి చేశారంటే ఎవరు నమ్మరు. సాక్షాత్తు జగన్‌మోహన్‌రెడ్డి 2020 జనవరి ఒక న్యూస్ లెటర్ రిలీజ్ చేశారు. స్కిల్ డెవలప్మెంట్ అనేది నెంబర్ వన్‌గా పేర్కొనండం జరిగింది. అంటే కేవలం అవినీతి అక్రమంగా చంద్రబాబు ని అరెస్టు చేయాలని ఉద్దేశంతోనే రాజకీయ కక్షతోనే తాను జైల్లో ఉన్నాను. కాబట్టి తాను శిక్ష అనుభవించాను కాబట్టి చంద్రబాబునాయుడు కూడా శిక్ష అనుభవించాలని దురుద్ధేశంతోనే అక్రమ కేసు పెట్టడం జరిగింది. బస్సు యాత్ర గురించి మాట్లాడితే తాను పదవిలోకి రాకముందు చేసిన పాదయాత్రలా నేడు బస్సు యాత్ర చేయాలి ఆంఒలు మధ్య నిబందనల మధ్యబస్సు యాత్రను చేసి ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప ఇది ప్రజలకి ఏ రంగానూ ఉపయోగకరం కాదని ప్రజలకి ఈ నాలుగున్నర ఏళ్లలో జగన్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాల గురించి కూలంకషంగా తెలుసుని త్వరలోనే జగన్మోహన్‌రెడ్డి అతి భారీ మూల్యం చెల్లించుకోబోతున్నారని రాబోయే రోజుల్లో రాబోయే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీల కలయికతో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయి రాష్ట్రాన్ని సుభిక్ష, సురక్షపాలన చేస్తారని ఆశిస్తూ త్వరలో చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా విడుదలై ఆయురారోగ్యాలు రపనసాదించాలని ఆ యోగసిద్ధ ఆంజనేయస్వామి ని వేడుకుం టున్నాము ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి విజయ్‌బాబు విశాఖ ఉత్తర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ డాక్టర్స్ సెల్ ప్రెసిడెంట్ బొడ్డేపల్లి రఘు, 54వ వార్డు కార్యదర్శి శేఖర్ జిల్లా పార్లమెంటరీ పార్టీ సెక్రటరీ వై వి వి ఆదినా రాయణ విశాఖ ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విశాఖలో ఏసీబీ పంజా

7వ పేజీ తరువాయి..

మారాయి. బల్లకింద చేయిపెట్టడం, ఇష్టానుసారంగా దోచుకోవడం.. ఇదే దాదాపు అన్నీ సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో పనిచేస్తున్న కొంత మంది అధికారుల తీరు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలో లంచాలతో విసిగిపోతున్న జనం పెద్ద ఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంతో అవినీతి అనకొండలుగా మారుతున్న వారందరిపై దృష్టి పెట్టి పంజా విసురుతున్నారు. తాజాగా విశాఖలో ప్రధాన సబ్ రిజిస్టర్ కార్యాలయంలో దాడులు నిర్వహించి లంచం తీసుకొంటుండగా అవినీతి సబ్‌రిజస్ట్రార్ ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. వివరాల్లోకి వెళ్తే విశాఖలో ఉన్న జాయింట్ సబ్ రిజస్ట్రార్ కారా ్యలయం జాయింట్ సబ్ రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులు ఒరిజనల్ తనఖా దస్తావేజును విడుదల చేయడం కోసం లంచం డిమాండ్ చేస్తున్నట్లు అవినీతి నిరోధక శాఖ అధికార్లుకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు మంగళవారం మధ్యాహ్నం 12.55 గంటల ప్రాంతంలో ఏసీబీ అధికార్లు జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జాయింట్ సబ్‌రిజస్ట్రార్ -2 కె.శ్రీనివాసులువద్ద ఉన్న పెట్టెలో లెక్కల్లో లేని 15 వేల రూపాయలను గుర్తించారు. డాక్యుమెంట్ రైటర్ పి.వెంకటరావు , అసిస్టెంట్ డాక్యుమెంటర్ రైటర్ ఎస్.లక్ష్మీ లు ఇద్దరూ ప్రవేటు వ్యక్తులు. ఈ ఇద్దరి ద్వారా జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ -2 కె.శ్రీనివాసులు 15వేల లంచం తీసుకున్నట్లు ఏసీబీ అధికార్లు గుర్తించారు. అనంతరం రసాయన పరీక్ష నిర్వహించి నిర్ధారించారు.

# వైకాపా పొత్తు ప్రజలతోనే...

7వ పేజీ తరువాయి..

పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాల్లో 99శాతం అమలు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో 87 శాతం ప్రజలు పలు పథకాల ద్వారా నేరుగా లబ్ధిపొందారన్నారు. ప్రజలకు చేసిన మంచిని కొనసాగించేందుకు ఓట్లడుగుతామని , అలాగే ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రజలు అందిస్తామని భరోసా కల్పిస్తామన్నారు. చంద్రబాబుపై పెట్టిన కేసులు రాజకీయంగా పెట్టినవే అయితే బెయిల్ ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థ కాకుంటే ఆ వ్యవస్థపైనా టీడీపీ తప్పుడు ఆరోపణలు చేసేదన్నారు. చంద్రబాబు తాను చేసిన పాపాల్లో ఈతకొడుతూ , దుంఖసాగరంలో మునిపోతున్నారన్నారు. యునైటెడ్ నేషన్స్ ఎని ్వరాన్మెంట్ ప్రోగ్రాం , ఇంటర్నేషనల్ లైవ్ స్టాక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అందించిన తాజా నివేదిక ప్రకారం మనుష్యులకు సంక్రమిస్తున్న వ్యాధుల్లో 60 శాతం మొత్తంగా ఉద ్భవించిన అన్ని వా ్యధుల్లో 75శాతం వ్యాధులు జూనోటిక్ వ్యాధులేనన్నారు. జంతువుల నుంచి మనుష్యులకు సంక్రమించే వ్యాధులనే జూనోటిన్ వ్యాధులంటారని, ఈ వ్యాధులు హానికరమైన వైరస్, ఫంగస్ , బ్యాక్టీరియా పారాసైట్ తదితర క్రిముల దా ్వరా సంక్రమిస్తాయన్నారు. జూనోటిక్ వ్యాధులు నియంత్రించేందుకు ప్రజల్లో ఈ వ్యాధులపై సమగ్ర అవగాహన కల్పించేందుకు కేంద్రం ఉన్నత స్థాయి కమిటీని నియమించాలని కోరారు. వైద్యులు, బయాలజిస్టులు, వైద్యనిపుణులు, పశువైద్యులకు ఈ కమిటీలో చోటు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చౌడపల్లి సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

7వ పేజీ తరువాయి..

ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) , మాజీ డిసిసిబి చైరమన్ యు.సుకుమార్‌వర్మ, (తేజ) ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కన్నబాబురాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రాథమిక వైద ్య పరీక్షలు ద్వారా అనారోగ్య సమస్యల్ని గుర్తించి వారికి ఉచితంగా వైద్యం, మందులు అందించడంతోపాటు రోగులకు సలహాలు సూచనలు ఇస్తారు కావున ప్రజలందరూ సురక్ష కార్యక్రమం వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం
## కార్యక్రమానికి విశేష స్పందన

7వ పేజీ తరువాయి..

మంగళవారం విశాలాక్షి నగర్ చలపతినగర్ నుంచి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 2వ రోజు సచివాలయం ప్రాంతాల్లో కలిసి పర్యటించారు ఈసందర్భంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే తిరుగుతుండడం ఆనందంగా ఉందన్నారు. జగన్మోహన్‌రెడ్డి కృషితో ప్రతి ఇంటిలో సంక్షేమ సంతోషం కనిపిస్తోందన్నారు. గడపగడపకు వెళ్తుంటే జగనన్న మమ్మల్ని లక్షాధికారుల్ని చేశారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారని అభివృద్ధి సంక్షేమం జోడెడ్లుగా జగనన్న పాలన సాగిస్తున్నారని చెప్తూరన్నారు. ఆయన నేతృత్వంలో అలుపెరుగని నాయకునిగా నడుస్తున్న ఎమ్మెల్యేగా గెలిపించాలని స్థానిక ప్రజలను కోరారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతానికి సహకరిస్తున్న అధికారులు నాయకులు, కార్యకర్తలు వలంటీర్లు సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో ముత ్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ్‌చందర్, 13వ వార్డు కార్పొరేటర కెల్లా సునీత సత్యనారాయణ ఏపిఐ ఐ సి డైరెక్టర్ మొల్లి అప్పారావు, 10వ వార్డు వైసీపీ ఇన్చార్జి జగ్గుపల్లి అప్పలరాజు, పార్లమెంట్ యువజన విభాగం ప్రదాన కార ్యదర్శి బొండా శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ పేర్ల విజయ్‌చందర్, వైసీపీ నగర కార్యదర్శి చొక్కర శేఖరరావు, మూడు జిల్లాల ఎస్సీ సెల్ ఇచార్జి అల్లం పల్లి రాజు బాబు, నగరమహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి వార్డు అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి వారు మహిళా అధ్యక్షురాలు, కళ, కన్వీనర్లు రాజా బీమా, వి భాషా, సచివాలయం కన్వీనర్లుజీవీఎంసీ సిబ్బంది, అధికారులు వాలంటీర్లు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూ ఆల్ హాస్టల్ రోజువారీ
## ఉద్యోగులను కలిసిన ఎంపీ ఎంవివి

7వ పేజీ తరువాయి..

వైస్ వర్కర్స్ గా పని చేస్తున్నామని మినిమం టైమ్ స్కేల్ ఉద్యోగస్తులుగా పర్మినెంట్ ఉదో ్యగుస్తులుగాచేయలని ఎంపీ ఎంవివి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. అయితే ఈ మేరకు సంబంధిత అధికారులతో మాట్లాడి ఆంధ్రయూనివర్సిటీ ఆల్ హాస ్టల్ డైలీ వర్కర్స్ ఉద్యోగులకు అండగా నిలబడతానని ఎంపీ ఎంవి వి సత ్యనారాయణ భరోసా నివ్వగా డైలీస వేజ ఉద్యోగస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్య క్రమంలో 20వ వార్డు కార్పొరేటర్ ముచ్చల లక్ష్మీసురేష్ 21వ వార్డు వైసీపీ అద్యక్షులు ముధుపాడ రవికుమార్, ఆంధ్రయూనివర్సిటీ ఆల్ హాస్టల్ డైలీ వైస్ వర్కర్స్ అధ్యక్షుడు డి అచ్చిరాజు, అధ్య క్షులు కొయ్యి కాశి, ఉపాధ్యక్షులు పి మంగరాజు, ఆర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి జి నరేష్‌కు మార్, సెక్రటరీ శ్రీనివాసరావు, శంకర్రావు, కోశాధికారి ఎం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురైన బాధితులకు అండగా నిలిచిన అడారి

7వ పేజీ తరువాయి..

రెస్టారెంట్లో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారు. ఈనేపథ్యంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ ఈ సమాచారాన్ని ఆడారి ఆనంద్‌కుమార్ కి తెలయపరిచిన నేపథ్యంలో ఆయన ఆదేశాల మేరకు సోమునాయుడు పారి శ్రామిక ప్రాంత కార్పొరేటర్లు , అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెష్ పార్టీ నాయకులు , సెయింట్ ఆన్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామ ర్శించారు. ఎమ్మార్వో వీరభద్రరావు సీఐజీడి బాబు బాధితులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు ఆడారి ఆనంద్‌కుమార్ వైద్య, ఆరోగ ్య, రెవెన్యూ శానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేశారు తీవ్ర అస్వస్థతకు గురైన నలుగురిని కేజీహెచ్ కు తరలించేందుకు అధికారులు సూచించగా బాదిత కుటుంబ సభ్యులు అంగీకరించని నేపథ ్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ చొరవ తీసుకొని తన సొంత నిధులతో కిమ్స్ ఐకాన్ హిస్పిటల్ లో వైద ్యం అందించేందుకు చర్యలు తీసు కోవడం జరుగుతుందని బాదిత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, ఇన్చార్జిలు, అభిమానులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మండి క్రూడ్స్‌బిర్యానీ ఇష్టంగా తిన్నారు.......13మంది అస్వస్థతకు గురయ్యారు

**-వారిలో 5గురి పరిస్థితి విషమం**

**-మెరుగైన వైద్యంకోసం కృషి ఐకాన్ ఆసుపత్రికి తరలింపు -మండి క్రూడ్స్‌పై కేసు నమోదుచేసిన గాజువాక పోలీసులు**




7వ పేజీ తరువాయి..

గాజువాక అక్టోబర్ 10,ప్రభాతవార్త

ఘుమ ఘుమలాడే బిర్యానీ అంటే ఎవరికి ఇష్టంఉండదు...దీంతో లొట్టలేసుకొని లాగించేసారు. చివరిరి ఆ బిర్యానీయే 13మందిని ఆసుపత్రిపాలు చేసింది. గాజువాకలో పోలీస్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక ప్రధాన కూడలి సమీపంలో ఉన్న మండి క్రూడ్స్ హోటల్‌లో పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 58వ వార్డు ములగాడ ప్రాంతానికి చెందిన 13మంది యువకులు ఆదివారం రాత్రి బిర్యాని తిని ఇంటికి వెళ్ళిపోయారు. ఫుడ్ పోయిజన్ కావడంతో సోమవారం తెల్లవారు జామున ఉన్నట్టుండి వాంతులు విరోచనాలు అయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన వైద్యం కోసం నగరంలోని కెజిహెచ్ ఆసుపత్రికు తరలించారు. చికిత్స తీసుకొనిఇంటికి వెళ్ళిన అనంతరం మరల అదే పరిస్థితి నెలకొనడంతో మళ్ళీ హుటాహుటిన కుటుంబ సభ్యులు మల్కాపురం సెయింట్‌ఆన్స్ ఆసుపత్రిలో వైద్యంకోసం చేర్పించారు. అనంతరం వారిలో సి.హెచ్ తరుణ్, పి.చంద్రశేఖర్, పి.సుదర్శన్, కె. కిషోర్‌కుమార్ అనే యువకుల పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో షీలానగర్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన సిహెచ్ ప్రవీణ్ కుమార్, పి.కుమార్‌రాజా, పి.చేతన్‌కుమార్, టి.రాజేష్.సి.హెచ్ అజయ్, పి.రాకేష్, పి.పూర్ణసాయి, బి.జీవన్ కుమార్, పి.వినయ్ వారిని ములగాడలోని యుపిహచ్‌సికి తరలించారు. అయితే వీరిలో టికేటి రాఖేష్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, నగరంలోని మెరుగైన వైద్యం కోసం కెజిహచ్‌కు తరలించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. దీంతో హోటల్ యాజమాన్యంపై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించారు. రంగంలోకి దిగిన గాజువాక పోలీసులు పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించి, మండి క్రూడ్స్ హోటల్ లో మంసాహారం తినడం వలనే ఈ ఘటన చోటు చేసుకుందని, హోటల్‌పై కేసు నమోదు చేసామని, దర్యాప్తు కొనసాగిస్తున్నామని సి.ఐ. బాస్కరావు తెలిపారు. మొత్తంగా ఇష్టంగా బిర్యానీ తిని ఆసుపత్రిలో13మంది యువకులు తీవ్ర అస్వస్థతకు గురికావడం స్థానికంగా కలకలం రేపుతుంది.

# రాజకీయ కుట్రతోనే చంద్రబాబు అరెస్టు

7వ పేజీ తరువాయి..

అన్నారు. జగన్‌రెడ్డి చేస్తున్న దారుణ కాండ ప్రజలు గ్రహించారని అన్నారు. 90శాతం పథకాలు అమలు చేశామని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. జగన్‌రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కేదారి లక్ష్మి వార్డు అధ్యక్షుడు కె గణపతి, గోడి నరసింహాచారి, శివయ్యబద్రారావు, పి వి రామారెడ్డి, చలం కుమారి డి రామలక్ష్మి, చిన్న, యమ్ మహేష్, కె రవికుమార్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రావణాపల్లి ఎంపిటిసి నిధులతో మంచినీటిబోర్లు

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త




మండలంలోని రావణాపల్లి ఎంపిటిసి ఇరువాడసత్యవాణి యొక్క మండలపరిషత్ నిధులతో సెగ్మెంటుపరిధిలోని వై.ఎన్‌పాకలు, చిననల్లగొండ, రావిమానుపాలెం గ్రామాల్లో మూడు మంచినీటిబోర్లు వేయించారు. ఈ సంధర్భంగా ఎంపిటిసి ఇరువాడ సత్యవాణి మాట్లాడుతూ- గ్రామాల్లో నెలకొన్న మంచినీటిసమస్యను గుర్తించి, అవసరతనుబట్టి బోర్లును వేయిస్తున్నట్టు వివరించారు. కార్యక్రమంలో నల్లగొండసర్పంచ్ జంపారాజకుమారి, సిపిఐ మండలకార్యదర్శి ఇరువా డదేవుడు, వ్యవసాయ కార్మికజిల్లా అధ్యక్షుడు వియ్యపునానాజి, సిపిఐనేత మాదలసత్యనారాయణ,లోతాసింహాచలం, పొట్టికసింహాచలం, జంపాకొండబాబు, విఆర్పీలు సుర్లదేవుడురాజు, మాదలగంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి రక్షణకవచం 'జగనన్నఆరోగ్యసురక్ష'

**చీడిపాలెం ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో ఎంపిపి బడుగురమేష్**


కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త



ప్రజారోగ్యానికి జగనన్న ఆరోగ్యసురక్ష ఎంతో రక్షణకవచంలా ఉంటుందని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. మంగళవారం మండలంలోని చీడిపాలెంలో అధికారులు జగనన్నసురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాపాల్గొన్న ఆయన మాట్లాడుతూ- ఎటువంటి ఖర్చులేకుండా నిరుపేదలకు విలువైన వైద్యం అందించేందుకు సిఎంజగన్ ఈ కార్యక్రమా న్ని అమలులోనికి తెచ్చిందన్నారు. డా.వైఎస్ఆర్ విలేజ్‌క్లినికల్, వైఎస్ఆర్ గ్రామీణారోగ్యకేంద్రాల పరిధిలో వైద్యశాఖ షెడ్యూలుప్రకారం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. ఈ సురక్షలో పేదలకు వైద్యనిపుణులతో 18రకాల పరీక్షలు నిర్వహించి వైద్యం అందించనున్నట్టు వివరించారు. విలువైన ఈయొక్క కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లాలంసీతయ్య, ప్రత్యేకవైద్యనిపుణులు డా.భాగ్యలక్ష్మి, డా.విజయకుమారి, డా.సుచరిత, అలాగే వైద్యాధికారులు డా.సంపత్‌బాబు. డా.మనోజ్ఞ,వైద్యసిబ్బంది, సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, ఎంఇఓ రాంబాబు, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, కోడారాజుబాబు, సర్పంచ్ జంపారాజకుమారి, సచివాలయసిబ్బంది, గ్రామవాలంటీర్లు అలాగే స్థానికనేతలు కొప్పురమేష్, శెట్టిఅబ్బాయిదొర, మద్దికొండరాజుబాబు, కోనాకాశీరాజు, చంద్రుచిన్నబ్బాయి. అర్జున్, మజ్జిఅప్పారావు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## మా 'కినపర్తి' పంచాయితీపట్ల అంత నిర్లక్ష్యమా?

**మౌళికవసతులు కల్పించకపోతే కార్యాచరణచేస్తాం-గ్రామసభ హెచ్చరిక**



కొయ్యూరు. అక్టోబర్10, ప్రభాతవార్త

కినపర్తి పంచాయితీపట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పంచాయితీపరిధిలోని గ్రామాల్లో ఎటువంటి మౌళికవసతుల కల్పనకు ప్రజాప్రతినిధులు చొరవచూపలేదని, ఇదే వివక్షకొనసాగితే తామంతా భవిష్యత్‌కార్యాచరణ ప్రకటిస్తామని గ్రామసభ వేదికగా కినపర్తిసర్పంచ్ రీమెలశ్రీనివాసరావు, వార్డుసభ్యులు, పంచాయితీప్రజలు తీర్మానించి హెచ్చరించారు. ఈమేరకు మంగళవారం కినపర్తిలో గ్రామసభనిర్వహించి తీర్మానంచేసారు. పంచాయితీభవనంలేక, జిసిసిడిఆర్‌డిపోలేక, గ్రామాలకు రోడ్లులేక , తాగునీటిసౌకర్యంలేక ప్రజలు ఇబ్బందిపడుతున్నా పాలకులు పట్టించుకోవడంలేదన్నారు. తమ పంచాయితీ సమస్యలు పరిష్కరించాలంటూ ఎంపి, ఎమ్మెల్యేలకు పలుమార్లు విన్నవించినా ఫలితంలేకపోయిందన్నారు. తమపై ఇదే వివక్ష కొనసాగితే భవిష్యత్‌కార్యాచరణ ప్రకటిస్తామని, తమ సమస్యల పరిష్కారానికి ఆందోళనబాట పడతామని పంచాయితీ సర్పంచ్ రీమెలశ్రీనివాసరావు, వార్డుసభ్యులు, ప్రజలు హెచ్చరించారు. కాగా మంగళవారం పంచాయితీభవనంలేక గ్రామసభను ఒక షెడ్‌లో నిర్వహించినట్టు వారు వాపోయారు.

## కాఫీ అధిక దిగుబడిపై అవగాహన



పాడేరు,అక్టోబర్10,ప్రభాతవార్త

కాఫీ రైతుల అవగహన సదస్సు ద్వారా అవగాహన చేసికొని అధిక దిగుబడి చేసి, నాణ్యమైన కాఫీ పంట పండించి అధిక ధరకు అమ్మలని కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు పిలుపు నిచ్చారు. అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు మండల కుజ్జలీ పంచాయతీ ఎగు మొద్దపుట్టు గ్రామంలో కేంద్ర కాఫీ బోర్డ్ డిడి రమేష్, ఐటీడీఏ కాఫీ బోర్డు విఓ అప్పల నాయుడు ఆధ్వర్యంలో కాఫీ రైతుల అవగహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యాతిధిగా కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ కాఫీ బోర్డ్ డిడి కాఫీ పంట సాగు ఏ విధంగా చేసుకోవాలి, పంట పడిన తరువాత ఏ విధంగా జాగ్రత్తగా తీసుకొని నాణ్యమైన సరుకు తయారు చేసి, అధికమైన లాభసాటి అయిన ధరకు ఎలాగ అమ్మలని సదస్సు ద్వారా అవగహన చేసుకొని లాభం పొందాలని అయన కోరారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువస్తే కేంద్ర కాఫీ బోర్డు ద్వారా నిధులు తీసుకొని అభివృద్ధి తొడు పడతామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కాఫీ బోర్డ్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, కేంద్ర కాఫీ బోర్డు డిడి రమేష్, ఐటీడీఏ విఓ అప్పల నాయుడు, కుజ్జలీ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, కాఫీ బోర్డ్ సిబ్బంది, ఐటీడీఏ, గ్రామ కాఫీ రైతులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షకు విశేష స్పందన...

నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిష్టాత్మక జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలోని దేవవరం గ్రామంలో మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామస్తులు ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవడంతో స్పందన లభించింది. సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి అధ్యక్షతన ఈ శిబిరాన్ని ఎండిఓ శ్రీనివాసరావు, తహశీల్దార్ అంబేద్కర్, దెందుకూరి సీతారామరాజుల ఆధ్వర్యంలో గొడ్డిచెర్ల పీహెచ్‌సీ వైద్యాధికారి మురళీకృష్ణ రెడ్డి సారధ్యంలో వైద్యులతో కూడిన బృందం శిబిరం వద్ద పలు వైద్య పరీక్షలు నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం ఎందుకోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారనేది ప్రజలకు తెలియజేశారు. సర్పంచ్ రాఘవ కుమారి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో పేద ప్రజల ఆరోగ్యాల కోసం ఆలోచించడం ఆ ఆలోచన ప్రకారం ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు, ఉప సర్పంచ్ చంటి రాజు, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగరాజు రాము రాజు, ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, వైకాపా నాయకులు సూర కాసుల గోవిందు, గొర్ల బాబు రావుతోపాటు సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఉన్నారు.

## దిలీప్ చక్రవర్తిని సత్కరించిన కొప్పిశెట్టి వెంకటేష్...



నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

బైరా ఫౌండేషన్ అధినేత దిలీప్ చక్రవర్తిని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఘనంగా సత్కరించారు. నక్కపల్లి వచ్చిన సందర్భంలో ఆయన కలిసిన కొప్పిశెట్టి వెంకటేష్ పార్టీ కార్యకర్తలతో కలిసి పలు విషయాలు మాట్లాడారు. అనంతరం ఆయన సత్కరించి సమాజానికి సేవ చేసే మీలాంటి వారు మా ప్రాంతానికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఆయనతో అన్నారు. పార్టీ నాయకులు అల్లాడ తాతారావు, మెరుగు నాగేశ్వరరావు, పిక్కి గంగరాజు, పెద్దకాపు, అల్లాడ సన్యాసిరావు, మీసాల ఉమామహేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## కందుల దుర్గేష్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి...



నక్కపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

జనసేన టిడిపి సమన్వయ కమిటీ సభ్యులుగా కందుల దుర్గేష్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రకటించడం పట్ల మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా లక్ష్మీ శివకుమారి కలసి కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు కమిటీలో ఉన్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## హెచ్‌పిసిఎల్‌లో కాంట్రాక్టు కార్మికుడు మృతి



గాజువాక, అక్టోబర్ 10,ప్రభాతవార్త

హెచ్‌పిసియల్‌లో భారతి కన్స్ట్రక్షన్ వద్ద సబ్ కాంట్రాక్ట్ మనోజ్ ఎంటర్ ప్రైజేషవద్ద గత 3సం.లుగా సివిల్ పనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు గుర్రం సింహాచలం మృతి చెందాడు. మంగళవారం ఏదావిధిగా డ్యూటీకి వెళ్ళి పనిచేస్తు అనారోగ్యానికి గురయ్యాడు. సూమారు 11.30నిలకు హస్పటల్ తరలిస్తుండగా గుర్రం సింహాచలం(42) కాంట్రాక్టు కార్మికుడు మృతి చేందాడు. 58వ వార్డు ఉప్పరకోలనిలో అద్దె ఇంటిలో భార్య వెంకటలక్ష్మి కుమారుడు రాజేష్, కుమార్తె లావణ్యలతో నివాసం ఉంటున్నాడు. హెచ్‌పిసియల్ కాంట్రాక్టు వర్కు యూనియన్ (సిఐటియు) యూనియన్ సంఘటన తెలిసి వెంటనే మృతుని సింహచంకుటుంబ సభ్యులను పరమర్శించి సబ్ కాంట్రాక్టర్ మనోజ్ ఎంటర్ ప్రైజేష్‌తో మాట్లాడగా సానుకూంగా స్పందించారు. సిఐటియు యూనియన్ హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు అసోషియషన్ చర్చలు జరపగా మృతుని సింహాచలం కుటుంబానికి నష్టపరిహారం 9లక్షలు, దహన ఖర్చులు భార్య వెంకటలక్ష్మికి ఇఎస్ఐ పెన్షన్, పిఎఫ్ ఇవ్వడానికి సబ్ కాంట్రాక్టర్ అంగీకరించారు. ఈచర్చల్లో సిఐటియు నాయుకులు కె.పెంటారావు ఆర్.లక్ష్మణమూర్తి హెచ్‌పిసిఎల్ కాంట్రాక్టు వర్కు యూనియన్ అధ్యక్షులు ఎం.కృష్ణరావు ఉప్పరకోలని పెద్దలు ఎన్.గొవింద గ్రామ కార్యదర్శి గుర్రం రమణకుటుంబసభ్యులు, కాంట్రాక్టర్ తరుపున మజ్జి సోమేసు, కాకి పోలిరెడ్డి ఎం.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ విభాగానికి ఇద్దరు ఎస్సైల బదిలీ


(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉన్న సైబర్ క్రైమ్ విభాగానికి ఇద్దరు ఎస్సైలను నియమిస్తూ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు. మల్కాపురం లా అండ్ ఆర్డర్‌లో ఉన్న కె. రవిశంకర్, గాజువాక క్రైమ్ విభాగంలో ఉన్న ఈ మహేశ్వరావును సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేసారు.

## బాలికపై లైంగిక దాడి కేసులో 20 ఏళ్ల జైలు

విశాఖ క్రైమ్-ప్రభాతవార్త

ముక్కుపచ్చలారని చిన్నారిపై వికృతి చేష్టలు చేసి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తికి 20 ఏళ్ళ జైలు శిక్ష విధిస్తూ నగరంలోని ఫోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి జి.ఆనందిని మంగళవారం తీర్పు చెప్పారు. జైలు శిక్షతోపాటు రూ.15 వేలు జరిమానా చెల్లించాలని లేని పక్షంలో అదనంగా మూడు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని ఆ తీర్పులో పేర్కొన్నారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్ కారణం కృష్ణ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నిందితుడు షేక్ కాసిం(45) గాజువాక దగ్గర రాజుల సత్యసాయి నగర్‌లో ఉంటున్నాడు. స్థానికంగా డ్రైవర్‌గా పనిచేసేవాడు. బాధితురాలు(9) నిందితుని ఇంటి ముందు వరసలో ఉంటుంది. నిందితుడు2016 జూలై ఐదో తేదీ ఉదయం చిన్నారి తల్లిదండ్రులు పని నిమిత్తం వేరే ప్రాంతానికి వెళ్లారు. బాలిక ఒక్కరే ఇంటి దగ్గర ఉంది. ఇదే అదునుగా నిందితుడు ఉదయం 9గం.ల సమయంలో బాలికను తన ఇంటికి పిలిచాడు. ఇంటికి వచ్చిన బాలికను ఇంట్లో పెట్టి తలుపులు వేశాడు. ఆమె శరీరంపై పలు చోట్ల గట్టిగా అది మాడు. అంతటితో ఆగకుండా బాలికపై వికృత చేష్టలకు పాల్పడ్డాడు. భయంతో కేకలు వేసిన చిన్నారిని చుట్టుపక్కల వారు రక్షించారు. బాధితురాలి సోదరుడు రావడంతో జరిగిన విషయాన్ని వివరించింది. సాయంత్రం ఐదున్నర గంటలకు ఇంటికి వచ్చిన చిన్నారి తల్లి దుర్గాదేవికి విషయం తెలిసి వెంటనే గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేసింది. గాజువాక పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేశారు. కాసింపై భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 354, ఫోక్సో చట్టం సెక్షన్ 5(ఎం)(6) కింద కేసు దర్యాప్తు చేసి నేరాభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో ఐపీసీ 354 సెక్షన్ కింద ఐదు సంవత్సరాలు, ఫోక్సో చట్టం కింద 20సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. బాధితురాలికి నాలుగు లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని ప్రభుత్వానికి సూచించింది.



**మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు వారితోపాటు సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, మాజీ ఎంపీపీ దేవర సత్యనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, ఉప సర్పంచ్ చంటరాజు, అంగరాజు రాము రాజు, ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు తదితరులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసిన దృశ్యం... (నక్కపల్లి, ప్రభాతవార్త)**

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

## నగరంలో రక్త నిల్వల కొరత ఉంది -కళా హాస్పిటల్‌లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు విశేష స్పందన -అధిక సంఖ్యలో రక్తదానం చేసిన యువత



మాధవధార, అక్టోబర్ 10, ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, కాచి వడపోసిన నీటిని త్రాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కళా హాస్పిటల్ అధినేత డా.పైడి కళావెంకట రమణమూర్తి తెలియజేశారు. మంగళవారం నగరంలోని ప్రముఖ వైద్యాలయం కళా హాస్పిటల్, రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా కళా హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా అధిక సంఖ్యలో యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కళా హాస్పిటల్ అధినేతలు డా.పైడి వెంకటరమణమూర్తి, డా.కళావతి మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు అధికంగా ఉండడంతో నగరంలో రక్త నిల్వాల కొరత ఉందని రక్త నిల్వాల కొరతతో రోగులకు సమయానికి రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ తరుణంలో యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కళా హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ వెంకట రమణమూర్తి మిత్రబృందం, రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్, సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు

పీఎం పాలెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజర్ కార్యదర్శి కోరాడ రాజబాబు ఆదేశాలు మేరకు 7వ వార్డ్ టీడీపీ పార్టీ కుటుంబ సభ్యులు చంద్రంపాలెం దుర్గాదేవి గుడిలో ప్రత్యేక పూజలు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసు పెట్టి రిమాండ్‌కు పంపించిన స్కిల్ డెవలప్మెంట్ కేసు నుండి నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ చంద్రంపాలెం దుర్గాదేవి గుడిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 7వార్డ్ కార్పరేటర్ పిల్లా మంగమ్మ అధ్యక్షులు పిల్లా నరసింగరావు, ప్రధాన కార్యదర్శి కానూరి అచ్యుతరావు, విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్య ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ , పోతిన నాయుడు, పోతినా బుజ్జి, పొతిన బాలాజీ, గోజిపిల్లి సూర్రజు, పి.లక్ష్మణా, పి.వాసు, పి.సొంబాబు, జి.రమణ, పి.చిన్నారావు, పి.తౌటయ్య, జి.బాలాజీ, పి.రాము కుమార్ నాగేశ్వరావు, వాసుపల్లి బండయ్య, దాడి వెంకటేశ్వరరావు, ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భీమిలి నియోజకవర్గం జెపి రాజు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో సూచనలు



పీఎం పాలెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఇందిరా నగర్‌లో గల సరస్వతి గ్రౌండ్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో డా.పి. జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు పాల్గొని అమూల్యమైన సూచనలు చేశారు. ఇవి గ్రామీణ ప్రాంతం ఐన సొంత్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల ఎస్ఆర్‌పురం, ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల వేములవలస, ఆర్.తాళ్లవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పెదనాగమయ్యపాలెం, రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల పద్మనాభం, పట్టణ ఆరోగ్య కేంద్రాలు చంద్రానగర్-1, రంగిరీజువీధి, ఇందిరా కోలనీలలో ఓపీ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతం 4 కేంద్రాలలో సాయంత్రం 6గం.ల వరకు 2037 మంది, పట్టణ ప్రాంతంలో 1421 మందికి మొత్తం 3458 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసినలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, గౌరవ వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుది అక్రమ అరెస్టు : మాజీ మంత్రి కిడారి

హుకుంపేట, అక్టోబర్ 10, ప్రభాతవార్త



టీడీపీ మేనిఫెస్టో చూసి, వైసీపీ పార్టీ ఓటమి భయంతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయించారని, అరకు నియోజక వర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. హుకుంపేట మండలం మత్యపురం పంచాయతీ ఉప్ప గ్రామంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ఉప్ప తెలుగుదేశం పార్టీ యువ నాయకులుతో నిరాహార దీక్షకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆతిథిగా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ సమిష్టిగా నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. మత్యపురం మాజీ సర్పంచ్ బాడంగి నర్సింగరావు,వార్డు మెంబర్ చప్పలి కామేష్‌తో సహా సుమారుగా 30మంది వైసీపీ పార్టీ నాయకులు కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాటాడుతూ తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టో చూసి వైసీపీకి భయం వచ్చిందని వైసీపీ పార్టీ ఓటమి భయంతో చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేయించారని న్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పట్నుంచి అరాచక పాలనకు తెరలేపి కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని ఎటువంటి ఆధారాలు లేనప్పటికీ చంద్రబాబును తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించడం చాలా దారుణమని వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఇంటికి పంపడం ఖాయమని రాజకీయ కక్షతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని రాష్ట్రంలో శాంతి భద్రతలు కరువయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని అరెస్టు చేయడం వైసీపీ జగన్ ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు, ప్రధాన కార్యదర్శి సిర్లం సూర్యకాంతం,అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ సాగర సుబ్బారావు, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు,స్థానిక సర్పంచ్ పాడి అప్పలమ్మ, పాడి బాలన్న, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,తాడేపుట్టు సర్పంచ్ సోమేలి లక్ష్మయ్య, అరకు వేలి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ కిల్లో సాయిరాం, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ చప్పలి శంకర్రావు, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రెటరీ కర్ర అప్పి బాబు, టీడీపీ సీనియర్ నాయకులు బొడ్డ శ్యామ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి దస్యుంక రమేష్, రాపా మాజీ సర్పంచ్ శత్రు భొంజుబాబు, పాతకోట మాజీ సర్పంచ్ పెల్లమల రామ లింగం, మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ తమిలే సూకరాజు, ఉప్ప టీడీపీ నాయకులు పాతని వెంకటేశ్వరరావు, అశోక్, మాజీ ఎంపీటీసీ సూకరాజు, మాజీ సర్పంచ్ దేముల, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అప్పన్న, అరకు పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కళావతి, అరకు అసెంబ్లీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కోడా రాంబాబు, తదితరులు టీడీపీ జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి



రంపచోడవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఏజెన్సీని అభివృద్ధిపరిచే విధంగా స్వచ్ఛంద సంస్థల ముందుకు రావాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలో ఉమా ఎడ్యుకేషన్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎస్వీ రెడ్డి వారి ఆధ్వర్యంలో వికలాంగులకు చెక్కులు, వికలాంగుల చిన్నపిల్లలకు ఐదు రకాల న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమానికి ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ సమాజ ఆధార్ పునరావాస కేంద్రాల ద్వారా సంక్షేమ కార్యక్రమం నుండి 50 మంది వికలాంగులకు ఏ పద్ధతి నిమిత్తం మూడు లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఉమాదేవి ఏజెన్సీలోని ఎంతమంది వికలాంగులు ఉన్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీయగా రంపచోడవరం, గంగవరం, దేవి పట్టణం మండలాలలో సుమారు 900 మంది వికలాంగులు ఉన్నట్లు సంస్థ అధికారి యస్ వి.నాయుడు ప్రాజెక్ట్ అధికారి వారికి వివరించడం జరిగింది. ఉమాదేవి రెండు నెలలకు సుమారు వందమంది వికలాంగుల పిల్లలకు పోషక ఆహార కిట్లు అందజేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి వారికి ఆయన తెలియజేయడం జరిగింది. ఏజెన్సీలోని ఆరోగ్య, విద్య, జీవన ఉపాధులు, సింగిల్ సాధికారిక పునరావాస కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి వారికి ఆయన వివరించడం జరిగింది. ముందుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఐటీడీఏ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మి, వైద్యాధికారులు వి.రంజి, ఈ సమస్యకు సంబంధించిన అధికారులు సిబ్బంది వికలాంగులకు సంబంధించిన తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రాపర్టీ టాక్స్ బోర్డ్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారులను కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి

యలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి మంగళవారం సిడిఎంఏ, అడిషనల్ డైరెక్టర్ నెంబర్ సెక్రెటరీ ఏపీ ప్రాపర్టీ టాక్స్ బోర్డ్ డిప్యూటీ ఇంజనీరింగ్ సంబంధించిన అధికారులను అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలోనూ టాక్స్ విషయంలోనూ అధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా యలమంచిలి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని త్వరగా తిన అప్రూవల్ మంజూరు చేయవలసిందిగా కోరారు మున్సిపాలిటీలోని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోవు వాటిని కులం క్యూష్సన్‌గా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కొండలరావు మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి డిఈ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పులపర్తిలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం



యలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పులపర్తి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు, మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్ అన్న సురక్ష ద్వారా నిరు పేదల ఇంటి వద్ద వైద్యం జరుగుతుందని, పేదవాడికి అవసరమైన విద్య ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టిన అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అందరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదేపు గోవిందు, ఎంపీడీవో సత్యనారాయణ, తహశీల్దార్ రాణి అమ్మాజీ, సర్పంచులు, మొగలపల్లి సత్యనారాయణ, మర్రి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసిపి నాయకులు శేఖర్, బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఆల్ పొలిటికల్ పార్టీస్ సమావేశం నిర్వహించాలని వినతి

యలమంచిలి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల సంబంధించిన సమావేశాలు జరుగుతుండేవి కానీ ఎన్ఏఓబి కార్యాలయం అచ్చుతాపురం మండలం రామన్నపాలెం గ్రామానికి తరలించడంతో అక్కడ ప్రతి మంగళవారం ఆల్ పొలిటికల్ పార్టీస్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆల్ పొలిటికల్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని అన్ని పొలిటికల్ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులు మంగళవారం తహశీల్దార్ రాణి అమ్మాజీకి వినతిపత్రం సమర్పించారు. పాత పద్ధతి ప్రకారం యలమంచిలి నియోజకవర్గ కేంద్రమైన యలమంచిలి పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలోనే ఆల్ పొలిటికల్ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ రాణిఅమ్మాజీని కోరారు. వైఎస్సార్ పార్టీ నుండి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఎర్రయ్యదొర, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, తెలుగుదేశం పార్టీ నుండి ఆడారి రమణబాబు ఆదిమూర్తి, జనసేన పార్టీ నుండి బోద్దపు శీను, లాలం సోమనాయుడు పాల్గొన్నారు.

# పెద కోడపల్లిలో జగనన్న సురక్ష



పెదబయలు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

పెద కోడపల్లిలో జగనన్న సురక్ష ఎంపీడీఓ ఎల్. పూర్ణయ్య, మండలంలో పెడికోడాపల్లి పంచాయితీ కేంద్రంలో మంగళవారం జగనన్న సురక్ష నిర్వహించారు. పెదకోడపల్లి సచివాలయం పరిధిలో మొత్తం 615 మంది ఓపి నమోదైనట్లు ఎంపీడీఓ ఎల్.పూర్ణయ్య తెలిపారు మగ 160 స్త్రీలు 455 పిల్లలు 27 మంది మెరుగైన వైద్యం కోసం 13 మందిని జిల్లా హాస్పిటల్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే ఫాల్గుణ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న సురక్ష కార్యక్రమంని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీర్ఘకాలంగా ఉన్నటువంటి జబ్బులను సరిఅయిన వైద్యం కోసం చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుండి ప్రత్యేక వైద్యాధికారులు స్థానిక వైద్యాధికారులు ఐసిడిఎస్ సిబ్బంది వైస్ సర్పంచ్ బట్టి అప్పారావు కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి



చింతపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఆరోగ్యాంధ్రే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. గ్రామీణ స్థాయిలో కూడా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని బెన్నవరం గ్రామ సచివాలయం పరిధిలోని ఆ గ్రామ ఎంపియూపి పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 15 వేల సచివాలయాల్లో ప్రతిరోజు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఈ సచివాలయం పరిధిలో ఈరోజు 200 మందికి ఇక్కడ వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామీణ స్థాయిలో ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వచ్చి టోకెన్ జనరేట్ చేసే సమయంలో ఒకవేళ మీరు లేకపోయినా వైద్య శిబిరాలకు వచ్చి కూడా టోకెన్లు జనరేట్ చేసుకొని వైద్య సేవలు పొందొచ్చన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి అనారోగ్య సమస్యకు ఈ వైద్య శిబిరాల్లో పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే ఆనందం ఉంటుంది. ఆనందం ఉంటేనే సంపద సృష్టి సాధ్యమవుతుందని అప్పుడే అందరూ సంతోషంగా ఉంటారన్న ఉద్దేశంతోనే ఈ సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, సచివాలయం కన్వీనర్లు, ఆరోగ్య సిబ్బంది,ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు వినియోగించుకోవడంలో ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. వైద్య శిబిరంలో వైద్యులు ఇచ్చే మందులు ప్రజలు వినియోగించుకునేలా ఆరోగ్య సిబ్బంది అవగాహన పరచాల్సి ఉందని,నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. మేజర్ ఆపరేషన్స్,మెరుగైన చికిత్స కోసం ఆరోగ్యశ్రీలో ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా ఇక్కడి నుంచి సిఫార్సు చేస్తారన్నారు. ఇందులో ఏ ఒక్క దానికి ఒక్క రూపాయి కూడా ప్రజలు చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి రూపాయి ప్రభుత్వమే చెల్లించి ఉచితంగా సేవలు అందిస్తుందన్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరిన వారికి ఆరోగ్య ఆసరా కింద మీరు రోజువారి పనిని కోల్పోతున్నందుకుగాను ప్రభుత్వమే స్వయంగా డబ్బులు చెల్లిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రాథమిక ఆరోగ్య తనిఖీలు చేసుకోవడం అనేది అవసరమన్నారు. గర్భం దాల్చిన తర్వాత తల్లి,బిడ్డ ఆరోగ్యంగా ఉండాలని పౌష్టికాహారం తీసుకునే దానికోసం అవగాహన కల్పించేందుకు అంగన్వాడీల ఆధ్వర్యంలో పౌష్టికాహార స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, బాలామృతం పథకం కింద ప్రభుత్వం కూడా వారికి ఉచితంగా అందిస్తుందన్నారు. బిడ్డ పుట్టినప్పుడు ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యవంతమైన సమాజం తయారవుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో వైద్యాధికారులు లక్ష్మీకాంత్, రమణ బాబు, శ్రీహరి, జగదీష్ వైద్య సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బచ్చెల సన్యాసమ్మ, ఎంపిటిసి గెమ్మెలి సోని, ఉప సర్పంచ్ గెమ్మిలి నాగేశ్వరరావు, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బచ్చెల బొజ్జన్న దొర,ఎంపిపి కోరాబు అనుషా దేవి, మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి, జెసిఎస్ మండల కన్వీనర్ పాంగి గుణబాబు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, ఎంపిడిఓ ఆశాజ్యోతి, కో-ఆప్షన్ సభ్యులు నాజర్ వలీ, చింతపల్లి ఎంపీటీసీలు పద్మ, జయలక్ష్మి, తాజంగి వైస్ సర్పంచ్ గెమ్మిలి రవి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కురసా తిరుపతి, సోషల్ మీడియా కన్వీనర్ జల్లి రవి, సచివాలయ కన్వీనర్స్ బచ్చెల రమణమ్మ, తాంబేలి వినోద్ కుమార్, తమ్మెంగుల సర్పంచ్ లక్ష్మయ్య నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా కాగడాలతో సంఘీభావం

## పాల్గొన్న అరకు పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం

చింతపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త



నెలరోజులైనా నేటికి చంద్రబాబు నాయుడుపై వేసిన నిందలను నిరూపించలేకపోయిన వైకాపా ప్రభుత్వం కుట్ర బయటపడిందని అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, బూత్ కన్వీనర్ బేతనాగులు అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో చింతపల్లి పంచాయితీ చిన్న గెడ్డ గ్రామంలో మర్రి మంగులు, యూనిట్ ఇన్‌చార్జ్ కిముడు అప్పారావు, పాంగి సద్దు సమక్షంలో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ప్రజలు కాగడాలతో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిహెచ్ నాగవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

గొలుగొండ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



సిహెచ్ నాగవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎంపీపీ గజ్జలకు మన కుమారి, జడ్పిటిసి ఎస్వీ గిరిబాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల పక్షపాతైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు పేదల కోసం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఇందులో బాగంగానే ప్రతి సచివాలయంలో హాస్పటల్‌కు రాలేనటువంటి రోగులను క్షేత్రస్థాయిలోనే ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఆశ కార్యకర్తల సాయంతో ముందుగానే ప్రతి ఇంటిని స్కీనింగ్ చేసి రోగులను గుర్తించి వారిని గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి తరలిస్తారని అన్నారు. ఇదే కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిహెచ్ నాగవరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక పిహెచ్‌సి వైద్యులు హరి ప్రవీణ్, గాయత్రిలు రోగులకు పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, ఈవోపీఆర్డి రఘురాం, సర్పంచ్ ఎలమంచిలి రఘురామచంద్రరావు, మెడికల్ సిబ్బంది, అరబిందో ఎమర్జెన్సీస్ 104 ఎంప్లాయిస్ గ్రామ వాలెంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా 2500 బస్సులు : ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు



నర్సీపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో కొత్తగా 2500 ఆర్టీసి బస్సులను ప్రవేశపెట్టనున్నట్లు ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన నర్సీపట్నం ఆర్టీసి డిపోను పరిశీలించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 1500 డీజిల్ బస్సులు 1500 కొనుగోలు చేశామని, 1000 ఎలక్ట్రికల్స్ బస్సులకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. త్వరలో ఈ బస్సులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. దసరా పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసి బస్సుల్లో ప్రత్యేక రాయితీ కల్పిస్తుందని, రాను పోను ప్రయాణాలకు పది శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. రాయితీల పెంపచడం ద్వారా ఓఆర్ పెంపుతో ఆదాయం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రయాణికులపై భారం తగ్గించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిబ్బందికి హయర్ పెన్షన్ ఆప్షన్ సదుపాయం కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం అదిరాజాసింగ్ రాణా, నర్సీపట్నం ఈ ఆర్టీసి డిపో మేనేజర్ ధీరజ్ పాల్గొన్నారు.

# నర్సీపట్నం నియోజకవర్గంలోని అందని ద్రాక్షగా పశువైద్యం

## జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం(నాతవరం) అక్టోబర్ 10, ప్రభాతవార్త

నర్సీపట్నం నియోజకవర్గంలో పశువైద్యం అందని ద్రాక్షలా మారిందని జనసేన పార్టీ -నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. మంగళవారం నాతవరంలోని వెటర్నరీ ఆసుపత్రిని సందర్శించారు. అనంతరం ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నాతవరంలో నూతనంగా వెటర్నరీ ఆసుపత్రి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారని, అయితే డాక్టర్ లేకుండానే ఆసుపత్రిని ప్రారంభించిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. మండలంలో గునుపూడి, నాతవరం, శృంగవరం గ్రామాల్లో మూడు వెటర్నరీ ఆసుపత్రులు ఉన్నా వైద్యులు నియమించలేని పరిస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. నర్సీపట్నం మండలం వేములపూడి వెటర్నరీ ఆసుపత్రికి డాక్టర్ లేరన్నారు. నియోజకవర్గంలో అనేక చోట్ల వెటర్నరీ ఆసుపత్రుల్లో ఇన్చార్జ్ డాక్టర్లతో కాలం వెల్లదీస్తున్నారని, దీంతో పాడి రైతులకు చెందిన పశువులకు అనారోగ్యం సంభవిస్తే సకాలంలో వైద్య సేవలు అందటం లేదని ఆరోపించారు. నూకవరపాలెం మండలం రాచపల్లి వెటర్నరీ ఆసుపత్రి భవనం శిధిలావస్థకు చేరింద న్నారు. నాతవరం ఎస్సై బదిలీ అయి మూడు నెలలు కావస్తున్నా ఎస్సై పోస్టు భర్తీ చేయించలేకపోయా రన్నారు. ఎస్సై స్థాయి అధికారి నియమించకపోతే మండలంలో శాంతి భద్రతల సమస్య తలెత్తే అవ కాశం ఉందన్నారు. తాము సమస్యలపై ప్రశ్నిస్తే నాయకుల చేత బూతులు తిట్టించేందుకు ఇస్తున్న ప్రాధా న్యత సమస్యల పరిష్కారంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం. లేదన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలోని వెటర్నరీ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న డాక్టర్ల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గొంప ప్రసాద్, బద్రి, వెలగల నూకరాజు, రేగటి రాజు, చినరాజు, నాగేశ్వరరావు, జొన్న మహేష్, అంబటి లోవరాజు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు ప్రజలే అండ

## టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర

అరకులోయ, అక్టోబర్ 10, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి ప్రజలంతా అండగా ఉన్నారని ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ అరకులోయలో దీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం దీక్షా శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలని ప్రజలను ఆయన కోరారు. జగన్ నియంతృత్వ ధోరణి ని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. జగన్ రాక్షస పాలన పోతేనే రాష్ట్రం బాగుపడుతుందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు అంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అరాచక పాలనపై అలుపెరుగని పోరు సాగించేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, భద్రత కరువయ్యాయని ఆయన పేర్కొన్నారు. తమ అధినేతను విడుదల చేసే వరకు ఈ నిరసన ఆపేది లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు కు భరోసా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల సర్పంచ్ వంతాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు సోమెల ఒనాది, కిల్లో జగన్ కుమార్, మాజీ ఎంపీటీసీలు స్వాభి దొన్ను, కిల్లో కుమార్, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బూర్జలక్ష్మి, యూనిట్ ఇన్చార్జ్ కొర్రా నీరజ, క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల, సివేరి ఇచ్చావతి, వైస్ సర్పంచ్ శెట్టి విజయ నిర్మల, చందు పాడి, వార్డు సభ్యులు సొన్నాయి గంగమ్మ, కిముడు త్రినాథ్, బద్నాయిక్ రాము, వంతాల తుమ్ నాత్, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి పొందోయి అర్జున్, కిలో నాగరాజు, టిడిపి సీనియర్ నాయకులు వంతాల కోగేశ్వరరావు, రత్నాల సంజీవరావు, సివేరి జగబంధు, వంతల రాము, పాండోయి తులావతి, సివేరి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అధిక రక్తపోటు కలిగిన గర్భిణీని బలవంతంగా చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు

## కుటుంబ సభ్యులను ఒప్పించి ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టిన దారకొండ వైద్యాధికారిని డీకే హిమబిందు



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మండలంలో దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి చిన గంగవరం గ్రామంలో అధిక రక్తపోటుతో బాధపడుతున్న గర్భిణీని వైద్యులు బలవంతంగా చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వివరల్లోకి వెళితే, చిన్న గంగవరం గ్రామానికి చెందిన కోడా దేవిక రెండో కాన్పు తొమ్మిదో నెలలో ప్రవేశించింది. అయితే గర్భిణీకి వారం రోజులుగా రక్తపోటు అధికంగా ఉండడంతో స్థానిక ఏఎన్ఎం దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు దృష్టికి తీసుకొని వెళ్ళింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం వైద్యాధికారి గ్రామానికి వెళ్లి గర్భిణీని పరీక్షించారు. ఆమెకు రక్తపోటు అధికంగా ఉండడంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి వెళ్లాలని, గర్భిణీ, ఆమె అత్తకు తెలియజేశారు. అయితే గర్భిణీ చింతపల్లి ఏరియా ఆసుపత్రి వెళ్లేందుకు అంగీకరించలేదు. దీంతో వైద్యాధికారి సుమారు మూడు గంటల పాటు కౌన్సిలింగ్ చేసి, గ్రామ పెద్దల సహకారంతో అంబులెన్స్‌లో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. గర్భిణీ ఆరోగ్యాన్ని నిలకడగా ఉందని, అధిక రక్తపోటు వల్ల తల్లి బిడ్డకు ప్రమాదం కలిగే అవకాశం ఉందని, వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందించాలని చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వైద్యాధికారి తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి పూర్వ స్పందన

## శిబిరంలో 268 మంది రోగులకు వైద్య చికిత్సలు

వి.ఆర్.పురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



గ్రామాల్లోని రోగుల వద్దకే వైద్య బృందాలను తరలించి, పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే సంకల్పంతో, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలకు రోగుల నుండి అపూర్వ స్పందన లభిస్తోంది. మంగళవారం మండలంలోని రామవరం గ్రామ పంచాయతీ పరిధిలోని, సోముల గూడెం సచివాలయంలో నిర్వహించిన జగనన్న వైద్య సురక్ష శిబిరానికి 268 మంది రోగులు తరలివచ్చి, వైద్య పరీక్షలు చేపించుకొని, చికిత్సలు పొందినట్లు రేఖపల్లి వైద్యాధికారి ధనలక్ష్మి ప్రభాతవార్త కు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఎంపిపి కారం లక్ష్మి, స్థానిక సర్పంచ్ కారం బుచ్చమ్మలు ప్రారంభించారు. శిబిరంలో రేఖపల్లి వైద్యదికారి డాక్టర్ ధనలక్ష్మి, జీడిగుప్ప వైద్యాధికారులు డాక్టర్ సూర్యప్రకాష్, డాక్టర్ రోజారమని, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీహర్ష, డాక్టర్ శిరీష, కంటి వైద్య నిపుణులు డాక్టర్ కిషోర్ కుమార్‌లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పి.హెచ్.ఎన్ భద్రకాళి, హెచ్‌వి పున్నమ్మ, సిహెచ్ఓ నూప పవన్ కళ్యాణ్, సత్యనారాయణ, రేఖపల్లి ఎంపిటిసి బంధం విజయలక్ష్మి, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, వి.ఆర్.ఓ గొర్రె హైమావతి, జెసిఎస్ ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, ఎస్సి, ఎస్టి విజిలెన్స్ మానిటరింగ్ కమీషన్ సభ్యులు చిక్కాల బాలు, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు, రోగులు పాల్గొన్నారు.

# షాట్ పుట్ అండర్ 17లో కెజిబివి విద్యార్థి ప్రతిభ

వి.ఆర్.పురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



కాకినాడ నగరంలో మంగళవారం జరిగిన అండర్ 17 షాట్ పుట్ పోటీల్లో, మండల కేంద్రం రేఖపల్లిలోని కస్తూర్ భా గాంధీ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కుంజా లలిత జిల్లా స్థాయి విభాగంలో మొదటి స్థానంలో నిలిచింది. జిల్లా స్దాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన లలిత, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు కే.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ పి.వెంకటమ్మ వెల్లడించారు. చింతూరు మండలం, ముకునూరు గ్రామానికి చెందిన లలిత రేఖపల్లిలోని కె.జి.బి.వి పాఠశాలలో చదువుకుంటుంది. తన ప్రతిభతో జిల్లా స్దాయిలో రేఖపల్లి కె.జి.బి.వికి గుర్తింపు తీసుకొని వచ్చిన విద్యార్థిని లలితను, ఆమె తల్లి దండ్రులు శ్రీరాములు దుర్గమ్మలను కేజిబివి స్పెషల్ ఆఫీసర్ వెంకటమ్మ, పిటి కారం లక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

**ఎంపిపి, జడ్.పి.టి.సిల అభినందనలు.....**

రేఖపల్లిలోని కె.జి.బి.వి పాఠశాలలో 10వ తరగతి చదువుకుంటు, కాకినాడలో జరిగిన అండర్ 17 షాట్ పుట్ పోటీల్లో విజేతగా నిలిచి, త్వరలో జరగబోయే రాష్ట్ర స్దాయి పోటీలకు ఎంపికైన, కుంజా లలితను వి.ఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, జడ్.పి.టి.సి సభ్యులు వాళ్ళ రంగారెడ్డి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ అభినందనలు తెలిపారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# చంద్రబాబునాయుడు కోసం సర్వమతంలు పూజలు

## మాజీ మంత్రి ఆర్ విఎస్‌కెకె సుజయ్‌కృష్ణ రంగారావు



బొబ్బిలి: ఆక్టోబర్10ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి విశాఖ రాజధానిగా చేస్తానని ప్రజలను మభ్యపెడుతూ విశాఖ భూములు దోచు కొవడానికేనా అని మాజీ మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు అన్నారు. మంగళవారం ఇటీవల చంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి జైలులో పెడితే మాకు ఎవరు ఎదురు ఉండరని ఇష్టారాజ్యంగా దోచుకొవచ్చు అని అన్నారు. మొదట దాడితల్లిగుడిలో విశేష పూజలు చేసారు. మసీదులో , ఆర్‌సిఎం చెర్చ్‌లో ప్రార్ధనలు చేసారు. అనంతరం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జాతీయ పార్టీనాయకులు నారాచంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి పైచాచిక ఆనందం పొందుచూన్నరని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి వ్యవస్థలను భయపెడుతూ రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని అన్నారు. ప్రజా కోర్టులో జగన్‌కు శిక్ష విధించడం ఖాయమన్నారు. సత్యం, న్యాయం చివరకు విజయం చేకూర్చుతుందని అన్నారు. జగన్ సృష్టించిన అక్రమ కేసులలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. జగన్ గత రెండు దసరాలకు విశాఖవస్తానని చెప్పి ప్రల భూములు దోచుకొంటున్నారని అన్నారు. గతంలో మామ విజయసాయిరెడ్డి వచ్చిభూములన్ని దోచుకొన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటులక్ష్మంనాయడు, అల్లాడ బాస్కరరావు, సుంకరసాయి రమేష్, రాంబర్కిశరత్ కుమార్‌తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిస్కరించడానికే గడగడపకు - ఎమ్మెల్యే

బొబ్బిలి:అక్టోబర్10ప్రభాతవార్త



సయస స్యలు పరిస్కరించడానికే గడపగడపకు వస్తున్నామని ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పల నాయుడు అన్నారు. మంగళవారం గొంగాడవలస పంచాయితీలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించారు. గడగడపకువెళ్ళి మీకు మా ప్రభుత్వంనుంచి ఎంత లబ్ధిపొందారు. ఎన్ని పధకాలు మీకు వర్తించారు. ఇంకాఏమి సమస్యలు ఉన్నాయని తెలుసు కొన్నారు. ఈకార్యక్రమంమండలపార్టీ అద్యక్షుడు తమ్మిరెడ్డిదామోదరరావు, జెడ్పీటీసి సంకిలిశాంతకుమారి ఎంపిపి ప్రతినిధి శంబంగివేణు గోపాలనాయుడు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణులను కాపాడే హక్కు అందరిదీ

## ఫారెస్ట్ రేంజ్ అధికారి తవిటినాయుడు

పాలకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పర్యావరణాన్ని రక్షించి వన్యప్రాణులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉండాలని పాలకొండ ఫారెస్టు రేంజ్ అధికారి తవిటినాయుడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెంకపంట ఎంపియుపి పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ఆయన బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం సెక్షన్ బీట్ అధికారి కె.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులు అంతరించుకుపోవడం వల్ల వన్యప్రాణులు మైదాన ప్రాంతాల్లోకి వస్తున్నాయని, పర్యావరణాన్ని కాపాడినన నాడే వన్యప్రాణులకు రక్షణ దొరుకుతుందన్నారు. పులులు, ఏనుగులు మైదానాల్లో సంచరిస్తున్నాయని, అవి ఎదురయ్యే సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జి.పరాంకుశంనాయుడు, అటవీ అధికారులు రవిబాబు, కె.నీలవేణ, కె.రాజ్యలక్ష్మి, కె.దాలినాయుడు, కుసుమకుమారి, ఉపాధ్యాయుడు గోపి, మల్లేశ్వరరావు, గౌతమి, నాగమణి, రమాకుమారి, ఉదయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బేషరతుగా విడుదల కావాలి

## టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు - పలు ఆలయాల్లో పూజా కార్యక్రమాలు

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బేషరతుగా విడుదల కావాలని, అందుకు దేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని టిడిపి నెల్లిమర్ల నియోజ కవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా, అలాగే వేగంగా విడుదల కావాలని ఆకాంక్షిస్తూ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు నెల్లిమర్లలో పార్టీ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం పలు ఆలయాల్లో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత నెల్లిమర్ల గ్రామ దేవత పూడమ్మ తల్లి వనం గుడి వద్ద పెద్ద ఎత్తున పూజాకార్యక్రమాలు నిర్వహించారు. 501 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. తర్వాత నెల్లిమర్ల మెయిన్ రోడ్డులోని తెలుగు బాప్టిస్టు చర్చిలోనూ, అనంతరం మసీదు లోనూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల అవ్వడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పట్టుదలతో ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రధానంగా సిఎం జగన్‌కు టిడిపి సత్తా ఏమిటో చూపించాలని వారు సూచించారు. మున్ముందు పటిష్ట పోరాటాలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని అన్నారు. సిఎం జగన్‌ను దేవుడే శిక్షిస్తాడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, పతివాడ తమ్మినాయుడు, మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు, నెల్లిమర్ల, పూసపాటిరేగ, భోగాపురం మండల కమిటిల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ, మాజీ జెడ్‌పిటిసి లు పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాదరావు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ, తూరు ప్రకాపు సాధికార చైర్మన్ చింతపల్లి వెంకటరమణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, పసుపులేటి గోపి, దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు, రెడ్డి వేణు, అంబళ్ల మురళి , మహిళా నాయకులు లెంక హైమావతి, చీకటి సుహాసిని, పొడుగు కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్మోహనరెడ్డిని దేవుడే శిక్షిస్తాడు

## టిడపి సీనియర్ నాయకుడు సూర్యనారాయణమూర్తిరాజు

విజయనగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త



చంద్రబాబుపై అక్రమ కేసులు నమోదు చేసి మానసికంగా, శారీరకంగా హింసిస్తున్న సిఎం జగన్‌ను ఆ దేవుడే శిక్షిస్తాడని టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు అన్నారు. చంద్రబాబుకు ఆత్మస్థైర్యం కలుగు చేయాలని కోరుకుంటూ సూర్యనారాయణమూర్తి రాజు పూసపాటిరేగ మండలం కామవరం ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాలుగు దశాబ్దాల పాలనలో అవినీతి మచ్చ కూడా లేకుండా పరిపాలనచేశారని అన్నారు. రాజకీయ కక్షతోనే వైసిపి అధినేత చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేయించారని అన్నారు. జగన కుట్ర పూరిత రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే ఓటుతో బుద్ధిచెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని సూర్యనారాయణమూర్తి రాజు అన్నారు. ఎప్పటికైనా ధర్మం న్యాయమే గెలుస్తుందని అన్నారు. చంద్రబాబుకు ప్రజల మద్దతు ఉందని, దైవ శక్తి, ఆశీసులు కూడా తోడు కావాలని అన్నారు. త్వరలోనే చంద్రబాబు బేషరతుగా బయటకు వస్తారని ఆయన స్పష్టంచేశారు.

# ఇ క్రాప్, బయోమెట్రిక్‌లను పూర్తిచేయాలి : జాయింట్ కలెక్టర్ మయూర్‌అశోక్

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త



ఇ పంట నమోదు, బయోమెట్రిక్ లను త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. మండలంలోని రామతీర్ధం, సీతారామునిపేట, ఎటి అగ్రహారం గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించారు అధికారులతో మాట్లాడారు. ఇంత వరకు ఇ క్రాప్ ఎంత వరకు వచ్చిందని, అడిగారు. అలాగే బయోమెట్రిక్ ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. ప్రతి సాగును నమోదుచేయాలని, ప్రతి రైతు నుంచి బయోమెట్రిక్ వేయించాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు మాట్లాడుతూ మండలంలో 8250 ఎకరాల్లో సాగు జరుగుతున్నట్లు నమోదయిందని అన్నారు. అలాగే బయోమెట్రిక్ 90 శాతం పూర్తయిందని జెసికి వివరించారు. బయెమెట్రిక్ వేసుకున్న వారికే పంటల భీమా వర్తిస్తుందని ఈ విషయాన్ని రైతులకు తెలియజేయాలని జెసి వివరించారు ఈ కార్యక్రమంలో మండల ఎఓ ఎం.పూర్ణిమ, మాజీ సర పంచ్ రాంబర్కి రామారావు, ఎఇఓలు, విఎఎలు పాల్గొన్నారు

# ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని బూరాడపేట గ్రామంలో మంగళవారం జరిగిన వైద్య శిబిరాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రోగులతోనూ, వైద్యులతో నూ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ప్రత్యేక వైద్యశిబిరాలను ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ శిబిరాల గురించి అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవసరమైన రోగులకు ఉచిత శస్త్రచిక్సితలు చేయడంజరుగుతుందని, ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మద్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠంనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్‌డైరెక్టర్‌రేగాన శ్రీనివాసరావు, సర్పంచ్ బెల్లాన అప్పయ్యమ్మ, మక్కువ తవుడమ్మ పిఏసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు, మాజీ చైర్మన్ దంతులూరి గిరిబాబు, ఎంపీటీసి సంగంరెడ్డి జగన్నాథం బెల్లాన రామారావుమక్కువ వెంకటరమణ, కర్రోతు వెంకటరమణ, వాళ్లె అప్పలనాయుడు, ఎంపీడీఓ గిడుతూరి రామారావు, తహసీల్దార్ ధర్మరాజు, వివిధ శాఖ ల అధికారులు పాల్గొన్నారు.

# రామతీర్థంలో ఘనంగా కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్ధం రామస్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఇందులోభాగంగా ఉదయం బాలభోగం, తీర్ధగోష్టి, యాగశాలలో విశ్వక్షేణ పూజ, పంచగవ్య ప్రాసన, అగ్నిమధనం, అగ్ని ప్రతిష్టాపనం, నిర్వహించారు. రుత్విక్కులతో శ్రీమద్రామాయణ పారాయణ, సుందరకాండ పారాయణ, ఇవ్య ప్రబంధసేవా కాలాలున శ్రీరామ, శ్రీలక్ష్మి మూలమంత్ర జపాలు, అకల్మష హోమాలు, పవిత్ర శుద్ధి నంక్షేప రామాయణం, గాయత్రీ రామాయణం, హవన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఇఓ కిషోర్‌కుమార్ పర్యవేక్షించగా, అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, కిరణ్‌కుమార్ గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ ,ఉమాసదాశివ ఆలయ అర్చకుడు రేజేటి మల్లిఖార్జున శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు

# మిమ్స్‌లో ఘనంగా మానసిక ఆరోగ్య దినోత్సవం

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మానసిక ఇబ్బందులను తొలగించుకోవాలని మిమ్స్ మెడికల్ కళాశాల సైకియాట్రీ విభాగం అధిపతి డాక్టర్ ఎస్.నాగరాజు అన్నారు. మిమ్స్ కళాశాలలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ఈ ఏడాది మానసిక ఆరోగ్యం ప్రతి మానవుని హక్కు అనే నినాదంతో కార ్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. మానసిక ఇబ్బందులను, అపోహలను తొలగించుకోవాలని, సైకియాట్రీ సేవలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.హేమంత్ మాధవ్, డాక్టర్ ఎ.పావని, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ బి.ఐశ్వర్య, పిజి విద్యార్దులు, హౌస్ సర్జన్‌లు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# చంద్రబాబు కడిగిన ముత్యం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ

గజపతినగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త



స్కిల్ డెవలప్‌మెంటు కేసులో అక్రమంగా అరెస్టు అయిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అన్నారు మంగళవారం గజపతినగరంలో గల ఆంజనేయస్వామి గుడిలో క్వాష్ పిటిషన్ పై సుప్రీమ్ కోర్టుతీర్పు చంద్రబాబునాయుడుకు అనుకూలంగా రావాలని శివరామకృష్ణ, ఆయన అనుచరులు మోకాళ్లపై కూర్చుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ రాజకీయకక్షతోనే చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసారని ఆరోపించారు. చంద్రబాబు చేసిన అభివృద్ధి సంక్షేమం ఉద్యోగ కల్పన చేసిన చంద్రబాబు కు రాష్ట్రంలోనే కాక ప్రపంచ దేశాలు సంఘీభావం తెలిపాయని అన్నారు. ఏ తప్పు చేయని చంద్రబాబుకు ప్రజల సంపూర్ణ ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తిరాజేరు మండల టిడిపి అధ్యక్షుడు చప్ప చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి మిత్తిరెడ్డి ఈశ్వరరావు, సర్పంచ్ రుంకాన అరుణ, లెంక చిన్నంనాయుడు, లెంక సత్యనారాయణ, మిడతాన మహేష్, లక్ష్మునాయుడు, గోపి తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చూపిన టిడిపి నేత శివరామకృష్ణ

గజపతినగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగాగాయపడిన వ్యక్తిని చికిత్స కోసం తో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించడమే కాకుండా ఆసుపత్రి ఖర్చులు కింద కొంత నగదును సదరు బాధితుడికి అందించి మానవత్వం చాటుకుని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కరణం శివరామకృష్ణ తన పెద్దమనసును, మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నేత శివరామకృష్ణ తమ వర్గీయులతో కలిసి దీక్ష శిబిరం నిర్వహించారు. ఇటీవల గజపతినగరం మండల పురిటిపెంట గ్రామానికి చెందిన బంగరాల సన్యాసిరావు ద్విచక్ర వాహనంపై వస్తుండగా దీక్షా శిబిరానికి సమీపంలో జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సన్యాసిరావును శివరామకృష్ణ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి మానవత్వం చాటుకున్నారు. అంతటితో ఆగకుండా ఆయనకు ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆదుకుని అందరితో ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర ్బంగా బాధితుడి కుటుంబ సభ్యులు శివరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

# వచ్చే ఎన్నికల్లో వైసిపి అధికారంలోనికి తీసుకువస్తే మరింత అబివృద్ధి

## ఎంఎల్ఏ అప్పలనర్సయ్య

గజపతినగరం, అక్టోబరు 10 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో తమ వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి మరో సారి అధికారం కల్పిస్తే రాష్ట్రంలో మరింత అభివృద్దిని ,సంక్షేమాన్ని సాధిస్తామని ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలం లోని మరుపల్లి మధుర గ్రామం తమ్మారాయుడిపేట గ్రామంలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్ఏ అప్పలనర్సయ్య ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సిఎం జగన్ సంక్షేమ పధకాల లబ్ధిచేకూర్చారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్‌ను ఆశీర్వదించాలని అన్నారు. మళ్లీ వైసిపి ప్రభుత్వం వస్తే మరింత అభివృద్ధిని సాధిస్తామని ఎంఎల్ఏ బొత్స అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక, జెడ్‌పిటిసి గార తవుడు, రాష్ట్ర అవుట్‌సోర్సింగ్ కార్పొరేషన్ రెడ్డి పద్మావతి, మాజీ సర్పంచ్ గెద్ద రమేష్, వైస్ ఎంపీపీ గెద్ద దమయంతి బెల్లాన త్రినాధరావు, బూడి వెంకటరావు, వైస్ ఎంపీపీ దమయంతి, మండల సురేష్, కరణం ఆదినారాయణ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు పాల్గొన్నారు.

# ఎస్‌టి కమిషన్ చైర్మన్ శంకరరావు పరామర్శ

శృంగవరపు కోట, అక్టోబరు 10 ప్రభాతవార్త



ఎస్‌టి కమీషన్ సభ్యుడు కొర్రా రామలక్ష్మి తండ్రి కండేపల్లి అంగరయ్య అకాల మృతి పట్ల రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మండలంలోని బర్తాపురం గ్రామంలోని రామలక్ష్మి ఇంటికి వచ్చి కుటుంబాన్ని పరామర్శించారు. అంగరయ్య మృతికి గల కారణాలను తెలుసుకున్నారు. ఎస్‌కోట నియోజకవర్గంలో ఉన్న మైదాన ప్రాంత గిరిజనులు పార్వతీపురం ఐటిడిఎ పరిధిలో లేకపోవడంతో మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయంలో కమీషన్ జోక్యం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి చైర్మన్‌శంకరరావు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఒంటిఅప్పారావు, సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, కె.రామచంద్రరావు, కె.జయవిష్ణు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా

శృంగవరపు కోట, అక్టోబరు 10 ప్రభాతవార్త



గంజాయి అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచామని ఎస్.కోట ఎస్ఇబి సిఐ ఎస్.ధర్మారావు తెలిపారు. మంగళవారం మండలంలోని అరుకు ఏజెన్సీ ముఖద్వారం బొడ్డవర పోలీస్‌చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనికీ చేశారు. గంజాయి, నాటు సారా, మద్యం అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ఎప ్పటికప్పుడు వాహనాలు తనిఖీలతో పాటు గట్టి నిఘా ఉంచామని సిఐ ధర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సిఐ ఎన్.రాజేశ్వరి, ఎస్ఇబి ఎస్ఐ ఎన్.రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు

# నగర పాలక సంస్థలో అంతర్గత బదిలీలు

## ఎస్ 1 గుమస్తాగా కార్తీక్

విజయనగరం కార్పొరేషన్, అక్టోబరు 10 ప్రభాతవార్త

విజయనగరం నగర పాలక సంస్థలో అంతర్గత బదిలీలు జరిగాయి. ఈ మేరకు కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఉత్తర్వులు జారీచేశారు. నగర పాలక సంస్థలో అత్యంత కీలకమైన వార్డు సచివాలయాలు, వార్డు వలంటీర్ల విభాగానికి సంబంధించి ఎస్ 1 గుమస్తాగా మీసాల కార్తీక్‌ను నియమించారు. ఎస్ 1 గుమస్తాగా ఇంత వరకు పనిచేసిన ఎం.అప్పలరాజును టౌన్ సర్వే విభాగంలో రీ సర్వే గుమస్తాగా నియమించారు. ఈ బదిలీల పట్ల నగర పాలక సంస్థ ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంజినీరింగ్ విభాగంలో ఇ2గా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ జె.చిన చిన్నంనాయుడును షాప్ రూమ్స్ రెవెన్యూ ఇనస్పెక్టర్‌గా నియమించారు. ఇ3 గుమస్తాగా పనిచేస్తున్న వై.చంద్రకుమారికి అదనంగా ఇ2 బాధ్యతలు అప్పగించారు. కంటోన్మెంట్ హైస్కూల్‌జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చక్రవర్తిని జి 3 గుమస్తాగా నియమించారు. ఈ బదిలీల పట్ల ఉద్యోగులు అసంతృతప్తి వ్యక ్తం చేస్తున్నారు.

# పాడి పరిశ్రమతో మేలైన లాభాలు

## ఎంపి బెల్లాన, జెడ్‌పి చైర్మన్ చిన్నశ్రీను



గరివిడి, అక్టోబరు 10 ప్రభాతవార్త

రైతులు పాడిని నమ్ముకుంటే ఆ ఇంట సిరుల కురుస్తాయని పాడి పరిశ్రమతోమేలైన లాభాలు పొందవచ్చని విజయనగరం ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. చీపురుపల్లి నియోజక వర్గ పరిధిలోని కర్లాం గ్రామంలో మంగళవారం ఆజాద్‌కీ అమృత్ మహోత్సవ్ లో భాగంగా శ్రీవేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం ఆదేశాల మేరకు గరివిడిపశు వైద్య కళాశల ఆధ్వర్యంలో పసుధన్ జాగృతి అభియాన్ పశువైద్య శిబిరం , రైతు అవగాహన సదస్సు జరిగింది ఈ కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం రైతులను ఉద్దేశించి బెల్లాన చంద్రశేఖర్, చిన్న శ్రీనుమాట్లాడారు. పశువుల పెంపకంతో మేలైన , మెరుగైన లాభాలు సాధించవచ్చని అన్నారు పాడి రైతు లకు మందుల పంపిణీ చేసిన అనంతరం 45 మహిళా సంఘాలకు 8 కోట్ల పది లక్షల చెక్కును అందజేశారు. అలాగే డైరీ యూనిట్‌కు సంబంధించి 24 మంది లబ్దిదారులకు 23 లక్షల 50 వేలు రూపాయిలు చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు రమణ, గరివిడి పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ మక్కేన శ్రీను, ఎంపీపి ఇప్పిలివెంకట నర్సమ్మ, జెడ్‌పిటిసి వలిరెడ్డి శిరీష, బెల్లాన వంశీ, ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులునాయుడు, అధ్యాపకులు, సితబ్బంది పాల్గొన్నారు

# పూసపాటిరేగలో కదం తొక్కిన జనసేన కార్యకర్తలు



నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త

జనసేన నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి, లోకం ప్రసాద్ ఆధ్వర ్యంలో మంగళవారం పూసపాటిరేగలో 'మళ్లీ నిన్నెందుకు నమ్మాలి జగన్' నినాదంలో భారీ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యలపూ వారు ప్లకార్డులు చేతపట్టి నినదించారు. ఈ సందర ్బంగా పార్టీ నాయకురాలు లోకం మాధవి మాట్లాడుతూ నెల్లిమర్లలో నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. జనసేనకు అదికారం ఇస్తే అభివృద్ధి , సంక్షేమం చేసి చూపిస్తామని అన్నారు. నాలుగ మండలాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు. తారకరామతీర్ధసాగర్ పడకేసిందని అన్నారు. విమానా శ్రయ నిర్మాణంలో లెక్కలేనన్ని లోపాలు ఉన్నాయని, కనీసం నిర్వాసితులకు కూడా ఇంత వరకుపూర్తి న్యాయం జరగలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది జనసేన కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు

# తంగుడుబిల్లి పాఠశాలలో అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

నెల్లిమర్ల, అక్టోబరు 10 ప్రభాతవార్త

మండలంలోని తంగుడుబిల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం స్వర్గీయ చందక నారాయణరావు వర్ధంతిని పురస్కరించుకుని ఆ గ్రామ ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ అబ్దుల్ కలామ్ విగ్రహాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆ గ్రామానికి చెందిన యువకులు ప్రధాన భూమిక పోషించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నింటి చినఅప్పలనాయుడు, ఎంపీటీసీ చందక చిన్నంనాయుడు హాజరై విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ నారాయణరావు కుటుంబ సభ్యులు సత్యవతి, మహాలక్ష్మి, కృష్ణలతో పాటు పాఠశాల హెచ్‌ఎం రొంగలి సత్యం, సిబ్బంది, గ్రామ పెద్దలు ఉప సర్పంచ్ నారాయణరావు, మాజీ సర ్పంచ్ వెంకటరమణ, వార్డు మెంబర్లు వి.నాగేశ్వరరావు, ఆర్‌ఎంఎల నాయుడు, శ్రీరామ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు



11-10Pg 9cheli :Layout 1 1/1/02 6:15 AM Page 1



# ఈ పొరపాట్లు వద్దు ..



సౌందర్య సంరక్షణ విషయంలో మనకు తెలియకుండానే కొన్ని పొరపాట్లు దొర్లుతూ ఉంటాయి. వాటిని సరిదిద్దుకోకపోతే అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ఆవేంటో చూద్దాం రండి.

**త్రెడింగ్ చేసేటప్పుడు...** కనుబొమ్మలను త్రెండింగ్ చేసుకునేటప్పుడు అద్దం ముందు మరీ దగ్గరగా నిలబడకూడదు. కాస్త దూరంలో ఉండి త్రెడింగ్ చేసుకుంటే లోటు పాట్లు స్పష్టంగా తెలుస్తాయి. ఫలితంగా ఎక్కువ లేదా తక్కువ సమస్య లేకుండా కనుబొమ్మలు సమానంగా, ఆకృతి కూడా అందంగా ఉంటాయి.

**నుదురుపై తక్కువగా..** .మేకప్ చేసుకునేటప్పుడు మనకి తెలియకుండానే నుదురు మీద కాస్త ఎక్కువగా అప్లై చేసేస్తాం. ఇలా చేయడం వల్ల చర్మం ముడతల్లో కనుక మేకప్ చేరితే మచ్చల్లా కనిపించి అందాన్ని తగ్గిచేస్తుంది. అందుకే నుదుటిపై వీలైనంత తక్కువగా మేకప్ వేసుకోవడం మంచిది.

**లిప్ లైనర్.. జాగ్రత్తగా..**



సాధారణంగా లిప్‌స్టిక్ వేసుకునే ముందు లిప్ లైనర్‌తో పెదాలకు ఆకృతినిచ్చి తర్వాత లిప్‌స్టిక్ అప్లై చేస్తాం. అయితే లిప్ లైనర్ ఉపయోగించడంలో కూడా జాగ్రత్త వహించాలి. ఎందుకంటే పొడి పెదాలపై లైనర్ అంత తొందరగా కదలదు. అదే లిప్‌స్టిక్ వేసిన పెదాలపై చాలా సునాయాసంగా కదులుతుంది. కాబట్టి పెదవుల ఆకృతి సులభంగా అందంగా రావడానికి అవకాశం ఉంటుంది. అందుకే ఈసారి ముందుగా లిప్‌స్టిక్ వేసుకుని తర్వాత లైనర్‌తో అవుట్‌లైన్ ఇచ్చుకుని మళ్లీ లిప్‌స్టిక్‌తో ఫినిషింగ్ టచ్ ఇచ్చుకోండి.



**ఐ మేకప్ చేసుకోనేటప్పుడు....** కొంతమంది ఐ మేకప్ చేసుకునేటప్పుడు మస్కారా వేసుకున్న తర్వాత ఔ షాడో వేసుకుంటూ ఉంటారు. ఇది కూడా పొరపాటే ముందు ఐ షాడో వేసుకుని, తర్వాత మస్కారా వేసుకోవాలి. లేదంటే తడిగా ఉన్న రెప్పలపై ఐ షాడో పడితే కనురెప్పలకు దుమ్ము అంటుకున్నట్లు కనిపిస్తుంది. అందుకే ముందు ఐషాడో అప్లై చేసుకుని తర్వాత మస్కారా వేసుకోవాలి.

# మహిళా శ్రామిక శక్తి అధ్యయనానికి 'నోబెల్' !



సమాజంలోనే కాదు.. పని ప్రదేశంలోనూ మహిళలపై ఎన్నో అసమానతలున్నాయి. అవకాశాలు కల్పించడం దగ్గర్నుంచి.. పనికి తగ్గ వేతనం, పదోన్నతులు.. ఇలా ప్రతి విషయంలోనూ వారికి వివక్షే ఎదురవుతోందని చెప్పచ్చు. అయితే ఇందుకు గల కారణాలు, కాలంతో పాటే మారుతూ వస్తోన్న మహిళా శ్రామిక శక్తి, మహిళల కెరీర్ అభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలు.. తదితర విషయాలపై లోతుగా అధ్యయనం చేశారు అమెరికాకు చెందిన ఆర్థిక శాస్త్రవేత్త క్లాడియా గోల్డిన్. ఇలా తన అధ్యయనంతో ఆయా అంశాలపై అందరిలో మరింత అవగాహనను పెంచినందుకుగాను ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో 'నోబెల్ పురస్కారం' ఆమెను వరించింది. 'నేనెప్పుడూ డిటెక్టివ్‌గా ఉండడానికే ఇష్టపడతా. ఆ పరిశోధనల ప్రతిఫలమే ఇది' అంటోన్న ఈ ఎకనమిస్ట్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం...

న్యూయార్క్‌లో జ్యూయిష్ కుటుంబంలో పుట్టారు గోల్డిన్. భవిష్యత్తులో పురావస్తు శాస్త్రవేత్త కావాలని కలలు కన్నారు. చిన్నతనం నుంచి పుస్తకాలు ఎక్కువగా చదివే అలవాటున్న ఆమె. పాఠశాల దశలో అమెరికన్ బయాలజిస్ట్ పాల్ రాసిన 'ది మైక్రోబ్ హంటర్స్' అనే పుస్తకం చదివారు. దాంతో ఆమెకు ఈ సబ్జెక్ట్‌పై ఆసక్తి ఏర్పడింది. ఈ మక్కువతోనే మైక్రోబయాలజీలో ఉన్నత విద్యనభ్యసించాలని లక్ష్యంగా పెట్టుకున్నారామె. అయితే గోల్డిన్ పదో తరగతిలో ఉన్నప్పుడు ఓ రోజు ప్రముఖ అమెరికా ఆర్థికవేత్త అల్ఫ్రెడ్ కాన్ తాను చదువుకునే స్కూల్‌కు వచ్చారు. పలు ఆర్థికాంశాలపై ప్రసంగించారు. 'అర్థశాస్త్రంలో ఆయనకున్న లోతైన అవగాహన, ఇందులోని నిగూఢ రహస్యాలను వెలికి తీసేందుకు అర్థశాస్త్రాన్ని ఉపయోగించిన తీరు నన్ను కట్టిపడేశాయి. అంటోన్న గోల్డిన్ ఈ క్లాస్‌తో తన కెరీర్ ఆలోచనల్ని అర్థశాస్త్రం వైపు మళ్లించారు.

**హార్వర్డ్‌లో పాఠాలు !.....** కార్నెల్ యూనివర్సిటీ నుంచి ఎకనమిక్స్‌లో బిఎ పూర్తిచేసిన గోల్డిన్. చికాగో విశ్వవిద్యాయలంలో పారిశ్రామిక సంస్థలపై అధ్యయనం చేసి 1972లో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. చదువు పూర్తయ్యాక సుమారు 18 ఏళ్లపాటు 'విస్కాన్సిన్-మాడిసన్', ప్రిన్స్‌టన్, పెన్సిల్వేనియా.. వంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల్లో అర్థశాస్త్రం ప్రొఫెసర్‌గా చేరిన గోల్డిన్‌ను. విశ్వవిద్యాలయం నిరవధిక నియామకం (దాదాపు శాశ్వత ఉద్యోగిగా నియమించడం) రూపంలో నియమించుకుంది. ఇలా ఆ శాఖలో ఈ తరహా ఘనత అందుకున్న తొలి మహిళగానూ గుర్తింపు పొందారామె. 2013-14లో అమెరికన్ ఎకనామిక్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా వ్యవహరించిన ఈ మహిళా ఎకనమిస్ట్.. ప్రస్తుతం హార్వర్డ్ యూనివర్సిటీలో అర్థశాస్త్ర విభాగానికి 'హెన్రీ లీ ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు.

**ఎన్నెన్నో పరిశోధనలు ..** 1989 నుంచి 2017 వరకు అమెరికాకు చెందిన పరిశోధన స్వచ్ఛంద సంస్థ ఎన్‌బిఇఆర్ నిర్వహించిన అమెరికా ఆర్థికాభివృద్ధి కార్యక్రమానికి డైరెక్టర్‌గా వ్యవహరించారు గోల్డిన్. ప్రస్తుతం ఇదే సంస్థలోని జెండర్ ఇన్ ది ఎకానమీ స్టడీ గ్రూప్‌కు కో- డైరెక్టర్‌గా కొనసాగుతోన్న ఆమె.. ఈ సుదీర్ఘ వ్యవధిలో అర్థశాస్త్రానికి సంబంధించిన పలు అంశాలపై అధ్యయనం చేశారు. ముఖ్యంగా.. మహిళా కార్మిక శక్తి, పని ప్రదేశంలో వేతన వ్యత్యాసం, ఆదాయ అసమానతలు, సాంకేతిక మార్పులు, విద్య వలసలు.. వంటి అంశాలపై ఆమె చేసిన లోతైన పరిశోదనలు.. గత అనుభవాల ద్వారా వర్తమానాన్ని కళ్లకు కట్టాయి. ప్రస్తుత సమస్యల మూలాలను అన్వేషించడంలో కీలకంగా మారాయి. అంతేకాదు. పని ప్రదేశంలో మహిళల సమస్యలు, వారు ఎదుర్కొంటోన్న వివక్షపై ఎక్కువగా దృష్టి సారించే గోల్డిన్. ఇవే అంశాల్ని గూర్చి కెరియర్ అండ్ ఫ్యామిలి, మహిళల సుదీర్ఘ ప్రయాణం వంటి పుస్తకాలు రాశారు. 2021లో విడుదలైన ఈ పుస్తకానికి ప్రపంచవ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది.

**అసమానతల్ని ఎత్తి చూపి...** దేశ ఆర్థికాభివృద్ధిలో మహిళల శ్రామిక శక్తి కూడా కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెబుతుంటారు గోల్డిన్. అయితే పని ప్రదేశంలో మాత్రం వీరి పనికి తగ్గ ప్రతిఫలం దక్కట్లేదని, ఈ సమస్య శతాబ్దాల కాలం నుంచీ కొనసాగుతోందని అంటారామె. ఈ క్రమంలోనే మహిళా శ్రామిక శక్తిపై లోతైన అధ్యయనం చేశారు గోల్డిన్. అమెరికాలో 200 ఏళ్ల నాటి పరిస్థితుల్ని, నేటి పరిస్థితులతో పోల్చి చూశారామె. కాలక్రమేణా వేతన వ్యత్యాసంలో వస్తోన్న



మార్పులు, పెరుగుతోన్న ఉద్యోగ రేటు. తదితర అంశాల్ని పరిశోదించి.. ఈ ఫలితాల్ని అందరికీ అర్థమయ్యేలా గ్రాఫ్‌ల రూపంలో పొందుపరిచారామె. ఇక 20వ శతాబ్దం నుంచి చదువుకునే మహిళల సంఖ్య క్రమంగా పెరుగుతోందని గుర్తించిన ఆమె. అత్యంత అధిక ఆదాయం కలిగిన దేశాల్లో.. చదువుకునే అబ్బాయిల కంటే అమ్మాయిల సంఖ్యే ఎక్కువని గుర్తించారు. ఇక ఈ పరిశోధనలో భాగంగానే.. మహిళలకు ఇంటా, బయటా ఉన్న బాధ్యతలు, వాటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతోన్న తీరు.. వంటివన్నీ వివరించారు గోల్డిన్. ఈ పరిశోధనలకు గుర్తింపుగానే ఈ ఏడాది అర్థశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతికి ఎంపికయ్యారామె. ' గోల్డిన్ చేసిన లోతైన పరిశోధనలు శ్రామిక శక్తిలో మహిళాభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలపై మరింత అవగాహన పెంచాయి. ఈ అంతరాల్ని తొలగించడానికి భవిష్యత్తులో ఏం చేయాలో మార్గనిర్దేశనం చేశాయి. అంటూ నోబెల్ కమిటీ ఓ ప్రకటన చేసింది.

హార్వర్డ్ యూనివర్సిటీలో సహ ఆర్థికవేత్త అయిన లారెన్స్ ఎఫ్ కట్జ్‌ను వివాహం చేసుకున్నారు గోల్డిన్. పక్షి ప్రేమకులైన ఈ దంపతులు హైకింగ్ చేయడానికీ ఇష్టపడుతుంటారట! సుదీర్ఘ కాలం పాటు అర్థశాస్త్రంలో గోల్డిన్ అందిస్తోన్న సేవలకు గుర్తింపుగా.. 'సొసైటీ ఫర్ ప్రోగ్రెస్ మెడల్, రిచర్డ్ ఏ ఎస్టర్ బుక్ అవార్డ్, విజనరీ అవార్డ్.. వంటి ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు అందుకున్నారీ అర్థశాస్త్రవేత్త. ❑

# యాలకులతో ఫేస్‌ప్యాక్ !

ముఖం మీది మచ్చలు ఇబ్బందికరంగా అనిపిస్తాయి. వాటిని పోగొట్టడం అనుకున్నంత కష్టమైన పనేమి కాదు. సెలూన్ లేదా ప్లారర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా కిచెన్‌లో లభించే యాలకులతో మచ్చలను మాయం చేసి, అందాన్ని పెంచుకోవచ్చు. ఎలాగంటే.



- యాలకులలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ అన్ని విధాలా చార్మానికి రక్షణనిస్తాయి. అంతేకాదు ఎలర్జీలను తగ్గంచి, చర్మానికి సాంత్వననిస్తాయి.
- పచ్చిపాలు, రెండు మూడు యాలకులు, కొద్దగా తేనె తీసుకోవాలి. యాలకుల ను పొడి చేసి పాలలో కలపాలి. తరువాత టీ స్పూన్ తేనె వేసి పేస్ట్‌లా వచ్చేంత వరకూ కలపాలి.
- ఈ పేస్ట్‌ను ముఖం మీద మచ్చలు, మొటిమలు ఉన్నచోట మసాజ్ చేస్తున్నట్టుగా రాసుకోవాలి. 15 నిమిషాలయ్యాక చల్లని నీళ్లలో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచుగా చేస్తే ముఖం మృదువుగా మారుతుంది. ❑

**చెలి చిట్కా**

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# నలుగురూ మెచ్చేలా..

కొందరు కనిపించిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తుంటారు. కొందరిని మాత్రం అవతలి వాళ్లే పిలిచిమరీ మట్లాడతారు. చుట్టూ చేరి మాట కలపాలని చూస్తారు. ఆఫీసులో సాధారణంగా కనిపించే సీనే ఇది. నలుగురినీ మెప్పించే ఆ మాయ కావాలా.. వీటిని ప్రయత్నించమంటున్నారు నిపుణులు.



- ఎదుటివారు మాట్లాడుతుంటే మధ్యలో ఆపేయడం, దూరడం లాంటివీ చేస్తున్నారా? ఇంకెలా ఇష్టపడతారండి? ఎదుటివారు చెప్పేదాన్ని పూర్తిగా వినండి. వాళ్ల అభిప్రాయాలకు విలువ ఇవ్వండి. వాళ్లెవరితోనైనా మాట్లాడుతంటే కదిలించడం, మధ్యలోకి వెళ్లి మీరు చెప్పానుకున్నది చెప్పడం లాంటి వన్నీ మీమీద వ్యతిరేకత నింపేవే. మాట్లాడేప్పుడు గొంతునూ చూసు కోండి. అవతలి వాళ్లను తక్కువ చేసే విషయాలను పెద్దగా మాట్లాడటం, అవసరానికి చ్చేసరికి నెమ్మదిగా మాట్లాడటం వంటివి ఎవరూ హర్షించరు. వీటిని గమనించుకోండి.
- కావాలని పొగిడే మాటలు ఎదుటివారికి అర్థమవుతాయి. అప్పటికి వాళ్లు చిరునవ్వు చిందించానా మీ మాటపై ఏరపడేది అపనమ్మకమే. నిజంగా అవతలి వ్యక్తిలో నచ్చిన అంశాలున్నాయా. కితాబు ఇవ్వండి. అయితే అది కావాలని చేసినట్టో ముఖస్తుతి కోసమో చేయొద్దు. మనస్ఫూర్తిగా ఇవ్వండి. వాళూప్ల మీపై అభిప్రాయాన్ని మార్చుకుంటారు.
- నిజం మాట్లాడండి. మీరు తప్పించుకోవడానికో, మీ లాభం కోసం మాట్లాడే అబద్ధాలు మీపై గౌరవాన్ని పోగొబతాయి. మీరు తర్వాత నిజమే చెప్పినా దానికి విలువుండదు. ప్రతిదానిలో నాకేం లాభం ని చూసుకునే వారినీ ఎవరూ మెప్పించరు. ఆ తీరునీ చెక్ చేసుకోవాలి
- మిమ్మల్ని మీర ఎక్కువ చేసుకోవద్దు. తక్కువ చేసుకోవద్దు. ఇలాంటి మిమ్మల్ని పక్కన పెట్టేలా చేసేవే. ఆత్మవిశ్వాసంతో ఉండాలి. నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి. అలాంటివారినే ఎక్కువమంది అభిమానిస్తారు. ప్రతిదాన్నీ సానుకూలంగా తీసుకోగలగాలి. ఇతరులతో కలిసిపోవాలి. అవతలివారి కోసం నుంచి ఆలోచించగలగాలి. మొత్తంగా వీళ్లతో కలిసి పనిచేయడం ఆనంద దాయకం అనిపించగలగాలి. ఈ గుణాలను చెక్ చేసుకోండి. అవసర మైతే మార్పులు చేసుకోండి. అభిమా నించేవారు పెరుగు తారు. ❑

# భాగస్వామికి సాయంగా..

ఆఫీసులో ఒత్తిడి, ఇంట్లో బాధ్యతల కారణంగా చిన్న చిన్న విషయాలకే చిరాకు పడుతుండటం, కోపం తెచ్చుకోవటం వంటివి కొందరి ఇళ్లల్లో జరుగుతుంటాయి. వీటి నుంచి మీ భాగస్వామిని దూరంగా ఉంచాలి అనుకుంటున్నారా? అయితే...



- ఆఫీసులో అధిక ఒత్తిడి కారణంగా కుటుంబంతో గడపలేక పోతున్నామన్న బాధ వారికీ ఉంటుంది. కాబట్టి, ఈ విషయంపై పదే పదే గొడవలొద్దు. ఆఫీసు పనిలో సాయం చేయలేకపోవచ్చు. కానీ ప్రయత్నిస్తే వాళ్ల భారాన్ని కొంతవరకూ తగ్గించవచ్చు. ఉదాహరణకు నెలవారీ బడ్జెట్లో కొంత ఖర్చు తగ్గించుకొని జమ చేస్తే పిల్లల ఫీజులకు వస్తాయం. బ్యాంకు పనులు, కరెంటు, వాటర్ బిల్లు కట్టడం, ఇంటి సరకులు తెచ్చుకోవటం వంటి విషయాలు సొంతంగా చేసు కున్నా భాగస్వామికి కొంత పని భారాన్ని తగ్గించిన వారవుతారు.
- చాలాసార్లు బాస్ తిట్టడం వల్లనో, క్లయింట్స్‌తో చికాకుల కారణతోనో బాగా అలసిపోయి ఇంటికి వస్తుంటారు. అటువంటి సమయంలో భాగస్వామితో చిన్న చిన్న సమస్యల గురించి చర్చించొద్దు. అప్పటికే చిరాకుగా ఉన్న వ్యక్తికి మీ మాటలు విసుగ్గా అనిపిస్తాయి. వీలైనంత వరకూ ఆయన ఆఫీసు నుంచి రాగానే కాఫీ లేదా స్నాక్స్ వంటివి పెట్టి, వారు రిలాక్స్ అయిన సమయంలో చెప్పే ప్రయత్నం చేయండి.
- . ఆఫీసులో పని ఒత్తిడి కారణంగా వారికి ప్రశాంతత ఉండదు. అలాంటప్పుడు వారిని రిలాక్స్‌గా ఉంచేందుకు కొన్ని సలహాలు ఇవ్వండి ఉదాహరణకు స్నేహితులతో కలిసి అలా బయటకు వెళ్లి రమ్మని చెప్పొచ్చు. లేదా మీరే వారిని సరదాగా షికారుకు తీసుకెళ్లొచ్చు. ప్రశాంతమైన వాతావరనంలో చేయిపట్టుకొని నడుస్తూ కబుర్లు చెప్పండి. మనసు తేలిక పడుతుంది. ముఖ్యంగా ఎలాంటి ఒత్తిడైనా మీ చేరువలో తొలగిపోతాయన్న భావన కలిగించే ప్రయత్నం చేయండి. ❑

# శివ తత్వమే జీవిత పరమావధి

'శివ శివ శంకరా! బోళా శంకరా! అది శంకరా! అభయాంకర'! అని శివ నామము పఠిస్తే ఆ బోళాశంకరుడు కనికరిస్తాడు. జీవితంలో కష్టాలు, నష్టాలు దాటి ఆధ్యాత్మిక జీవనం అనే నావలో విహరించాలంటే శివ నామస్మరణే మూలం. శివ నామం సకల పాపహరం. శివుని స్మరించడం వలన పాపాలు తొలగుతాయి. మనసులోని మకిలి పోయి ప్రశాంతత వస్తుంది. ప్రతి సోమవారం శివనామం మనసా, వాచా స్మరిస్తూ ఆ భగ వంతుని చెంతకు వెళ్లితే ఆయన కోరికలన్నీ ఈడేరుస్తాడు. శివునికి నీవు ఖరీదైన వేవి చెల్లించవలసి న అవసరం లేదు. ఆయన దగ్గరకు కోరికలులేని నిండైన మనసుతో వెళ్లి మోకరిస్తే చాలు. అదే ఆయనకు అభిషేకంగా మారుతుంది. నీ నిండైన మనసే ఆయనకు పాలాభిషేకం. శివరాత్రి పర్వదినాన కోవెలలోని శివలింగాన్ని తాకాలని ప్రతి ఒక్కరూ ఉవ్విళ్లూరుతుంటారు. ఆ రోజు కోవెలలోని శివలింగాన్ని తాకితేనే పుణ్యం అనే మిషలో చాలా మంది ఉంటారు. అయితే అది కేవలం భ్రమ. శివుడిని మన ఇళ్లలో ఉండే శివలింగంను కూడా తాకవచ్చు, అభిషేకం చేయవచ్చు. మన తాహతుకు తగ్గట్లు ఓ వెండి, రాగి, స్టీల్ పాత్రలో శివ లింగం ఉంచి నోరారా శివ, శివ అని తలుస్తూ ఆ లింగంపై అభిషేకం చేస్తూ ఉంటే చాలు. ఆయన ప్రసన్నుడు అవుతాడు. అసలు పరమేశ్వ రుడిని ప్రసన్నం చేసుకోవడం చాలా సులువు. మనం పెద్ద, పెద్ద మొక్కులు మొక్కనవసరం లేదు. హృదయం నిండా శివుణ్ణి నింపుకుని, శివ అని స్మరిస్తూ చెంబుడు నీరు ఆయన శిరస్సుపై పోసి చేతికందిన పత్రిని ముఖంపై వేస్తేచాలు, ఆ భక్తిత్వరణకు ఆయన ఉప్పొంగిపోయి ప్రసన్నుడవుతాడు. సంతోషంతో కామధేనువును పెరట్లో కట్టేసి, కల్పవృక్షం ఇంటి ముందు పాతేసి వెళతాడట. ఈ విషయం దూర్జటి తన కాళహస్తీశ్వర మహత్యంలో ప్రస్తావించాడు. కనుక శివ, శివ అంటూనే ఆయన్ని సంతోషపెట్టవచ్చు. ప్రతి ఒక్కరికి శివతత్వమే జీవిత పరమాధిగా, శివనామ స్మరణే జీవిత లక్ష్యంగా, శివుణ్ణి ప్రసన్నం చేసుకోవడమే నిజమైన జీవిత పరమావధిగా భావించవచ్చు.

ఆధ్యాత్మికం

ఆవిరి

**కుడుములంటే గణనాథుడికి మహా ఇష్టం. అందుకే వినాయక చవితి రోజు అందరూ మోదకాలు చేసి ఆ పార్వతీ నందనుడికి నివేదిస్తారు.** అయితే కేవలం పండగ రోజునే కాదు నవరాత్రులూ పూజలందుకునే గణేషుడికి రోజుకో నైవేద్యం సమర్పించడం మనకు తెలిసిందే ఈ క్రమంల మళ్లీ మళ్లీ మోదకాలు తయారుచేసి గణపతికి నైవేద్యంగా సమర్పించే

# ఆవిరి కుడుములతో ఆరోగ్యం

వారూ చాలాముందే! అయితే ఎంతో అమోఘమైన రుచిని నింపుకొన్న ఈ ఆవిరి కుడుములు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కూడా చేకూర్చుతాయంటున్నారు పోషకాహార నిపుణులు. మరి, మోదక ప్రియుడికి నివేదన చేసే ఈ ఆవిరి కుడుముల్లో దాగున్న ఆరోగ్య రహస్యాలేంటో తెలుసుకుందాం..

**కుడుములు, ఎందుకు మంచివంటే? .....** సాధారణంగా ఆవిరి కుడుములంటే బియ్యపిండితో తయారుచేస్తాం. అందులో స్టఫింగ్ కోసం కొబ్బరి తురుము, బెల్లం, నెయ్యి,, వంటివి వాడతాం. గణపతికి ఎంతో ప్రీతిపాత్రమైన ఈ మోదకానలు తప్పకుండా తినాల్సిందేనట.

- మోదకాల తయారీలో వాడే నెయ్యి పేగు శ్లేష్మయ పొరను పునర్నిర్మిస్తుంది. తద్వారా పొట్టలోని విషపదార్థాలు సులభంగా బయటికి వెళ్లిపోయి మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందచ్చు.
- . కొబ్బరిలోని మీడియం చెయిన్ ట్రై-గ్లిజరైడ్స్ రక్తప్రసరణను అదుపులో ఉంచడంలో సహకరిస్తాయి. తద్వారా గుండె పదిలంగా ఉంటుంది.
- కొబ్బరిలోని ప్లాంట్ స్టైరాల్స్, స్టపింగ్ కోసం ఉపయోగించే డ్రైఫ్రేట్.. వంటివి శరీరంలోని చెడు కొవ్వును తగ్గించి. .మంచి కొవ్వును పెంచుతాయి. ఫలితంగా బరువు అదుపులో ఉంటుంది.
- బియ్యప్పిండి, కొబ్బరి, బెల్లంతో తయారుచేసిన కుడుముల్ని ఆవిరిపై ఉడిచించి, నెయ్యిలో నంజుకొని తింగే ఆ రుచి ఆమోఘం . అయితే ఈ పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. కాబట్టి పూర్తి సురక్షితం.



- నెయ్యిలోని బ్యుటికామ్లం శరీర కణజాల్లోని వాపును తగ్గించడంలో ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా కీళ్ల వాపును తగ్గించి ఆర్థ్రైటిస్ సమస్యను దూరం చేస్తుంది.
- నెలసరికి ముందు మహిళల్లో ఆహారపు కోరికలు (పిఎంఎస్) ఎక్కువగా ఉంటాయి. అలాగే ఈ సమయంలో హార్మోన్లలో మార్పుల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. తద్వారా తీపితిన్నాలన్న కోరిక పెరుగుతుంది. ఈ కోరికల్ని తగ్గించడంలో బియ్యంలోని విటమిన్ 'బి1' సహకరిస్తుంది. అలాగే బియ్యపిండి రక్తంలోని చక్కెరను స్థిరంగా ఉంచడంలో తోడ్పడుతుంది.
- వయసు పైబడిన ఛాయల్ని రూపుమాపి.. నవయవ్వనంగా కనిపించేందుకు, థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరిచేందుకు ఈ రుచికరమైన కుడుములకు సాటి మరొకరటి లేదు.
- వీటి తయారీకి వాడే పదార్థాలన్నీ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ని కలిగి ఉంటాయి. అందువల్ల బరువు పెరుగుతామన్న భయం అక్కర్లేదు.
- . మంచి కొవ్వులు, పోషక విలువల్ని నింపుకొన్న ఈ మోదకాలను వద్దనడానికి కారణమే లేదు. అలాగే శారీరక, మానసిక ఆరోగ్యానికి.. దృఢత్వానికీ ఈ వంటకం చక్కగా ఉపయోగపడుతుంది అంటున్నారు పోషకాహార నిపుణులు. ❑

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

సోంపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త



సోంపేట పట్టణంలో గల ఎపి మోడల్ స్కూల్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వైద్యులు ఇచ్చిన సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుని వారికి ఉచితంగా అందిస్తున్న మందులు వైద్యుల సూచనలు మేరకు వాడాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సభ్యులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, ఎంపీటీసీ సభ్యులు బొమ్మిడి ధర్మ, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు తోట ఢిల్లీ, పొందర సులోచన లోకనాధం, తహశీల్దార్ సత్యన్నారాయణ, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఈఓ వరప్రసాద్, ముఖ్య నాయకులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెడుపై మంచి గెలుస్తుంది : టీడీపీ జిల్లా అధ్యక్షుడు రవికుమార్

ఆమదాలవలస, అక్టోబర్ 10 ప్రభాతవార్త



చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. చంద్రబాబు అరెస్ట్‌ను నిరసిస్తూ గడచిన నెల రోజులుగా టీడీపీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో మంగళవారం చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ పార్టీ నాయకులతో కలిసి రవికుమార్ పూజలు చేపట్టారు. పట్టణ ప్రజల ఆరాధ్య దైవం పాలపోలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. స్థానిక న్యూరాణి మసీదులో నమాజ్ చేపట్టారు. అనంతరం రైతు బజార్ సమీపంలో ఉన్న ఆంధ్ర బాపిస్ట్ చర్చిలో ప్రార్థన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టాక విధ్వంసాలు, విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబుకు రోజురోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు బనాయించి నిబంధనలకు విరుద్ధంగా జైలులో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సైకో ముఖ్యమంత్రి ఎన్ని అరాచకాలు సృష్టించినా, ఎన్ని అక్రమ కేసులు బనాయించినా చివరకు న్యాయమే గెలుస్తుందని చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బోర గోవిందరావు, సనపల ఢిల్లేశ్వరరావు, తమ్మినేని చంద్రశేఖర్, ఎండ అప్పలనాయుడు, షేక్ మాలిక్, రాడ విజయ్, జీడి ప్రసాద్, బోయిన బాల, పి.వి.వి.ప్రసాద్, తంగి గురయ్య, నాగళ్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష

సంతబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని నరసాపురం సచివాలయం పరిధిలో సర్పంచ్ దుక్క భూషణ్‌రెడ్డి, తోటాడ సర్పంచ్ యర్నాగుల సునీత ఆధ్వర్యంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి హాజరై జగనన్న ప్రజలకు కావల్సిన అన్ని అవసరాలు స్వయంగా తీర్చుతున్నారని అలాంటి నాయకుడికి మనం ఎన్నడూ మరవకూడదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగంలో సమూల మార్పులు చేసి నూతన ఒరవడిని సృష్టించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఇప్పుడున్న వైద్య సదుపాయాలు మునుపెన్నడూ ఏ ప్రభుత్వం కల్పించలేదని అన్నారు. గ్రామీణ స్థాయిలో విలేజ్ క్లీనిక్ సెంటర్స్‌ని ఏర్పాటు చేసి ఫ్యామిలీ డాక్టర్ సదుపాయాన్ని తీసుకు వచ్చి ప్రతి గడపగడపకు వైద్యాన్ని అందించిన ఘనత జగనన్నదని అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులకు వైద్యులు వివిధ వ్యాధులకు సంబంధించి పరీక్షలు చేసి చికిత్సను అందజేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు, ఎంపీడీఓ ప్రేమలీల, డిప్యూటీ తహశీల్దార్ వి.ప్రవీణ్‌కుమార్, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోండి : జెడ్పీటీసీ జంపు కన్నతల్లి

వీరఘట్టం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పనులను సద్వినియోగం చేసుకుని తద్వారా ఆర్థికంగా నిలదొక్కుపోవాలని జెడ్పీటీసీ జంపు కన్నతల్లి ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని కత్తుల కవిటి గ్రామంలో ఎపిఓ జి.సత్యంనాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో పనులు లేక ఖాళీగా ఉండకూడదని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆమె అన్నారు. ఉపాధిహామీ పథకంతో ప్రజలకు పనులు దొరకడమే కాకుండా గ్రామాలు కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని ఆమె గుర్తు చేశారు. ఏపిఓ జి.సత్యంనాయుడు మాట్లాడుతూ కత్తుల కవిటి గ్రామంలో 2024-25 సంవత్సరానికి గాను 34 పనులను గుర్తించడం జరిగిందని ఇందుకోసం కోటి 18 లక్షల రూపాయలు వెచ్చించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పనుల్లో వేతనదారులు పాల్గొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గేదెల సరోజనమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ అనసూయ, గ్రామపెద్దలు,పాల్గొన్నారు.

# ఈనెల 13న వీరఘట్టంలో జగనన్నకు చెబుదాం

వీరఘట్టం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 13వ తేదీన వీరఘట్టం మండలంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రజలు తమ అర్జీలను సమర్పించవచ్చని తెలిపారు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

ఆమదాలవలస, అక్టోబర్ 10 ప్రభాతవార్త



గ్రామాల్లో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందుతుందని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలో కొరపాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలనే భావనతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేపాన కృష్ణ, బగ్గు కుమారస్వామి, డీలర్ గణపతిరావు, పంచాయతీ కార్యదర్శులు నాగరాజు, ధర్మారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు సంతబొమ్మాళిలో జగనన్నకు చెబుదాం

సంతబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



సంతబొమ్మాళి ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం 10 గంటలకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ చలమయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి, అన్ని శాఖల అధికారులు హాజరవుతున్నారని అన్నారు. మండల పరిధిలోని ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# సంతబొమ్మాళిలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

సంతబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కోటబొమ్మాళి మండల న్యాయ సేవ సంఘం ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కోటబొమ్మాళి కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి డి.శ్రీభరణి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సంతబొమ్మాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివరంజిని మాట్లాడుతూ కొందరికి జన్యులోపం ద్వారా మరికొందరికి మానసిక బలహీనతలు లేదా ఆకస్మిక సంఘటనలు కారణంగా మానసిక రుగ్మతలకు దారి తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం అందరికీ అందుబాటులో వైద్యం

హిరమండలం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజలందరికి అందుబాటులో వైద్యం అందించాలనే లక్ష్యంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, మండల జెసిఎస్ కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్‌లు అన్నారు. మండలంలోని కిట్టాలపాడు గ్రామంలోని గ్రామ సచివాలయంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించి జగనన్నను ఆశీర్వదించాలని ఎంతటి వైద్యం అయినా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అంతా ఉచితంగా అందజేస్తున్న సిఎం జగనన్నకు రుణపడి ఉంటూ రానున్న ఎన్నికల్లో ఋణం తీర్చుకుందామని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.శైలజ, ఎంపీటీసీ లుకలాపు సావిత్రమ్మ, సర్పంచ్ గొంటి ప్రభావతి, ఉపసర్పంచ్ యు.కృష్ణారావు, ఎంఎల్‌ఓసి హెచ్.రాజా, లుకలాపు శ్రీనివాస్, ఎల్.వరప్రసాదరావు, గోళ్ల నాగేశ్వరరావు, నడిమింటి కృష్ణారావు, బి.గోపి, గేదెల సింహాచలం, పొట్నూరు సింహాచలం, రెవెన్యూ అధికారులు, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకరర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా రక్తదానం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి, తెలుగు పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసిస్తూ 28వ రోజు రక్తదాన శిబిరం నిర్వహించారు. బస్టాండ్‌లో గల రిలే నిరాహారదీక్ష శిబిరంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ ఆధ్వర్యంలో రాగోలు జెమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. బెందాళం తిరుమల, నందికి జాని, కాళ్ల దిలీప్, పి.తవిటయ్య, రెయ్యి జానకిరావు, నందిగాం కోటేశ్వరరావుల నిర్వహణలో ఈ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే అశోక్‌తో సహా పలువురు రక్తదానం చేశారు. 'బాబు కోసం రక్తం... రక్తదాన శిబిరం' అనే శిబిరంలో పార్లమెంటరీ నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆశి లీలారాణి, రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

# స్నేహితుని స్మృతిలో...

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపారవేత్త ప్రత్తి రాజేష్ ఇటీవల మృతి చెందిన సంగతి తెల్సిందే. ఆయన దశ దిన ఖర్మను సంతాపదినాన్ని స్నేహితులు నిర్వహించారు. స్థానిక గాంధీపార్కు ఆవరణలో గాంధీపార్కు మరియు వైఎస్సార్ టూరిజం పార్కు, షటిల్‌టీం ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి అనంతరం అన్నసంతర్పణ నిర్వహించారు. సురంగిరాజా మైదానం వాకర్స్‌క్లబ్ సభ్యులు మున్సిపల్ బాలికోన్నత పాఠశాల షటిల్ బృందం సంతాప కార్యక్రమంలో పాల్గొన్నారు. స్నేహితుని జ్ఞాపకార్థం సాధువులకు దుప్పట్లు మరియు టవళ్లు పంపిణీ చేశారు. సుమారు 250 మంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో కలశాల ర్యాలీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



నామట్టి నాదేశం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో కలశాల ర్యాలీ నిర్వహించారు.మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి మంగి లక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో కలశాల ర్యాలీ బస్టాండ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాధవరావు, సాలిన ఢిల్లీ, బాబూరావు, భగవాన్, మార్కండేయ, ధర్మరాజు, తులసీరావు, ఎర్రయ్య, పురుషోత్తం, ప్రియా, నందిని, తదితరులు పాల్గొన్నారు.

# డొంకూరు తీరంలో సాగర్ కవాచ్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



సముద్ర తీర ప్రాంతం డొంకూరు తీరంలో సాగర్ కవాచ్ కార్యక్రమం నిర్వహించారు. 48 గంటల పాటు సముద్ర తీర ప్రాంతం గుండా తీవ్రవాదులు, ఉగ్రవాదులు, అనుమానితులు చొరబడకుండా ఉండేందుకు మాక్‌డ్రిల్ చేపట్టారు. అలాగే రూరల్ ఎస్సై వి.రమేష్ ఆధ్వర్యంలో ఇన్నీసుపేట జంక్షన్, సన్యాసిపుట్టుగ జంక్షన్, డొంకూరు గ్రామంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎఎస్సై కూర్మారావు ఆధ్వర్యంలో రూరల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌లో ప్యానెల్ తనిఖీ

పాతపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌ను టెక్కలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జి.పగడాలమ్మ తనిఖీ నిర్వహించారు. అన్ని తరగతులను బోధించే ఉపాధ్యాయుల బోధనను, తరగతి గదిలో విద్యా విధానంను సబ్జెక్టు నిపుణులు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేశారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను, అధ్యాపకుల బోధన సామర్థ్యాలను, పాఠాలు చెప్పే విధానాన్ని ప్రత్యేక విషయ నిపుణులచే పరిశీలించారు. విద్యార్థుల నోట్‌బుక్స్, ప్రాజెక్ట్ వర్క్, విద్యార్థుల కృత్యాలు, సైన్స్ ల్యాబ్, మ్యాథ్స్ ల్యాబ్, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లును కార్యాలయ రికార్డులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో ఉప విద్యాశాఖాధికారి సమావేశం అయ్యారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక కార్యాచరణ ఉపొందించుకుని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ ఇన్స్‌ఫెక్షన్ పర్యవేక్షకులు ఎన్.కుమారస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి, ఇంగ్లీష్, తెలుగు, లెక్కలు, సైన్స్, సోషల్ సబ్జెక్టు నిపుణులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నిర్దోషిగా బయటకు రావాలని ప్రత్యేక పూజలు

పాతపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు నీలమణి దుర్గ అమ్మవారి దేవాలయంలో, షిర్డీ గిరిపై ఉన్న షిర్డీ సాయిబాబా మందిరంలో, ఉమా నీలకంఠేశ్వరస్వామి దేవాలయం, కేదారేశ్వర స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు పాతపట్నం తెదేపా ఇన్‌చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికే పెద్దపీట

కోటబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి అన్నారు. మంగళవారం మండలం కొత్తపేట 1 సచివాలయం పరిధిలోని అక్కయ్యవలస గ్రామంలోసర్పంచ్ ప్రతినిధి ఎస్.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అయిదు అంచెల్లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా దీర్ఘకాలిక రోగులు, గర్భిణీలు, బాలింతలు, నవజాతి శిశువులు, పిల్లలు ఇలా ప్రతి ఒక్క ప్రజల ఆరోగ్య అవసరాన్ని గుర్తించి వాటిని పరిష్కరించే దిశలో జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బమ్మిడి మీనాక్షి ఈ కార్యక్రమానికి హాజరై వైద్య సిబ్బంది అక్కడ అందిస్తున్న సేవలను పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, టెక్కలి మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, తిలారు పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది, స్థానిక ఐసిడిఎస్ సిబ్బంది, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, సూపరింటెండెంట్ ఆర్.మధు, ఎంఈఓ ఎల్.వి.ప్రతాప్, ఆర్.ఐ శివ, గ్రామపెద్దలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షకు స్పందన

## ఆకట్టుకున్న పౌష్టికాహార ప్రదర్శన

బూర్జ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని కొరగాం గ్రామ పంచాయతీలో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి మంచి స్పందన లభించింది. కొరగాం, వైకుంఠపురం, తమ్మినాయుడుపేట పంచాయతీలు కలిసి కొరగాం సచివాలయం వద్ద ఈ శిబిరం నిర్వహించారు. ఈ మూడు పంచాయతీలు పరిధిలో ఉన్న అనేక గ్రామాల ప్రజలు ఇక్కడకు చేరుకుని వైద్య సేవలు పొందారు. దీంతో మంచి స్పందన లభించింది. శ్రీకాకుళం కిమ్స్ ఆసుపత్రి నుంచి ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌతమి, డాక్టర్ మాధురితో పాటు అక్కులపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి డాక్టర్ మీనాకుమారి, వసంత, గుత్తావల్లి పిహెచ్‌సి నుంచి డాక్టర్ పైడా రోజా వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వీరికి ఈఓ కె.జనార్ధనరావు వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు వైద్య సహకారాన్ని అందించారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ ప్రసాదరావు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు పోషక పదార్థాల ప్రదర్శన నిర్వహిచారు. వీటి కోసం ప్రజలకు అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ కరణం కృష్ణమనాయుడు, సర్పంచ్‌లు బొడ్డేపల్లి సత్యన్నారాయణ, డి.సుధీష్ణ, ఎం.సుదీష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో ప్రజలకు ఇంటింటా వైద్యాన్ని అందిస్తున్నారని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్.రమణబాబు, పెద్దలు దన్నాన శ్రీరామ్మూర్తి, మూడడ్ల సత్యన్నారాయణ, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నాడు నేడు పనుల్లో నాణ్యత కొరవడితే ఉపేక్షించేది లేదు

బూర్జ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలో నిర్వహిస్తున్న నాడు నేడు పనుల్లో నాణ్యత కొరవడితే ఉపేక్షించేది లేదని ఎంపీపీ కర్నేన దీప అన్నారు. మంగళవారం లక్కుపురం ప్రాథమిక పాఠశాలల్లో మొదటి ఫేజ్‌లో నాడు నేడు ద్వారా చేపట్టిన పనులను ఎంపీపీ పరిశీలించారు. మరుగుదొడ్లుల్లో ఏర్పాటు చేసిన పైపులు ద్వారా నీరు సక్రమంగా రావడం లేదని, భోజనం ప్లేట్లు, చేతుల శుభ్రం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన పైపులు పాడై వృధాగా పోతున్న తాగునీటిని గమనించారు. ప్రధాన గేటు పనులు పూర్తిస్థాయిలో పనులు కాలేదని, సెప్టిక్ ట్యాంక్ సరిగా నిర్మించలేదని లోపాలను ఆమె గమనించారు. ఈ పనులపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు గుర్తించి నిలిచిన పనులను పూర్తిగా చేయాలని, లేనిచో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చదువుకుంటున్న దేవాలయాల లాంటి పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు కొరవడితే క్షమించేది లేదని హెచ్చరించారు. ఆమెతో పాటు ప్రధానోపాధ్యాయుడు కె.రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

# చెరువులో మృతదేహం లభ్యం

బూర్జ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలోని సింగన్నపాలెం గ్రామానికి చెందిన గడ్డెనాయుడు చెరువులో వృద్ధురాలు మృతదేహం మంగళవారం ఉదయం పోలీసులకు లభ్యమైంది. ఈ మృతదేహం తేలియాడుతూ పూర్తిగా ఉబ్బిపోయి ఉంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న వెంగళరావు కాలనీకి చెందిన చెరుకూరి గంగమ్మ (60) మృతదేహంగా పోలీసులు గుర్తించారు. ఆమెకు భర్త అప్పారావు, కుమారులు రమేష్, వెంకటరమణ, కుమార్తె జయలక్ష్మి ఉన్నారు. గత నాలుగైదు నెలలుగా మతిస్థిమితం లేకపోవడంతో ఎప్పటికప్పుడే బయటకు వెళ్లిపోతుందని ఆ ప్రాంతాల్లో గాలించి తీసుకొచ్చి ఇంట్లో పెట్టేవారు. గత వారం రోజులుగా కనిపించకపోవడంతో ఆందోళన చెందిన బంధువులు, మిత్రులు ఉన్న అన్ని ప్రాంతాలను గాలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అదే పనిలో ఉన్నామని ఇంతలో ఈ విషయం తెలిసినట్లు కుటుంబ సభ్యులుచెప్పినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై అశోక్‌బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# మెరుగైన ఫలితాల దిశగా మనమంతా కృషి చేయాలి : పాఠశాల హెచ్ఎం తిరుమలరావు

కొత్తూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త




విద్యార్థుల విద్యాస్థాయిన మరింత మెరుగుపర్చి సత్ఫలితాల దిశగా పయనించేలా మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందని కడుమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు అన్నారు. పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రెండో నిర్మాణాత్మక మూల్యాంకనం పరీక్షల అనంతరం వాటి ఫలితాలను వివరిస్తూ ఆయన ప్రసంగించారు. ముఖ్య అతిథిగా హాజరైన తల్లిదండ్రుల కమిటీ బూరాడ రమేష్ మాట్లాడుతూ విద్యావంతులను ఈ సమాజం ఎల్లవేళలా పూజిస్తుందని, కాబట్టి బాల్యం నుంచే బాలలంతా పుస్తక పఠనానికి ప్రాధాన్యత నివ్వాలని అన్నారు. పాఠశాల, విద్యార్థుల ఉన్నతికై ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారం అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు తూతిక సురేష్ మాట్లాడుతూ అదనపు తరగతులను నిర్వహించి వారిలో చదువుల స్థాయిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రగతి పత్రాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేసి విశ్లేషించారు. తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థుల స్థాయి, హాజరు, మధ్యాహ్న భోజన పథకం, టోఫెల్, క్రీడలు, ప్రాజెక్ట్ వర్క్ తదితర అంశాలను చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె తిరుమలరావు, ఉపాధ్యాయులు తూతిక సురేష్, పెయ్యల రాజశేఖరం, బండారు గాయత్రి, వల్లూరు లక్ష్మనాయుడు, బత్తుల వినీల, పడాల సునీల్, జన్ని చిన్నయ్య, కుదమ తిరుమలరావు, ముదిల శంకరరావు, కింజరాపు నిర్మలాదేవి, బోనెల కిరణ్‌కుమార్, గేదెల వెంకటభాస్కరరావు, గుంటు చంద్రం, యందవ నరేంద్రకుమార్, రబికుమార్ మహాపాత్రో, సుశ్మితపాడి, సింగంశెట్టి మురళీకృష్ణలతో పాటు తల్లిదండ్రులు కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్తమ్మ తల్లి ఉత్సవాలు విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఈ నెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజుల పాటు జరుగు కొత్తమ్మ తల్లి జాతర ఉత్సవాలు అన్ని శాఖలు సంయుక్తంగా పని చేసి ఉత్సవాలు విజయవంతం చేయాలని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమర్ కోరారు. మంగళవారం కొత్తమ్మతల్లి ఆలయ ఆవరణలో పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని, అగ్నిమాపక సిబ్బంది శకటాలను ఆలయ సమీపంలో అందుబాటులో ఉంచాలని, అలాగే ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. పంచాయతీ యజమాన్యం, సిబ్బంది మూడు రోజుల పాటు పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా వాహనాలను పార్కింగ్ స్థలాలను గుర్తించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. విఐపిలకు ప్రత్యేక మార్గం కల్పించాలని ఆయన కోరారు. భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌పిఓ ఐ.వి.రమణ, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, టెక్కలి సిఐ సూర్యచంద్రమౌళి, ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బోయిన మాధవి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షులు బోయిన నాగేశ్వరరావు, వివిధ శాఖల నుంచివచ్చిన అధికారులు సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ఇంగ్లాండ్ చేతిలో బంగ్లా చిత్తు

### 134 పరుగుల తేడాతో విజయం

**ధర్మశాల :** బంగ్లాదేశ్‌పై ఇంగ్లాండ్ ఘనవిజయం సాధించింది. వన్డే ప్రపంచకప్‌లో భాగంగా ధర్మశాల వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ ప్రదర్శన చేసిన ఇంగ్లండ్ ..137 పరుగులు తేడాతో బంగ్లాను చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 364 పరుగులు చేసింది. ఓపెనర్ డేవిడ్ మలన్ (140: 107బంతుల్లో 16ఫోర్లు‌న్ల, 5సిక్స్‌లు )సెంచరీరితో విరుచు కుపడగా ..జోరూట్ (82: 68బంతుల్లో 8ఫోర్లు, 1సిక్స్)తో మెరుపులు మెరిపిం చాడు. బెయిన్‌స్టో (52: 59బంతుల్లో ) ఆఫ్‌సెంచరీ సాధించాడు. అనంతరం లక్ష్యచేధను బరిలో దిగిన బంగ్లాదేశ్ 48.1 ఓవర్లలో కేవలం 227 పరుగులు చేసి ఆలౌటయ్యింది. ఓపెనర్ లిటన్‌దాస్ (76), ముస్పికర్ రహీమ్ (51) పోరాడినా ఫలితం లేకుండా పోయింది. మిగతావారెవ్వరూ చెప్పుకోదగ్గట్లుగా రాణించకపోవడంతో ఇంగ్లాండ్ గెలుపొందింది. ఇంగ్లాండ్ బౌలర్లలో రీస్‌టూప్లే 4వికెట్లు పడగొట్టగా ..వోక్స్ 2 వికెట్లు తీశాడు. సామ్‌కరన్ , మూర్క్‌వుడ్, అదిల్ రషీద్, లివింగ్‌స్టోన్ తలో వికెట్ తీశారు.

# షఫీక్, రిజ్వాన్ సూపర్ సెంచరీలు







## రికార్డు ఛేజింగ్‌తో శ్రీలంకను ఓడించిన పాకిస్థాన్

### ఆరు వికెట్లతేడాతో ఘనవిజయం

**హైదరాబాద్:** వన్డేవరల్డ్‌కప్‌లో భాగంగా ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ వవిజయం సాధించింది. అబ్దుల్లా షఫీక్ (113), మమ్మాద్ రిజ్వాన్ (131) చెరో సెంచరీతో దుమ్మలేపారు. ఫలితంగా శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల లక్ష్యాన్ని 10బంతులు మిగిలి ఉండగానే 4వికెట్ల నష్టానికి చేధించారు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంకను ఆదిలోనే దెబ్బకొట్టాలని పాక్ ప్రయత్నించింది. కానీ శ్రీలంక బ్యాట్స్‌మెన్‌లు దుమ్ముదులిపారు. ఓపెనర్ కుశాల్ పెరీరాను పాక్ పేసర్ హాసన్ డకౌట్ చేసి ఆరంభంలోనే దెబ్బకొట్టాలని ప్రయత్నించినప్పటికీ చెలరేగి ఆడారు. మరో ఓపెనర్ పాతుమ్ నిసాంక (51) ఆఫ్ సెంచరీతో మెరిశాడు. అతడితో జోడీ కట్టిన కుశాల్ మెండీస్ (122) కూడా పరుగుల వర్షం కురిపించాడు. కేవలం 65బంతుల్లోనే ఆఫ్ సెంచరీ పూర్తి చేశాడు. సమరవిక్రమ కూడా 89బంతుల్లోనే 108 పరుగులు చేశాడు. ఫలితంగా మిగిలిన ప్లేయర్లు అంతా తొందరగానే పెవిలియన్ చేరినప్పటికీ శ్రీలంక 9వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసి పాక్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. శ్రీలంక నిర్దేశించిన 345 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు పాక్ బ్యాట్స్‌మెన్‌లు చివరివరకు చెమటోడ్చారు. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (12) ,కెప్టెన్ బాబర్ అజామ్ (10) విఫలమైనవేళ అబ్బుదల్లా షఫీక్ (113), మహ్మద్ రిజ్వాన్ (131) చెలరేగి ఆడారు. ఇద్దరూ చెరో సెంచరీతో జట్టుకు భారీ స్కోరును అందించారు. షఫీక్ ఔటైనా తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన సౌద్ షకీల్ (31) ,ఇఫ్తిఖర్ అహ్మద్ కూడా రిజ్వాన్‌కు సపోర్టుగా నిలిచాడు. ఫలితంగా 10బంతులు మిగిలిఉండగానే 6వికెట్ల తేడాతో శ్రీలంకపై పాక్ విజయం సాధించింది.

## రెండోమ్యాచ్‌కు టీమ్ ఇండియా రెడీ

### నేడు ఢిల్లీ అరుణ్‌జైట్లీ స్టేడియంలో అఫ్ఘానిస్థాన్‌తో ఢీ

**ఢిల్లీ:** వరల్డ్‌కప్‌లో భాగంగా భారత్ తన రెండోమ్యాచ్‌కు సిద్దమైంది. బుధవారం ఢిల్లీలోని అరుణ్‌జైట్లీ స్టేడియంలో ఆఫ్ఘానిస్తాన్‌తో తలపడనుంది.ఇటీవల అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ప్లేయర్లు ఏమేరకు రాణించారో అందిరికీ తెలిసిందే. 200పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన భారత జట్టు 2పరుగులకే 3వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అయితే అంతటి నిరాశలో ఆశాదీపంగా కేఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ కీలక ఇన్నింగ్ ఆడి జట్టు విజయ తీరాలకు చేర్చారు.దీంతో ఈమ్యాచ్‌లోనూ తొలిపోరులో అదరగొట్టిన కోహ్లీ -కెఎల్ రాహుల్‌పైనే అందరి కళ్లు ఉన్నాయి.

అసీస్‌తో ఆరువికెట్ల తేడాతో గెలిచి ప్రపంచకప్‌లో శుభారంభం చేసిన టీమ్‌ఇండియా మరో విజయంపై కన్నేసింది.అఫ్గాన్‌తో జరిగే మ్యాచ్‌లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది. అస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో బౌలర్లు అదరగొట్టినా ..బ్యాటింగ్‌లో రోహిత్, ఇషాన్, శ్రేయస్ అయ్యర్ డకౌట్ కావడం అభిమానులను ఆందోళనకు గురిచేసింది. అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో రాణించాలని కోరుకుంటున్నారు.

**ఆస్పత్రి నుంచి గిల్ డిశ్చార్జ్ ..పాకిస్థాన్ మ్యాచ్‌కూ డౌటే**

అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరాడు. గతకొన్ని రోజులుగా డెంగీతో బాధపడుతున్న అతడు ప్రపంచకప్‌లోలో అస్ట్రేలియాతో జరిగిన తొలిమ్యాచ్‌కు దూరమయ్యాడు. బుధవారం అఫ్గానిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కూఅందుబాటులోకి ఉండటం లేదు. మరోవైపు పాక్ మ్యాచ్‌కు మరోమూడురోజుల సమయమే ఉంది. దీంతో ఆమ్యాచ్‌లో గిల్ ఆడెది అనుమానే .అసీస్ మ్యాచ్‌లో గిల్ స్థానంలో ఇషాన్ కిషన్ రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసిన విషయం తెలిందే. శుభ్‌మన్ అందుబాటులోకి వచ్చేవరకు రోహిత్‌తో కలిసి ఇషాన్ ఓపెనింగ్ చేస్తాడు.





మంగళవారం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియలో ఆసియా గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందిస్తున్న ప్రధాని మోడీ

## చరిత్ర సృష్టించారు... దేశం గర్విస్తోంది

### ఆసియా గేమ్స్ విజేతలతో ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ :** దేశానికి రికార్డు స్థాయిలో పతకాల పంట పండించిన ఆసియాగేమ్స్ విజేతలను ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అభినందించారు. మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని మేజర్ ధ్యాన్‌చంద్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో ఆసియన్ గేమ్స్ టీమ్‌ను మోదీ స్వయంగా కలుసుకుని అబినందించారు. అన్నిరంగాల్లో క్రీడాకారులు అద్భుతంగా రాణించి చరిత్రను సృష్టించారంటూ ప్రశంసలు కురిపించారు. ముఖ్యంగా మహిళా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని పేర్కొన్నారు.

## జిడిపి వృద్ధి అంచనాను పెంచిన ఐఎంఎఫ్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** అంతర్జాతీయ ప్రతికూలతల్లోనూ భారత్ అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. ఇతర దేశాల ఆర్థికాల కంటే మెరుగ్గా ముందుకు దూసుకు పోతోంది. ఈ క్రమంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ భారతదేశ 2024 జిపిడి వృద్ధి అంచనాను సవరించింది. గతంలో అందించిన 6.1శాతం వృద్ధిరేటును 20 బేసిస్ పాయింట్లు పెంచి 6.3శాతంగా పేర్కొంది. ఐఎంఎఫ్ తన అక్టోబర్ 2023 వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ నివేదికలో ఈ వివరాలను మంగళవారం విడుదల చేసింది. ఈ క్రమంలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5శాతానికి పెరుగుతుందని పేర్కొంది. అయితే 2025లో ఇది 4.6శాతానికి చేరుకుంటుందని తన అంచనాల్లో వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో భారత వృద్ధి బలంగా ఉంటుందని అంచనా వేసింది. ఇది ఏప్రిల్-జూన్‌లో ఊహించిన దాని కంటే బలమైన వినియోగాన్ని ప్రతిబింబిస్తున్నట్లు తెలిపింది. ఇదే క్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా 2024 జిడిపి వృద్ధి అంచనాను 6.5 శాతంగా ఉంటుందని ఇప్పటికే తమ అంచనాలను ప్రకటించాయి. ఐఎంఎఫ్ మంగళవారం చైనా, యూరో ప్రాంతంలో వృద్ధికి సంబంధించి తన అంచనాలను తగ్గిస్తూ ప్రకటన చేసింది. అలాగే అమెరికా ఆర్థిక వ్యవస్థ అద్భుతమైన బలంతో ఉందని పేర్కొన్నప్పటికీ, మొత్తం ప్రపంచ వృద్ధి తక్కువగా, అసమానంగా ఉందని పేర్కొంది. ఐఎంఎఫ్ తన తాజా వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్‌లో 2023 గ్లోబల్ రియల్ జిడిపి వృద్ధిని 3.0శాతం వద్ద మార్చకుండా స్థిరంగా కొనసాగించింది. కరోనా మహమ్మారి, ఉక్రెయిన్‌పై రష్యా దాడి, గత సంవత్సరం ఇంధన ఇంధన సంక్షోభం నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం కొనసాగిందని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పియరీ-ఒలివర్ గౌరించాస్ అన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా వృద్ధి పోకడలు చాలా భిన్నంగా ఉన్నాయని, మధ్యకాలిక వృద్ధికి అవకాశాలున్నాయన్నారు. చైనాలో రియల్ ఎస్టేట్ సంక్షోభం, అస్థిర వస్తువుల ధరలు, భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ద్రవ్యోల్బణంలో పునరుజ్జీవనానికి సంబంధించిన నష్టాల గురించి గౌరించాస్ ఆందోళన వ్యక్తం చేశారు.




## మూడు నెలల కనిష్టానికి సిపిఐ ద్రవ్యోల్బణం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** భారత్ గణాంకాల మంత్రిత్వ శాఖ సెప్టెంబరుకు సంబంధించిన వినియోగదారుల ధరల సూచి డేటాను, ఆగస్టులోని పారిశ్రామిక ఉత్పత్తి డేటాను అక్టోబరు 12న విడుదల చేయనుంది. అందుకు నిపుణులు కారణాలను విశ్లేషిస్తున్నారు. భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబరులో మూడు నెలల కనిష్టానికి పడిపోయే అవకాశం ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ధరల సూచి (సిపిఐ) ద్రవ్యోల్బణం ఆగస్టులో 6.83 శాతంగా ఉంది. కానీ సెప్టెంబరు నెలకు అది 5.4శాతానికి తగ్గుతుందని అంచనా. పారిశ్రామికోత్పత్తి సూచి జులైలో 5.7తో పోలిస్తే ఆగస్టులో 9.1కు పెరిగినట్లు తెలుస్తుంది. అయితే ఇది గడచిన 14 నెలల్లో అత్యధికం. సెప్టెంబరులో టమాటా ధరలు సాధారణ స్థితికి రావడంతో నెలవారీగా ఖర్చుల శాతం తగ్గినట్లు నిపుణులు చెబుతున్నారు. దాంతో పాటు ఇండియన్ మార్కెట్‌లు జీవితకాలపు గరిష్టాల్లో ట్రేడయ్యాయి. అయితే అదే సమయంలో ఆగస్టుతో పోలిస్తే సెప్టెంబర్‌లో ఉల్లి ధరలు 12శాతం పెరిగాయి. తృణధాన్యాలు, పప్పుల ధరలు పెరిగాయి. సెప్టెంబర్‌లో అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 8.8శాతం పెరిగినప్పటికీ, చమురు మార్కెటింగ్ కంపెనీలు మాత్రం ధరలపై ఎలాంటి ప్రభావం చూపకపోవడం కొంత ఊరట కలిగించినట్లు కొన్ని వర్గాలు తెలిపాయి. అన్ని కారణాల వల్ల ద్రవ్యోల్బణం దాదాపు ఒకటిన్నర శాతం తగ్గుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ ఉద్రిక్తతల నేపథ్యంలో సోమవారం క్షీణించిన సూచీలు, మంగళవారం మాత్రం బలంగా తిరిగి కోలుకున్నాయి. ఇప్పటికిప్పుడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, చమురు సరఫరాపై యుద్ధం ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చుననే అంచనాలు మార్కెట్లలో ఉత్సాహం నింపాయి. దీంతో చివరికి సెన్సెక్స్ 566.97 పాయింట్లు పెరిగి 66,079.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 177.50 పాయింట్లు పెరిగి 19,689.85 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, కోటక్ మహీంద్రా బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, మారుతి సుజుకి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తమయ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా శివ్ భజరంగ్ సింగ్ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపింది. బ్యాంకు షేరు 1.53శాతం పెరిగి 409.40 రూపాయల వద్ద నిలిచింది. రెండో త్రైమాసికంలో విక్రయాల బుకింగ్‌లు 52శాతం పెరిగి అజ్మేరా రియాలిటీ అండ్ ఇన్‌ఫ్రా ఇండియా లిమిటెడ్ తెలిపింది. దీంతో ఈ సంస్థ షేరు 11.93శాతం ర్యాలీ చేసి 417.50 రూపాయల వద్ద ముగిసింది.



## ఎల్ఐసి మార్కెట్ వాటా తగ్గుదల

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి మార్కెట్ వాటా క్షీణించింది. జీవిత బీమా రంగంలో తనకు ఎదురులేదంటూ ఇన్నాళ్లు నిరూపించుకుంటూ వచ్చిన ఆ సంస్థ మార్కెట్ వాటా సెప్టెంబరు నెలలో తగ్గుముఖం పట్టింది. ఎల్ఐసి కొత్త బిజినెస్ ప్రీమియం వసూళ్ల దాదాపు 10శాతం మేర తగ్గాయి. గతేడాది ఇదే సమయంలో 68.25శాతంగా ఉన్న ఎల్ఐసి మార్కెట్ వాటా, ఈ యేడాది 58.50 శాతానికి తగ్గింది. అదే సమయంలో ప్రైవేట్ సంస్థల మార్కెట్ వాటా స్వల్పంగా పెరగడం విశేషం. అయితే ప్రైవేట్ సంస్థల అన్నింటి వాటా కలిపినా ఎల్ఐసి మార్కెట్ వాటాకు ఇంకా చాలా దూరంలో ఉండడం విశేషం. ఎల్ఐసి సహా వివిధ జీవిత బీమా సంస్థల సెప్టెంబర్ నెల వ్యాపార సరళికి సంబంధించిన డేటాను లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తాజాగా వెల్లడించింది. సెప్టెంబరు నెలలో రూ.92,462 కోట్ల విలువైన ప్రీమియంలను ఎల్ఐసి విక్రయించడం విశేషం. పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తక్కువగా అమ్ముడవ్వడం, నాన్ పార్టిసిపేటింగ్ ప్రొడక్ట్‌లు తగినంత లేకపోవడం, కొన్ని బీమా ప్లాన్‌ల ఫీచర్లు, ధరల్లో మార్పులు వంటివి ఎల్ఐసి మార్కెట్ క్షీణతకు కారణమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. అదే సమయంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థల మార్కెట్ వాటా పుంజుకోవడం విశేషం. 2022 సెప్టెంబరులో 31.75 శాతంగా ఉన్న వీటి వాటా, ఈ యేడాది 41.50 శాతానికి పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్‌నే తీసుకుంటే, సెప్టెంబర్‌లో మార్కెట్ వాటా 6.07 శాతం నుంచి 8.31 శాతానికి పెరిగింది. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వాటా 7.19 శాతం నుంచి 10.27శాతానికి పెరిగింది. ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్, బజాజ్ అలియాన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్, మ్యాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ మార్కెట్ వాటా కూడా ఒక్కోన శాతం మేర పెరగడం విశేషం. మరోవైపు ఇప్పటికీ ఏజెంట్ల నెట్‌వర్క్‌పైనే ఎల్ఐసి ఎక్కువగా ఆధారపడుతోందని అనలిస్టులు చెబుతున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన వ్యాపారంలో 96శాతం కొత్త పాలసీలు, ఏజెంట్లు, ఇన్సూరెన్స్ అడ్వైజర్ల రూపంలో వచ్చినవే. అదే సమయంలో ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ 18, హెచ్‌డిఎఫ్‌సి 20శాతం పాలసీలు మాత్రమే ఏజెంట్ల నుంచి రావడం విశేషం. ప్రైవేట్ కంపెనీలు ప్రధానంగా డిజిటల్ బాటపడుతుండగా, ఎల్ఐసి మాత్రం ఇంకా ఏజెంట్లపైనే ఆధారపడుతోందని పేర్కొంటున్నారు.




## వాణిజ్యం

## బ్యాంకు ఆఫ్ బరోడా వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 10:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల జరిగిన ఎంపిసి సమావేశంలో కూడా వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. దీంతోచాలా బ్యాంకులు తమ రుణరేట్లతో పాటు డిపాజిట్లపై చెల్లించే వడ్డీరేట్లలో మార్పులు ప్రకటిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ యాజమాన్యంలోని బ్యాంకు ఆఫ్ బరోడా ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. ముందుగా మూడేళ్ల వరకు చేసే డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీని పెంచింది. ఈ రేటు రూ. 2కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వర్తిస్తుందని బ్యాంకు పేర్కొంది. 2-3 యేళ్ల మధ్య కాలానికి సీనియర్ సిటిజన్లు చేసే డిపాజిట్లపై ప్రస్తుతం 7.90శాతం వరకు వడ్డీని అందిస్తున్నట్లు సంస్థఅధికారి వెల్లడించారు. సాధారణ పౌరులకు బ్యాంకు 7.40శాతంవరకు, సీనియర్ సిటిజన్లకు 7.90శాతం వరకు వడ్డీరేట్లను అందిస్తోంది. బ్యాంకు తన తిరంగా ప్లస్ డిపాజిట్‌స్కీమ్‌పై వడ్డీరేట్లను 399 రోజులకు మార్చింది. సీనియర్ సిటిజన్లు స్కీమ్ కింద కాల్ చేయని డిపాజిట్లపై 7.80శాతం వడ్డీని పొందుతారని తెలిపింది.

## డిఫెన్స్ స్టాక్స్ ర్యాలీ

**ముంబై,అక్టోబరు 10:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో డిఫెన్స్ రంగ స్టాక్‌లు కొంత లాభాల్లో ట్రేడవుతున్నాయి. అమెరికాకు చెందిన వాటితో పాటు ఇండియన్ మార్కెట్‌లో లిస్ట్ అయిన డిఫెన్స్ స్టాక్‌లో ర్యాలీ కనబడుతుంది. యుద్ధంలో వాడే వార్‌హెడ్‌ల్లో ఉపయోగించే టెక్నాలజీకి సంబంధించిన కంపెనీలు సమా ఆయుధాలు తయారు చేసే కంపెనీల షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఇండియన్ మార్కెట్లో లిస్టయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, మజగావ్ డాక్ షిప్ బిల్డర్స్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్, సోలార్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, పారస్ డిఫెన్స్ అండ్ స్పేస్ టెక్నాల జీస్, భారత్ ఫోర్జ్ లిమిటెడ్ వంటి రక్షణ రంగ స్టాక్‌లు లాభాల్లో కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయం లోనూ డిఫెన్స్ స్టాక్స్‌లో మంచి ర్యాలీ కనిపించింది.

## ఉద్యోగుల భద్రతకు టిసిఎస్ కసరత్తు!

**ముంబై, అక్టోబరు 10:** భారత ఐటి దిగ్గజ కంపెనీ టిసిఎస్ విభిన్నమైన ప్రాజెక్టులను నిర్వహిస్తూ భారీ సంఖ్యలో ఉద్యోగులను కలిగి ఉన్న విషయం విదితమే. ఈ క్రమంలో తన టెక్కీల విషయంలో కంపెనీ ప్రస్తుతం అప్రమత్తమైంది. ప్రస్తుతం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ కంగారు మొత్తం ఇజ్రాయెల్‌లో ఉన్న ఉద్యోగుల గురించే. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నట్లు టెక్ దిగ్గజం టిసిఎస్ ప్రకటించింది. ఏప్రిల్ 2023 నాటికి ఇజ్రాయెల్‌లో దాదాపు 1,100 మంది టెక్ ఉద్యోగులను కంపెనీ కలిగి ఉంది. ఈ క్రమంలో టిసిఎస్ తన ఉద్యోగుల భద్రతపై చర్యలుచేపట్టింది. ఉద్యోగుల రక్షణను నిర్ధారించడానికి ఇజ్రాయెల్‌లోని హెచ్‌ఆర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. దీనికి తోడు విప్రో, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి దేశీయ సంస్థలు తమ ఇజ్రాయెల్ ఉద్యోగుల భద్రతపై ఆందోళన చెందుతున్నాయి. అలాగే ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా ఏర్పడబోయే వ్యాపార నష్టాలను, ప్రభావాన్ని కంపెనీలు అంచనా వేస్తున్నాయి. ఎయిరిండియా వంటి ప్రధాన భారతీయ విమానయాన సంస్థలు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ సహాయంతో సంఘర్షణ ప్రాంతాల నుంచి తమ సిబ్బందిని ఖాళీ చేయగలిగాయి. ఇదే క్రమంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ విద్యార్థులు, ముఖ్యంగా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నవారు భారతీయ అధికారుల నుంచి తదుపరి సూచనల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఈ పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోవడానికి ఎంత కాలం పడుతుందోనని కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.